అపరాధ పరిశోధన

2. రూ. | నవంబర్ ' | 73

Blank Page

122216

సంపుటి-16
సంచిక — 4

ఫోన్ నెం:
36959

అపరాధ పరిశోధన

సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పోస్టేజితోసహా) 26 రూపాయలు.
30-11-73 తేదీలోగా చేరేవారికి 18 రూపాయలు.
ఉచిత చందా (డిపాజిట్టు) 120 రూపాయలు.

నవంబర్, 1973

మేనేజింగ్ ఎడిటర్:
శ్యామ దామోదర్ రెడ్డి

అసిస్టెంట్ ఎడిటర్:
కె. భరణి

సీనియర్ ఎడిటర్స్:
వి. ఎస్. చెన్నూరి
ఏ. వీ. మోహన్రావ్
వాసవదత్త
కె. శివరామ్

ఆర్టు ఎడిటర్:
సి. వి. అంబాదాస్

1020/1, 7th Main Road,
Bangalore-21.

M. K. GUPTA CIRCULATION LIBRARY
1020/1, 7th Main Road,

తొలిమాట

నమస్కారం. మా పాఠకులకు ఒక శుభవార్త. చాలాకాలంగా పాఠకులు కోరుతున్న విధంగా వచ్చేనెల నుండి "అపరాధ పరిశోధన"కు తెల్లకాగితాన్ని వాడబోతున్నాము ప్రింటింగ్ లో కూడా మరికొన్ని మార్పులు జరగబోతున్నాయి.

మేము గతసంచికలో ప్రకటించిన విధంగా "అపరాధ పరిశోధన సప్లిమెంట్" జనవరి'74 నెలతో ప్రారంభమవుతుంది. జనవరి'74 నెల సప్లిమెంట్ డిసెంబర్ నెలాఖరుకే వెలువడుతుంది. 224 పేజీలు తగ్గకుండా వుంటాయి. వెల 2 రూపాయలే. ప్రతి నెలా దీనిలో నాలుగు చిన్న నవలలు ఇవ్వటానికి నిశ్చయించాము.

ఈ "సప్లిమెంట్"కు కూడా ఏడాది చందా 26 రూపాయలు. 30-11-73 తేదిలోగా చెల్లించే వారికి 18 రూపాయలు అంగీకరించబడుతుంది. ఉచిత చందా పథకం దీనికి వర్తించదు.

"కిరాయి మనుషులు" సీరియల్ యీ నెలతో పూర్తయింది. కె. శివరామ్‌గారిదే మరోకొత్త సీరియల్ "శత్రువులున్నారు జాగ్రత్త!" వచ్చే సంచికలో ప్రారంభమవుతుంది.

నెలవామరి—

మీ

శ్యామ దామోదర్ రెడ్డి

ఈ సంచికలో...

కథలు

4. కుట్ర?—మిస్. మధుబాల.
32. వనజ పెళ్ళి—టెంపోరావ్.
48. పారిపోయిన ఖైదీలు-మల్లాది వెంకటకృష్ణమూర్తి.
74. ప్రేతం పిలిచింది?—వాసవదత్త.
104. విందుకు వచ్చిన హంతకుడు—శ్యాంబాబు
138. చ్యూయింగ్‌గమ్—శివం.
154. తన పాపమే తన శత్రువు!—ఏ. వీ. మోహన్రావ్.
182. ఆకుపచ్చ డబ్బా—మల్లాది వెంకటకృష్ణమూర్తి.
202. కిరాయి మనుషులు—కె. శివరామ్.

శీర్షికలు

11. అపరాధ పరిశోధన పోటీ-64.
24. పాఠకుల ప్రశ్నలు?
26. క్రైమ్‌లో తమాషాలు.
30. రీడర్స్ క్లబ్.
44. మీ తీర్పు ఏమిటి?
47. అపరాధ పరిశోధన పోటీ—62 (ఫలితాలు)
57. గోపీకార్టూన్లు.
68. ఈనెల జోక్స్—జమ్ముల సత్యనారాయణ.
93. పాఠకుల పరిశోధన పోటీ.
111. చెప్తా వినండి.
137. చెప్పుకోండి చూద్దాం?
147. ఈనెల జోక్స్—మిస్. మధుబాల.
158. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.
170. హమేషా-హంగామా.
201. చెప్పుకోండి చూద్దాం? (జవాబులు)
222. లేఖలు.

—ఇంకా మరెన్నెన్నో ఆకర్షణలు !!!

... GUPTA CIRCULATION LIBR...
1020/1, 7th Main Road
...ikramapuram, Banga...

మిస్ మధుబాల

Phone: ...
G. M. R. Gupta Stores
1020/1, 7th Main Road
Srirampuram, BANGALORE-560021

డాక్టర్ విశ్వనాథ్ ధర్మసంకటంలో ఇరుక్కున్నాడు. పరిస్థితి చాలా విచిత్రంగా వుంది రోగిని పరీక్షించగానే తిరిగి వెళ్లి పోవాలనుకున్నాడతను. కాని డాక్టర్ తన వద్దనే వుండాలని రోగి పట్టుబట్టాడు.

రోగి మనస్సుకి బాధ కలిగించడం ఇష్టం లేదు విశ్వనాథ్‌కి. అతను మృదువుగా రోగికి నచ్చ చెప్ప సాగాడు

" మాడండి ముకుందంగారూ! నేను ఒక డాక్టర్ని. మీలాంటి రోగులని నేను చాలా మందిని చూడాలి. నేను ఇక్కడే వుండి పోయానంటే అక్కడ వాళ్లేమైపోతారు, ఎంత బాధపడుతుంటారు కావాలంటే నేను ప్రతి రోజూ వచ్చి చూసి పోతుంటాను. మీరే విధమైన ఆలోచనలు మనస్సులోకి రానీయకండి. పూర్తిగా కారణంగా మీరు చాలా బలహీనంగా వున్నారు. మీ ప్రాణానికి ఏమీ అపాయం లేదు."

ముకుందం సూటిగా డాక్టర్ కళ్లలోకి చూశాడు. ఆ కళ్ళు గాజు కళ్లలా కాంతివిహీనంగా వున్నాయి.

"కాని... డాక్టర్ ...నాకు... నా...కు విషం ఇవ్వబడుతుంది..." మెల్లిగా అన్నాడు. ఎక్కడో నూతిలోంచి వచ్చినట్లు • వుందతని కంఠం

డాక్టర్ విశ్వనాథ్ పెదవులపై చిరునవ్వు వెలిసింది.

"ఓహో! ముకుందంగారూ, ఎందుకు మీరిలా భ్రమలో పడతారు. మీరు మీ ఇంట్లో వున్నారు. మీకు విషం ఎవరిస్తారు?"

"నా భార్య నాకు విషమిస్తుంది. డాక్టర్!"

ముకుందం భార్యను విశ్వనాథ్ చూడలేదు. పాపు

గంట క్రితం అతనా ఇంట్లో అడుగు పెట్టగానే, ఒక నౌకరు అతన్ని సేరుగా రోగి గదిలోకి తీసుకెళ్లాడు. ముకుందం మాటలు అతనికి ఆశ్చర్యాన్ని కలిగించాయి.

"ముకుందంగారూ. మీకు ఏ విధమయిన జబ్బులున్నా ఒక డాక్టర్ గా పరీక్షించి మందులివ్వడం నా బాధ్యత. కాని ఈ విషయంలో మీకలాంటి అనుమానాలుంటే పోలీసులకి తెలియ చేయండి."

ముకుందం ఏమీ మాట్లాడలేదు

"పోనీ, మీరు హాస్పిటల్ లో ఎందుకు చేరకూడదు. అక్కడ నర్సులు మిమ్మల్ని చూసుకుంటారు. మీభార్యపై మీకున్న అనుమానం అక్కడ వుండదు."

"డాక్టర్ హాస్పిటల్ లో నేను ఎన్నాళ్లుంటాను. తిరిగి వచ్చిం తర్వాత ఆ ప్రయత్నం జరగదని నమ్మకమేమిటి?"

విశ్వనాధ్ 'ఉఫ్' అనుకున్నాడు ముకుందానికి ఎలా నచ్చచెప్పాలో! అతనికి తెలియటం లేదు

డాక్టర్ కి సుమారు ముప్పయి ఏళ్లుంటాయి. ఆరోగ్యవంతంగా, ధృఢంగా వున్నాడతను ముకుందానికి సుమారు యాభై అయిదేళ్లుంటాయి ఎముకల గూడులా వున్న అతను మరింత వయస్సు వచ్చినవాడిలా కనిపిస్తున్నాడు.

"మొదలు ఒక విషయం చెప్పండి మీ వుద్దేశ్యంలో మీకే విషం ఇవ్వబడుతుందంటారు?" విశ్వనాథ్ అడిగాడు

"ఆర్సెనిక్"

"ఎలా ఇవ్వబడుతుందంటారు?"

"టీలో కలిపి ఇవ్వబడుతుందనుకుంటాను ప్రతిరోజు రోజు రోజుకి బలహీనుణ్ని అవుతున్నాను."

"నేను నమ్మలేక పోతున్నాను." విశ్వనాధ్

అన్నాడు. అతనికెందుకో ఆ ముసలాడి మాటలు నమ్మా లని లేదు.

"అందుకు కారణం కూడా వుంది డాక్టర్."
ముకుందం చెప్ప సాగాడు

"నా భార్య, నాకంటే వయస్సులో చాలా చిన్నది. మా పెళ్ళికి ముందు ఆమె ఇంకెవరినో ప్రేమించింది. అతను పేదవాడు కావటంవల్ల ఆమె తలితండ్రులు ఆ పెళ్ళికి ఒప్పుకోలేదు. తరువాత నేనామెను పెళ్లి చేసుకున్నాము డబ్బువల్ల ఆమెక్కావలసిన సుఖాలన్నీ లభించగలవని, ఆమె తల్లిదండ్రులు, బంధువులు ఆమెకు నచ్చ చెప్పారు. అప్పుడే నా డబ్బు ప్రభావాన్ని నేను చూపించాను. అమాయకత్వంవల్ల ఆమె మా మాటలకు లొంగి, నాతో వివాహం చేసుకోడానికి ఒప్పుకుంది.

కాని ఆమె తన ప్రియుణ్ణి మరచిపోలేక పోయింది ఆమె ఇప్పటికీ కలుస్తుందని, అతనితో అక్రమసంబంధ ముందని నా అనుమానం. అతని మాటలు విని, ఆమె నాకు విషాన్నిస్తుందేమో....?"

కథనంతా చెప్పి ఆగాడు ముకుందం.

డాక్టర్ గంభీరంగా, "మీరు, మీ భార్యపై చాలా పెద్ద అపవాదు వేస్తున్నారు. ఈ విషయమై మీ వద్ద సాక్ష్యం ఏమయినా వుందా?" అన్నాడు.

"ఆమె ప్రియుడు ఆమెకు ఆర్సెనిక్ తెచ్చిస్తుంటాడనుకుంటాను. లేకుంటే ఆమెకు ఆర్సెనిక్ ఎలా లభించుతుంది. ఆమె ప్రియుడు కూడా ఒక డాక్టరే!" అంటూ ముకుందం కుటిలంగా నవ్వాడు.

"ముకుందంగారూ! మీరు మీ ఈ అనుమానాన్ని మీ బంధు మిత్రులెవరికయినా ఎందుకు చెప్ప

కూడదూ?"

"నాకు బంధుమిత్రులంటేనే అసహ్యం. అసలు నాకెవ్వరూ లేరు. నేను చాలా కాలంపాటు సింగపూర్‌లో వున్నాను ప్రస్తుతం ఇప్పుడున్న స్నేహితులందరి దృష్టిలో నా భార్యకు గౌరవనీయమయిన స్థానముంది. నేనీ విషయం చెప్పినా ఎవరూ నమ్మరు. వాళ్ళ ముందు అంత అమాయకంగా నటిస్తుంది నా భార్య. డాక్టర్, మీరు నాకీ సహాయం చేయాలి." దీనంగా అర్థించాడు.

డాక్టర్ విశ్వనాధ్‌కి ఏం చేయాలో తోచలేదు. తన పేషెంటుకి ఎలా సహాయం చేయాలి, ఎలా సాను భూతి చూపాలి తెలియడం లేదు.

ముకుందం ముఖం చూస్తే అతని మాటలు నమ్మాలని లేదు విశ్వనాధ్‌కి. అతని ముఖంలో నీచత్వం, కుటిలత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. "మీరు ఒక నర్స్‌ని ఎందుకు పెట్టుకోరు?"

"ఊహుఁ! దానివల్ల ఈ రహస్యం బయటకు పొక్కుతుంది. ఈ విషయం నాకిష్టం లేదు."

"ఆల్ రైట్. ఈ రాత్రికి నేను ఇక్కడే వుంటాను" విశ్వనాధ్ అన్నాడు.

"థాంక్యూ డాక్టర్! థాంక్యూ వెరీమచ్!! ఇంకొంచెం సేపట్లో నా భార్య టీ తెస్తుంది. దానిని మీరు పరీక్షించి అందులో ఆర్సెనిక్ వున్నది, లేనిదీ చెప్పాలి!"

"కాని, నేనూ నా అపారేటస్ ఏమీ తేలేదు."

"అయితే ఏమయింది? మీరు టీ నమునా తీసుకోండి. నా కారుంది. డ్రయివర్ మిమ్మల్ని కావలసిన చోటుకి తీసుకెళ్లి మళ్లీ తీసుకుని వస్తాడు."

"సరే....!"

అప్పుడే ఒక అందమయిన యువతి కుడిచేత్తో టీ కప్పుతో లోపలకు ప్రవేశించింది డాక్టర్ ఆమె రావడం గమనించి నిలబడ్డాడు. ముకుందం ఆమెను చూసి డాక్టర్‌తో "డాక్టర్! ఈమె నా భార్య నందిని." అన్నాడు.

తరువాత నందిని వైపు తిరిగి, "నందినీ, ఈయన డాక్టర్ విశ్వనాథ్" పరిచయం చేశాడు.

అప్పటికి నందిని దగ్గరకు వచ్చింది. తలెత్తి నందినిని చూసి వులిక్కి పడ్డాడు విశ్వనాథ్. నందిని కూడా విశ్వనాథ్‌ని గుర్తుపట్టి కంగారు పడింది. మరుక్షణంలో వే ఇద్దరూ సర్దుకున్నారు. నందిని కప్పుని భర్తకు అందించింది.

డాక్టర్ విశ్వనాథ్, నందిని వైపు తిరిగి "ఈయన ఇన్ ఫ్లూయంజా మూలంగా చాలా బలహీనంగా వున్నారు. నేను జబ్బు తగ్గే వరకు ఇక్కడే వుండాలని ముకుందం గారంటున్నారు." అన్నాడు.

"థాంక్యూ, డాక్టర్!" నందిని ప్రఫుల్ల వదనంతో అంది "మీ సంరక్షణలో ఆయన త్వరగా కోలుకుంటారని అనుకుంటాను"

డాక్టర్ తీవ్రంగా ఆలోచించసాగాడు. అయితే ఈ పెద్ద మనిషే నా డబ్బు ప్రలోభం చూపి నందినినితన నుండి లాక్కుంది. నందిని విషయం తనకు తెలియకున్నా, తను నందినిని ప్రేమించాడు. ఆ విషయం నందిని తల్లి దండ్రులతో ప్రస్తావించాలి అనుకునేంతలో నందిని వివాహం జరిగి పోయింది. ఇవాళ ఆమె భర్త తన కామె విష మిస్తుందని ఆరోపణ చేస్తున్నాడు. నందిని కూడా ఏమంత సంతోషంతో వున్నట్లు కనిపించడం లేదు, అనుకుంటాడు.

"డాక్టర్, ఒక బాటిల్‌లో టీ ప్రయోగానికి తీసుకోండి" అన్న ముకుందం మాటలకు వులిక్కిపడి తేరు

కున్నాడు డాక్టర్. అప్పటికి నందిని గదిలో లేదు.

"నేనీ టీ ని టెస్టింగ్ కి తీసుకుంటాను. కాని మీరీ టీ ఎందుకు తాగుతారు?" అడిగాడు.

"ఇవాళ మీరున్నారని నన్ను త్వరగా వదిలింది. లేకుంటే ఎక్కడలేని ప్రేమనీ ఆప్యాయతనీ చూపిస్తూ, తన చేతులతో స్వయంగా నాకీ టీ తాగించేంతవరకు వదలదు. నేనామెను అనుమానిస్తున్నట్లు ఆమెకు తెలియకూడదు. అందుకే తాగుతున్నాను."

డాక్టర్ విశ్వనాథ్ మౌనంగా టీ స్పూన్ తో టీని ఒక చిన్న బాటిల్ లో వంపుకున్నాడు. ముకుందం, డ్రైవర్ని పిలిచి, డాక్టర్ చెప్పిన చోటికి తీసుకెళ్లి తిరిగి తీసుకురావాలని ఆదేశించాడు.

ఇంటి నుండి బయట పడుతూ ఆ ఇంటిని గమనించిన డాక్టర్ కు ఆ ఇల్లు భయంకరంగా కనిపించింది. ఆరేళ్ల తరువాత తన నందిని అక్కడ అకస్మాత్తుగా కనిపిస్తుందని అతనే మాత్రమూ అనుకోలేదు.

బయటకు వస్తుండగా వరండాలో అతనికి నందిని కనిపించింది. విశ్వనాథ్ ఒక్క క్షణం ఆగి సూటిగా ఆమెను చూశాడు. "నందినీ!" విశ్వనాథ్ పిలిచాడు. "నీవు వివాహం చేసుకున్నది మురహరి అనే అతణ్నికదా. మరి ఈ ముకుందం..." అనుమానంగా ఆగాడు.

"నిజమే." నందిని మెల్లిగా అంది. "అతనే ఇతను. సింగపూర్ లో ఇతను మురహరి భారతదేశం రాగానే ముకుందంగా పేరు మార్పు జరిగింది."

ముకుందం చేస్తున్నది బ్లాక్ బిజినెస్ అయ్యుంటుందనీ, అందుకనే అతను పేర్లు మార్చుకున్నాడని అర్థం చేసుకున్నాడు విశ్వనాథ్.

అపరాధ పరిశోధన పోటీ-63

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి ప్రక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక తెల్ల కాగితం పై వ్రాసి, దానితో 50 పైసల విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. అల్ కరెక్టుగాపంపినవారికి ఒక సంవత్సరముపాటు "అపరాధ పరిశోధన" మాస పత్రిక ఉచితంగా పంపగలము (చందాదారులైతే వారికి మరొక సంవత్సరముపాటు చందా పొడిగించ బడుతుంది.)

ఒక్కొక్కరు మూడుకూపన్లకు మించిపంపరాదు. ప్రతికూపనుకీ 50 పైసల పోస్టలుస్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికీ అతికించకూడదు. ప్రతి కూపను వెనక మీ పూర్తిచిరునామా స్పష్టంగా వ్రాయాలి. కూపనులన్నీ ఒకే కవరులో పంపవచ్చును.

మీ కూపనులు 30-11-'73 తేదీ లోగా మాకు చేరేటట్లు పంపండి. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు జనవరి '74 నెల సంచికలో ప్రకటిస్తాము ✿

1. పశ్చిమాసియా యుద్ధంలో యీ పక్షానికి ప్రపంచ దేశాల సానుభూతి ఎక్కువగా వుంది—? (ఇజ్రేల్ కు, అరబ్బులకు.)

2. ఇది అలవాటైతే మానటం కష్టం—? (జూదం, మద్యం.)

3. ఈ మధ్య యీ చిత్రాలు బాగా దెబ్బ తిన్నవి—? (క్రైమ్, జానపదం.)

4. వీరి పాలిటబడిన వారికి మనశ్శాంతి వుండదు—? (వడ్డీ వ్యాపారస్తులు, బ్లాక్ మెయిలర్స్.)

5. కొందరు దీనికోసం ప్రాణాలైనా ఇస్తారు—? (ప్రేమకోసం, స్నేహం కోసం.)

"నిన్నిలా కలవగలనని నేనెప్పుడు అనుకోలేదు నందినీ, కలువాలని కూడా అనుకోలేదు. నిన్ను గురించి నా కలల్లో తేలిపోవాలనేదే నా ఆకాంక్ష. అందుకే నీ నిష్క్రమణ తరువాత, నేను అసలు వివాహం చేసుకోలేదు." విశ్వనాథ్ అన్నాడు.

విశాలమయిన నందినీ కనుకొలకుల్లో నీళ్ళు నిలిచాయి. నందిని మాట తప్పిస్తూ, "ఇంతకీ ఆయనకున్న జబ్బేమిటి! ఎందుకు ఆయన రోజురోజుకి దిగజారిపోతున్నారు??" అడిగింది.

నందిని మాట తప్పించడానికి ప్రయత్నం చేస్తుందని ఆలోచించిన విశ్వనాథ్, "ఒక విషయం చెప్పు. ప్రతి రోజూ నీవు స్వయంగా ఆయనకెందుకు టీ త్రాగిస్తున్నావు?" అడిగాడు.

విశ్వనాథ్ మాటలు విన్న నందిని ఆశ్చర్యపోయింది. "ఆయనకు నేనెక్కడ త్రాగిస్తున్నాను. నా చేతుంతో త్రాగితేగాని తనకు తృప్తిగా వుండదని, ఆయనే నన్ను బలవంత పెడుతున్నారు." అంది.

నందిని మాటలు విని డాక్టర్ ఆశ్చర్యపోయాడు. అతను సూటిగా నందిని కళ్ళలోకి చూస్తూ అన్నాడు. "నందినీ, ఆరేళ్ళ క్రితం మనం మంచి స్నేహితులం. ఒకరి నొకరు అర్థం చేసుకున్నాం. పెళ్లి చేసుకోవాలనుకున్నాం. కాని కాలేదు. సరే! ఆ విషయం వదిలేయ్. ప్రస్తుత పరిస్థితులలో నీకో మంచి మిత్రుడు, నీ క్షేమాన్ని కోరే వ్యక్తి అవసరం నీ కుంది. నీవేదో చిక్కుల్లో ఇరుక్కుంటున్నావని భయంగా వుంది. జాగ్రత్త" అన్నాడు.

నందిని ముఖకవళికలను బట్టి, ఆమెకు డాక్టర్ పై చాలా విశ్వాసమున్నట్లు తెలుస్తుంది. "నందినీ! నిజం

చెప్పు. నీవు మనఃపూర్వకంగా ఈ మనిషిని ప్రేమిస్తు న్నావా?'' విశ్వనాథ్ తనే మళ్ళీ అడిగాడు.

కళ్లు దించుకుంది నందిని. "మీరు ఆయన్ని చూశారుకదా! ఆయన వ్యక్తిత్వాన్ని బట్టి ఆ విషయం మీరే ఊహించవచ్చు. నా జీవితం అత్యంత సున్నిత మయిన మలుపు తిరుగవలసిన సమయంలో, చాలా పెద్ద పొరపాటు చేశాను. అంతే! అంతకంటే ఇంకేమీ చెప్ప లేను."

విశ్వనాథ్ ఇంకేమీ మాట్లాడలేదు. కొన్ని క్షణాలు ఇరువురూ మౌనంగా వుండి పోయారు. "ఈ రాత్రికి మీరిక్కడే వుంటారా?'' నందిని అడిగింది.

"అవును." విశ్వనాథ్ చెప్ప సాగాడు. "ప్రస్తు తం నేను నా క్లినిక్‌కి వెళుతున్నాను. వెంటనే తిరిగి వస్తాను." అని డాక్టర్ ముందుకి సాగాడు.

డాక్టర్ విశ్వనాథ్ తన ప్రయోగశాల లోనికి వెళ్లాడే కాని, టెవి టెస్ట్ చేయలేక పోయాడు. ఒక విధ మయిన కంగారు నర్వస్‌నెస్ అతణ్ని ఆవరించాయి.

చివరికతను, ఆ బాటిల్‌ని తన కొలీగ్‌కి ఇచ్చి తిరిగి వచ్చాడు. అతను తిరిగి వచ్చేటప్పటికి ముకుందం నిద్రపోతున్నాడు.

నందిని, విశ్వనాథ్‌ని తన గదిలోకి తీసుకెళ్లింది. "డాక్టర్, నాకో విషయం అర్థం కాలేదు. మీరిక్కడికి ఎలా వచ్చారు?''

''నా అంతట నేను ఇక్కడికి రాలేదు. పిలుచుకు రాబడ్డాను. ఈ ఇంట్లో వుంటున్నది మీరని నాకు తెలి యదు. అసలు మీరు హైద్రాబాద్‌లో వున్న విషయం కూడా నాకు తెలియదు. ఇక్కడ ఒక రోగి వున్నాడని,

ఆయన్ని చూడ్డానికి రమ్మని టెలిఫోన్ కాల్ వచ్చింది" చెప్పాడు డాక్టర్

"కాని, డాక్టర్, మీరే ఇక్కడికి వచ్చారని తన పరిస్థితి బాగుందన్నా మీరీ రాత్రికి ఇక్కడ వుండడానికి నిశ్చయించుకున్నట్లు ఆయన చెప్పారే!" ఆశ్చర్యంతోనూ భయంతోనూ అంది.

ఆమె కళ్లలో గూడు కట్టుకున్న భయాన్ని అర్ధం చేసుకున్నాడు విశ్వనాథ్ తమ పాత విషయాలు బయట పడతాయని నందిని భయపడుతుంది, అనుకున్నాడు.

"నందినీ, నేనిక్కడ వుండటం మీకు కష్టంగా వుంటె నేనిప్పుడే వెళ్లిపోతాను. విశ్వనాథ్ భారంగా అన్నాడు. అతని మనసులోని ఆ వేదనంతా మాటల్లో ధ్వనించింది

"ఈ విషయంలో నేనేమీ చెప్పగలను," డాక్టర్ నందిని తలదించుకుని అంది

"ఆమె ఆ మాటతో డాక్టర్ మనస్సు మరీ బాధ పడింది. "మనిద్దరం ఒకరికొకరం తెలుసని ముకుందంగారికి తెలుసా!" అడిగాడు.

"ఊహుఁ! నేనలా అనుకోను.మిమ్మల్ని పిలిపించడం కేవలం కాకతాళీయమయి వుండాలి."

"మరి అదే నిజమయితే నా అంతట నేనుగా వచ్చావని ఆయన నీతో ఎందుకు చెబుతారు? ఆయనకు పిచ్చిగాని పట్టలేదుకదా?" అన్నాడు.

"ఉండవచ్చు. ఒక్కొక్కసారి నాకూ అలాగే అనిపిస్తుంది" నందిని ఎటో శూన్యంలోకి చూస్తూ అంది.

విశ్వనాథ్ కొద్దిసేపు మౌనంగా వుండి, తర్వాత "ఒకవేళ అదే నిజమయితే ఇలాంటి వ్యక్తి వద్ద నీ ప్రాణా

నికి. ఏమయినా ఆపద సంభవించవచ్చు. నేను నీకేమయినా సహాయం చేయగలనేమో?" అన్నాడు.

"అంతలో ఏదో విషయం జ్ఞాపకం వచ్చినట్లు నందిని వులికి పడింది. ఆమె కంగారు చూసి "ఏమయింది?" అడిగాడు విశ్వనాథ్.

"నా పెట్టెలోంచి కొన్ని వుత్తరాలు మాయమయ్యాయి. అవి నా ప్రాణం కంటే మిన్నయినవి. అవి ఎలా మాయమయ్యాయో తెలియటం లేదు."

డాక్టర్ విశ్వనాథ్ వులిక్కి పడ్డాడు. ఆమె సంకేతం ఎటుందో అతనికి తెలిసింది. నందిని వివాహానికి పూర్వం తనామెకు వ్రాసిన ప్రేమలేఖల వైపు వుంది ఆమె సంకేతం. "నందినీ చాలా పొరపాటు చేశావు. నీవా వుత్తరాలని అప్పుడే నష్టపరచి వుండాల్సింది" బాధగా అన్నాడు.

నందిని ఏమీ మాట్లాడకుండా కంగారుగా లేచి బయటకు వెళ్లిపోయింది. ఆకంగారులో తడబడడంతో ప్రక్కనున్న టీపాయ్ దొర్లింది. దానిపై నున్న నందిని హాండ్ బాగ్ క్రిందబడి, తెరుచుకుని, అందులోని వస్తువులన్నీ చెల్లా చెదరయ్యాయి.

అన్నీ తీసి బాగ్‌లో వేస్తూ ఒక పొట్లం చూసి కంగారు పడ్డాడు. ఒకవైపు అది తెరుచుకుని వుంది. అది ఆర్సెనిక్ పౌడర్.

ఈలోగా బక్కపలుచగావున్న ఒక యువకుడు గదిలోకి వచ్చాడు. వస్తూనే డాక్టర్‌ని చూసి, "హల్లో డాక్టర్!" అంటూ విష్ చేశాడు.

విశ్వనాథ్ అతణ్ణింతకు ముందెప్పుడు చూళ్లేదు. అతనికి విష్ చేసి "మీరెవరో తెలుసుకోవచ్చా?" అడి

గాడు.

"ఓహో, ష్యూర్!" అతను నవ్వుతూ అన్నాడు. నేను ముకుందంగారి సెక్రెటరీని. మిసెస్ ముకుందంగారికి ప్రాణమిత్రులయిన మీరు ముకుందం గారిని చూసుకుంటున్నారంటే ఇంకేమీ పర్వాలేదు."

"నేను మిసెస్ ముకుందంగారికి మిత్రుణ్నని మీకెవరు చెప్పారు?

"ఆమే స్వయంగా చెప్పారు."

అతని మాటలు విని డాక్టర్ కుతల తిరిగి పోయింది. తన భర్తకు కూడా చెప్పని విషయాన్ని నందిని ఇతనికి ఎందుకు చెప్పింది? ఆమె హాండ్ బాగ్‌లో ఆర్సెనిక్ ఎందుకుంది? అర్ధంకావేదతనికి.

"ఒక్కొక్కసారి ఈ పెళ్లి ఎందుకు జరిగిందా అని ఆలోచిస్తూంటాను డాక్టర్" ఆ యువకుడు మళ్లీ చెప్ప సాగాడు. "పెళ్లి జరిగినప్పటి నుండి భార్యా భర్తల మధ్య పొత్తులేదు. ఒకవేళ ముకుందంగారికి ఏదయినా జరిగితే, నందినిగారు అందులో ఇరుక్కుంటారు"

విశ్వనాథ్‌కి కుత్తుక దాకా వచ్చింది కోపం "ఆ విషయం మీరెలా చెప్పగలరు?" తీక్షణంగా అడిగాడు.

సెక్రెటరీ ఏమీ మాట్లాడలేదు. ప్రశాంతంగా నిలబడ్డాడు

బహుశా, ముకుందంగారు తన విషయాలన్నీ తన సెక్రెటరీకి కూడా చెప్పి వుంటారు. లేకుంటే పర్సనల్ మాటర్స్ అన్నీ అతనికి ఎలా తెలుస్తాయి? అనుకున్నాడు విశ్వనాథ్.

"నేను వెళ్లి ఒకసారి ముకుందంగారిని చూసి వస్తాను. అంటూ డాక్టర్ లేచి గది బయటకు సాగాడు.

సెక్రెటరీ పెదవులపై కుటిల మందహాసం వెలిసి మాయమయ్యింది. "డాక్టర్!" అతనన్నాడు. "రోగి పరిస్థితి సీరియస్‌గా వుందని మీకు తెలిసే వుంటుంది"

డాక్టర్ మరేమీ మాట్లాడకుండా ముందుకి సాగిపోయాడు. వరాండాలో అతనికి నందిని కనిపించింది. "డాక్టర్, సాయంత్రం నుండి ఆయన పరిస్థితి మరీ క్షీణించింది." దుర్ద కంఠంతో అంది.

"నందినీ, నేను నీ మంచి కోరి చెబుతున్నాను. ఇకపై అతనికి నీ చేత్తో ఏమీ ఇవ్వవద్దు. ఒక డాక్టర్‌గా నేను చేయాల్సింది చేస్తాను." అంటూ ముందుకి సాగిపోయాడు విశ్వనాథ్.

గదిలో ముకుందం, మంచాని కానుకుని కూర్చుని వున్నాడు. అతని ముఖం పూర్తిగా పాలిపోయి వుంది. విశ్వనాథ్ మౌనంగా వెళ్ళి అతని పల్స్ చూశాడు. తరువాత అతనో ఇంజక్షన్ ఇచ్చాడు.

"డాక్టర్!" ముకుందం డాక్టర్ కళ్ళలోకి చూస్తూ పిలిచాడు.

"ఊఁ" ప్రిస్క్రిప్షన్ పాడ్‌పై కొన్ని మందులు రాస్తూ అన్నాడు విశ్వనాథ్.

"నందిని మీకేమయినా ఉత్తరాల విషయం చెప్పిందా?" అడిగాడు,

దానికి జవాబివ్వలేదు విశ్వనాథ్. తిరుగు ప్రశ్న వేశాడు. "ఆరేళ్ళ క్రితం. అంటే, మీ పెళ్ళికి ముందు మేమిరువురం ఒకరినొకరు ఎరుగుదుమని మీకు తెలుసా?" అడిగాడు విశ్వనాథ్.

"తెలుసు" ముకుందం బరువుగా శ్వాస పీలుస్తూ

అన్నాడు "మీరు రాసుకున్న ప్రేమలేఖలు కూడా నా కందాయి'' అన్నాడు.

నందిని జీవితం ఇక ఇరుకులో పడింధని గ్రహించాడు డాక్టర్.

రెండవరోజునయం నందిని కనిపించినప్పుడా విషయాన్ని చెప్పాడు విశ్వనాథ్.

"మైగాడ్! ఇప్పుడెలా? ఆ సెక్రెటరీ వాటిని నా గతిలోంచి దొంగిలించి ఆయనకిచ్చి వుంటాడు." భయం వల్ల కంపిస్తూ అంది.

"ముకుందంగారికున్న జబ్బేమిటో నీకు తెలుసా?" సూటిగా నందిని కళ్లలోకి చూస్తూ ప్రశ్నించాడు.

"ఊహుఁ!'' తల అడ్డంగా ఆడిస్తూ అంది. డాక్టర్‌కి నందిని కళ్లలో ఆదే అమాయకత్వమూ, అదే నిర్మలత్వమూ కనిపించాయి.

"ఆయనపై విషప్రయోగం జరుగుతూంది?"

"విషప్రయోగమా?'' నందిని గుండెలపై చేయి వేసుకుంటూ అంది.

"అవును," విశ్వనాథ్ అన్నాడు ''నీవే ఆయన ఆస్తికై విషమిస్తున్నావని, ఆయన ఆరోపణ చేస్తున్నాడు. ఇప్పుడు ఆయనకేమయినా జరిగితే, ఆయన వద్ద వున్న వుత్తరాల వల్ల మనిద్దరమూ చిక్కుల్లో పడతాము."

ఈలోగా సెక్రెటరీ వచ్చి, ముకుందం పిలుస్తున్నట్లు చెప్పాడు విశ్వనాథ్‌కు.

''డాక్టర్!" ముకుందం ఆయాసంగా అన్నాడు. "మీ ప్రేయసీ ప్రియులిద్దరూ నాట్రాప్‌లో చిక్కుకున్నందుకి నాకు చాలా సంతోషంగా వుంది. నేను చనిపోయిన

తర్వాత నా దగ్గర వున్న మీ వుత్తరాల ద్వారా మీ ఇరువురూ పట్టుబడతారు "

"కాని, ముకుందంగారూ! ఆ వుత్తరాలు ఆరేళ్ల క్రిందటివి ఇప్పుడు మా ఇరువురి మధ్య ఒకరిపై ఒకరికి గౌరవం తప్ప, మరేమీ లేదు.''

"కావచ్చు ఆ వుత్తరాలపై డేట్ లేదు. స్టాంపుల వల్ల డేట్ తెలుస్తుందని, ఆ కవర్లన్నీ నేను కాల్చేశాను. నేను నా వీలునామా రాసి, నా సెక్రెటరీ దీపక్ కి ఇచ్చాను. మీ ఇరువురు కలిసి నాపై విషప్రయోగం చేసి నట్లు అందులో స్పష్టంగా రాశాను."

"ముకుందంగారూ! ఇది అన్యాయం!!" అరిచాడు విశ్వనాథ్.

ముకుందం కుటిలంగా నవ్వాడు.

"డాక్టర్! నందిని నన్ను వివాహమయితే చేసు కుంది కాని, మిమ్ముల్ని... మరచిపోలేక పోయింది. ఆమె గత జీవితాన్ని గురించి నేనెప్పుడు ఆలోచించ లేదు. కాని వివాహం తరువాత కూడా మిమ్మల్ని....నాపై ఆమెకు ప్రేమ స్వయంగా కలగాలి కాని, బలవంతంగా రప్పించలేను

ఆమె హృదయాన్ని గెలిచిన మీపై ఈర్ష్య ఏర్ప డింది. నాపై మనస్సులేని భార్య వున్నా, లేకున్నా ఒకటే. అందుకే మిమ్మల్ని కావలసి రప్పించాను. ఇప్పుడు నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను. ఆర్సెనిక్, నందిని కలవ టం లేదు. నేను కలుపుకుంటున్నాను సెక్రెటరీకి ఆస్తి ఆశ చూపించి, అతనిచేత ఉత్తరాలు దొంగతనం చేయిం చాను. నందిని బాగ్ లో ఆమె లేని సమయంలో ఆర్సెనిక్ పొట్లం పెట్టించాను. నా మరణం తరువాత, నా సెక్రె

టరీ వీలునామా చదువగానే, మీరు హత్య చేశారని పోలీసులకి తెలియ చేస్తాడు. ఆ తర్వాత....'' అని ఆగాడు.

అతని కళ్లలో హింసతో కూడిన మెరుపు కనిపిస్తుంది. అతని పెదాలపై క్రూరమయిన మందహాసం వెలిసింది. అతని మాటలు విన్న డాక్టర్ విశ్వనాథ్ నిరుత్తరుడై స్థాణువులా నిలచుండి పోయాడు.

ఆ సాయంత్రం డాక్టర్ విశ్వనాథ్ ఎవరికో ఫోన్ చేశాడు.

ఫోన్ చేసిన గంటకంతా ఇద్దరు వ్యక్తులు ముకుందం ఇంటికి వచ్చారు.

ఒకతనికి నలభయి ఏళ్లుంటాయి. తెల్లకోటు. చేతిలో స్టెతస్కోప్ చూడగానే డాక్టర్ అని అర్థమవుతుంది. మరొకతనికి ముప్పయిరెండు ఏళ్లుంటాయి. ధృఢంగా ఆకర్షణీయంగా వున్నాడు.

డాక్టర్ విశ్వనాథ్ ఆ ఇరువురిని ముకుందానికి పరిచయం చేశాడు. తెల్లకోట్, స్టెత్‌స్కోప్ వున్న వ్యక్తిని పరిచయంచేస్తూ "ఈయన డాక్టర్ మధుసూధనం. ఇక ఈయన..." మరొకతణ్ని చూపుతూ అన్నాడు "మన స్తత్వ శాస్త్రవేత్త డాక్టర్ వంశీమోహన్ నేనెంత ప్రయత్నం చేసినా మీరు కోలుకోలేక పోవడానికి గల కారణాలను కనుక్కోడానికి నేనే పిలిచాను."

ముకుందం వారికి విష్ చేశాడు. కాని అతని పెదవులపైని మందహాసం తరగలేదు. మీరేం చేసినా నా వలలో, నేను పన్నిన కుట్రలో మీరు ఇరుక్కున్నారులే, అనే ధీమా ఏర్పడిందతనిలో.

మూడవరోజు ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో నందిని, విశ్వనాథ్, మధుసూధనం, వంశీమోహన్,

దీపక్ అందరూ ముకుందం గదిలో కూర్చున్నారు,

అప్పుడే అందరూ టిఫిన్ పూర్తిచేసి అక్కడ జమావేశమయ్యారు.

ఈ రెండు రోజుల్లో ముకుందం బాగా కోలుకున్నాడు. డాక్టర్ విశ్వనాథ్ గాని, ఇతర డాక్టర్లుగాని, తనకే వైద్యం చేయకున్నా తనెలా కోలుకుంటున్నాడో అతనికే అర్థం కాలేదు.

"ముకుందంగారూ! ఇవేమిటో చూస్తారా?" అంటూ వంశీమోహన్ కొన్ని ఫోటోలు ముకుందం చేతి కిచ్చాడు.

ముకుందం వాటినందుకుని చూశాడు.

ఒక ఫోటోలో నందిని గది తలుపుల వద్ద టీకప్పుతో నిలబడి వుండగా డాక్టర్ మధుసూధనం అందులో ఏదో కలుపుతున్నాడు. అతని ఎడమ చేతిలోవున్న బాటిల్‌లో కొంచెం టీ వుంది. రెండవ ఫోటోలో నందిని టీ కప్పుని ముకుందానికందిస్తుంది. మరో ఫోటోలో ముకుందం టీ కప్పులో ఏదో పౌడర్ కలుపుతున్నాడు. నాలుగవఫోటో అతను దానిని త్రాగుతున్నట్లుంది.

ముకుందం వాటిని చూసి. "వాటీజ్ దిస్? ఏమిటిదంతా?" అడిగాడు.

"సరే! ఇది చూడండి" అంటూ వంశీమోహన్ రెండు కాగితాలు అతనికందించాడు. అవి రెండు జి హెచ్‌లో పిజిషియన్ అయిన డాక్టర్ బోస్ రిపోర్టులు. అందులో ఒక రిపోర్టులో, బాటిల్‌తో వున్న టీ మామూలు టీ అని, అందులో టీ, పాలు, పంచదార తప్ప ఇంకేమీ లేదని రిపోర్ట్.

రెండవ రిపోర్టులో కప్పులో మిగిలివున్న టీ లో, టీ తో పాటు. ఆర్సెనిక్ పార్టికల్స్, దానికి ఆంటిడోట్స్ కూడా వుందని రిపోర్ట్.

"ఇదంతా ఏమిటి? నాకేమీ అర్థంకావటం లేదు." ముకుందం ఒకొరొకరిని క్రూరంగా చూస్తూ అన్నాడు.

"సారీ! ముకుందంగారూ, డాక్టర్ విశ్వనాథ్ గారిని, మిసెస్ నందినిగారిని, మర్డర్ ట్రాప్‌లో ఇరికించా లనుకున్న మీ కుట్ర ఫలించలేదు. అంతేకాదు, నేను డాక్టర్‌ని కాదు. క్రైంబ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వంశీమోహన్‌ని. మిమ్ముల్ని అరెస్ట్ చేస్తున్నాను." అంత వరకు మన సత్యశాస్త్రవేత్తగా అభినయించిన వంశీమోహన్ అన్నాడు.

"ఎందుకు?" ముకుందం ధైర్యాన్ని తెచ్చుకుని అన్నాడు.

"మీరు ఆత్మహత్య చేసుకుంటున్నందుకు, దాన్ని హత్యగా నిరూపించి, ఆ నేరాన్ని నందిని, విశ్వనాథ్ లపై రుద్దాలనుకున్నందులకు మిమ్ముల్ని అరెస్ట్ చేస్తున్నాను."

"అందుకు మీవద్ద రుజువేముంది?"

"నందిని మీకు విషమిస్తుందని మీరు విశ్వనాథ్ గారితో అన్నారు. పోలీస్ డాక్టర్ మధుసూధనం ఆ టీని పరీక్షకై పంపించాడు ఆ పోటో ఒకటుంది. నందినిగారు మీకు టీ ఇచ్చిన తరువాత మీరందులో ఆర్సెనిక్ కలుపుకుని త్రాగుతుండగా ఒకఫోటో తీసాం. కప్పులో అడుగున మిగిలిన టీని పరీక్షకు పంపితే అందులో ఆర్సెనిక్ వుందని తేలింది. ఈ రెండురోజుల్లో మీరు తేరుకోడానికి

అసలు కారణం,ఆర్సెనిక్ మీపై పనిచేయ కూడదని మధు సూధనంగారు మీకు ఆంటీడోట్ టీలో కలిపి ఇవ్వడమే. అన్నింటికంటే ముఖ్యమయింది ఇది "వంశీమోహన్ ఒక టేప్ రికార్డ్‌ను చూపిస్తూ అన్నాడు.

"డాక్టర్ విశ్వనాథ్‌తో మీరన్నదంతా, ఇప్పటి మన సంభాషణా అంతా ఇందులో రికార్డ్ అయింది. అది విన్న తరువాతే సాక్ష్యాలు సంపాదించడానికి నేనూ, డాక్టర్ మధుసూధనం ఇక్కడికి వచ్చాం. మీ సెక్రెటరీ కూడా నిజం ఒప్పుకున్నాడు"

ఆ ఫోటోలు, టేప్ రికార్డర్, సెక్రెటరీ తప్పుని ఒప్పుకోవడం అన్నీ చూసి, ముకుందం నేరాన్ని ఒప్పు కుంటూ వాఙ్మూలమిచ్చాడు. వంశీమోహన్, అతణ్ని అరెస్ట్ చేసి, స్టేషన్ నుండి తెప్పించిన జీపులో ఎక్కిం చాడు.

"థాంక్యూ ఇన్స్‌పెక్టర్" డాక్టర్ విశ్వనాథ్ కృతజ్ఞతగా అన్నాడు. నందిని కూడా కృతజ్ఞతా పూర్వ కంగా అతని వైపు చూసింది.

"ఇటీజ్ ఆల్ రైట్."

"ఒక్కమాట." విశ్వనాథ్ సందేహంగా అన్నాడు

"ఏమిటి"?

"ఆ టేప్ రికార్డ్"

"ఓహ్! అదా"! ఇన్స్‌పెక్టర్ గలగలా నవ్వుతూ అన్నాడు." "అతణ్ని ఒప్పించడానికి నేను పన్నిన వల. అంతే" అంటూ జీపునెక్కాడు. జీపు కదిలింది.

విశ్వనాథ్, నందినీలు సజలనయనాలతో జీపు వెళ్తున్న వైపు చూస్తూ వుండి పోయారు.

✳

పాఠకుల ప్రశ్నలు

పొన్నలగడ్డ రమాదేవి, రాజమండ్రి.

శ్యామ్ జీ! దేశం సౌభాగ్యవంతం కావాలంటే ఏమి చేయాలి?

ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో పరిశ్రమలు విరివిగా నెలకొనాలి. ప్రభుత్వం తన ఆదాయం ఎక్కువగా తన స్వంత వనరుల ద్వారా సమకూర్చుకోవాలి కాని, ప్రతి దానికి 'టాక్స్' విధించి ప్రజలను పిల్చి పిప్పి చేయ కూడదు. ఈ రెండూ చేయనినాడు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా, జాతి సౌభాగ్యవంతం కాజాలదు.

కుమారి ఆర్. మీనా, కాకినాడ—3.

ఒక కథను ప్రచురించటానికి పంపించిన ఎన్ని రోజులకు పడుతుంది.

సుమారు 6 నెలలు పట్టవచ్చును.

పి. *బదరీ నారాయణరావు, విజయవాడ—11.*

శ్యామ్, అన్నయ్యా! మన "ఆపన" లో కథలు రాసే శ్యాంబాబుగారు, మీరు ఒకరేనంటాను. కాదా?

మీ పరిశోధన తప్పు అంటాను.

మంజూష, గుంటూరు.

"అపరాధ పరిశోధన సప్లిమెంట్" లో కేవలం శీర్షికలు ప్రచురిస్తే మాకు దాచుకోవటానికివీలుంటుంది?

"సప్లిమెంట్"ను అందరూ చదివి, దాచుకోవ

టానికి వీలుగానే ప్రచురిస్తున్నాము. డిటెక్టివ్ సాహితీ ప్రియులు చదివి గర్వించదగ్గ నవలలు అందించాలని మా ప్రయత్నం. ఇందులో ఏవో కొన్ని శీర్షికలు ప్రచురించ టానికి వీలుపడదు.

కూచిభొట్ల శ్రీనివాసశాస్త్రి, గుడివాడ

ఎడిటర్జీ! 'రచయితతో బాతాఖానీ' శీర్షికను మళ్ళీ ఎప్పుడు ప్రవేశ పెడతారు?

ఆ శీర్షికను తిరిగి త్వరలో ప్రారంభించ బోతున్నాము.

జి. ఎస్. బాబు, గుంటూరు.

గురువుగారూ! మీ ఖుట్టాసురుని మీద కేసు పెడ తాను. నా తరపున మీరు వాదిస్తారా?

నాకేం అభ్యంతరం లేదు—ఆతర్వాత ఖుట్టయ్య చేసే పని మీరు చేసిపెడతానంటె!

సి. స్వరాజ్యలక్ష్మి, గుడివాడ.

ఎంత ప్రయత్నించినా ఒక్కొక్కసారి తలచిన పనులు నెరవేరవు. ఎందుకండీ?

తలచిన పనులన్నీ నెరవేరితే, మానవుడే దేవుడై కూర్చుంటేవాడుకదా!

మేడా విశాలాక్షి, విశాఖపట్టణం.

శ్యామ్జీ! 'లేఖలు' శీర్షికకు, మేము రాసే వుత్తరాలు మీకు ఎప్పటిలోగా చేరాలి?

10 వ తేదీలోగా మాకు అందేటట్లు పంపాలి.

బి. ఎస్. శంకరరావు, పామిడి.

లోగడ నేను "అపన''కు కొన్ని జోక్స్ పంపాను. మీరు వాటిని ప్రచురించక పోవడం, అదికూడా జోకేనా?

మీ జోక్ లు హాట్ కేక్ లై వుంటాయి. వాటిని ఖుట్టాసురుడు మాయంచేసి వుంటాడు.

క్రైమ్‌లో తమాషాలు

అడుగు జాడలలో—??

(మొదటి బహుమతి రు. 10/-లు పొందిన రచన.)

ఒక నియర్ పిక్‌పాకెటర్ పాపారావు, తన ఏడేళ్ళ కొడుకుతో షికారుగా సినిమా టాకీసువద్దకెళ్ళి, ఓ అరగంట ఉండి తిరిగి ఇంటికి వచ్చాడు. వచ్చాక తండ్రితో కొడుకు—

"నాన్నా ! నా దగ్గిర పది రూపాయిలున్నాయి" అన్నాడు.

"ఎక్కడివిరా !" అన్నాడు తండ్రి ఆశ్చర్యంగా.

"నువ్వు పక్కాయన జేబులోంచి తీశావుగా ! అదేమో నేను నీ జేబులోంచి తీశా!" అన్నాడు గర్వంగా, నోటు తీసిచూపుతూ కుమారరత్నం.

—హెచ్. వి. ఎస్. సుబ్రహ్మణ్యం, మౌలాలి.

నేను హంతకుణ్ణి?

(రెండవ బహుమతి రు. 5/-లు పొందిన రచన.)

"అవును. ఈ హత్య నేనే చేసాను!..........కాని నా మాట ఎవరు నమ్ముతారు. అంతా నన్ను పిచ్చివాడంటారు. కాని నా మనస్సుకు తెలుసు, నేను చేసిన పాపమేమిటో. అసలు ఆ రోజు—

"విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు" ఈ నినాదాలతో కాలేజీ గ్రౌండ్ అంతా మారు మ్రోగుతోంది,

క్లాస్ రూములకు వెళ్ళకుండా ఉన్నవారు, వెళ్ళే వారిః నయాన లొంగదీస్తున్నారు. మా గ్రూపులీడరును కాబట్టి నేను నాయకత్వము వహించక తప్పలేదు. నారాయణను రామును, అబ్దుల్ ను, జాన్సన్ ను నిలిపాను.

ఆఁ అక్కడ వస్తున్నది ఎవరు? సుధాకర్ అవును. వాడే పుస్తకాల పురుగు. లెక్చరర్ లకు ప్రియశిష్యుడు. వాడు నా : ··ట వింటాడా, ఏమో?

"ఏయ్! సుధాకర్ ఆగరా, ఎక్కడకు వెళ్తున్నావు? ఇంత మంది యిక్కడ నిలబడి ఉంటే పెద్ద చదువుల రావు మాదిరిగా లోపలకు దూసుకు వెళ్తున్నావు. నీవు అసలు ఆంధ్రుడవేనా? చెప్పరా" అన్నాను.

"ఆనంద్! నన్ను ఎందుకురా అనవసరంగా అనవసర గొడవల్లోకి లాగుతారు? చదువుకు చదువు నష్టం, యింట్లో చీవాట్లు ఎందుకురా? ఆ ఉక్కు ఫ్యాక్టరీ గొడవ లేవో మన రాజకీయ నాయకులున్నారు, వాళ్ళ తిప్ప లేవో వాళ్ళు పడతారు. మనము చేసి మాత్రము ఒరిగేది ఏముందిరా" అంటూ వెళ్లబోయాడు.

నాకు ఒళ్లు మండింది. చొక్కా పట్టుకొని లాగి, "అయితే మేమంతా దద్దమ్మలమనుకున్నావట్రా. ఏ పని చేయాలన్నా యూనియన్ ఉండాలి? నీలాంటి వాడు ఒక్కడుంటే చాలురా, అంతా నాశనం కావటానికి? లెక్చ రర్ లను కాకా బట్టడానికి యింతకన్న మంచి సమయము చిక్కదనా వెళ్తున్నావు" అంటూ ముందుకు తోసాను.

తూలి పడబోయి, నిలదొక్కుకొని. "ఆనంద్! నా గొడవలో నన్ను వదలండిరా. ఒక్క సంవత్సరము నాశనమైతే నా కుటుంబము ఏ మవుతుందో నీకు తెలుసు కదరా! దయచేసి నన్ను వదలండిరా, నీకో నమస్కారం

పెడతాను" అంటూ చేతులు జోడించి, కాలేజీవైపు నడిచాడు సుధాకర్.

అంతే! నాకు చెప్పలేనంత ఆవేశ మొచ్చింది. "లాగండిరా యివతలకి'' అన్నాను, మరుక్షణము పది చేతులు ఆ జీవాన్ని కాపౌండు బయటికి లాగేశాయి. క్రిందపడ్డ సుధాకర్ మెల్లిగా లేచి, బట్టలు దులువుకొని, ప్రక్కనే చెల్లా చెదురుగా పడివున్న పుస్తకాలను తీసుకొని, వెనక్కి తిరిగి చూడకుండా యింటి ముఖము పట్టాడు

ఉత్సాహము పట్టలేక "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అన్నమాట నా నోటుంట వెలువడింది. వెంటనే వందలాది కంఠాలు తోడు పలికాయి.

మరుసటి రోజు శనివారం వీధుల వెంబడి ఊరేగింపుకు వెళ్లవలెనని నిశ్చయించుకున్నాము. ఊరేగింపుకు రావటానికి యిష్టపడని వారిని తీసుకొచ్చే బాధ్యత వారి గ్రూపులీడరులు వహించాలని నిర్ణయించడమైనది. సుధాకర్ ని తీసుకువచ్చే బాధ్యత నాపై పడింది. రానంటున్నా వినకుండా ఊరేగింపుకు లాక్కొని వచ్చాను.

ఊరేగింపు మొదలైంది. నినాదాలు మారు మ్రోగినాయి కాలేజీ కాంపౌండ్ దాటి కోర్టు, సినిమా హాల్సు, కలక్టరాఫీసు, బజారులన్నీ తిరిగి, చివరికి రైల్వే స్టేషను చేరుకొన్నాము.

రైలును ఆపడానికి ప్రయత్నించాము. రైల్వే అధికారులు, రైల్వే పోలీసులు అడ్డుకొన్నారు. అంతే. మరుక్షణము ఎవరో మాట వరసకు సిగ్నల్స్ పీకెయ మన్నారు. సిగ్నల్స్ క్షణంలో రూపు మాసినాయి. ఈ లోపల పోలీసు వ్యానులు రావడం జరిగింది.

విద్యార్థులను చెదర గొట్టేందుకు లాఠీచార్జి చేశారు. కాని ఫలితము శూన్యమైంది. బాష్పవాయువు ప్రయోగించారు. బదులుగా స్టూడెంట్స్ రాళ్ళు విసిరారు. ఒకరాయి వెళ్లి ఎస్. ఐ. కి తగిలింది. అంతే! ఫైరింగ్ ఆర్డర్ యిచ్చారు.

స్టూడెంట్స్ అందరూ తలోక వైపు పరుగెత్తారు. ఎదురుగా కన్పించే రెస్టారెంటులోకి దూరి తలుపులు బిగించుకున్నాము. ఇంతలో తలుపు చప్పుడైంది తలుపు. తెరవ లేదు. "ఆనంద్.... ఆనంద్" అనే పిలుపు వినబడింది.

"అవును. అది సుధాకర్ గొంతే. సందేహములేదు. రాస్కెల్! నిన్న మనని కాదని క్లాసులోకి వెళ్ల బోయాడు చావనీ బయటనే" అంటూ తలుపు తెరవ బోయిన వాడిని కూడా ఆపి వేసారు.

పది నిమిషాలు గడిచాయి. బయట ఏమీ గొడవ లేదను కొంటాను. అంతా నిశబ్దముగా ఉంది. ఒక్కొక్కరే బయటకు వెళ్లడం మొదలు పెట్టారు. నేను మెల్లిగా బయటకు నడిచాను.

అంతే. ఎదురుగా సుధాకర్ శవము రక్తపు మడుగులో పడి వుంది. నా మనస్సు చెదిరి పోయింది.

నిన్న సుధాకర్ని స్ట్రైక్‌లోకి లాగింది, ఈ రోజు రానన్న వాడిని మృత్యువు ముఖములోనికి లాగింది నేను. అంతే కాదు. మానవుడు ఎవరూ చేయలేనటువంటి కిరాతకము చేసాను. చావు తప్పించుకో జూచి, రెస్టారెంటు లోనికి రాబోతే, రానివ్వక తలుపు తియ్యలేదు.

సుధాకర్ని నేనే చంపాను! అవును నేను హంతకుణ్ణి! కాని నా మాట ఎవరు నమ్ముతారు?

—సూర్యచంద్రబాబు, ఏలూరు.

పోటీ నెం 34

1 ఒక వ్యక్తి కోడ్‌లో INDIA వ్రాయాలంటే HOEJB అని వ్రాస్తాడు. అలాగే OBOJQBU అని వ్రాస్తే అర్థం ఏమిటి?

—మంజూష, గుంటూరు-2.

2 ఒక ప్రముఖ రచయిత పేరులోని అక్షరాలన్నీ తిరగ బడ్డాయి వాటిని సరిచేసి, ఆ రచయిత ఎవరో చెప్పగలరా?

—"వ కు టి రా కో గ ం డ వు టుం టి బ"

—జొన్నలగడ్డ రమాదేవి, రాజమండ్రి.

3 దేహమెల్ల కళ్ళు—దేవేంద్రుడు కాదు,
నరుడి వాహనము తేంది—నడిచి పోలేడు,
తనకు జీవము లేదు—ఇతర జీవులను చంపు,
దీని భావమేమి 'అవన' పాలకేశా!!

—కె. శశికళ, గుంటూరు-2.

4 7, 11, 13 ల చేత ఖచ్చితంగా భాగింపబడే ఆరు స్థానాల సంఖ్యను చెప్పుకోండి చూద్దాం!

—ఎస్. వి. ఆర్. సుందరరావు, వాల్తేరు.

[పై శాలుకు సమస్యలకు మీ జవాబులు ఒక (పోస్ట్) కార్డుపైన వ్రాసి యీ నెల 15 వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. కరెక్టుగా వ్రాసిన వారి పేర్లను జనవరి' 74 నెల సంచికలో ప్రకటించగలము —ఎడిటర్.]

పోటీ నెం. 32 [జవాబులు]

(1) 987654321

123456789

864197532

---

(2)

85	95	80	110	130
160	99	98	103	40
30	104	100	96	170
155	97	102	101	45
70	105	120	90	115

(3) 1. స్మరణము. (జ్ఞాపకశక్తి) 2. కారణము. 3. భరణము. 4 చరణము. 5. హరణము. 6. మారణము. 7. హిరణ్యము (బంగారము.)

(4) నమశివాయ.

[స్థలాభావం చేత పాఠకుల పేర్లు ప్రచురించలేక పోయినందుకు చింతిస్తున్నాము. —ఎడిటర్.]

Phone: 3317[illegible]
G.[illegible] R. GUPT[illegible] [illegible]RCULATION LIBRARY
[illegible] 7th M[illegible]in Road,
S[illegible], BA[illegible]GALORE-21.

కుషన్డ్ కుర్చీలో వెనక్కి వాలి లత తన కెదురుగా కూర్చున్న లాల్ వైపు చూసింది. లాల్ సిగరెట్ వెలిగించి పొగ వదుల్తున్నాడు.

"లాల్, బిజినస్ మహా డల్ గా వుంది!" అందామె.

"ప్రజలు సుఖంగా బ్రతుకుతున్నందుకు మనం సంతోషించాలి!" అన్నాడు లాల్.

"షటప్, యూ పూల్! మన బిజినెస్ డల్ కావడానికి కారణం నువ్వే! మునుపటిలా కష్టపడ్డం మానేశావు! యూ హేవ్ బికమ్ ఎ లేజీ ఫెలో!" అరిచిందామె

"మునుపు కష్టపడి పని చేశానని ఒప్పుకొన్నందుకు-థాంక్స్!" అన్నాడు చిర్నవ్వుతో.

ఆమె కాస్త ముందుకు వంగి, "లాల్, పది రూపాయల నోటుకి చిల్లరుందా?" అని అడిగింది. అతను ఒక అయిదు, అయిదు ఒక రూపాయినోట్లు ఆమెకిచ్చాడు. వాటిని ఆమె హేండ్ బాగ్ లో పడేసుకుంది. టేబుల్ మీదున్న ఉత్తరాలను చూస్తూ కూర్చుండి పోయింది.

"లతా, నోటివ్వ లేదు!"

"లాల్, డోంట్ బాదర్! ఐపి పెట్టి పారిపోనులే!"

విసుగ్గా లాల్ కుర్చీలోంచి లేచి పక్కగదిలో వున్న తన టేబుల్ వద్దకు వెళ్ళాడు.

బయటి నుంచి జోళ్ళచప్పుడు వినబడింది. కాస్సేపట్లో ఒక యువతి గుమ్మంలో నిలబడింది. లత ఆమె వైపు సూటిగా చూసి కళ్లు చిట్లించి "కమిన్!" అన్నది.

యువతి లోపల కొచ్చింది. ఖాళీగా వున్న కుర్చీలో కూర్చుని లత వైపు వింతగా చూసింది. లత బరువు 80 కిలోలు పైనుంటుంది. గున్న ఏనుగులా వుంటుంది.

"కమాన్, ఏం కావాలి?"

"నేను ఫ్రెంచ్ ఫరమ్‌లో పని చేస్తున్నాను!" అందాయువతి.

"కంచీపురంలో ఎక్కడ?" అడిగింది లత.

"కంచీపురం కాదు, ఫ్రెంచ్ ఫరమ్!" అంది యువతి నవ్వుతూ.

"ఐ యామ్ సారీ, ప్రొసీడ్!"

"నా పేరు విమల. మా అక్కయ్యకి 28 ఏళ్లు దాటాయి. ఇంకా పెళ్లి కాలేదు."

"కొందరికి ఆలస్యంగా పెళ్లవుతుంది!"

"ప్లీజ్! నేను చెప్పేది పూర్తిగా వినండి. ఎన్ని పెళ్లి సంబంధాలో వచ్చాయి. ఎందరో యువకులు వచ్చి అక్కయ్యను చూసి వెళ్లారు. ఎందువల్లనో అందరూ వద్దన్నారు!"

"అక్కయ్య వాళ్లకు నచ్చలేదేమో!"

అక్కయ్య చాలా అందంగా వుంటుంది. పియూసీ పాసైంది. నాన్న బెంగ పెట్టుకొని మంచం పట్టాడు. మీరు అక్కయ్యకి పెళ్లి అయేటట్టు చూడాలి!"

లత కిచ కిచ నవ్వింది.

"పెద్దవనే! పెళ్లి చేసి చూడమన్నారు పెద్దలు! మిస్ విమలా, అక్కయ్య పెళ్లి గురించి నీ కింత బెంగ ఎందుకు?"

"అక్కయ్య పెళ్లి అయితే గాని నా పెళ్లి కాదు!" అందామె సిగ్గుతో.

లత ఆమె వైపు చూసి పెద్దగా నవ్వింది. లత మూతి వెడల్పయినది. అరటి పండును అడ్డంగా నోట్లోకి నెట్టి తినగలదామె.

"వందరూపాయలు మాకు అడ్వాన్స్ ఇవ్వాలి. ఈ కేసులో మేం ఎన్నిరోజులు పని చేయవల్సి వస్తుందో చెప్పలేను రోజుకి వందరూపాయలు నువ్విచ్చుకోవాలి!"

విమల కుర్చీలోంచి లేచింది.

"అంత డబ్బు నా దగ్గర లేదు!"

"ఎంత ఇస్తావు?"

"యాభై రూపాయలు అడ్వాన్స్ ఇస్తాను. అక్క కి పెళ్లి నిశ్చయమైతే మరో 450 ఇస్తాను. ప్లీజ్ నాకు సహాయపడండి!"

"ఆ యాభై ఇలా ఇయ్యి చూద్దాం!"

విమల ఒక వందరూపాయల నోటును లతకిచ్చింది. లత దాన్ని దాచుకుంది.

"మీ ఫాదర్ పేరు?"

"నాకు యాభై రూపాయలు ఇవ్వండి."

"డోంట్ బాదర్, తర్వాత నువ్వు నాలుగొందలే మాకియ్యి!"

"నా దగ్గర వేరే డబ్బు లేదు. ఆ యాభై నాకు కావాలి!"

లాల్ గబగబా గదిలోకి వచ్చాడు. అందంగా వున్న విమలని చూసి విజిల్ వేశాడు.

"లాల్ వందరూపాయల నోటుకి చిల్లరుందా?" అడిగింది లత.

"వుంది"

"ఇలా ఇయ్యి."

"ఫస్ట్ నోటియ్యి!"

లత బాగ్‌లోంచి నోటు తీసింది. అతని వైపు అదోలా చూస్తూ నోటును విమలకిచ్చింది.

"ఇదుగో నా నోటు. అతని దగ్గరనుంచి చిల్లర తీసుకో."

విమల వందరూపాయల నోటును లాల్ కిచ్చింది.

"నీకెంత రావాలి?" అడిగాడు లాల్.

"యాభై ఎడ్వాన్స మీ కంపెని కిస్తున్నాను. నాకు తతిమ్మా యాభై రావాలి!"

లాల్ జేబులోంచి అయిదు పదులు తీసి ఆమెకిచ్చి విజిల్ వేస్తూ బయటకు నడిచాడు.

"గవ్ మి ది అడ్వాన్స!" అంది లత.

"అతని దగ్గర యాభై వుందిగా!" అంది విమల.

"అది నాది," అర్చింది లత.

విమల బయటకు పరుగెత్తింది. మెట్లు దిగుతున్న లాల్‌ని అడిగింది

"నాకు యాభయ్యే ఇచ్చారు?"

"తతిమ్మా యాభై యడ్వాన్సగా వుంచుకున్నాను."

"యడ్వాన్స ఇమ్మంటోందామె!"

"డర్టీ మైసర్, స్క్రీమింగ్ రోగ్!" అంటూ లాల్ నలభై ఇచ్చాడు.

"ఇంకో పదివ్వండి."

"నా పదిరూపాయలు ఆమె వద్ద వుంది ఈ నలభయ్యీ ఆమెకిచ్చి, నా పది కలుపుకో మను. యాభై అవుతుంది"

విమల థాంక్స చెప్పి గదిలోకి తిరిగొచ్చింది. నలభై రూపాయలను టేబుల్ మీద పెట్టింది

"పది తక్కువ!" అంది లత.

"ఆయన పది మీ దగ్గరుందట!"

"థర్టీ థౌజండ్!" అంటూ ఆత డబ్బును దాచుకుంది.

"మా నాన్న పేరు అర్ధనారి అయ్యర్."

"మీ అడ్రసు చెప్పు."

"నంబర్ 10-బి, సాగర్ స్ట్రీట్."

"ఆల్ రైట్. మేం పని ప్రారంభిస్తాం. తలిమ్మా డబ్బు రెడీగా వుంచుకో!"

*　　*　　*

సిగరేట్ షాప్ ముందు లాల్ నిలబడ్డాడు. ప్రక్కనే విమల ఇల్లుంది. చార్మినార్ సిగరేట్ పీలుస్తూ అతను నలువైపులా చూశాడు. సాగర్ స్ట్రీట్ సముద్రానికి దూరంగా వుంది. రోడ్డు కిటూ అటూ చిన్న ఇళ్లు ఇళ్ళున్నాయి మధ్య తరగతి కుటుంబాలు జీవిస్తూ వుండాలి.

ఒక రిక్షా విమల ఇంటిముందు ఆగింది. ఒకామె కిందికి దిగింది. పోలికలను బట్టి ఆమె విమల అక్కయ్య అయి వుండాలి, అనుకున్నాడు లాల్. పొడుగ్గా పచ్చగా వుంది. అందమైన రూపం. ఇంత అందంగా వున్న ఆమెకు పెళ్ళి కాక పోవడం విచిత్రంగా వుంది

ఆమె లోపలకు వెళ్ళి పోయింది. లాల్ రోడ్డు దాటి పేవ్ మెంట్ మీద మెల్లిగా నడవసాగాడు. వైట్ పాంట్, వైట్ స్లాక్, కండలు తిరిగిన శరీరం లాల్ ది.

*　　*　　*

రెండు రోజుల తర్వాత పొద్దుట పదింటికి విమల ఇంటి ముందు లాల్ టాక్సి దిగాడు. అతని పక్కనే ఒక వృద్ధుడున్నాడు.

"లాల్ గారూ!" అన్నాడు వృద్ధుడు.

"షటప్, నువ్వు నా ఫాదర్ లా నటించాలి!" అన్నాడు లాల్.

"అవును.... అవును."

ఇద్దరూ లోపలకు వెళ్లారు, విమల వాళ్లను సోఫాలో కూర్చోమంది. పక్కగదిలోంచి అర్ధనారి అయ్యర్ నిరసంగా అడుగు లేస్తూ బయటకొచ్చాడు. ఒక కుర్చీలో కూలబడిపోయాడు. విమల లోపలకు పరుగెత్తింది.

"నా పేరు రామచంద్రన్. ఇతను మా ఆఖరి అబ్బాయి లాల్. ఇంజనీర్ గా పని చేస్తున్నాడు."

"మంచిది! విమలా, అమ్మాయిని తీసుకురా!" అరిచాడు అయ్యర్.

"నా భార్య పోయింది. హెడ్ మాస్టర్ గా పని చేసి రిటైరయ్యాను. నాకిద్దరు కూతుళ్లు పెద్దమ్మాయి వనజను మీరు చూస్తారు!"

కాస్సేపట్లో వనజను వెంటబెట్టుకుని విమల ముందు హాల్లోకొచ్చింది. ఇద్దరూ ఒక సోఫాలో కూర్చున్నారు. వనజ సిగ్గుతో తలను దించుకుంది. లాల్ చిరునవ్వుతో ఆమె కేసి చూశాడు.

"అమ్మాయి పాడుతుందా?" అడిగాడు వృద్ధుడు.

"వీణ వాయిస్తుంది," అన్నాడు తండ్రి!

విమల విచిత్రంగా లాల్ ని గమనిస్తోంది. ఆమె లోపలకు వెళ్లింది. కాసేపట్లో కాఫీ పట్టుకొచ్చి అందరికి ఇచ్చింది. కాఫీ సేవించాక అర్ధనారి అయ్యర్ మాటల్లోకి దిగాడు.

"మూడు వేలు కట్నం ఇవ్వగలను పెళ్లి చక్కగా చేయించగలను."

"మీకు అభ్యంతరం లేకపోతె నేను, మీ అమ్మాయితో కాస్సేపు మాట్లాడాలి!" అన్నాడు లాల్.

"నా గదిలో కెళ్ళి మాట్లాడు బాబూ," అన్నాడు

అయ్యర్.

లాల్ పక్కగదిలోకి నడిచాడు. వనజ వచ్చి అతని ఎదురుగా నిలబడింది.

"మిస్ వనజా, నేను నిన్ను పెళ్లాడానికి రాలేదు. ఇంతకాలం నీకు పెళ్ళి ఎందుకు కాలేదో కనుకోడాని కొచ్చాను!" అన్నాడతను తగ్గు స్వరంలో.

ఆమె ఆశ్చర్యంగా అతని వైపు చూసింది.

"ఎవరేనా నిన్ను ప్రేమిస్తున్నారా?"

"నాకు తెలియదు," అందామె.

"పోనీ ఎవర్నైనా నువ్వు ప్రేమిస్తున్నావా?"

"లేదు!"

"నేను ఏపని మీద వచ్చిందీ నీ తండ్రికి తెలియడం అనవసరం." అని లాల్ బయటికి నడిచాడు.

లాల్ అతని తండ్రిలా నటిస్తున్న వృద్ధుడు లేచి నిలబడ్డాడు "ఆలోచించి మీకు చెబుతాం." అన్నాడు వృద్ధుడు.

వాళ్ళిద్దరూ సెలవు తీసుకుని బయటఆగివున్న టాక్సీ ఎక్కారు. టాక్సీ కదిలింది

* * *

"శ్రీలాల్ గార్కి,

పెళ్ళి ఉద్దేశంతో మీరు వనజ ఇంటికి వెళ్లారని నాకు తెలిసింది నేను మీ శ్రేయస్సు కోరేవాడ్ని. వనజ మంచిది కాదు కొంతమందితో ఆమెకు అక్రమ సంబంధం వుంది ఆమెను పెళ్ళాడితే మీరు సుఖపడరు. ఇటుపైన మీ ఇష్టం.

మీ వెల్ విషర్."

అత ఉత్తరాన్ని చదివి లాల్ వైపు సూటిగా

చూసింది.

"ఈ ఉత్తరం ఎలా వచ్చింది?"

"ఎవరో మనశాక్స్‌లో పడేశారు!" అన్నాడులాల్.

ఆమె కుర్చీలో వెనక్కి వాలి తిరుగుతూన్న ఫాన్ వైపుచూస్తోంది.

"లతా, ఆలోచించి నీ బుర్రపాడు చేసుకోకు? ఈ ఉత్తరం ఎవరు రాశారో కనుక్కోవాలి ఇటువంటి ఉత్తరాలు అనేక మందికి వెళ్ళుంటాయి. పిల్లనచ్చినా ఈ ఉత్తరాల మూలంగా అనేక మంది ఆమెను వదిలేసుకుని వుంటారు," అన్నాడతను.

"నిన్ను పెళ్ళాడ్డం ఇష్టం లేక ఈ ఉత్తరం ఆమే రాసిందేమో!" అంది లత.

"సిల్లీ యువర్ బ్రెయిన్ ఈజ్ మిస్ ఫైరింగ్!" అన్నాడు లాల్ కుర్చీలోంచి లేస్తూ

* * *

సాయంత్రం నాలుగు దాటింది. రోడ్డు వారగా నిలబడి లాల్ తనకొచ్చిన ఉత్తరాన్ని చూస్తున్నాడు. తెల్ల కాగితం మీద క్వింక్ బ్లాక్ ఇంక్ పెన్‌తో రాయబడింది. అతను ఆలోచిస్తూ వినుల ఇంటి వైపు నడిచాడు. అప్పుడే వనజ ప్లాస్టిక్ బాగ్ పట్టుకుని బజారుకి వెళ్తుంది. లాల్ గబ గబా అడుగులేసి ఆమె పక్కకు చేరాడు.

"మీరా!" అందామె

లాల్ నవ్వుతూ ఆమెకేసి చూశాడు.

"వనజా, ఎవరేనా నిన్ను వెంటాడుతూ వుంటారా?"

అతని మాటలు అర్థంకానట్టు ఆమె కళ్ళు చిట్లించింది.

"నువ్వు అందంగా వుంటావు మీలాంటి యువతి వెనక అనేకమంది యువకులు వస్తారు!''

"ఒకతను నా వెనక రావడం గమనించాను."

"అతను ఎవరో తెలుసా?"

"పేరు తెలియదు అతను ఇదే వీధిలో 60 నంబరు ఇంట్లో వుంటున్నాడు.''

"అతను నీతో ఎప్పుడైనా మాట్లాడేవా?"

"లేదు, నన్ను చూసి నవ్వుతూ వుంటాడు!''

లాల్ వెనక్కి తిరిగాడు రోడ్డు దాటాడు 60 నంబరు ఇల్లు అటు వైపునే వుండాలి రోడ్డమ్మట నడుస్తున్నాడు నంబర్లు చూస్తూ

ఒక డాబా ఇంటి ముందు అతను ఆగాడు లోపల నుంచి ఒక యువకుడు పరుగెత్తుకొచ్చి లాల్ వైపు చూస్తూ నిలబడ్డాడు.

"మిస్టర్!" పిల్చాడు లాల్.

అతను మెట్లుదిగి కిందకొచ్చాడు. లాల్ అతని భుజం మీద చెయ్యి వేశాడు. అతను సన్నగా పొట్టిగా వున్నాడు. బలహీనుడు

"నీతో మాట్లాడాలి?''

"దేన్ని గురించి?"

"నీ ఉత్తరాన్ని గురించి!" అన్నాడు లాల్ అతని ముఖాన్ని గమనిస్తూ.

"ఉత్తరాలేమిటి?"

"సంతకం లేనివి, అకాశరామన్న లేఖలు?''

"నేనెవరికీ రాయలేదే."

"దగ్గరలో పార్కుంది. అక్కడ మాట్లాడుదాం, పద. ఇక్కడ ఏదేనా అల్లరి జరిగితే నీ పెద్దలు నిన్ను

తిడ్తారు!''

లాల్ పార్క్ వైపు కదిలాడు. పక్కనే అతను అడుగులు వేయ సాగాడు.

పార్కులో చల్లటి గాలి వీస్తోంది. ఎక్కువగా ప్రజలు లేరు. ఒక సిమెంట్ సోఫాలో ఇద్దరూ ప్రక్క పక్కనే కూర్చున్నారు. జేబులోంచి ఉత్తరాన్ని లాల్ బయటకు తీశాడు.

"ఈ ఉత్తరం ఎందుకు రాశావ్?" గర్జించాడు లాల్.

వణుకుతూన్న చేతుల్తో అతనా ఉత్తరాన్ని తీసుకున్నాడు.

''నేను రాయ లేదు!"

"నాతో పోలీస్ స్టేషన్‌కిరా దస్తూరి నీదని రుజువు చేయిస్తాను "

''ఇంకెప్పుడు రాయను. క్షమించి నన్ను వది లేయండి!''

''ఇలా ఎంతమందికి రాశావు?''

''పెళ్ళిచూపులకు వచ్చినవాళ్ళందర్కీ రాశాను ''

"ఎందుకు ఇలా రాస్తున్నావు?"

''ఆమెకు పెళ్ళి కాకూడదని.''

''దానివలన నీకే మొస్తుంది?"

"ఆమెను నేను ప్రేమిస్తున్నాను.''

''ఆమె తండ్రితో చెప్పి వనజను నువ్వే పెళ్లాడ వలసింది!''

''ఆయనంటే నాకు భయం. ఆయన హెడ్ మాష్టర్‌గా వున్న స్కూల్‌లో నేను చదివాను. ఆ రోజుల్లో ఎన్నిసార్లో బెత్తంతో ఆయన నన్ను కొట్టారు.

పెద్దాడిని అయినా భయం నన్ను వదలలేదు,"
అన్నాడతను.

"నీ పేరు?"

"పేర్రాజు."

"మై డియర్ బాయ్, నువ్వు ప్రేమించిన వనజకి నువ్వు అన్యాయం చేస్తున్నావు ఆమె మంచిది కాదని ఉత్తరాలు రాసున్నావు. మూగ ప్రియుడిగా వడుంటే ఆమె నీకు ఈ జీవితంలో చిక్కదు"

"అయితే ఏం చెయ్యమంటారు?"

"మీ నాన్నగార్ని వెళ్లి మాట్లాడమను."

"నాన్న ఈ లోకంలో లేడు."

"అయితే నువ్వు పెళ్ళి మాపులకు వెళ్ళేటట్లు నేను సహాయ పడ్తాను వనజను. చూసి పెళ్ళాడ్తానను. ఆమె తండ్రి సంతోషిస్తాడు"

"థాంక్స్ సార్" అన్నాడు ఆనందంగా పేర్రాజు.

* * *

నవ్వుతూ విమల గదిలోకి వచ్చింది. వెడ్డింగ్ ఇన్విటేషన్లని లాకి, లాల్ కి ఇచ్చింది

"థాంక్స్! అక్కయ్య పెళ్ళి! పేర్రాజు నా బావ కాబోతున్నాడు! మీరు తప్పక రావాలి," అంది విమల.

"వస్తాంగాని,మా 450 వెంటనే ఇయ్యి!" అందిలత.

విమల హేండ్ బాగ్ తెరచి డబ్బిచ్చింది. డబ్బును లత జాగ్రత్తగా తనబాగ్ లో దాచుకుంది. విమలకు సెండాఫ్ ఇచ్చి లాల్ ఆఫీసు గదిలోకొచ్చాడు.

"రెండు వందలిలా ఇయ్యి!" అన్నాడు లాల్.

"తొందర పడకు. ఇవాళ శుక్రవారం. రేపు ఇస్తానులే!" అంది లత ఉత్తరాలను చూస్తూ.

(బహుమతి రు. 50/- లు)

I

రాజారావు, రమణమూర్తి లకు రెండు జాతి కుక్కలున్నాయి. ఒక రోజు అవి ండూ పోట్లాటకు దిగాయి.

పోట్లాట తీవ్రమైన స్థాయిలో గేసరికి రమణమూర్తి వాటిని ఒక కర్రతో అదిలించా కు కాని అలా అదిలించటంలో ప్రమాదవశాత్తు రణమూర్తి కర్ర రాజారావు కంటికి తగిలి, అతడి కన్ను పో

రాజారావు కోర్టుకెక్కి తన పోవటానికి రమణమూర్తి కారకుడు కనుక నష్ట పరిహార చెల్లించమని అడిగాడు

"నేను కుక్కలను అదలించాలని కర్ర ఉపయోగించాను కాని, రాజారావు కన్నుపోగొట్టాలని కాదు. అందుకు నేను బాధ్యత వహించను" అన్నాడు రమణ

M. N. GUPTA CIRCULATION LIBRARY
1020/1, 7th Main Road,
Vikramapuram, Bangalore-4.

మూర్తి.

మీరెలా తీర్పు చెప్తారు.

2

మదన్ ఒక స్టీమ్‌బోట్‌కు కెప్టెన్.

ఒక ప్రయాణంలో అతనికి హఠాత్తుగా మరో స్టీమ్‌బోట్ ఎదురైంది. అందులో 25 మంది వరకూ పాసింజర్స్ ఉన్నారు. ఆ కోర్స్‌లోనే వెడితే ఆ బోట్‌ను గుద్దటం ఖాయం. అది తప్పించుకోవాలంటే కోర్స్ మార్చటం ఒక్కటే మార్గం.

కాని ఆ రెండవ వైపున ఒక చిన్న పడవ ఉంది. అందులో ఇద్దరు బెస్తవాళ్ళున్నారు. మొదటి బోట్‌ను తప్పించుకుంటే ఈ పడవను అదృష్టం బట్టి తప్పించుకోవచ్చు, అనుకొని కెప్టెన్ మార్గం మళ్ళించాడు.

అలా చేయటంలో స్టీమ్‌బోట్‌ల ప్రమాదం తప్పిపోయింది కాని, బెస్తవాళ్ళున్న పడవ తప్పించుకోవటం అసాధ్యమై అది మునిగిపోయింది.

అది నేరమని పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు.

"ఎలా జరిగినా నేరం నేరమే" అన్నారు ప్రాసిక్యూటర్.

"నేను పడవను ముంచటానికి ప్రయత్నించలేదు. నేను మార్గం మళ్ళించకపోతే 25 మంది నిష్కారణంగా మరణించేవారు నా బోట్‌లోని పాసెంజర్స్‌కూ ప్రమాదమే. అక్కడ మరో మార్గం లేదు." అని వాదించాడు కెప్టెన్.

మీరేలా తీర్పు ఇస్తారు?

3

"మీరు కాన్సర్‌తో బాధపడుతున్నారు, ఎక్కువ కాలం బ్రతకరు. మహా అయితే అయిదారు నెలలు బ్రతకవచ్చు. మీరు చేయదలచిన పుణ్యకార్యాలేవైనా ఉంటే ఇప్పుడే చేయండి." అన్నాడు డాక్టర్ జోషి

పేషంట్ గుండె ఆగి అక్కడికక్కడే మరణించాడు షాక్‌తో.

రేప్‌గా షాకింగ్ న్యూస్ చెప్పటంవల్ల తన తండ్రి మరణించాడనీ, డాక్టర్ ఆ వార్త చెప్పకపోతే మరి కొంత కాలం బ్రతికేవాడనీ, అతని కొడుకు క్రిమినల్ కేసు పెట్టాడు డాక్టర్‌పై.

"నేను సదుద్దేశ్యంతోనే అలా చెప్పాను. అలా చస్తాడని నేను కలగన్నానా?" అని డాక్టర్ వాదించాడు.

ఇక్కడ మీ తీర్పు ఏమిటి?

* * *

[పైన ఇవ్వబడిన మూడు కేసులకు మీ తీర్పు ఏమిటో, ఒక (పోస్టు) కార్డుపై వ్రాసి, యీ నెల 15 వ తేదీలోగా మాకు చేరేటట్టు పంపండి. సరియైన తీర్పు చెప్పిన పాఠకుల పేర్లు జనవరి'74 సంచికలో ప్రకటిస్తూ, అత్యుత్తమ తీర్పు నిచ్చిన పాఠక న్యాయనిర్ణేతకు ఒకరికి రు 50/-లు బహుమతి ఇవ్వబడుతుంది. తుది నిర్ణయం సంపాదకులదే. —ఎడిటర్.]

Phone: 33170
G. M. R. GUPTA ... TION LIBRARY
102.../...
Srirampu... ...d,
...ORE-21.

అపరాధ పరిశోధన పోటీ–62 [ఫలితాలు]

సెప్టెంబర్ '73 నెల "అపరాధ పరిశోధన" లో నిర్వహించబడిన 'అపరాధ పరిశోధన పోటీ– 62'కి సరియైన సమాధానాలు:

1. దొంగలకు.
2. బ్లాక్.
3. కుక్క–పిల్లలు.
4. వనస్పతి.
5. మాట విలువ.

పై జవాబుల ప్రకాం నలుగురు మాత్రం ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి డిసెంబరు '73 నెల నుండి సంవత్సరముపాటు "అపరాధ పరిశోధన" సచిత్ర డిటెక్టివ్ మాసపత్రిక ఉచితముగా పంపబడుతుంది.

(1) శ్రీమతి కె. ప్రసన్న, కేరాఫ్—కె. నాగలక్ష్మి, ఇంటి నెంబర్ 1-8-430/2, చిక్కడపల్లి, హైదరాబాదు–500020.

(2) శ్రీమతి సి. సాయి శమంతకమణి, ఇంటి నెంబర్ సి-59, శ్రీశైలం ప్రాజెక్ట్–518101 (కర్నూలు జిల్లా.)

(3) శ్రీ సి. హెచ్. ఎల్లా ప్రగడారెడ్డి, పోస్టు–తిర్మలగిరి, వయా–చలకుర్తి, తాలూకా–మిర్యాలగూడ, జిల్లా–నల్లగొండ.

(4) శ్రీ ఆర్. లక్ష్మయ్య. 1–44, ఖాజాగూడ. పోస్టు—గోల్కొండ. హైద్రాబాదు–500008.

మల్లాది వెంకట కృష్ణమూర్తి



సీరియల్

[జరిగిన కథ: అబ్దుల్, రాజారావ్, మరిదేశ్వర్, భిక్షపతి—నలుగురు ఖైదీలు కలిసి, ఒక పటిష్టమైన ప్లాను వేసి జైల్లోంచి తప్పించుకున్నారు. వారితో పాటు మరో వ్యక్తి కూడా తప్పించుకున్నట్లు జైలు అధికారులు గుర్తించారు నలుగురు ఖైదీలు పోలీసులు వెంట తరుమగా 'శాలివాహన' టూరిస్ట్ బస్‌లో పారిపోసాగారు. మధ్యలో బస్ టైరు బరస్ట్ అయింది. —ఇక చదవండి.]

(గతసంచిక తరువాయి)

11

"బరస్ట్ అయిన టైర్ మార్చాలి. మీకెవరికయినా తెలుసా ఎలా మార్చాలో స్టెపినీ వేసి." అడిగాడు రాజారావు అందరినీ కలియజూస్తూ.

"స్టెపినీ అంటే?"

అబ్దుల్, భిక్షపతి ఇద్దరూ ఒకేసారి అడిగారు. రాజారావు విసుక్కున్నాడు. ఎవరూ చప్పుడు చేయలేదు.

"నాకు తోడుగా ముసలాయనని తీసుకొని దిగుతాను. టైర్ వెంటనే మార్చాలి" అన్నాడు రాజారావు లేస్తూ.

"పోలీసులు?"

"నన్ను వచ్చి పట్టుకున్నా. కాల్చినా ఇద్దరు ముగ్గురుని కాల్చి శవాల్ని బయట పారేయండి లాగి. తర్వాత మీ తంటాలు మీరు పడండి"

"వద్దు. దిగకు" అన్నాడు భిక్షపతి.

"దిగకపోతే ఎంతసేపు ఈ కదలని బస్‌లో.

రాజారావు టూల్ కిట్ లోంచి తనకి కావాల్సినవి తీసుకుని, ముసలాయనతో పాటు దిగాడు కిందకి ఎడం చేతిలో రివాల్వర్ తో.

శివపతి తుపాకిని తీసి గురి పెట్టాడు సాగర్ వైపు. అబ్దుల్ భయంగా చూస్తున్నాడు బయట నడుస్తున్న రాజారావు వంక.

రాజారావు తొణకలేదు. తన ముందు టూల్స్ పట్టుకుని నడుస్తున్న ముసలాయనకి పిస్తోలు గురి పెట్టి నడుస్తున్నాడు ధైర్యంగా, ఓరగా చుట్టూ ప్రక్కల చూస్తూ.

ముసలాయన మీద ఓ కన్నుంచే చూసాడు పంక్చర్ అయిన టైర్ వంక. బస్ పైన వుంటుంది స్పేర్ టైర్.

"పైకి ఎక్కు. టైర్ వుంటుంది కింద పడెయ్యకుండా జాగ్రత్తగా దింపు. బరువుగా వుంటుంది. నా మీద పడేసేవ్, జాగ్రత్త!"

ముసలాయన విసుక్కోకుండా బస్ పైకి ఎక్కాడు. అలాంటి పనులు అలవాటు లేకపోయినా, అయిదు నిముషాలు తంటాలుపడి దింపాడు టైర్ని

అరగంట పైనే పట్టింది టైర్ మార్చడానికి. రాజారావు పనంతా ఆ ముసలాయన చేతే చేయించాడు, తను ప్రక్కనే నిలబడి.

"ఛీ. హాయిగా ఎల్లోరా చూద్దామని ఆశ పడ్డాను. అది ఆశకు పోకూడదు. రోడ్డు మీద ఎండలో పడి అడ్డమయిన చాకిరీ చేస్తున్నాను. తినడానికి తిండి కూడా లేదు. ఎప్పుడూ చెయ్యని పనులు చేయిస్తున్నాడు వీడు నా చేత. బాగా బుద్ధొచ్చింది. దేముడు మంచి శాస్తి

చేసాడు వాకు."

అరగంట సేపూ గొణుగుతూనే వున్నాడు ఆ ముసలాయన రొప్పుతూ. అప్పుడప్పుడు మాత్రం రాజారావు సహాయం చేసాడు, ఎంత చెప్పినా అర్థంకాకపోతే.

టైర్ గట్టిగా వుందని రూఢి చేసుకున్నాక ఇద్దరూ బస్ ఎక్కారు మళ్ళి.

"అంతా సరిగావుందా?" అడిగాడు రాజారావుని, అబ్దుల్.

తల వూపాడు రాజారావు.

"ఆకలేస్తోంది" అన్నాడు ముసలాయన నీరసంగా సీట్లోకి చేరగిలబడి.

"ఆల్ రైట్. భోజనం ముగించే బయల్దేరుదాం" అన్నాడు రాజారావు.

"సహం తోజుయి పోయింది ఇక్కడే" అన్నాడు భిక్షుపతి.

"కానీ" అన్నాడు రాజారావు.

12

రాత్రి తొమ్మిది గంటలయింది. రాజారావు బస్‌ని ట్రంక్ రోడ్ ప్రక్కన వున్న ఓ తోపులోకి తీసుకెళ్ళి ఆపాడు, కొంచెం దూరం పోనించి.

"ఆపావేం?" అడిగాడు భిక్షుపతి.

"రెస్ట్" చెప్పాడు రాజారావు స్టీరింగ్ వీల్ కి తల ఆనించి.

"ఏం? ఒంట్లో బాగాలేదా?"

"అవును."

స్టీరింగ్ వీల్‌కి తల ఆనించి, కళ్ళు మూసుకుని పడుకున్నాడు రాజారావు.

"డాక్టర్‌ని చూడమనవా?"

"అక్కరలేదు."

"నా కాలు వాపు కొద్దిగా తగ్గింది." చెప్పాడు భిక్షపతి, రాజారావుతో.

"భయపడ్డావే! మందు పని చేసిందన్న మాట. మళ్ళీ ఇంకో ఇంజక్షన్ తీసుకో"

"రేపు తీసుకుంటాను"

"బస్‌లో కూర్చుని, కూర్చుని ఒళ్ళు నొప్పులు పుడుతోంది. మేం అలా బయట తిరగచ్చా కాసేపు?" అడిగాడు సాగర్.

"బయట తిరగడానికి కుదరదు. బస్‌లో తిరగండి కావాలంటే ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు"

"ఇలాగే కూర్చుని వుంటే రేపటికి ఇంక అసలు కదల లేము. కాళ్ళు, చేతులు, నడుము బిగుసుకు పోతాయి" అన్నది రమణి

"నువు మాత్రం బయట తిరగడానికి అనుమతి ఇస్తున్నాను. కావాలంటే లేచి వెళ్ళు" అన్నాడు భిక్షపతి.

రమణి సంశయంగా అన్నది. "అక్కరలేదు లే."

భిక్షపతి, అబ్దుల్ వంక తిరిగి చూసి అడిగాడు

నీ కేమయినా అభ్యంతరమా?"

"దేనికి?"

"నేను ఆ అమ్మాయిని?"

"అంటే?"

చెవిలో చెప్పాడు భిక్షపతి, అబ్దుల్‌కు.

చిన్నగా నవ్వి అన్నాడు అబ్దుల్.

"మంచిది కాదు."

"ఫర్వాలేదు. ఎన్ని నెలల నుంచో జైల్లో పడి వున్నాను- ఒక్కసారి"

బ్బుల్ మాట్లాడలేదు మౌనంగా వుండిపోయాడు.

"ఏయ్ అమ్మాయ్! లే!! లేచి ఇటురా" అధికారంగా పిల్చాడు భిక్షపతి, రమణిని.

"దేనికి?" అడిగాడు రాజారావు

"లోందకి తీసుకు వెళ్తాను."

"వద్దు"

"నా ఇష్టం. నీ చెల్లెలా నువ్వు బాధపడటానికి?" అన్నాడు భిక్షపతి కోపంగా.

"నేను ఛస్తే ఒప్పుకోను ఇలాంటి వాటికి"

"ఒప్పుకోకపోతే వూరేనుకో"

"ఏయ్ అమ్మాయ్! నిన్నే?" భిక్షపతి రమణివైపు వేలు పెట్టి చూపిస్తూ అన్నాడు

రమణి కదల లేదు సీటు లోంచి.

"రా" అరిచాడు కోపంగా

"నా ఇష్టం లేదని చెప్పాను" ఇంకా గట్టిగా అరిచాడు రాజారావు

రాజారావు మాటలు పట్టించుకోలేదు భిక్షపతి. రమణి వంకే చూస్తూ రమ్మని సైగ చేసాడు

"వారి కోసమే?" అడిగాడు బ్బుల్ అనుమానంగా.

"నేనా?"

"ఛ! ఆ అమ్మాయి?"

"నాకు మొదటిసారి కాదు ఇది" నవ్వాడు భిక్షపతి.

"భిక్షపతీ! ఇలాంటివి నాకు గిట్టవు" అన్నాడు

మరిదేశ్వర్.

భిక్షపతి, మరిదేశ్వర్‌కి సమాధానం చెప్ప లేదు. రమణి వైపు నడిచాడు.

''లే, పిల్లా'' అన్నాడు రమణి పక్కన నిల్చుని అధికార పూర్వకంగా.

''ఎందుకు?'' విసురుగా అడిగింది రమణి.

''చెపాను ఎందుకో! రా, ముందర''

చెయ్యి పట్టుకుని బలవంతంగా లాగాడు సీట్ లోంచి.

''నే రాను''

గింజుకుంటున్న రమణిని బలవంతంగా లాగాడు భిక్షపతి. తన బలమంతా వుపయోగించి సీటుకి ఎదురుగా వున్న ఇనప రాడ్‌ని పట్టుకుంది రమణి. కాని లాభం లేక పోయింది. భిక్షపతి బలానికి చేతి(వేళ్ళ) పట్టు సడలి పోయింది.

రమణి నడుం చుట్టూ చేయి వేసి తోసుకుంటూ నడిచాడు భిక్షపతి తలుపు వైపు.

''ఎక్కడకి?''

పిడికిలి బిగించి లేచి నిల్చుని అడిగాడు సాగర్ కోపంగా.

''ఆ అమ్మాయితో పనుంది భిక్షపతికి''

అబ్దుల్ చెప్పాడు.

''ఆగు''

భిక్షపతి ఆగలేదు.

''స్టుపిడ్. ఆగు. పిచ్చి పిచ్చి వేషాలు వేయక.''

మరిదేశ్వర్ చటుక్కున లేచి నిలబడి భిక్షపతి కాలర్ పట్టుకున్నాడు.

"మరిడేశ్వర్ వదులతన్ని"

గర్జించాడు అబ్దుల్.

"వదలను తప్పుచేసే వాళ్ళని వదల కూడదు. కాల్చి చంపాలి నిలువునా."

"వదులు. కాల్చేస్తాను లేకపోతే నిన్నే."

అబ్దుల్ చేతిలో తుపాకిని గురి పెట్టాడు మరిడేశ్వర్ వైపు.

భిక్షపతి వక వకా నవ్వాడు మరిడేశ్వర్ ని చూసి.

రమణి ఇంకా గింజుకుంటోంది, భిక్షపతిని తాదుతూ.

"వదులు లేకపోతే కాల్చేస్తాను నిజంగానే"

పిచ్చిగా అరిచాడు అబ్దుల్.

"అబ్దుల్ నువు మరిడేశ్వర్ ని కాలిస్తే నిన్ను కాలుస్తాను నేను. తుపాకీ కింద పడేయి"

రాజారావు చేతిలో నల్లగా నిగనిగ మెరిసే పిస్తోలు అబ్దుల్ మెడకి ఆనించాడు.

అనకోని ఈ బెదిరింపుకి తత్తర పడ్డాడు అబ్దుల్. భిక్షపతి,రాజారావు వంక చూసాడు నమిలి మింగేసేలా.

"రాజారావ్ ధైర్యంవుంటే అలాగే కాల్చు. నన్ను కాలిస్తే నీకు జరిగేది నష్టమే. మరిడేశ్వర్, నేను ఇద్దరం నీకు పనికి రాకుండా పోతాము. భిక్షపతి నీకు విరోధే. ఒంటరిగాడివయి పోతావు. నువ్వొక్కడివే అయితే నిభాయించ లేవు వీళ్ళందరినీ. పోలీసులకి చిక్కిపోతావు."

"ఫర్వాలేదు."

"అంతే కాదు, నీకు మరోటి కూడా లభించదు నేను పోతే. ఇక నువ్వు బెంగుళూరు వెళ్ళి కూడా వుప

యోగం వుండదు."

రాజారావు గ్రహించాడు ఆ పదివేహను అతల సంగతే అబ్దుల్ చెప్తున్నాడని.

"భిక్షుపతీ. చూస్తావే వెళ్ళు నీకేమయినా అయితే అందరినీ కాల్చెయ్యడానికి కూడా సిద్ధమే నేను."

"అల్ రైట్. ఏమయినా చూడండి. మీ ఇష్టం."

రాజారావు నిస్పృహగా పిస్తోలు తీసేసాడు అబ్దుల్ మీద నుంచి.

"నీ తర్వాత నాకు" అన్నాడు అబ్దుల్, భిక్షుపతితో.

"ఆ సంగతి ఎప్పుడో గ్రహించాను" భిక్షుపతి నవ్వి, రమణిని లాక్కెళ్ళాడు తలుపు వైపు.

మరిడేశ్వర్ నిస్సహాయుడిగా చూస్తూండిపోయాడు ఏం చెయ్యలేక. తను అడ్డు పడితే అబ్దుల్ నిజంగా కాల్చెయ్యవచ్చు చంపక పోయినా ఏ భుజం మీదో కాలిస్తే చాలు.

"మరిడేశ్వర్ కూర్చో. నేను క్షేమంగా బ్రతికి బయట పడతాననే నమ్మకం లేదు నాకు. మళ్ళీ పోలీసులు పట్టుకునే లోపల ఏం చేసినా, ఏం అనుభవించినా అంతే. తర్వాత వురితాడే గతి" అన్నాడు అబ్దుల్.

"న్యాయం కాదు గొణిగాడు మరిడేశ్వర్.

"మేం కూడా వురి తీయబడే వాళ్ళమే పట్టుబడితే" అన్నాడు రాజారావు

భిక్షుపతి అరుస్తున్నా లెక్క చేయకుండా లాక్కెళ్ళాడు రమణిని కిందకి.

"అన్యాయం. అక్రమం. నేను సహించలేను ఇది" లేచాడు విసురుగా సాగర్.


నర్స్! ఆ పేషెంట్కి చెప్పు - ఈరోజునుంచే సారా, పొగాకు,
బలమైన ఆహారం, సినిమా, స్త్రీ వ్యవహారాలు ముట్టకుండా -
మూడు మాసాల తరువాత కనిపించమను! అవన్నీ మానేస్తే
నా బిల్లు చెల్లించగల్గుతాడు పాపం!

నువ్
మా అక్కయ్య
బాయ్ ఫ్రెండ్వా?
లేక మా అన్నయ్య
గర్ల్ ఫ్రెండ్వా??

"ఖబడ్దార్ అడుగు ముందుకు వేస్తే" అరిచాడు అబ్దుల్.

"నా ప్రాణం పోయినా ఫర్వాలేదు. కాని వాణ్ణి మాత్రం..."

రాజారావు పరిస్థితి గమనించాడు. ఇద్దరూ వుద్రేకంలో వున్నారు నిజంగా చంపేస్తాడు అబ్దుల్. ఆ అల్లాయి కూడా చావడానికి సిద్ధంగా వున్నాడు. రాజారావుకి ఇతరుల ప్రాణాలంటే లక్ష్యం లేకపోయినా, ఆ బస్సులోని వాళ్ళ ప్రాణాలతో పని వుంది కాబట్టి, ఎవరూ చావడం ఇష్టం లేదు

రాజారావు క్షణం ఆలస్యం చెయ్యలేదు. ఒక్క వురుకులో ఎనిమిది నెలల పసి పిల్లని అందుకున్నాడు, తల్లి ఒడిలోంచి. బస్సు తలుపు దగ్గర ఆగి అరిచాడు గట్టిగా.

"నువ్వే కాదు. ఈ పసికందు కూడా చస్తుంది, అడుగు ముందుకు వేస్తే."

రాజారావు ఆ పసికందు ఎడం కాలిని పట్టుకున్నాడు, తలకిందులుగా చేసి. కత్తిని ఆనించాడు ఆ పాప కంఠానికి. నిద్రలోంచి వులిక్కిపడి లేచి ఏడుస్తోంది గుక్క పెట్టి

ఆ పిల్ల తల్లి గొల్లు గొల్లున ఏడుస్తోంది సీటులోంచి లేచి నిలబడి ఇద్దరు చిన్న పిల్లలూ ఏడుస్తున్నారు. ఇంకా గట్టిగా వినబడుతున్నాయి బయట నుంచి రమణి అరుపులు.

సాగర్ ఆగి పోయాడు. అంగుళం కూడా కదలలేక పోయాడు, గుక్క పెట్టి ఏడుస్తున్న ఆ పసికందుని చూసి. ఆ పిల్ల తల్లి ఏడుపు సాగర్ కాళ్ళకి బంధం

వేసింది. తను కదిలితే నిజంగా ఆ పసికందుని చంపచ్చు.

మరిడేశ్వర్ కి ఏం చెయ్యాలో తోచలేదు. అబ్దుల్ ఇంకా తుపాకి గురిపెట్టే వున్నాడు తన మీదకి. రాజా రావు చేతిలో ఆ పసికందు పైగా.

పాలు కక్కుకుంది ఆ పిల్ల.

"సరిగా పట్టుకోనాయినా. వూపిరాడక చచ్చిపోతుంది" ఎడుస్తూ అన్నది ఆ పిల్ల తల్లి, రాజారావుతో.

ఆ బస్‌లోని ప్రయాణీకుల అందరి మొహాల్లో ఆ ముగ్గురు రాక్షసులంటే అసహ్యం, భయం, కోపం ప్రస్ఫుటమవుతున్నాయి.

"ఇప్పుడు కాదు,సమయం వచ్చినప్పుడు మిమ్మల్ని ఏం చేస్తానో చూడండి. ఇంతకన్నా నికృష్టంగా చంపుతాను" అరిచాడు సాగర్ గొంతు చించుకుని.

"ఆ అమ్మాయికి కావాల్సిందే ఈ శాన్తి. లేకపోతే ఇంజక్షన్ బాటిల్‌తో లైట్ పంక్చర్ చేస్తుందా" అన్నాడు రాజారావు.

పకపకా నవ్వాడు అబ్దుల్.

కొన్ని క్షణాల తర్వాత....

చప్పుడు, తుపాకి పేలిన చప్పుడు బయట నుంచి వినిపించింది.

"అల్లా"

భీతవతి మూలుగు బాధగా వినిపించింది.

"ఏమయింది?" అరిచాడు అబ్దుల్.

రాజారావు అరిచాడు గట్టిగా

"డౌన్. వంగు క్రిందికి"

రాజారావు, అబ్దుల్, మరిడేశ్వర్ నేలకి అంటుకు పోయారు,ముగ్గురు: మూడు వైపులా చూస్తూ,

రాజారావు పిస్తోలు పర్దుకున్నాడు చేతితో.

"ఏమయింది?" అడిగాడు అబ్దుల్ మళ్ళీ చీకట్లోకి.

"నన్ను ఎవరో కాల్చారు"

బయట చీకట్లోంచి వినిపించింది భిక్షుపతి కంఠం బాధగా.

సాగర్ మొహం వికసించింది. తమకి అండగా పోలీసులు వచ్చి వుండచ్చు

"మరోసారి తుపాకి పేల్చారో బస్‌లో అందరినీ చంపుతాము. ఆగండి" అరిచాడు రాజారావు, తుపాకితో భిక్షుపతిని కాల్చిన వాళ్ళని వుద్దేశించి.

అంతటా. బస్ లోపల. బయటా నిశ్శబ్దం ఆవరించుకుంది. చీమ చిటుక్కుమంటే వినిపించేంత నిశ్శబ్దం.

రాజారావు, భిక్షపతి, మరిడేశ్వర్ గుండెలు టకటక కొట్టుకుంటున్నాయి. ఎంత మంది వున్నారో? ఎటునుంచి కాల్చారో? అన్ని వైపులా చూస్తున్నారు.

"బస్ టైర్లకేమయినా అయితే జాగ్రత్త" అరిచాడు రాజారావు మళ్ళీ.

తలుపు చప్పుడయింది అయిదు నిముషాల తర్వాత. టకటకా కొట్టిన చప్పుడు.

"ఎవరు?" అడిగాడు రాజారావు గద్దింపుగా.

"నేనే."

భిక్షుపతి కంఠం నీరసంగా వినిపించింది.

"ఎవరయినా వున్నారా బయట?" అడిగాడు రాజారావు.

"చంపేసాను. నన్ను లోపలకి రానివ్వండి."

రాజారావు, అబ్దుల్‌కి సౌంజ్ఞ చేసాడు తలుపు

తెరవమని. అబ్దుల్ తను వెళ్ళలేనట్లుగా భయంగా తల ఆడించాడు.

"నన్ను కవర్ చెయ్యి. పోలీసులు కనబడితే కాల్చెయ్యి"

రాజారావు కుడి చేత్తో తుపాకితో పాక్కుంటూ వెళ్ళాడు తలుపు వైపు. తలుపు తెరిచి పక్కకి తప్పు కున్నాడు.

లోపలికి వచ్చాడు భీకపతి. వెంటనే వాలి పోయాడు నేల మీద,గుండెల్లోంచి కారుతున్న రక్తంతో.

తలుపు మూసేసాడు వెంటనే రాజారావు.

"ఆ అమ్మాయి?" అడిగాడు అబ్దుల్ ఆదుర్దాగా.

"బయటుంది స్పృహ తప్పిపోయింది."

చెప్పాడు బాధతో మెలికలు తిరుగుతూ.

"నిన్ను ఎవరు కాల్చారు?"అడిగాడు రాజారావు.

"పోలీస్"

"ఎంత మంది"

"ఒక్కడే అనుకుంటాను."

"ఏం జరిగిందో వివరంగా చెప్పు."

"ముందర నా సంగతి చూడండి చచ్చి పోతు న్నాను."

"డాక్టర్! చూడు ఏమయిందో?"

డాక్టర్ లేచి మెడిసన్ చెస్ట్ అందుకున్నాడు.

"వాడిని బ్రతక నియ్యొద్దు డాక్టర్"

రహస్యంగా చెప్పాడు సాగర్, డాక్టర్‌తో. డాక్టర్ ఓసారి సాగర్ కళ్ళలోకి చూసి, నడిచాడు ముందుకు

ఓ బెడ్డింగ్ విప్పి, ముందు పరచి దాని మీద

పడుకో పెట్టారు భిక్షపతిని, రెండు దిళ్ళు ఎత్తుగా వేసి జాగ్రత్తగా.

డాక్టర్, భిక్షపతి చొక్కా చింపి కారుతున్న రక్తాన్ని శుభ్రంగా తుడిచి, గాయం ఎక్కడయిందో చూసాడు.

గుండె మీద కుడి ప్రక్కగా కనిపించింది తుపాకి గుండు చొచ్చుకు పోయిన రంధ్రం. డాక్టర్ అయిదు నిముషాలు కష్టపడి బేండేజ్ కట్టాడు గాయానికి.

మెడిసన్ ఛస్ట్ తీసి ఇంజెక్షన్ సిరంజిలోకి ఎక్కించాడు మందు, ఓ బాటిల్ లోంచి.

రాజారావు ఆ ఖాళీ బాటిల్ అందుకుని పరీక్షగా చూసాడు. ఇంగ్లీష్‌లో ఏం రాసుందో అర్థం కాలేదు.

ఖా బాటిల్ తన జేబులో వేసుకుని అన్నాడు.

"తర్వాత మరో డాక్టర్‌కి చూపిస్తాను దీన్ని. పాని కరమయితే మాత్రం జాగ్రత్త."

డాక్టర్, చిన్నగా నవ్వి, ఇంజెక్షన్ చేసాడు భిక్షపతికి. భిక్షపతి రెండు చేతులూ ఎత్తి దణ్ణం పెట్టాడు డాక్టర్‌కి దీనంగా. ఆ కళ్ళలో ఇప్పుడు దీనత్వం, జాలి, అర్థమవుతున్నాయి. ఇందాకటి కసి, కోపం, రౌద్రం లేవు.

డాక్టర్ భిక్షపతి తల నిమిరాడు మృదువుగా.

కళ్ళు మూసుకున్నాడు భిక్షపతి కదలకుండా.

"ఏమయింది?"

ఆతృతగా అబ్దుల్ వంగి చూసాడు భిక్షపతి వంక.

"ప్రమాదం లేదు. స్పృహతప్పింది అంతే" అన్నాడు డాక్టర్, అబ్దుల్ భయం గ్రహించి.

సాగర్ దృష్టి చాలా సేపటి నుంచి తను కూర్చున్న సీటు పక్కన వున్న ఏమర్జెన్సీ ఎగ్జిట్ మీద వుంది.

ఆ బస్ అంటుకోవడం లాంటి ప్రమాదం ఏమయినా సంభ
విస్తే, ఆ ఎమర్జన్సీ తలుపు తెరచుకుని బయట పడచ్చు
ప్రయాణీకులు.

తమని అంత శ్రద్ధగా గమనించటం లేదు నేర
స్థులు. ఎమర్జన్సీ ఎగ్జిట్ వైపు చేతులు పోనిచ్చాడు.
తలుపు తెరవడానికి తంటాలు పడ సాగాడు.

"వెంటనే ఆపరేషన్ చేసి లోపల వున్న ఆ గుండు బయటకి తీయకపోతే ప్రమాదం. దెబ్బ గుండెకు కుడి వైపున తగలడం అదృష్టం. ఎడమవైపు తగిలి వుంటే వెంటనే ప్రాణం పోయేది."

చెప్పాడు డాక్టర్, రాజారావుతో.

"గుండు బయటకి తీయకపోతే ప్రమాదం అంటే? చచ్చిపోతాడా?"

"తప్పకుండా"

"ఎప్పటి లోపల తీయాలి"

"ఎంత త్వరగా తీస్తే అంత మంచిది"

రాజారావు అన్నాడు అబ్దుల్ తో.

"బయట ఆ అమ్మాయిని ముందు లోపలకి తీసుకు రావాలి"

"అవును ఎలా!"

"టార్చ్ లైట్ వుంది నా దగ్గర. డాక్టర్ ని పంపుదాం. తీసుకు వస్తాడు. పరిగెత్తితే కాల్చేయవచ్చు."

"అలాగే, నేను వెళ్ళి తీసుకు వస్తాను"

డాక్టర్ చెప్పాడు వాళ్ళ సంభాషణ విని.

రాజారావు టార్చ్ వెలిగించాడు. అబ్దుల్ తుపాకి గురి పెట్టాడు. డాక్టర్ తలుపు తెరుచుకుని దిగాడు కిందకి. డాక్టర్ మీదే వెలుగు వేయ సాగాడు రాజారావు

టికి లోంచి, కేవలం .. మాత్రం బయటకి పెట్టి, అబ్దుల్ చేతిలో తుపాకి గు పెట్టి డాక్టర్ పారిపోయేందుకు ప్రయత్నిస్తే కాల్చడానికి సిద్ధంగా వున్నాడు.

ఓ చోట స్పృహ తప్పి పడివున్న రమణిని చేతులతో ఎత్తుకుని లోపలికి వచ్చాడు డాక్టర్.

"ఇక ఇక్కడ వుండటం క్షేమం కాదు బయల్దేరుదాం." రాజారావు స్టీరింగ్ ముందుకు దూకాడు వెంగున.

హెడ్ లైట్స్ వెలిగించి క్షణాలలో స్టార్ట్ చేసాడు బస్‌ని. బస్ వేగంగా ముందుకు దూసుకు పోయింది. మూలుగుతున్నాడు భీమపతి. రాజారావు వణికే చేతులతో తిప్పుతున్నాడు స్టీరింగ్ వీల్.

రెండు నిమిషాల ట్రంక్ రోడ్ ఎక్కింది బస్. రాజారావు భయపడ్డట్టు ట్రంక్ రోడ్ మీద పోలీస్ వేన్‌లు లేవు. అంటే పోలీ ఇక్కడే వచ్చాడన్నమాట. ట్రంక్ రోడ్ మీదకి రాగానే ధైర్యం వచ్చింది రాజారావుకి.

"భీమపతి ఎలా వున్నాడు?" అడిగాడు సిగరెట్ వెలిగించి.

"మూలుగు తున్నాడు."

"డాక్టర్‌ని చూడమను మళ్ళీ."

డాక్టర్ మళ్ళీ లేచి పరీక్ష చేసాడు భీమపతిని.

"ఏమయింది మూలుగుతున్నాడు." అడిగాడు అబ్దుల్.

"వెంటనే హాస్పిటల్‌కి చేర్చటం మంచిది. సీరియస్‌గా వుంది కండిషన్."

రాజారావు అడిగాడు డాక్టర్ మాటలు విని.

"హాస్పిటల్‌కి చేర్పితే బ్రతుకుతాడా?"

"బ్రతకొచ్చు"

"బ్రతకక పోనూవచ్చా?"

"మాటికి తొంభై పాళ్ళు బ్రతుకుతాడు."

"ఎంత సేపట్లో చేర్చాలి?"

"అరగంటలో అయితే మంచిది. రక్తం కారి పోతోంది. పూర్తిగా రక్తం కారిపోతే బ్రతకడం కష్టం. హాస్పిటల్‌లో చేర్పితే, రక్తం ఎక్కించి, ఆ గుండు ఆప రేట్ చేసి తీయచ్చు. ప్రమాదం తప్పి పోతోంది గాయం. మూనేడాకా హాస్పిటల్‌లో వుంచుతారు"

డాక్టర్ రక్తం కారిపోకుండా మళ్ళీ కట్టు పరిచేసి కట్టాడు కొత్త బేండేజ్‌తో.

"ఏం చేద్దాం?" అడిగాడు అబ్దుల్, రాజారావుని.

"మనకో సమస్య వచ్చి పడింది" అన్నాడు రాజా రావు బస్ స్పీడు పెంచుతూ.

సిగరెట్ తాగుతూ ఆలోచిస్తూండి పోయాడు రాజారావు, భీతపతిని ఏం చెయ్యాలా అని.

రమణికి స్పృహ వచ్చింది. జరిగింది చెప్పారు డాక్టర్, సాగర్. బస్‌లో అంతా మనస్సులోనే సంతోష పడ్డారు భీతపతి పీడ ఇంకాస్సేపట్లో వదిలి పోతుందని. వాళ్ళ ముఖాల్లోనే చిందులు త్రొక్కింది ఆ ఆనందం.

"నిన్ను భీతపతి ఏం చెయ్యలేదుగా?" అడిగాడు డాక్టర్, రమణిని మృదువుగా.

రమణి సిగ్గుతో చెప్పింది.

"లేదు. నా గొంతు పిసికాడు స్పృహ తప్పిద్దా మని. వాకు పూపిరాడ లేదు. స్పృహ తప్పుతూంటే విన్నాను తుపాకీ చప్పుడు, బస్‌లో ఎవరినయినా చంపి వుంటారనుకున్నాను."

"ఇంకా ఎంత సేపో ఈ హిట్లర్ ప్రభుత్వంతో" అన్నాడు ముసలాయన.

రాజారావు ఓ నిర్ణయానికి వచ్చాడు. బస్‌ని ఆపాడు బ్రేక్ వేసి.

"ఏం చేద్దాం?" అడిగాడు మరిదేశ్వర్ మొదటి సారిగా.

"బస్‌లో వుంచి ప్రయోజనం లేదు. చచ్చి పోతాడు. డాక్టర్ దగ్గరికి పంపుతే అదృష్టం వుంటే బ్రతుకుతాడు కొన్నాళ్ళన్నా. తర్వాత వురి తీస్తే అది వేరే సంగతి. మనంతట మనమే దేవికి అలా వదేసి చంప టం?"

"ఎట్లా హాస్పిటల్‌కి పంపేది?"

"చెప్తాగా. కిందకి దిగుదాం."

రాజారావు హెడ్‌లైట్లు వెలిగించే వుంచి, బస్‌ని రోడ్ మధ్య నిలబెట్టాడు.

రెండు నిముషాల తర్వాత ఓ లారీ వచ్చింది. ఆగ లేదు లారీని. మరో లారీ కూడా వెళ్ళింది. తర్వాత వచ్చింది ఓ కారు. చేతులు చాపి. రోడ్‌కి అడ్డంగా నిల బడి ఆపారు కారుని.

"ఏమిటి?" అడిగాడు కారు డ్రయివర్. డ్రయి

వర్‌కి సమాధానం చెప్పకుండా భీతుపతిని తీసుకు వచ్చి కారు వెనకాల సీట్లో పడుకో బెట్టారు!

"ఏమిటి? ఏం జరిగింది?" అడిగాడు ఆ కారు డ్రయివర్ ఖంగారుగా, భీతుపతి కట్టుని, రక్తాన్ని చూసి.

"ఈ బస్ ఓనర్. దెబ్బ తగిలింది ఈయనకి. అర్జెంట్‌గా ఎవరయినా డాక్టర్ దగ్గరకి తీసుకు వెళ్ళి అప్పగించు. బ్రతికితే ఈ సహాయం చేసిన నీకు ఏం సహాయం కావాలంటే అది చేస్తాడు" చెప్పాడు రాజారావు.

"ఎలా దెబ్బ తగిలింది?"

"మాటలు తర్వాత ముందర ఆస్పత్రికి చేర్చు"

రాజారావు జేబులోంచి ఓ వంద రూపాయల కాగితం తీసి డ్రయివర్‌కి అందించాడు.

"పదిహేను మైళ్ళ దూరంలో వుంది ఓ పెద్ద హాస్పిటల్. అలాగే తీసుకు వెళతాను"

కారు వెనక్కి తిప్పి, డ్రయివర్ భీతుపతిని తీసుకు వెళ్ళాడు వెంటనే.

మరిడేశ్వర్, రాజారావు బస్ వైపు నడిచారు. రాజారావుకి ఆ తుపాకి ఎవరు పేల్చింది, భీతుపతి ఎలా చచ్చిందీ ఇంకా అనుమానాస్పదంగానే వుంది. ఆలోచనగా బస్ పైకి చూశాడు.

ఎవరో బస్ టాప్ మీద పడుకుని వున్నట్లు లీలగా కనిపించింది రాజారావుకి. ఒక్కసారిగా గుండె ఝల్లు మంది.

—[సశేషం]

ఈనెల జోక్స్

—జమ్ము సత్యనారాయణ

సివిక్స్ లెక్చరర్ పాఠం చెప్తూ, ఒక విద్యార్థి డెస్క్ మీద బోర్లా పడి నిద్రపోవటము చూసి, లేపి అడిగాడు.

లెక్చరర్:-భారత రాజ్యాంగము యిచ్చిన ఆదేశ సూత్రము లేమిటి?

విద్యార్థి:-? ?

లెక్చరర్:- (కోపముగా) విన్నేనయ్యా, ఆదేశ సూత్రములేమిటి?

విద్యార్థి:- ఆదేశ, ఆదేశ అంటున్నారే గాని, ఇంతకీ ఏ దేశ సూత్రాలో చెప్పలేదు సార్!

X X X

నిరుద్యోగి నిర్మలరావు నడుస్తూ చిన్న కారుకు అడ్డంగా వచ్చాడు.

డ్రైవర్:-ఏం నాయనా, ఇంటి దగ్గర చెప్పి వచ్చావా?

"ఆఁ! చెప్పొచ్చాను, డబ్బులు తెస్తానని" అన్నాడు విసురుగా నిర్మలరావు.

X X X

"ఒరేయ్, లెక్చరర్ చెబుతున్న సబ్జెక్టు ఏమిట్రా? ఎకనామిక్సా?" అని అడిగాడు పూర్ణిమకో పాతి. అమూ

హాస్యకోసారి కాలేజీకొచ్చే విద్యార్థి.

"కాదు, కామర్స్ కాబోలు" అన్నాడు ఆషాఢానికోసారి, శ్రావణానికోసారి కాలేజీ కొచ్చే విద్యార్థి.

X X X

ఆ యింటికి ఒకాయన వచ్చాడు. ఆ యింటి యిల్లాలు ఆయనకు మడత మంచం వేసింది. ఆయన కూర్చోబోతుంటే—

''దుప్పటి తెస్తానుండండి" అందావిడ.

''పెద్దలంటే ఎంత గౌరవమమ్మా నీకు ఫర్వా లేదు లేమ్మా."

"అట్టే అది కాదండీ, మడత మంచానికి కొత్త గుడ్డ వేశాం, మాసి పోతుంది''

X X X

పరీక్షలో కొన్ని పదములిచ్చి సొంత వాక్యాలలో ఉపయోగించమన్నారు. అందు ఒక పదానికి అర్థం తెలియని విద్యార్థి అతి తెలివితో ఇలా ఉపయోగించాడు.

జాగ్రుతం:-రామునకు జాగ్రుతం అనే పదమునకు అర్థం తెలియదు.

X X X

ఒకడు, మరొకడ్ని ఉడికించాలను కొన్నాడు.

ఒకడు:-ఏమిట్రా, నీకు మరీ అంత గుర్రంలా చెమట పడుతుంది.

రెం. వా:-మరేరా? నీకు ఎంచక్కా గాడిదలా అసలే చెమట పట్టదు.

X X X

"ఏమోయ్, బి.కామ్. లో చేర్తానన్నావు, బి. ఏ. లో చేరావేమిటి?!"

"బి. కామ్. లో లేడీస్ తక్కువటండీ, అందుకని బి ఏ. లో చేరాను."

X X X

రంగనాథం:-ఏమోయ్, రామనాథం! నీకు రెండె

కరాలి పొలముండాలి. మీ అబ్బాయి చదువు కోసమయి పోయిందా?

రామనాథం:-చదువు కోసం కాదోయ్. చదువు కున్నాక ఉద్యోగం రావడం కోసమయి పోయింది.

X X X

ఒకడు:- ఏమిట్రా, ఆ వెళ్ళే అతను ఎప్పుడూ అంత గట్టిగా మాట్లాడతాడు?!

రెండవ వాడు:-అః! అతను ధాన్యం మిల్లులో డ్రైవర్ గా పన్జేస్తున్నాడు. ఆ హోరులో వినబడతూందో, లేదోనని గట్టిగా మాట్లాడతాడు. అదే బైట కూడా అల వాటై పోయింది.

X X X

"ఏమిట్రా, ఒక్కసారే నా మీద ఇంత భక్తి పుట్టు కొచ్చింది, ఇన్నేళ్ళకి!!" అని అడిగాడు తండ్రి, తన కొడుకు తన కాళ్ళ మీద బోర్లగా పడటం తోనే.



GUPTA CIRCULATION L...
1020/1, 7th Main Road
...rampuram, Banga...

"అబ్బే,అదేం కాదు నాన్నా! లోపలికి వస్తూంటే గడప తగిలి బోర్లా పడ్డాను, అంతే!" అన్నాడు సుపు

త్రుడు:

X X X

కాలేజీలో 150 మంది గల క్లాసులో—"చివరి వాళ్ళకు నే చెప్పే పాఠం వినబడుతోందా?" అన్నారు లెక్చరర్ తను పాఠం చెప్పే గొంతు స్థాయిలో.

అంతలో చివర్న కూర్చున్న ఒక విద్యార్థి లేచి "లేదండి!" అని జవాబిచ్చాడు.

X X X

తండ్రి:—ఒరేయ్ బ్యాటరీ ముక్కలు నీట్లో వేశా వేమిట్రా?

కొడుకు.-మా మేష్టారు కరెంటు నీటి నుంచే పుట్టుందన్నారు. బేటరీ ముక్కల్లోనికి కరెంటు ఎక్కు తుందని నీటిలో వేశాను.

X X X



ఇద్దరు వ్యక్తులు రైల్వే స్టేషనులో కలుసు కున్నారు.

ఒకడు:-ఎంత వస్తాదునైనా సరే గిర్రున తిప్పేస్తుంటాను.

రెండవవాడు:-అరే! మీరు చూస్తే బక్కగా ఉన్నారు. మీకేమైనా మంత్రాలు కాని, తంత్రాలు కాని వచ్చా?

మొ. వాడు:-(నవ్వుతూ) మంత్రాలు కాదు, తంత్రాలు కాదు. మంగలి షాపులో పని చేస్తున్నాను.

X X X

ఆఫీసరు:-ఇంతకు ముందు మీరేం చేసేవారు?

ఇంటర్వ్యూకొచ్చిన నిరుద్యోగి:-చేసేదేమీ లేక అప్పులు చేసే వాడిని.

X X X

"ఏమండీ, కార్టూనిస్టుగారూ! ఆడవాళ్ళు అప్పడాల కర్రతోను, వాటితోను మగవాళ్ళ మీదికి వస్తున్నట్లు కార్టూన్లు వేస్తారుకదా! అస్సలు, అటువంటి మంచివి మీకెలా తడుతున్నాయండీ? !''

కార్టూనిస్టు:-అయ్యో, తట్టడమేమిటండీ! రోజూ నా అనుభవాలే తోలెదు నేర్పుతున్నాయి!

X X X

ఒక పల్లెటూరి ముసలాయన, తన బంధువులింటికి పట్నం వచ్చాడు. పక్కింటి పెద్ద మనిషి ఏదో పట్టుకొని అ, ఆ అంటూ వుండటం చూచి, "ఏమిటండీ, మన పక్కింటి పెద్దమనిషి యీ వయసులో అ, ఆ లు నేర్చుకుంటున్నాడా?" అడిగాడు తన బంధువుని ఆశ్చర్యంగా.

బంధువు:-అబ్బే! ఆయన ఎవరికో ఫోన్ చేస్తున్నాడు, అంతే!

*

వాసవదత్త
ప్రేతం
పిలిచింది

అదొక పాడుబడ్డ భవనం. సగం సగం కూలిన మొండి గోడలు, ప్రహరీ గోడ నిండా జీబుగా అల్లుకున్న తీగలు, ముసలి రాక్షసి చింపిరి జుట్టులా ఉన్నాయి. అక్కడికి కొద్ది దూరంలో స్మశానం ఉంది. స్మశానంలో మండుతున్న శవాల పొగ ఆ భవనం మీదుగా కారు మేఘంలా అలుముకుని ఉన్నది. సాయంత్రం ఏడు గంటలయింది. నక్కల కూతలు వినిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో దయ్యాలు తిరుగుతుండగా చూసేమని ఊరి వారు అనుకుంటుంటారు.

నేను స్మశానానికి ప్రక్కనే వున్న సమాధుల వైపు నడవ సాగేను.

అంతలో, స్మశానంలో మండుతున్న రెండు కొరివిలు రివ్వున గాలిలోకి లేచి సమాధులున్న వైపు రాసాగేయి. రోజూ ఆ సమయానికి రెండు కొరివిలూ సమాధుల చుట్టూ తిరిగి తెల్లవారే ఝామున తిరిగి స్మశానంలోకి పోయి ఆరిపోతాయి.

ఒక కొరివి నా తల చుట్టూ గిర్రుమంటూ తిరిగింది. నేను పక్కకు గెంతి తప్పుకున్నాను. కొరివి నేరుగా వెళ్ళి ఒక సమాధి చుట్టూ తిరగ సాగింది. రెండవ కొరివి ఆ ప్రక్క సమాధి చుట్టూ గిరికీలు కొడుతోంది

నేను చాలాసార్లు ఆ కొరివిని ఆర్పడానికి ప్రయత్నించేను. కాని అది ఎన్నడూ ఆరిపోలేదు. నాకెప్పుడూ అపాయం జరగలేదు.

నేను వాటి వైపే చూస్తూ వెనక్కు నడవ సాగేను.

"చాలా చిత్రంగా ఉంది కదూ?" వెనుక నుంచి ఎవరో మెల్లిగా మాట్లేడేరు.

నేను ఉలిక్కి పడి వెను దిరిగాను తెల్లని దుస్తుల్లో ఉన్నడా వ్యక్తి. ముఖం సరిగ్గా కనబడడం లేదు.

"నాకేం చిత్రంతా అగుపడడం లేదు" అన్నాను.

అతడు నవ్వేడు. ఈసారి చంద్రుని కాంతి అతని ముఖం మీద పడింది. తెల్లగా ఉన్నాడతను.

"ఇక్కడేం చేస్తున్నారు?" అడిగాడతను.

"రోజూ లాగే సాయంత్రం సమాధుల వైపు షికారు కోసం వచ్చేను"

అతని చేతిలో నల్లని హేండ్ బాగ్ ఉంది చెట్ల క్రింద నిలబెట్టిన సైకిల్ కి బాగ్ తగిలించి నడవసాగేడతను.

"ఈ ప్రాంతంలో దయ్యాలున్నాయని విని వచ్చేను" అన్నాడతను.

"మీ పేరు?" అడిగాను.

"మురళి. నేనూ నా స్నేహితుడూ పట్నం నుండి వచ్చాము" చెప్పేడు.

"మీ స్నేహితుడేడి?"

"ఆ భవనం దగ్గర ఉన్నాడు."

"నా పేరు విమల. ఆ భవనం మా పూర్వీకులది" అన్నాను.

"ఆశ్చర్యంగా ఉందే. విమల అనే రాణీ వంద పండ్ల క్రితం భవనంలో ఉండేదని విన్నాను"

"మీకెలా తెలుసు?" అడిగేను.

"నేను హిస్టరీలో డాక్టరేట్ పొందేను. ఈ ప్రదేశంలో కోటలు, పురాతన రాజవంశం చరిత్రల గురించి ఒక పుస్తకం వ్రాస్తున్నాను"

"అవును. విమలాదేవి నా పూర్వీకురాలు.

ఆ కాలంలో ఆమె రాణి." అన్నాను.

ఇద్దరం భవనం చేరుకున్నాము. భవనంలో లైట్లు లేవు. అంతా చీకటిమయంగా ఉంది. స్తంభాలు తేమగా సున్నం రాలుతూ ఉన్నాయి. గోడల్ని ముట్టుకుంటే చాలు, పడి పోతాయా అన్నట్లున్నాయి. రాత్రి వీస్తున్న హోరు గాలికి చెట్లు రయ్ మంటూ ఈల వేస్తున్నాయి.

"గుడ్ ఈవెనింగ్'' అంటూ మెట్లు దిగేడొక వ్యక్తి.

''ఇతనేనా ఫ్రెండ్ గోవింద్" అంటూ పరిచయం చేసేడు మురళి.

గోవింద్ పొట్టిగా తెల్లగా ఉన్నాడు. చారల షర్టు, గళ్ళకోటు, మెళ్ళో కెమేరా వ్రేలాడుతోంది.

"గోవింద్ మంచి ఫోటోగ్రాఫర్. నాకు కావలసిన శిల్పాల ఫోటోలన్నిటిని అతనే తీస్తాడు" చెప్పేడు మురళి.

"పదండి, లోనికి వెళ్దాం'' అంటూ లోనికి దారి తీసేము.

"విమలాదేవిగారూ, మీ భవనం అంతటిని ఒకసారి గాలించాలి." అన్నాడు మురళి.

నేను ఆశ్చర్యంగా అతని వైపు చూసేను. అతడు గోవింద్ ముఖంలోకి చూసేడు.

గోవింద్ బుర్ర గోక్కుని "అసలు విషయం వినండి. నిన్ననే మేం ఊరిలోకి దిగేము. ఈ భవనాన్ని చూడాలని మా ఊహ. కాని....'' అంటూ ఆపేడు.

మురళి అందుకున్నాడు.

''ఈ భవనం వైపు ఎవరూ రారని ఊరివారు చెప్పేరు. ఎందుకంటే ఈ భవనం అవుట్ హౌస్‌లో ఒక

అడ దయ్యం ఉన్నదని వారి అభిప్రాయం. ఆ సంగతి మీకేమయినా తెలుసా?"

నేను మాట్లాడ లేదు.

గోవింద్ మురళీ ముఖా, ముఖాలు చూసు కున్నారు. గాలి యథాప్రకారం హోరుమంటూ వీస్తోంది. నక్కల కూతలు వినిపిస్తున్నాయి.

గోవింద్ అడిగిన ప్రశ్నకు జవాబుగా అల్లంత దూరన రెండవ సమాధి చుట్టూ తిరుగుతున్న కోరివి అవునన్నట్లు తలాడించింది.

"మైగాడ్, భలే విచిత్రంగా ఉంది" అన్నాడు మురళీ.

గోవింద్ వెను దిరిగి ఉండడంచేత కొరివిని చూడ లేదు.

"ఏమిటి ?" అన్నాడతను

"ఏమీ లేదు" అన్నాడు మురళీ ముఖం తుడుచు కుని.

నేను సింహద్వారం తెరిచి హాల్‌లోకి అడుగు పెట్టేము హాల్‌లో ధూళీ, బూజు పేరుకొని ఉన్నాయి.

ప్రస్తుతం నౌకర్లు లేరు. వారి ఎత్తు డబ్బు ఇస్తా మన్నా ఎవరూ పనిలోకి రారు. నేనొక్కర్తినే ఆ ఇంటి నంతటిని శుభ్రం చేయలేను.

హాల్ మధ్యలో పెద్ద విశాలమయిన టేబుల్ ఉంది. దాని చుట్టూ డోలెడు కుర్చీలున్నాయి. వాటిలో చాలా భాగం చెదలు పట్టి ఉన్నాయి. కూర్చుంటే కిర కిర లాడి విరిగిపోతాయని పిస్తుంది.

హాల్ చిమ్మ చీకటిగా ఉంది. టేబుల్ మీద ఉన్న ఒకే ఒక కాండిల్‌ని వెలిగించేను. ఇప్పుడు హాల్ మస

కగా కనిపిస్తోంది.

మురళి, గోవింద్‌లు చుట్టూరా చూసేరు. గోవింద్ దృష్టి గోడ మీద ఉన్న చిత్రం మీద నిలిచింది.

మురళి కూడా చూసేడు.

"ఈ ఫోటో అచ్చు మీలాగే ఉంది" అన్నాడు.

"అవును. అచ్చంగా ఆమెలా ఉన్నాను కాబట్టి, నా పేరు కూడా విమల అనే పెట్టేరు" అన్నాను

"కొంచెం కాఫీ ఇప్పిస్తే ప్రాణం లేచి వస్తుంది, శ్రమ అనుకోకపోతే'' అన్నాడు గోవింద్ కుర్చీలో కూర్చుంటూ.

మురళి కూడా కుర్చీ దుమ్ము దులిపి కూర్చున్నాడు.

"కాఫీ లేదుగాని కూల్ డ్రింక్ ఉంది ఇమ్మంటారా?"

"సరే, అదే ఇవ్వండి" అన్నాడు గోవింద్.

అలమారాలో నుండి గాజు కూజా తీసి, అందులోని పానీయాన్ని రెండు గ్లాసుల్లో పోసి ఇద్దరికీ అందించాను.

"అబ్బ. అమృతంలా ఉంది" అన్నాడు గోవింద్ చప్పరిస్తూ.

"అది ద్రాక్ష షర్బతు" అన్నాను.

మురళి గడగడా షర్బతు త్రాగి టేబుల్ మీద గ్లాసుని పెట్టేడు.

గోవింద్ త్రాగుతున్న వాడల్లా గ్లాసుని దించి చెవులు సారించి విన్నాడు.

"అవుట్ హౌస్‌లో ఈ పాట ఎవరిది?" అడిగేడు. ముగ్గురం మౌనంగా ఉండి విన్నాము. గోవింద్ అన్నట్లుగా అవుట్ హౌస్‌లో సన్నని కూని రాగం విన

వస్తోంది.

మురళి కుర్చీలో నుండి లేచి కిటికీ తెరని తొలగించి, తొంగిచూచేడు.

మరుక్షణమే తెరని చటాలున మూసి వెను తిరిగేడు.

"ఏం, తెల్ల దుస్తుల్లో ఉన్న స్త్రీ అగుపడిందా?" అడిగేను.

మురళి ముఖం మీద స్వేద బిందువులు జారేయి. తలూపేడు మురళి.

ముగ్గురం చప్పుడు చేయకుండా కిటికీ వద్దకి చేరుకున్నాము.

తోటలో తెల్ల దుస్తుల్లో ఉన్న స్త్రీ తిరుగుతోంది. జాగ్రత్తగా గమనిస్తే ఆమె పాదాలు నేలకి తగలడం లేదని తెలుస్తూంది. ఆమె చేతిలో గోనె సంచి లాంటి దేదో ఉంది.సంచిలో పంది పిల్ల అరుపు లాంటి మూలుగు వినిపిస్తోంది.

తెర దించివేసి నా ముఖంలోకి చూసేడు మురళి గోవింద్ గజగజా వణుకుతున్నాడు.

"ఇలా రండి చెబుతాను" అన్నాను.

ముగ్గురం తిరిగి టేబుల్ చుట్టూ కూర్చున్నాము. కాండిల్ కాంతి గాజు కూజాలోని ద్రావక పర్వతు మీద పడి, పర్వతు ఎర్రని కాంతిని ప్రసరిస్తోంది.

"ఆమె రాణీ విమలాదేవి పవళి చెల్లెలు, కమల. ఇప్పుడు మీరు చూసింది ఆమె ఆత్మని."

గోవింద్ ముఖం చెమటతో నిండి పోయింది.

చెప్ప సాగేను "విమల, కమల ఇద్దరూ ఒకర్ని మించిన అందగత్తెలు ఒకరు. ఇరువురూ తమ ఆస్థానంలో

ఉద్యోగం చేస్తున్న ప్రసేనుడ్ని ప్రేమించేరు. ప్రసేనుడికి విమలకంటె కమల మీద ఎక్కువ ప్రేమ. ప్రసేనుడు రాక పూర్వం కమల, విమల ఇద్దరూ అన్యోన్యంగా ఉండే వారు. కాని ఈ ప్రణయంతో ఇరువురి మధ్య అగాధ మేర్పడింది. ఆ అగాధాన్ని త్రవ్విన వాడు ప్రసేనుడు.

కమల తన పుట్టిన రోజు పండుగకి ప్రసేనుడ్ని అహ్వానించింది. ప్రసేనుడు ఆమెకు కానుకగా రవ్వల హారాన్ని బహూకరించేడు. కమల అతిధుల కోరిక పైన వీణపైన మధురమైన పాట పాడింది. విమలాదేవికి వారి రువురి ప్రవర్తన ఇసుమంతయినా నచ్చలేదు.

అతిధులందరికి షర్బతు ఇస్తూ విమల, కమలా, ప్రసేనులకు కూడా ఇచ్చింది. షర్బతు తాగుతూనే ప్రసేనుడు నురగలు కక్కుతూ మరణించేడు. కమల నిప్పులు కక్కుతున్న కళ్ళతో విమలని చూసి ఉరిమింది. కాని చిన్ననాటి స్నేహితురాలవడం చేత మన్నించింది. తను కూడా విష పూరితమయిన షర్బతు త్రాగి ప్రసేనుడి మీదకి ఒరిగింది. నాటి నుండి ఆ అవుట్ హౌస్‌లో కమల ఆత్మ తిరుగుతోంది. చేతిలో షర్బతు గ్లాసు ఉంటుంది. షర్బతు త్రాగుతూ కూనిరాగాలు తీస్తూ ఉంటుంది'' ముగించేను.

"ఈ కథ నేను ఇంతకు ముందు విన్నాను'' అన్నాడు మురళి.

"ఆ రెండవ సమాధి కమలది. దాని చుట్టూ తిరుగుతున్న కొరివి ఆమె ఆత్మ. అలా జ్యోతిలా సమాధి చుట్టూ తిరుగుతూ ఉంటుంది. తెల్లారేసరికి మాయమవుతుంది'' చెప్పేను.

"ఆ కోరివి ఇందాక అవుట్ హౌస్‌లో దయ్యం ఉందా అని మిమ్మల్ని అడిగినప్పుడు క్రిందికి పైకి ఆడింది'' అన్నాడు మురళి.

అవునన్నాను. మురళి గోడలకి తగిలించి ఉన్న పెయింటింగ్స్‌ని చూడ సాగేడు. విమలాదేవి ఫోటోకి ఎదురుగా ఉన్న చిత్రం కమలది

గోవింద్ ఆ రెండు చిత్రాలని కెమెరా ఫ్లాష్‌తో ఫోటో తీసేడు.

"ఈ భవనం గురించిన చరిత్ర కావాలి. దానితో పాటు మీ ఫోటో కూడా కావాలి." అన్నాడు మురళి.

"చరిత్ర కావాలంటే చెప్తాను. కాని నా ఫోటో పేపర్లో పడడానికి అంగీకరించను" నిర్మొహమాటంగా చెప్పేను.

నా జవాబు పూర్తి కాక ముందే గోవింద్ క్లిక్ మంటూ నా ఫోటో తీసేడు. నా ముఖం జేవురించింది.

మరుక్షణంలో నా ముఖం భయక్రాంతమయింది. మనిషిని అమాంతం కొయ్యబారి పోయేను. కారణం.... గుమ్మం వద్ద ధవళవస్త్రధారిణి నిలబడి ఉంది.ఆమె చేతిలో షర్బతు గ్లాసు ఉంది. జుట్టు చిందర వందరగా విరబోసు కుని ఉందా స్త్రీ.

ఆ స్త్రీ గాలిలో తేలుతున్నట్లుగా నడిచి లోనికి వచ్చింది.

ఆమె చాలా అందంగా ఉంది. కళ్ళు విశాలంగా ఉన్నాయి. దవుడలు, ముఖం పాలిపోయి ఉన్నాయి.

ఆమె వికటంగా నవ్వి నావైపు చూసింది.

''విమలా. నీకు దయ్యాలంటే భయం లేదుగా'' అడిగింది.

నా గొంతులో నుండి జవాబు రాలేదు.

నా దృష్టి గోవింద్ పైన ఉంది.

కమల ఆత్మ గోవింద్‌ని చూసింది తిరిగి విమలకేసి తిరిగి "ఓహో అర్ధమయింది" అంటూ వచ్చిన దారంటే తిరిగి గుమ్మం దాటి మాయ మయింది.

ముగ్గురం తిరిగి తేలిగ్గా ఊపిరి తీసుకున్నాం.

"రేపే ఈ ఫోటోల్ని పేపరు కందించాలి. మీ భవనంలో డార్క్‌రూమ్ సదుపాయం ఉంటే, వీటిని డెవలప్ చేస్తాను" అన్నాడు గోవింద్.

అంత భయంలో కూడా నాకు నవ్వు వచ్చింది.

"భవనమంతా డార్క్‌రూమే, అంతా చీకటి మయం" అన్నాను.

"ఓహో. అవును" అన్నాడు గోవింద్. బాగ్‌లో నుండి ఒక్కొక్కటిగా డెవలపింగ్ చేసే ద్రావకాల్ని బయటికి తీసేడు.

"ఇక్కడ కాండిల్ వెలుతురులో డెవలప్ చేయకూడదు పైకి వెడతాను" అన్నాడు.

"పై అంతస్తులో కుడి వైపుగదికి వెళ్ళండి. అక్కడ టేబుల్ కుర్చీలున్నాయి. ఫోటో డెవలపింగ్‌కు అనుకూలంగా ఉంటుంది." అన్నాను.

గోవింద్ కెమెరా, బాగ్ తీసుకుని పైకి వెళ్ళేడు. హాల్‌లో నేనూ, మురళీ మాత్రం మిగిలేం.

"మంచి నీళ్ళుంటే ఇస్తారా?" అడిగేడు మురళీ.

"తెస్తాను" అంటూ కాండిల్ తీసుకొన్నాను.

మంచినీటికూజా వరండాలోని గదిలో ఉంది. వరండాలోకి అడుగుపెట్టేను. వరండాకి ఎదురుగాతోట, తోట మధ్యలో ఫౌంటెన్ ఉన్నాయి. చాలా ఏళ్ళనుం

సంరక్షణ లేక రెండూ శిథిలావస్థలో ఉన్నాయి. తోట చివర అవుట్ హౌవుస్ ఉంది. అవుట్ హౌస్ చిమ్మ చీకటిగా ఉంది.

నేను దానికేసి చూస్తూ వరండాలో నడుస్తున్నాను. కీచుమంటూ ప్రాకింది ఏదో వస్తువు. ఉలిక్కిపడి చూచేను. చిట్టెలుక! బతికేను అనుకుంటూ గదిలోకి అడుగు పెట్టేను. గుండె ఝల్లుమంది.

కమల కుర్చీలో వారచాచుకుని కూర్చుని ఉంది. మెళ్ళో పేగులు హారాల్లా వ్రేలాడుతున్నాయి. నోటినిండా ఎర్రగా రక్తం, తెల్లని బట్టలనిండా ఎర్రని మరకలు.

కమల కోరలు జాచి నవ్వుతూ నా వైపు చేతులు చాపి ఆహ్వానించింది. శిశువు మృతదేహాన్ని తినమని నాకు అందిస్తోంది.

నాకు ముచ్చెమటలు పోసేయి స్థాణువులా ఉండిపోయేను.

చేతిలోని శవాన్ని నేలమీద పార వేసింది. కమల చేతిలో పగ్ళతుగ్లాసు ప్రత్యక్షమయింది. మరు క్షణంలో బట్టలమీద కనబడిన ఎర్రని మరకలు మాయమయ్యాయి.

"ఈరోజు ఫలహారం పూర్తయింది. గ్రామంలో నుండి చంటి పిల్లని ఎత్తుకొచ్చేను" అంది కమల ఆత్మ.

నేను జవాబివ్వలేదు.

"ఏం, కమలా? నువ్వు తింటావని నీకోసం అట్టే పెట్టేను. తినవా?" అంది.

నాకు గుండె ఝల్లు మంది.

కమల ఆత్మ వికటంగా నవ్వింది. మెళ్ళోఉన్న పేగుల్ని విసిరి పార వేసింది.

"నీకేంకావాలో నాకు తెలుసు విమలా. వస్తాను."

అంది కమల. పర్ఫ్యుమ్గ్లాసుతో సహా మాయమయింది.

నేనుక్షణం కూడా ఆలస్యం చేయకుండా నీటికూజా తీసుకొని హాలులోకి నడిచాను

"ఇంత ఆలస్యమయిందేం?" నన్ను చూసి అడిగాడు మురళి.

"కమల ఆత్మ మళ్ళీ కనిపించింది"

"ఓ ఐసీ. ఇప్పుడేం చేద్దాం? మీకే హానీ కలుగ లేదు కదా."

"కమలకి నేనంటే గిట్టదు కాని ఎప్పుడూ హాని తలపెట్టలేదు చాలా ఏళ్ళనరబడి ఆమె ఆత్మ ఇక్కడ పరిభ్రమిస్తోంది నాకెప్పుడు సౌమ్యంగానే అగుపడతుంది. కాని ఈరోజు ఆమె రూపం..." ఇక చెప్పలేక పోయేను.

"ఆమెని తరిమే దెలా?'' అడిగేడు మురళి.

"ఒక మార్గ ముంది" అన్నాను.

మురళి ఆశాజనకంగా నన్ను చూసేడు.

''మా పూజా మందిరంలో గంగాజలం ఉంది. ఆ జలం కమల ఆత్మమీద జల్లాలి. అప్పుడామె అచేతను రాలవుతుంది. ఆ సమయంలో ఆమె హృదయం మీద చాకుతో 'శ్రీరామ' అని వ్రాస్తే ఆమె ఆత్మ నశిస్తుంది" అన్నాను.

మురళి కళ్ళు మెరిసేయి.

అతడు ఒక్క ఉదుటున లేచి నిలబడ్డాడు.

''పదండి" అన్నాడతను

ఇద్దరం పూజామందిరంలోకి నడిచేము.

పూజామందిరం అంతా దుమ్ము కొట్టుకొని ఉంది. కాని అక్కడ బూజు, గబ్బిలాలులేవు. ఆ రెండు దరిద్రానికి, అశాంతికి చిహ్నం.

"గంగాజలం అంతా మురికిగా ఉంది" అన్నాడు మురళీ, చెంబులోని నీటిని వాసన చూసి.

"ఫరవా లేదు. పనికొస్తాయి" అన్నాను.

"మీరు ఈ లోటా అందుకోండి. నేను కాండిల్ తీసుకుని దారి చూపిస్తాను" అన్నాడు మురళీ.

"ఉహుఁ. గంగాజలంనిండా పురుగులు. నాకసహ్యం" అరిచినంత పని చేసేను.

మురళీ నాకేసి చిత్రంగా చూసి గంగాజలం లోటాను తీసుకున్నాడు.

పూజామందిరం గుమ్మం దాటేము.

మా కాళ్ళు తక్కువ ఆగిపోయేయి. ఎదురుగా ప్రళయకాల శక్తిలా నిలబడి ఉరుముతోంది కమల.

మురళీ భయంతో నా వెనుక నక్కేడు. నా చేతి లోని కాండల్ కంపిస్తోంది.

"ఇదా నాకు నీవు ఇచ్చే ప్రతిఫలం" గద్దించింది కమల ఆత్మ.

కమల పొడవైన చేతులు చాపి నా మెడ అందు కుంది. ఆమెచేతులు నా కంఠంచుట్టూ బిగుసుకున్నాయి. గుహలాంటి నోరు తెరచి కోరలు బయట పెట్టింది.

అదే సమయంలో మురళీ గంగాజలం కమల మీద చిలకరించేడు. నేను చటుక్కున తప్పుకున్నాను.

అంతే! కమల బిర్ర బిగుసుకు పోయింది. మనిషి కట్టెలా ధభీమంటూ క్రిందికి ఒరిగింది. తెరిచిన కోరలు తెరిచినట్లే ఉన్నాయి. నోటిలోనుండి బయల్వెడలిన నాలుక పాములా అల్లల్లాడుతోంది.

"మురళీ! కాకుతో ఆమె గుండెలమీద శ్రీరామ అని వ్రాయి," అరిచేను.

మురళి చాకుతో కమలగుండెలమీద 'శ్రీరామ' అంటూ వ్రాసేడు.

వ్రాసి లేచినిలబడ్డాడు. కమల ఆత్మ భగ్గు మంటూ కాలిబూడిదయింది. తెల్లని వస్త్రాలు బూడిదయ్యాయి. ఆమె ఉపయోగించిన పర్ఫ్యుమ్‌గ్లాసు ఉన్నట్టుండి మాయ మయింది.

తృప్తిగా నిట్టూర్చేను. ఇద్దరం తలెత్తి స్మశానం కేసి చూసేము. అంతకుముందు కెండవ సమాధి చుట్టూ గింగిరాలు తిరుగుతూ ఉండిన కొరివి టప్పున ఆరి మాయ మయింది.

"కమల ఆత్మ పూర్తిగా నశించింది" అన్నాను, మురళి తృప్తిగా నిట్టూర్చేడు.

గాలి హోరుమంటూ వీస్తూనే ఉంది. చెట్లు గాలికి అల్లల్లాడుతున్నాయి. దూరంగా సమాధుల వద్ద ఒకచే కొరివి గిరికీలు కొడుతోంది.

"గోవింద్ ఏమయాడు?"

"పై అంతస్తులో ఉన్నాడు" జవాబిచ్చేను.

ఇద్దరం మెట్లు ఎక్కసాగేము. నల్లని ఆకారం టప టపలాడుతూ కీచుమంటూ మా మీదికి దూసుకు వచ్చింది. మురళి కంగారుగా చేతిలోని కాండిల్ ని వదిలేసేడు.

"భయపడకండి. ఈ భవనంలో గబ్బిలాలు జాస్తి" అన్నాను.

మురళి తిరిగి కాండిల్ వెలిగించేడు.

ఇద్దరం గోవింద్ గది వద్ద ఆగేము. గది తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి.

"అతడు ఫోటోలు డెవలప్ చేస్తున్నాడు. ముందుగా తలుపు తట్టి హెచ్చరిద్దాం. లేకపోతే కాండిల్ లైట్‌కి

ఫిల్మ్ ఎక్స్‌పోజ్ అయిపోతుంది" అన్నాడు మురళి.

నేను తలుపు తట్టేను.

కాని లోనుంచి జవాబు రాలేదు.

మురళికి అనుమానం కలుగసాగింది.

తలుపు బలంగా నెట్టేడు. కాని తలుపులు తెరుచుకోలేదు. బలమంతా ఉపయోగించి తలుపుల్ని ఒక్క తోపు తోసేడు.

ఫళ్ళుమంటూ తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా గోవింద్ శవం గోడకి చేరబడి ఉంది. మెడని భీకరంగా కొరికి వేసేరు ఎవరో.

గోవింద్ కంఠంలో కోరలు దిగిన గుర్తులు స్పష్టంగా కనపడుతున్నాయి. మనిషి ముఖంలో అంతులేని భీతి ప్రస్ఫుటమవుతోంది.

"గోవింద్‌ని ఏదో దెయ్యం మెడ కొరికి చంపింది" అన్నాడు మురళి.

ఆ విధంగా మెడ కొరికి చంపే దయ్యం అక్కడ ఒక్కతే ఉంది. ఆమె కమల ఇప్పుడు నశించింది.

ఇద్దరం తత్తరపడుతూ మేడ మెట్లు దిగేము. మేడ మెట్ల క్రింద గోడకి ఆనుకొని గోవింద్ నిలబడి ఉన్నాడు. మా కాళ్ళు తక్కున ఆగిపోయేయి.

గోవింద్ మెడలో పెద్ద కన్నం ఉంది. కన్నంలో నుండి రక్తం ధారగా కారుతోంది.

"అరె! గోవింద్ ఇక్కడ ఎలా ప్రత్యక్షమయ్యేడు" అడిగేడు మురళి.

నా కర్థం అయింది.

గోవింద్ శరీరం మీద ఉండవలసిన చారల షర్టు. గళ్ళకోటు లేవు. ఇప్పుడు వాటిస్థానే తెల్లని దుస్తులు

ఏదో ఒకటి నిర్ణయించుకోండి!
పావుగంటనించి ఇలా నిలబడలేక చస్తున్నాను!!
నాకా స్టూలు కావాలి!!

హ్హ.. హ్హ..
విజిటింగవర్!
మళ్ళీ రండి!!

న్నాయి.

"రా మురళీ, నీకో చిత్రం చూపిస్తాను" పిలిచేడు గోవింద్.

మురళి మంత్ర ముగ్దుడిలా కదిలేడు.

నేను, మురళి చేతిని పట్టుకొని ఆపేను.

"అతను గోవింద్ కాడు. అతని ప్రేతాత్మ. కమల చనిపోయేముందు గోవింద్‌ని చంపింది" అన్నాను.

మురళికి నా మాటల్లో నమ్మకం కలగ లేదు.

"ఆ గంగాజలం గోవింద్ మీద కుమ్మరించు" అరిచేను.

అంతే గోవింద్ కీచుమంటూ అరిచి మాయమయ్యేడు

నేనూ, మురళీ హాల్‌లోకి చేరుకున్నాం. టేబుల్ మీద రతుగా గంగాజలం ఉన్న లోటాని ఉంచేము. ఇక రాత్రికి ప్రేతాల భయం ఉండదు.

"రాత్రంతా గడిపేదేలా?" అడిగాడు మురళి.

"పేకాడదాం" అన్నాను.

"అలాగే" అన్నాడు మురళి.

నేను సొరుగు తెరిచేను. అందులో రెండు పేక దస్తాలున్నాయి. మురళి చేయి ఒక కట్ట మీదికి పోయింది

"అది పేక కాదు." అన్నాను.

"కాని పేక ముక్కలలాగే ఉన్నాయి" అన్నాడు మురళి.

"అలాగే ఉంటాయి. కాని అవి ఒక విధమయిన మాజిక్ కార్డ్స్."

"భలే. ఈ భవనం మాయామహల్‌లా ఉంది.అరె, వీటిని ఎక్కడో, ఎప్పుడో చూపిన గుర్తులా ఉంది"

అన్నాడు మురళి భ్రుకుటి ముడుస్తూ.

ఆ సంగతి జ్ఞాపకం రావాలంటే మురళికి మరి కొన్ని ఏళ్ళు పడుతుంది.

"వాటిని ప్రసేనుడు ఉపయోగించే వాడు. అతడు గొప్ప మెజీషియన్. వాటిని ఉపయోగించి, ప్రసేనుడు ప్రేక్షకుల అదృష్టం చెప్పేవాడు'' అన్నాను.

''అలాగా. నా అదృష్టం ఎలా ఉందో చూడండి" అన్నాడు.

ఆ పేకలో నుండి ఒక ముక్క తీయమని చెప్పేను మురళి మధ్యలో నుండి ఒక కార్డ్‌ని తీసేడు.

"ఇప్పుడు చెప్పండి. నా అదృష్టం ఎలా ఉందో" అడిగేడు.

కార్డ్ వెనుక కపాలం చిహ్నం ఉంది. ఏమని చెప్పాలి అతనికి.

రయ్‌మంటూ గాలి దుమారం వీచింది. టేబుల్ మీది కాండిల్ ఆరిపోయింది.

మురళి కాండిల్ వెలిగించి వరండాలోకి నడిచేడు.

నేను మురళి తీసిన పేక ముక్కనే చూస్తూ ఉండిపోయేను.

కపాలం వస్తే 'మరణం తథ్యం' అంటూ ప్రసేనుడంటూ ఉండేవాడు.

బయట మురళి కెవ్వుమని అరిచేడు. దడదడలాడే గుండెతో వరండాలోకి పరుగెత్తేను.

నవ్వుతూ మురళి కనిపించేడు.

నిట్టూర్పు విడిచి ముఖం తుడుచుకున్నాను.

"దెయ్యాలంటే మీకు భయం లేదన్నారే. మరి అంత కంగారు పడ్డారేం?" అన్నాడు మురళి.

"ఆత్మీయులు ఆపదలో ఉంటే భయం కాదా మరి?" అన్నాను తలదించుకుని.

మురళి నా చిబుకం పట్టుకుని తల పైకెత్తేడు.

అతని కళ్ళలోకి సూటిగా చూడలేక పోయేను. ఇద్దరం చేతిలో చేయి వేసుకుని సమాధుల కేసి నడిచేము

సమాధుల చుట్టూ ఈసారి మూడు కొరివిలు తిరుగుతున్నాయి. ఆశ్చర్యపోయాను.

నా మనసులో భావం తెలుసుకున్న వాడిలా మురళి షైలు ముడి విప్పేడు.

మురళి కంఠంలో రూపాయికాసంత కన్నం ఉంది అందులో నుండి రక్తం కారుతోంది.

ఇప్పుడర్థమయింది.

జోస్యం నిజమయింది. మురళి మరణించేడు. గోవింద్ ప్రేతాత్మ, మురళిని చంపింది.

మురళి కూడా ప్రేతంగా మారేడు.

మురళి అడిగేడు "విమలా మరి కమలని చూసి ఎందుకు బెదిరేవు?"

"కమల నష్టం చేయలేదు గోవింద్ తీసిన ఫోటోలో నా రూపం ఎలాగూ పడదు. నా రహస్యం తెలుస్తుందేమోనని భయపడ్డాను. కాని కమల ఆ రహస్యం వెల్లడి కానీయకుండా గోవింద్‌ని చంపి సహాయం చేసింది"

నేను నా సమాధి మీద కూలబడ్డాను. నా కోరిక తృప్తి మిగిలింది. నాకు పోటీ లేకుండా కమల ఆత్మని నాశనం చేసేను.

ఇప్పుడు సమాధుల చుట్టూ గోవింద్ కొరివి, నా కొరివి, మురళి కొరివి మూడూ తిరుగుతున్నాయి.

పాఠకుల పరిశోధన పోటీ

—తాడంకి వెంకటేశ్వరరావు.

44. వెంకటరావ్ హత్య ?

(బహుమతి రు. 30/—లు నగదు.)

అది అందమైన బంగళా. లోపల మూడు వాటాలున్నాయి ఆ మూడు వాటాలను కలుపుతూ ఒక పెద్ద హాలు వుంది.

బంగళాలోని మూడవ వాటాలో వెంకటరావ్ శవం మంచంపై మెడ వరకు దుప్పటితో కప్పబడి వుంది.

కప్పబడి యున్న దుప్పటిని పూర్తిగా తొలిగించేశాడు ఇన్‌స్పెక్టర్ కుమార్.

ముప్ఫయి ఏళ్ళు పైబడి, వ్యాయామం చేయుటచే కండలు తిరిగిన శరీరం గల వెంకటరావ్ శవం భీకరంగా వుంది. కత్తి గుండెల్లో దిగబడి వుంది. రక్తం మడుగు కట్టింది.

వెంకటరావ్ హత్య చెయ్యబడే ముందు ఎవరితోనో కొద్ది క్షణాలు పెనుగులాడిన గుర్తులు మంచంపై స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఇన్‌స్పెక్టర్ గదిని పరీక్షించగా—

గదిలో మంచంపై శవానికి ప్రక్కగా ఒక క్లోరోఫాం బాటిల్ వుంది. మంచానికి కుడిచేతి వైపు ఒక విల్స్ ఫ్లేక్ సిగరెట్ వుంది. అది ఎవరో కాల్చి పడేసినది. శుభ్రంగా నున్న నేలపై పడి వుంది. దానిపై బూ

కాలితో నొక్కిన గుర్తులున్నాయి.

నిపుణులు తమ పరీక్షలు చేసిన పిదప

హత్య రాత్రి 11–12 గంటల మధ్య చెయ్యబడిందని, హత్య చేసే ముందు హంతకుడు వెంకటరావ్‌కు క్లోరోఫాం ఇచ్చి (అతను అరవకుండా) హత్య చేసారని, అయితే క్లోరోఫాం ఇస్తున్న సమయంలో హతుడు కొన్ని క్షణాలు ఆ ప్రయత్నాన్ని నిరోధించడానికి పెనుగులాడాడని, పోస్టు మార్టం వైద్య నిపుణుడు తెలియ చేసాడు.

వేలిముద్రల నిపుణుడు, హత్యకు వినియోగింపబడిన కత్తిపై హతుడి అన్న శ్రీహరి రావ్ భార్యయగు సత్యవతి వేలిముద్రలున్నాయని, సిగరెట్ పీకపై శ్రీహరి రావ్ వేలిముద్రలున్నాయని, క్లోరోఫాం బాటిల్‌పై హతుడి తమ్ముడగు గోవిందరావ్ వేలిముద్రలున్నాయని తెలిపాడు. అందరి వేలిముద్రలు స్పష్టంగా వున్నాయని కూడ తెలియ జేసాడు.

రిపోర్టులను విన్న ఇన్‌స్పెక్టర్ ఆశ్చర్య చకితుడై పోయాడు. హంతకుడు చాలా తెలివిగా హత్యచేసి ఇరకాటంలో పెట్టాడు. ఇంటిలోని వారి సంజాయిషీ ద్వారా మరి కొంత సమాచారం తెలియ వచ్చునని హాలులోకి నడిచాడు.

హాలులోని సోఫాలపై శ్రీహరి రావ్, అతని భార్య సత్యవతి, గోవిందరావ్ దిగాలుగా కూర్చుని యున్నారు.

"మీ పేరు శ్రీహరిరావ్ కదూ" ప్రశ్నించాడు సోఫాపై కూర్చుంటూ.

"అవునండి" జవాబిచ్చాడు.

"హత్య చెయ్యబడిన వెంకటరావ్ మీ తమ్ముడే కదూ?"

అవునని తలూపాడు.

"మీ తమ్ముణ్ణి చివరిసారి ఎప్పుడూ చూసారు?"

"రాత్రి భోజనాలయ్యాక మేము నలుగురము ఎవరి గదులకు వాళ్ళం వెళ్ళిపోయాము. అదే ఆఖరు సారి చూడ్డం"

"మీ తమ్ముడి స్వభావం ఎటువంటిది?"

"చాలా మంచివాడు. మౌన స్వభావి"

"చివరి ప్రశ్న. మీరు కాల్చివదేసిన సిగరెట్ పీక హత్యా ప్రదేశంలో దొరికింది. దీనికి మీ సంజాయిషీ ఏమిటి?"

"నేను కాల్చి పారేసిన సిగరెట్ పీకను, నన్ను అనుమానించేందుకై హంతకుడే తెచ్చి పడేసుంటాడు." కాస్త ముక్కు సూటిగా జవాబిచ్చాడు.

"థాంక్స్" అని శ్రీహరి రావ్ భార్యయగు సత్యవతి వంక చూసాడు

"మీ పేరు సత్యవతి కదూ ?" ప్రశ్నించాడు.

ఆమె మౌనంగా తలూపింది.

"మీరు మీ మరిదిని చూడడం ఆఖరుసారి భోజనాలయ్యాకేనా!"

అవునని తలూపింది.

"మీ వేలిముద్రలు గల కత్తి హత్యకు వినియోగింప బడినది. దీనికి మీ సంజాయిషీ ఏమిటి?"

నేను నిన్న కూరలు తరిగి కత్తిని జాగ్రత్తగా భద్ర పరచాను. అది మాయమై ఇక్కడ కేలా వచ్చిందో బోధ పడటం లేదు" జవాబిచ్చింది.

ఆమెనిక ప్రశ్నించు అవసరం లేదనుకొని, ఆమెకు థాంక్స్ చెప్పి, "గోవిందరావ్ మీ పేరేననుకొంటాను! హతుడు వెంకటరావ్ గారు మీ తమ్ముడేగా!"

అవునని రెండుసార్లు తలూపాడు.

"మీ వేలి ముద్రలుగల సీసా హత్యా ప్రదేశంలో దొరికింది మీ సంజాయిషీ ఏమిటి దీనికి?"

"ఖతేవారే! నా వేలిముద్రలుగల, నేను పారేసిన ఏ పాత సీసాలోనో క్లోరోఫాం పెట్టి వుండొచ్చుగా?"

"థాంక్స్ చెప్పి, మరొక్కసారి వేలిముద్రల నిపుణుడి రిపోర్టు, పోస్టుమార్టమ్ రిపోర్టు, ఇంటిలోని వారి సంజాయిషీ—వీటన్నిటని నెమరు వేసిన పిదప, కేసు తేలి పోయినట్లుగా ఇన్‌స్పెక్టర్ కుమార్ పెదిమలు మంద హాసం చేసాయి

* * *

[ఇదీ కథ. యీ కథలో వెంకటరావ్‌ను హత్య చేసిన దెవరో పరిశోధించి మాకు వ్రాయండి. మీ పరిశోధనా వివరాలను ఒక (పోస్టు) కార్డుపైన వ్రాసి, యీ నెల 15 వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపించండి. సరియైన పరిశోధన చేసిన పాఠకుల పేర్లు జనవరి '74 నెల సంచికలో ప్రకటిస్తూ, అత్యుత్తమ పరిశోధకులకు ముగ్గురికి ఒక్కొక్కరికి రు. 10/-లు చొప్పున బహుమతి పంపగలము. తుది నిర్ణయం సంపాదకులదే. —ఎడిటర్.]

పోటీ నెం. 42 [ఫలితాలు]

హతుడు—జగపతి కాదు, గజపతి.

హంతకుడు—జగపతి.

కారణాలు:—1. జగపతిని హత్యచేస్తే, గజపతికి గాని, గణపతికి గాని ఏవిధమైన లాభం లేదు. కారణం అతనికి ఆస్థి లేదు. వారికి మోటివ్ కూడా లేదు.

2. గజపతి హత్య చేయబడితే గణపతి, జగపతు లకు ఇద్దరికీ లాభమే ఆస్థిలో భాగం వస్తుంది. అయితే గజపతిని హత్యచేసి, జగపతి, గజపతి వేషం ధరిస్తే ఆస్థి అంతా జగపతి ఒక్కడే నిరాటంకంగా అనుభవించ వచ్చు. ఇక్కడ కథలో కూడా ఇదే జరిగింది.

3. గజపతి, జగపతు లిద్దరూ కవలపిల్లలు. ఒకే పోలిక. అందువలన గజపతిని హత్యచేసి, అతని గడ్డాన్ని తొలగించి, దానిని తాను ధరించాడు జగపతి ప్రపంచానికి జగపతి చనిపోయినట్లుగా సృష్టించాడు. అందుకే శవం పైన చిన్న చిన్న వెంట్రుకలు కనిపించాయి.

4. హతుడు చనిపోతూ ఎడమ చేతితో కుడి చేతిని గట్టిగా పట్టుకొని వున్నాడు ఆలా పట్టుకోవటం ఏదో రహస్యాన్ని తెలియజేస్తూంది. అదేమిటి! ఒక శరీ రంలోని రెండు చేతులు కవలల్లాంటివి. కుడి చేయి పెద్దది (ముఖ్యమైనది) ఎడమచేయి చిన్నదిగా చెప్పుకోవచ్చు. అంటే పెద్దవాడిని, చిన్నవాడు మట్టుపెట్టాడని అర్థం.

కేసుని అత్యుత్తమంగా నిరూపించిన యీ క్రింది ముగ్గురు పాఠకులకు ఒక్కొక్కరికి రు 10/—లు చొప్పున బహుమతిని యీ నెలాఖరులోగా అందజేయగలము.

(1) శ్రీ జి సాయిప్రసాద్, ఎమ్ ఎస్ సి, (లెక్చ రర్), ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, రాజేంద్రనగర్, హైద్రాబాదు—500030.

(2) డాక్టర్ ఐ.ఎస్. మూర్తి, డివిజినల్ ఇంజనీర్

(ఎలక్ట్రికల్ ఆపరేషన్) రూరల్–యీస్ట్, మింట్ కంపౌండ్, హైద్రాబాద్–500004

(8) శ్రీమతి టి. విజయ భారతి, కేరాఫ్-ఇ.ఎత్ నర్సింహం, (అడ్వొకేట్) అడవికొలనువారి వీధి, ఇన్నీస్ పేట, రాజమండ్రి–533102.

కేసుని సక్రమంగా పరిశోధించిన ఇతర పాఠకులు:

1. కోకా అన్నపూర్ణ, ఖైరతాబాద్. 2. మువ్వా సుబ్బారావ్, కడప. 3. ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, వెమమంట. 4. సి. కె దుర్గ, హైద్రాబాద్ 5. పారిశెట్టి సత్యనారాయణ, తాడేపల్లి గూడెం. 6 జి. బి. శర్మ, శ్రీకాకుళం. 7. బద్దూరి బాలకృష్ణ, నిజామాబాద్. 8. యస్ ఎ. శుకూర్, వంథ్యాల. 9. నీలం రామమూర్తి, కోరాపుట్. 10. బి. పోశం, బెల్లంపల్లి.

11. జొన్నలగడ్డ రమాదేవి, రాజమండ్రి. 12. ఎలవర్తి నరసింహారావు. తిమ్మాపురం. 13. సి. సత్యనారయణ మూర్తి, గుంటూరు. 14. పి ఆర్. ఎస్. ప్రసాద్ బాబు, మచిలీపట్టణము. 15. మహమ్మద్ యాఖూబ్, విజయనగరము. 16. పావులూరి చంద్రశేఖర్, తిమ్మాపురం. 17. ఎన్.టి మోహన్ ప్రసాద్, మలక్ పేట. 18. వి.ఎస్. చలపతిరావు, తాడేపల్లి గూడెం. 19. జి. వి. వి. ప్రసాద్, కంచికుప్ప. 20. సి. స్వరాజ్యలక్ష్మి, గుడివాడ.

21. కొండవీటి సుధాకర్ రెడ్డి, హైదరాబాద్. 22. కె. కళ్యాణి, హిమాయత్‌నగర్. 23. యం సి. హెచ్. చంద్రశేఖర్, తెనాలి. 24 వెంకట్రామయ్య, భీమవరం. 25. బి. వెంకటరావు, అనకాపల్లి. 26. డి వి. సుబ్రహ్మణ్యం, సికింద్రాబాద్. 27. జి. ఎస్. కె. ప్రసాద్, క్రావ. 28. ఎస్.ఎల్. బాబూరావ్, ప్రొద్దుటూరు. 29. కె. వీర

రాఘవులు, మలక్ పేట. 30. సి. హెచ్. బాలా త్రిపుర సుందరి, తెనాలి.

31. ఎమ్. వి. సుబ్బలక్ష్మి, చిక్కడపల్లి. 32. పి. రామారావ్, రాజమండ్రి. 33. వి. రాజచంద్ర, విజయ నగర్ కాలనీ 34. ఎస్. శోభ, భువనగిరి. 35. అడారి వెంకటరమణ, నారాయణపురం. 36 ఎమ్. సత్యం, నెల్లూరు. 37 వి రామస్వామి, బెల్లంపల్లి. 38 వి. కె. అశోక్ కుమార్, వికారబాద్ 39. ఎ. వెంకట్ రెడ్డి, నాగర్ కర్నూల్. 40 కె. మాధవి, విశాఖపట్టణం.

41. యం. శంకర్ రెడ్డి, బెల్లంపల్లి, 42. కె జి. జానకి శేఖర్, కర్నూల్. 43. వి. నాగేశ్వర రావు, సికింద్రాబాద్. 44 ఎన్. జ్యోతిలత, మచిలీపట్టణం. 45. డి. ప్రభుదాస్, హైద్రాబాద్. 46. టి ఎల్. ఎస్. నారాయణ రావు, కాజీపేట 47. విజయకుమార్, పెద్దపల్లి. 48. ఎన్. ప్రభాకరరావు, నెల్లూరు. 49 ఎన్ వి. ఆర్. సుందరరావు, వాల్తేరు. 50. జోకర్, గుడివాడ.

51. యం ప్రసూన చంద్రశేఖర్, కాకినాడ. 52 కె పి. శివకుమార్, మచ్చబొల్లారం. 53. ఎమ్ లీలా రాణి, మార్తినేనిగూడెం. 54. కె. శంకరరావు, శివాజీ నగర్. 55. ఎస్. శేషాచలపతిరావు, మలక్ పేట. 56. వంగపల్లి వెంకటేశ్వర్లు, ధేనువకొండ 57. బి.వి రామారావు, చోడవరం. 58. యం. శేఖర్, తిలక్ నగర్. 59. జి.వి. పింగళే, నెల్లూరు 60. బి. నసీర్ ఖాన్, ప్రొద్దుటూరు.

61. కురుమద్దాలి విజయలక్ష్మి, విజయవాడ. 62. జి. చారులత, చిక్కడపల్లి. 63. పి ఎల్. నాగేశ్వరరావు. నెల్లూరు. 64. కె. ఎమ్. రావ్, కామారెడ్డి. 65. సి.

సురేందర్ బాబు, సికింద్రాబాద్. 66. కె. మల్లేశం, వరంగల్. 67 టి చెన్నారెడ్డి, అలువాల 68. వి. భాస్కర శర్మ, కొత్తగూడెం. 69 పి. పాండు, సికింద్రా బాద్. 70. పోర్ణపూడి భాస్కరరావు, విశాఖపట్టణం.

71. పి. సరస్వతీకృష్ణ, విజయవాడ 72 వి. వి. గోపాల్, పాయ్య 73. చుండి సుబ్బారావ్, కందు కూరు 74 బి అంజనేయులు, బాపట్ల. 75. పి రాజేంద్ర ప్రసాద్. కొత్తగూడెం. 76 ఆర్. నరసింహాచారి, కొడం గల్. 77. టి రామభీములు బెల్లంపల్లి. 78 ఉల్లు బాజీ, పార్వతీపురం 79 ఎస్ సుల్తాన్ మొహిద్దీన్, గంత కల్. 80 ఎమ్. వీణావాణి, విజయవాడ

81. మిర్యాల ప్రమీలరావు, రాజమండ్రి. 82. యం. సామేలు వెస్లి, మెదక్. 83. శేఖ్ మహబూబ్ పీర, కర్నూల్. 84 ఎస్. కె గౌస్ బాషు, నెల్లూరు. 85 జి. బాలవెంకట సుబ్రహ్మణ్యం, కందుకూరు. 86. వి. సత్యప్రసాద్, రాజమండ్రి. 87. నరహరశెట్టి చక్రపాణి, యర్ణగూడెం. 88. యం. సూర్యనారాయణ, కర్నూల్. 89. ఎస్. విశ్వేశ్వరి, చిక్కడపల్లి. 90. యం. ఎస్. బాలకృష్ణ, మునగపాక.

91 ... రవీంద్రనాథ్, మద్రాస్. 92 మిట్టపల్లి. నిరంజన్ సికింద్రాబాద్. 93. సి. హెచ్. శోభారాణి, రాజమండ్రి 94. యు వి. యం. బాబు, నెల్లూరు. 95. ఎస్. జయచంద్రబాబు, ధర్మపురి. 69. కె. జె. ఎవ్. సీతారామయ్య, పోలవరం 97. మహ్మద్ యూసూఫ్. ప్రొద్దుటూరు. 98. పి. మార్కండేశ్వరరావ్, పలూరు. 99 కె. కనక దుర్గ, గుంటూరు. 100. జి. వి. రమణ రావు, హుబ్లీ.

101. డి. రాధారమణరావు, నెల్లూరు. 102. మాశేటి శ్రీనివాస చక్రవర్తి, మచిలీ పట్టణము 103. జె వి. సుబ్రహ్మణ్యం, విద్యానగర్. 104 వసుమర్తి గురుమూర్తి, విజయనగరము. 105. భీమవరపు విజయ కుమార్, హైదరాబాద్. 106. ఎస్. మస్తాన్ సాహేబ్, గూడూరు 107. మేక బచ్చయ్య. తిమ్మాపురం. 108. కె. వి. బి శాస్త్రి, నిజామాబాద్. 109. పి. రత్నకుమారి, అంవీడు. 110 ముత్యాల సుబ్బరాజు, మండపేట.

111. రంకిరెడ్డి రాము, కాకినాడ. 112. జి. శ్రీదేవి, హైదరాబాద్. 113 ముద్దా రమేశ్. కాకినాడ. 114. వై. విఘ్నేశ్వర్, మచ్చబొల్లారం 115. కె.వి. ప్రసాద్, కందుకూరు. 116. మిస్. వినేత, కాకినాడ. 117. పి. ఎస్ ఎస్. భార్గవ, ఏలూరు. 118. పి. పూర్ణచంద్రరావ్, కొత్తగూడెం. 119. ఎమ్ ప్రసాద్, వల్లిగుట్ట. 120 జె. వి పానకాలు, పాలకొల్లు

121. పల్లమూడి శేషగిరిరావు, గుడివాడ 122. బులుసు రాధాకృష్ణ మూర్తి, కాకినాడ 123 మిస్. మధుబాల, విజయవాడ 124. ముత్యాల కామేశ్వర రావు, కడప. 125. బి. నరసప్ప. కర్నూల్. 126 కరణం శివానందరావ్, బెక్కెం 127. జి. వి వి. నారాయణరావు, ఏలూరు 128. కేశిరాజు క్రిష్ణ, దొడ్డిపట్ల. 129 బి. రామాంజనేయులు, ముద్దిరెడ్డిపల్లి. 130. ఎస్. ఆర్. కె భగవతి రాజబహద్దూర్. నర్సాపూర్.

131. ఆర్. సంపత్ కుమారి, హిందూపూర్, 132. ఎస్ సత్యనారాయణ, సదాశివనగర్ 133 సి. హెచ్. శాంతిశ్రీ. కొత్తగూడెం 134. పి. మైథిలీ, అంవీడు. 135. కొమ్మారెడ్డి రాయపరెడ్డి, ఫిరంగిపురం.

136. కె. గురుపాటి త్రిమూర్తి, ధవళేశ్వరం. 137. పి. త్రినాధరాజు, కాకినాడ. 138 మల్లాది వినాయకశర్మ, విజయవాడ. 139. సి. ఎస్ ఆర్. మూర్తి, కాకినాడ. 140. ఆలపాటి రమేష్, రాజమండ్రి.

141 తమిడిపాటి శ్యామలాగాంధి, భీమవరం. 142. ఎస్. వెంకటేశ్వరరావు, రాజమండ్రి. 143. కె. రాజమౌళిచారి, పెద్దపల్లి. 144. జె. డి. జయకర్, కనె కల్. 145 కె. జనార్దనరావు, ద్రోణాచలం. 146. ఎమ్. మధుబాబు, నెల్లూరు. 147. ఎన్. శశికళ, ఆలూరు 148 ఎన్. వాసుదేవాచార్, ఆలూరు. 149. కె. రామ మూర్తి, పాలకొల్లు 150. ఎస్. కె. మహమ్మద్ అలీ., గూడూరు.

151. ఆర్. మీనా, కాకినాడ 152 పెదగాడి సావిత్రి, సికింద్రాబాద్ 153 పి.సి. నారాయణస్వామి, హుబ్లీ. 154. వి. శ్రీరామచంద్రప్రభు కాకినాడ. 155. జి. క్రిష్ణమోహన్, హైదరాబాద్. 156. మిస్. వి. నిర్మల, బాపట్ల. 157. జి సుబ్రహ్మణ్యం. పిఠాపురం. 158. జె. వి. వి. నాగేశ్వరరావు, కాకినాడ. 159 సయ్యపురెడ్డి, భాస్కరరావు, నడ్డాది. 160 ములగపాక పోతురాజు, యెల్లమంచిలి.

161. పాండ్రంకి క్రిష్ణారావు, పాడేరు. 162. సోమయాజుల నరసింహమూర్తి, బరంపురం 163 జె. ప్రమీల, విద్యానగర్. 164 ఎ. ర గుణాలి, నాగిరెడ్డిపల్లి. 165. కె. రాజేంద్రన్, సికింద్రాబాద్. 166. పి సత్య నారాయణ, బొంబాయి. 167. మిస్. సరస్వతి, కడవ. 168. ఎన్ ఎల్. వగడాల బొంబాయి 169. కె. రంగా రెడ్డి. హైద్రాబాద్. 170 గంధం రవికుమార్, భీమ

వరం.

171. విమలా యెల్కూర్, మద్రాసు. 172. కె. వి. యస్. కుమార్, పాలకొల్లు 173. టి. స్వరాజ్య లక్ష్మి, రిజిమెంటల్ బజార్. 174. వజ్రాలరాజు, కడప. 175. కె. కమల, మలక్‌పేట. 176. కె జి. వెంకటేశు, కర్నూల్. 177. టి. జగదీశ్వర్, కరీంనగర్. 178. ఆర్. గోపాలక్రిష్ణ. సూర్యాపేట. 179. ఎ. వి. వి. సత్యనార యణ, రాజోలు. 180. పూసర్ల శ్రీరామమూర్తి, పార్వతీపురం.

181. యం. విశాలాక్షి. నరసారావు పేట. 182. కోనేనాగ వెంకట అంజనేయులు, ఏలూరు. 183. ఆది భట్ల భగవతిరావు, హైద్రాబాద్. 184 పి. శ్రీనివాస రావు, శ్రీశైలం ప్రాజెక్టు. 185. పి. ఏ నౌషాద్ అలీ, హిందూపూర్. 186 ఎస్. ప్రమీల, విశాఖపట్టణం. 187 ముద్దా సురేష్, కాకినాడ. 188 జె గౌరీదేవి, రాజమండ్రి. 189 ంఁదే రజనీ కాంతరావు, విజయవాడ. 190. ఐ. మోహనరావు, చీరాల. 191. జి వి. గోపాల క్రిష్ణమూర్తి, వసంతవాడ. 192 ఐ. వి శేషయ్య, శ్రీశైలం ప్రాజెక్టు.

పేషంట్:—డాక్టర్! మీరు రోజూ సన్న వాడ మన్నది టీర్ కాంప్లెక్సేగా?

డాక్టర్:—కాదు నాయనా! బి-కాంప్లెక్స్!!

—చామల సుదర్శన్ రెడ్డి అండ్ యూస్సీ.


ఎందుకు వచ్చిన
హంతకుడు

ఉదయం పదిగంటలవుతోంది.

హోటల్ కాన్‌బెర్రా స్విమ్మింగ్ పూల్ ప్రక్కనే 'సన్ షేడ్'లో విశ్రాంతిగా పడుకొని త్రీకాజిల్స్ సిగరెట్ త్రాగుతూ 'జేమ్స్‌హాడ్లీచేజ్' ప్రఖ్యాత నవల 'వల్చర్ ఈజ్ పేషంట్ బర్డ్' చదువుతున్నాను

పదహారవ శతాబ్దంలో 'బోర్గియా' అనే నరరూప రాక్షసుడు మనుషుల్ని చంపడానికి ఓ క్రొత్తరకం ఆయుధం కని పెట్టాడు.... దానికే తరువాత 'బోర్గియా రింగ్' అనే పేరు స్థిరపడింది.

బోర్గియా తన శత్రువుల్ని చంపదలచుకున్నప్పుడు ఈ వుంగరాన్ని ధరించేవాడు. ఈ ఉంగరానికి రాయి వుండేచోట మధ్యలో తల వెంట్రుకంత సన్నవి 'ఇంజక్షన్ నీడిల్' లాటి చిన్న సూది వుండేది... దానిలో విషాన్ని చొప్పించేవాడు.

తను చంపదలచుకొన్న మనిషిని సాదరంగా తన భవంతికి విందుకు ఆహ్వానించేవాడు. ఆ మనిషివచ్చినప్పుడు ఆప్యాయతగా 'షేక్‌హాండ్స్' చేసేవాడు. అంటే షేక్ హాండ్ చేసేప్పుడు ఉంగరం రాయి అరచేతివైపు వుండేట్టు పెట్టుకునేవాడన్న మాట. తర్వాత కొన్ని గంటలకు ఆ మనిషి చచ్చిపోయేవాడు.

అప్పటి బోర్గియా ఉంగరాల్లో ఒకటి ఆఫ్రికాలో వున్న ఒక ధనవంతుడి దగ్గర వుంటుంది. దాన్ని దొంగతనం చేసి, ఇంగ్లండు పట్టుకురావడమే 'వల్చర్ యీజె పేషంట్ బర్డ్' కథ.

చాలా ఇంటరెస్టింగ్‌గా వుంది. ఉత్సాహంగా చదువుకు పోతున్నాను.

మే నెలలో ఊటీ చాలా చల్లగా వుంది. ఆకాశంలో

మబ్బులు సూర్యుడికి అడ్డం నిలబడి, ఊరంతట్నీ ఎయిర్ కండిషన్డ్ చేస్తున్నాయి. ఈ వేసవి ఊటీలో గడపాలని సిన్హాగారు అనుకోవడం నా అదృష్టం. అప్పుడప్పుడూ సిన్హాగారికొచ్చే ఇలాంటి బ్రయిట్ ఐడియాలవల్లె ఆయన్ను నేను లైక్ చేస్తాను. ఎంచక్కా ఓ నెల రోజులు కేసుల్నీ, శవాల్నీ, పోలీసుల్నీ మరచిపోయి ఊటీలో గడిపేయడం, నా జేమ్స్‌బాండ్ కాలూకూ కలల్లో ఓ భాగం.

చదువుతుండగానే నవల అయిపోయింది. లేచి మా ఎయిర్ కండిషన్డ్ కాటేజ్ వైపు నడిచాను.

మధ్య గదిలో డిటెక్టివ్ సిన్హా తృప్తిగా కోల్డ్ బీర్ త్రాగుతున్నారు. ఓ చేతిలో 'మొరాకో' చుట్ట ఆయుత్రవదంగా వెలుగుతోంది.

"కమాన్ బాయ్! హేవె గ్లాస్" అన్నారు నవ్వుతూ నా వంక చూస్తూ.

నేను చకచకా వెళ్ళి ఆయన ముందు సోఫాలో కూలబడ్డాను. గ్లాస్‌లో తెల్లగా మరుగలు కక్కుతోన్న 'కాంటినెంటల్' బీర్‌ను ఆనందంగా చప్పరించాను. సిన్హాగారు ఎంతో హుషారుగా వుంటే తప్ప, తన అసిస్టెంట్‌కు బీర్ ఆఫర్ చెయ్యరు. ఆయన ముందు సిగరెట్ కాల్చినా పర్వాలేదు. కాని హాట్ డ్రింక్స్ మాత్రం ఆఫర్ చెయ్యందే త్రాగకూడదు. గడగడా సగం గ్లాసు త్రాగి, "థేంక్యూ సర్" అన్నాను.

"శ్యామ్! సాయంత్రం ఓడియన్లో, హిచ్‌కాక్ పిక్చర్ ఆడుతోంది. ఫోన్ చేసి రెండు డ్రెస్ సర్కిల్ టికెట్లు రిజర్వ్ చెయ్యి"

సిన్హా వంక ఆశ్చర్యంగా చూశాను. సాయంత్రం. నేనూ సుచేత సినిమాకెళదామనుకొన్న సంగతి ఈయన

కెలా తెలిసిందో. అన్నట్లు చెప్పలేదుగదూ! సుచేత 'కావ్ బెర్రాలో' రిసిప్షనిస్ట్. వచ్చినరోజునే పరిచయం చేసుకొన్నా.

"థాంక్స్‌వర్! మీరే నన్ను తనను సినిమాకు తీసుకెళ్ళమన్నారని తెలిస్తే సుచేత చాలా సంతోషిస్తుంది." అన్నాను గ్లాసులోని బీర్ పూర్తిచేస్తూ.

సిన్హాగారు గంభీరంగా నావైపు చూశారు. "చూడబ్బాయ్! సుచేత కోసంకాదు, నేను టిక్కెట్లు రిజర్వ్ చెయ్యమన్నది. మనిద్దరి కోసం" అన్నారు తాపీగా.

ఒళ్ళు మండింది నాకు. సుచేతతో సినిమాకెళ్ళాలంటే తనతో రమ్మంటాడేమిటి? కుర్రాణ్ణి నాతో ఏం ఎంజాయ్ చేస్తాడు సినిమా ఈయన. ఆ ఎదుటి కాలేజ్‌లో పాతికేళ్ళ పిల్లలా అలంకరించుకొనే నలభై ఏళ్ళ వనజాక్షి ఇక్కడికొచ్చిన దగ్గర్నుండీ సిన్హాగార్ని తినేసేట్లు చూస్తోంది కావాలంటే ఆమెతో వెళ్ళకూడదూ సిరి? యస్‌గా ఆయననే చూస్తూ కూర్చున్నాను.

సిన్హాగారు ఆరిపోయిన మొరాకోను తిరిగి వెలిగించి నా వంక నవ్వుతూ చూశారు "మైడియర్ బాయ్! సుచేతలాంటి అమ్మాయిని ప్రక్కన పెట్టుకుని హిచ్‌కాక్‌ను ఎంజాయ్ చెయ్యలేవు. ఏ 'హాలిడే ఇన్ హానలూలూ' అయితే బావుంటుంది అయినా నీతో సాయంత్రం సినిమాకు రావడం కుదరదని ఇందాకే సుచేత ఫోన్ చేసి నీకు చెప్పమంది" అన్నారు కెనడియన్ ఇంజిన్లా పొగ వదుల్తూ.

సిన్హాగార్ని తిట్టుకొన్నందుకు నన్ను నేను తిట్టుకోలేక, సుచేతను తిట్టుకోవడం మొదలెట్టాను. చేతి

మీద టెలిఫోన్ మ్రోగింది.

"యస్ డిటెక్టివ్ సిన్హాస్ అసిస్టెంట్ ప్లీజ్."

'దయచేసి సిన్హాగార్ని ఫోన్ దగ్గరికి పిలవండి" అన్నది అవతలి కంఠం.

నేను సిన్హాగారి వైపు చూశాను నా ప్రక్కనే సోఫాలో చిద్విలాసంగా 'మొరాకో' ఆనందాన్ని అనుభవిస్తున్నారు.

"ఫోన్ దగ్గరే వున్నారు" అన్నాను.

"స్టాప్ జోకింగ్ మిష్టర్! ఫోన్ ఆయన చేతి కివ్వండి" అవతలి కంఠం మొరిగింది.

చటుక్కున రిసీవర్ సిన్హాగారి కందించాను.

సిన్హాగారు ఫోనందుకొని "యస్..." అని ఓ క్షణం విని "హల్లో కిట్టూ! వాటీజ్ రాంగ్?" అన్నారు.

అవతలి కంఠం ఓ అయిదు నిముషాలు అర్థంకాని భాషలో మొరిగింది. సిన్హాగారు తలాడించి, నా వైపు చూసి నవ్వి "ఓకె ఈ రాత్రికి అక్కడుంటాం" అని ఫోన్ పెట్టేశారు,

నేను సిన్హాగారి వైపు దిగాలుగా చూశాను. నాకు తెలుసు—మళ్ళీ ఓ క్రొత్త కేసు.

"సాయంత్రం బుక్ చేసిన రిజర్వేషన్ కాన్సిల్ చెయ్యమంటారా?" అన్నాను

"బ్రైట్ బోయ్! సరిగ్గా ఊహించావ్! బెంగుళూరు నుండి కిట్టూ పెరుమాళ్ పిలిచారు నాకు బాగా స్నేహితుడు రేపు వాళ్ళమ్మాయి పెళ్ళి రిసెప్షనుకు మనం వెళ్ళాలి" అన్నారు తాపీగా.

"నేను మాట్లాడలేదు. తలాడించి గబగబా నూట్ కేసులు సర్ద సాగాను. కిట్టూ పెరుమాళ్ సిన్హాగారికి

మంచి స్నేహితుడైతే కనీసం ముందుగా ఇన్విటేషనైనా పంపలేదే? పెళ్ళయిపోయినాక ఏదో మోహమాటంగా రిసెప్షన్‌కు పిలిస్తే, సిన్హాగారలా పరిగెత్తుతాడేం?

ఇవన్నీ నాక్కలిగిన అనుమానాలు అడగబోయి, అనుభవం మీద నోరు మూసుకొన్నాను. ఇక ఈ మధ్యాహ్నం అంతా కారు ప్రయాణం. బెంగుళూరు చేరేప్పటికి చీకటి పడుతుంది— సెట్టూర్చాను. ఈ వెధవ బ్రతుకులో ఎప్పుడు ఎవరు చస్తారో, ఎవరు పిలుస్తారో తెలియదు గదా! ఊటీ దాటిపోతే తిరిగి ఇక్కడకు తిరిగొచ్చే ప్రశ్న లేదుగదా!

* * *

కిట్టూ పెరుమాళ్ అలా ఫోన్‌లో నా మీద మొరిగిన దగ్గర్నుండీ నాకు మహా కోపంగా వుంది. అయినా ఏం చేస్తాం. ఆయన సిన్హాగారి మిత్రుడు. నాకు కలిగిన అనుమానాలకు సమాధానాలు బెంగుళూరు చేరిన గంటలో లభించాయి.

కిట్టు పెరుమాళ్ బెంగుళూరులో పేరు పొందిన ధనికుడు. దాదాపు పది లక్షల విలువ చేసే ఆస్తి వుంది. ఒకప్పుడు చందనం ఎక్స్‌పోర్ట్ చేసి, చాలా సంపాయించేవాడు. ప్రస్తుతం వ్యాపారం మానేసి వున్న ఆస్తితో సుఖపడుతున్నాడు.

అతనికి సుజాత, వనిత అనే ఇద్దరు అమ్మాయిలున్నారు. పెద్దమ్మాయి సుజాత పెళ్ళి ఎవరికీ తెలియకుండా కొన్ని విచిత్ర పరిస్థితుల్లో జరగాల్సి వచ్చింది. సుజాత, వినయ్ అనే కుర్రాణ్ణి ప్రేమించింది. అతన్ని తప్ప మరెవరినీ పెళ్ళిచేసుకోనని పట్టుపట్టింది. కిట్టు పెరుమాళ్‌కి మాత్రం సుజాతను తన చెల్లెలి కొడుకు

రాజుకిచ్చి చెయ్యాలని. కాని సుజాత మాత్రం ససేమిరా ఒప్పుకోలేదు. కిట్టు పెరుమాల్‌కి 'సరే' అనక తప్పలేదు. కాని ఇక్కడే అసలు కథ మొదలయింది.

కిట్టు పెరుమాల్, సుజాత—వినయ్‌ల పెళ్ళికి ఒప్పుకొన్న మర్నాటి నుండీ వరసగా అతన్ని బెదిరిస్తూ ఎవరో ఉత్తరాలు వ్రాయడం మొదలు పెట్టారు.

సుజాతకు వినయ్‌కు పెళ్ళి జరగడం మంచిది కాదనీ అలా పెళ్ళి చేస్తే సుజాతను చంపితీర్తాననీ, ఆ వ్యక్తి ప్రతి వుత్తరంలోనూ బెదిరించేవాడు.

సుజాత, వినయ్‌లు ఆ వుత్తరాలు చూసి తమ ఇద్దర్నీ చూసి ఏ పిరికి వెధవో ఓర్వలేక అలా వ్రాస్తున్నాడని కొట్టిపారేసారు. కాని, కిట్టు పెరుమాల్ మాత్రం భయంతో వివాహాన్ని వాయిదా వేస్తూ వచ్చాడు.

ఇదంతా చూసి సుజాత, వినయ్‌లు రిజిస్టర్ మారేజి చేసేసుకొన్నారు ఎవరికీ చెప్పకుండా. సంగతి విని, కిట్టు పెరుమాల్ నెత్తి నోరు బాదుకొన్నాడు. సుజాత పెళ్ళయినా సురక్షితంగానే వుందని చివరకు ధైర్యం తెచ్చుకొన్నాడు. రేపు సాయంకాలం అయిదింటికి ముఖ్యమయిన మిత్రులకు, పరిచయస్తులకి రిసెప్షన్ ఏర్పాటు చేశాడు. ఇప్పటి వరకూ మాకు తెలిసిన విషయాలివి.

ఇంతవరకూ సుజాతగాని, వనితగాని నా కళ్ళబడలేదు. కిట్టు పెరుమాల్ చెపుతున్నది వింటువ్నానే గాని నా కళ్ళన్ని కిటికీల వైపు, ద్వారాల వైపు చూస్తున్నయ్.

"అయితే ఆ వుత్తరాలు వ్రాసినవాళ్ళెవరో కనుక్కోమంటారా?" అన్నాను ఉత్సాహంగా.

చెప్తా వినండి?

1. మరణించిన వ్యక్తి శరీరం మామూలు కన్న ఎక్కువ బరువుగా వుంటుందని శవవాహకులంటారు.

అయితే, నిజానికి మరణించిన తర్వాత శరీరానికి బరువేమీ కొత్తగా కల్గదు. జీవించి ఉన్న వ్యక్తి మనకు మన చర్యలలో సహకరిస్తాడు. అతడిని లేవనెత్తామనుకోండి. అతడు కూడా సహకరించి తన కండరాల నుపయోగించి క్రొద్దిగా లేస్తాడు. మరణించిన వ్యక్తిలో ఈ సహకారం మృగ్యం. అందుకనే మరణించిన వ్యక్తి ఎక్కువ బరువు ఉన్నట్లు అనిపిస్తుంది.

అదే విధంగా నిద్రించిన వ్యక్తికూడా బరువుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అందుకనే పసిపిల్లలు భుజం మీద నిద్రపోతే హఠాత్తుగా బరువెక్కినట్లనిపిస్తుంది.

స్వర్గం హాయిగా, చల్లగా ఉంటుందనుకుంటున్నారా? కాదుట, అలాగని బైబిల్ చెపుతోంది. నరకం కన్న వేడిగా ఉంటుందిట.

"స్వర్గంలో సూర్యరశ్మి భూమ్మీద కన్న ఏడు రెట్లు ఎక్కువ. ఏడురోజులకూ (వారాలు) సంబంధించిన సూర్యరశ్మి ఒకేసారి స్వర్గంలో ఉంటుంది." (ఇస్సయా, అధ్యాయం 30, 26 వ వాక్యం.)

స్టిఫెన్ రేడియేషన్ సూత్రాన్ననుసరించి లెక్క కడితే, స్వర్గం ఉష్ణోగ్రత 525°C.

భయపడకండి! అది క్రైస్తవుల స్వర్గ, నరకాలు. హిందువుల స్వర్గం శీతల యంత్రాలను కలిగి ఉంటుందని పురాణ సూక్తి.

—ఎ. కళ్యాణి.

కిట్టు పెరుమాళ్ నా వంక విచిత్రంగా చూశాడు. "రిసెప్షన్‌కి అందరికీ ఇన్విటేషన్లు పంచి మొన్న ఇంటికి తిరిగి రాగానే మరో ఉత్తరం వచ్చి వుంది. ఇదిగో చూడండి" అని జేబులోంచి ఓ తెల్లటి కవరు తీసి సిన్హా గారికిచ్చాడు.

తెల్లటి సామాన్యమైన కవరు ఏ స్టేషనరీ షాపులో నయినా దొరుకుతుంది. సిన్హాగారు ఉత్తరం చదివి నా చేతి కిచ్చారు. చిన్నపిల్లాడి రాతలా అక్షరాలు వంకరటింకరగా వున్నాయి.

"తలతిక్క కిట్టూ—

నిన్ను ఎన్నిసార్లు హెచ్చరించినా నీ కూతుర్ని అదుపులో పెట్టుకోలేక పోయావు. నీకు తెలియకుండా పెళ్ళి చేసుకొంటే దర్జమ్మలా రిసెప్షన్ ఏర్పాటు చేశావు. సుజాతను రిసెప్షన్‌లో నీ కళ్ళముందే చంపేస్తాను.

—ఆకాశరామన్న"

మూడే లైన్లు ముచ్చటగా వ్రాశాడు. 'తలతిక్క కిట్టు' అని సంభోధించినందుకు ఆకాశరామన్నను అభినం దించాలనిపించింది. కిట్టు వైపు చూసి నవ్వి, సిన్హాగారి కిచ్చేశాను. కిట్టు పెరుమాళ్ మాత్రం నా నవ్వు చూసి తినేసేలా చూశాడు.

"సిన్హాజీ! తల్లిలేని పిల్లలని ఇద్దర్ని ప్రేమగా పెంచాను. నేను పురాతనపు మనిషినే అయినా, నాకూతు ళ్ళను మాత్రం అధునాతనంగానే పెంచాను. సుజాతను వినయ్ చేసుకోవడం ఎవరికి ఇష్టం లేదో అర్థంకాకుండా వుంది. పెళ్ళయిపోయాక సుజాతను చంపి ఆ ఆకాశ రామన్నగాడు ఏం సాధిస్తాడో అర్థంకాకుండా వుంది. సుజాత రిసెప్షన్ వాయిదా వెయ్యడానికి వీల్లేదంటుంది.

ఎవరూ తన్నేమీ చెయ్యలేరనీ, తనను బెదిరించడానికి అపఖ్యాతి పాలు చెయ్యడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారనీ, భయపడవద్దని అంటుంది. కానీ నా కెందుకో ఆ పుత్రం తలుచుకొంటే భయంగా వుంది. సిన్హాజీ! మనం పాత మిత్రులం. మిమ్మల్నెప్పుడూ ఏ సహాయం అడగలేదు. దయచేసి సుజాతకు ఏ ఆపద రాకుండా కాపాడండి."

కిట్టు పెరుమాల్ కళ్ళలో నీళ్ళు కనిపించాయి.

కిట్టు అంటే అసహ్యంగా వున్న ఆ క్షణంలో అతన్ని చూస్తే జాలేసింది "డోన్ట్‌వర్రీ ఓల్ ఫాక్స్! యు విల్ బి హియర్" అందామనిపించింది.

సిన్హాగారు 'మొరాకో' వెలిగించి, ఒక్క క్షణం దీర్ఘంగా ఆలోచించాడు. "కిట్టూ! అడుగుతున్నందుకు ఏమీ అనుకోకు. సుజాత పెళ్ళికాక పూర్వం వినయ్‌తో కాక, మరెవరితోనయినా చనువుగా తిరిగేదా?" అన్నారు.

కిట్టు పెరుమాల్ వంగిలా నా వంక చూశాడు. కాస్త ఇబ్బందిగా మొహం పెట్టాడు. తన కూతురు పతివ్రతల లిస్ట్‌లో లేదని ఏ తండ్రీ ఒప్పుకోడు.

"సుజాత చాలా చురుకైన పిల్ల. అందర్తోనూ చనువుగానూ, సరదాగానూ తిరిగేది. వినయ్‌తో వున్నంత చనువుగా మా మేనల్లుడు రాజుతోనూ, క్లాస్ మేట్ కిరణ్‌తోనూ, మా ఫామిలీ డాక్టర్ గారబ్బాయి ఖన్నాతోనూ వుండేది. చాలా సోషల్ మూవింగ్ గర్ల్. వినయ్‌ను పెళ్ళి చేసుకొంటానని చెప్పేవరకూ ఇలాంటిదేదో జరుగుతుందని అనుమానమే లేదు వాకు." అన్నాడు.

వెర్రి వెధవ అనుకొన్నాను మనసులో.

"అంటే మీకు ఎవరిమీద అనుమానం లేదంటారా" అడిగాను.

లేదన్నట్లు తల వూపాడు కిట్టు పెరుమాల్.

"సుజాత, వినయ్‌ను పెళ్ళిచేసుకోవడం తన కిష్టం లేనట్టు ఎవరన్నా చూచాయగా అనడంగానీ, అలా ప్రవర్తించడంగాని జరిగిందా?"

"లేదు."

"జాగ్రత్తగా గుర్తు చేసుకో కిట్టూ! అలాటి సంఘటనగాని, సంభాషణగాని ఏదన్నా జరిగిందా?" అన్నారు సిన్హాగారు ఇంకా దీర్ఘంగా ఆలోచిస్తూనే.

కిట్టు పెరుమాల్ తను కూర్చున్న సోఫాలో ఇబ్బందిగా కదిలాడు. "మీరంటూంటే ఓ విషయం గుర్తొస్తోంది... కాని...." అంటూ ఆగిపోయాడు.

"కిట్టు! సందేహించకు. చెప్పు!" అన్నారు సిన్హాగారు.

"సుజాత తను వినయ్‌ను పెళ్ళి చేసుకుంటానని నాకు చెప్పిన రోజే, మా రెండో అమ్మాయి వనిత కూడా నా దగ్గరికి వచ్చింది. సుజాత ఫ్రెండ్ వినయ్ తనకు నచ్చాడనీ, తనతన్ని ప్రేమిస్తున్నదని, అతన్ని పెళ్ళిచేసుకోవాలనుందని చెప్పింది."

ఈ మాట వినగానే అప్రయత్నంగా చిన్న విజిల్ వేశాను.

కిట్టు పెరుమాల్ నా వంక కోపంగా చూశాడు. "సిన్హాజీ! మీ అసిస్టెంట్ రౌడీ అనుకోలేదు" అన్నాడు.

సిన్హాగారు తపోభంగమైన మహర్షిలా నావైపు చూపు పారేసి, "కిట్టుభాయ్...నువ్వతన్ని పట్టించుకోకు.

జరిగింది చెప్పు'' అన్నారు.

''అది జరిగే పని కాదని, సుజాత అతన్ని చేసుకోబోతుందనీ చెప్పాను. వనిత కాస్సేపు నిశ్శబ్దంగా నిలబడి తిరిగి వెళ్ళిపోయింది. ఆ తర్వాత మళ్ళీ ఆ ప్రస్తావన ఎప్పుడూ రాలేదు." ఆగాడు కిట్టు.

సిన్హా గారు నా వైపు వంగి చెవిలో ఏదో చెప్పారు. సిగార్ ని ఆష్ ట్రేలో ఆర్పేసి లేచి నిలబడ్డాను.

"కిట్టు, నీ ఇల్లంతా ఒకసారి చూడాలి" అన్నారు.

''అలాగే చూడండి''

''రేపు రిసెప్షెన్ ఎక్కడ అరేంజ్ చేస్తున్నారు?'' అడిగాను.

''ఈ హాల్లోనే. ఎక్కువ మందిని పిలువలేదు. ముఖ్యమయిన వాళ్ళు అంతా ఓ యాభై మంది వస్తారు" అన్నాడు కిట్టు పెరుమాల్.

ఇల్లంతా తిరిగి చూసేప్పటికి అరగంట పట్టింది. తిరిగి అందరం ఈ హాల్లోకి చేరుకొన్నాం. "ఇంట్లో మీ అమ్మాయిలెవరూ లేనట్లున్నారే'' అన్నాను.

కిట్టు పెరుమాల్ నా వైపు కొరకొరా చూశాడు. "సుజాతా, వినయ్, వనిత ముగ్గురు కలిసి షాపింగ్ కి వెళ్ళారు. కాసేపట్లో వస్తారు. ఈలోగా స్నానం చేసి విశ్రాంతి తీసుకోండి'' అన్నాడు. తలవూపి గెస్ట్ రూమ్ వైపు నడిచాను.

* * *

రాత్రి మేము భోజనాలు పూర్తిచేసి లాన్ లో కూర్చునేప్పటికి, సుజాత, వినయ్, వనిత ముగ్గుర్నీ కిట్టు పెరుమాల్ మాకు పరిచయం చేశాడు.

సుజాతను సాయంకాకమధ్యాహ్నమంతా కారు ప్రయా

ణంతో శ్రమ పడడం వృథా పోలేదనిపించింది. వినయ్ మాత్రం బుద్ధిమంతుళ్ళా, మోడర్న్ వైపుకు తగిన భర్తలా వున్నాడు 'లక్కీ ఫెలో' అని భుజం తట్టాలనిపించింది.

అంతలో ఇందాక సిన్హాగారు చెవిలో చెప్పిన విషయం గుర్తొచ్చి, "ఎక్స్‌క్యూజ్ మీ" అని బిల్డింగ్‌లోకి వెళ్ళిపోయాను.

సుజాత గదిలో ప్రవేశించి, ఆమె ప్రేమాయణాలకు సంబంధించిన ఆధారాలు ఏమైనా దొరుకుతాయేమోనని వెతకమని చెప్పారు సిన్హా. మేడ మీది గదుల్లో కుడి చేతి వైపు చివరి గది సుజాతది.

పిల్లిలా గదిలో ప్రవేశించి, చకచకా వెతకడం మొదలు పెట్టాను. వెతుకుతున్నప్పుడు ఎవరయినా గదిలోకి వస్తారన్న భయము లేదన్నారు. బయట వున్న వాళ్ళనెవర్నీ లోపలకు రాకుండా కూర్చోపెట్టటమే సిన్హాగారి పని. నాకు కావలసిన వాటి కోసం ఎక్కువసేపు శ్రమ పడాల్సిన అవసరం లేకపోయింది. డ్రస్సింగ్ టేబిల్ సొరుగులో వున్న దంతం పెట్టెలో రకరకాల కవర్ల దొంతర కనిపించింది

చకచకా ఒకో వుత్తరం తీసి చదవడం మొదలు పెట్టాను. అందులో సగం వినయ్ వ్రాసినవి

దాదాపు పది ఉత్తరాల వరకూ కిట్టు పెరుమాల్ మేనల్లుడు రాజు రాసినవి వున్నాయి. అన్నిటికన్నా చివర వ్రాసిన ఉత్తరంలో సుజాత తనను నిరాకరించడం తనకు చాలా బాధ కలిగించిందనీ, వినయ్‌ను పెళ్ళి చేసుకోవడానికి ముందు బాగా ఆలోచించుకోమనీ, అనవసరంగా కష్టాలు పాలుగావద్దని వ్యంగార్థంగా వ్రాశాడు.

సుజాత క్లాస్‌మేట్ కిరణ్ మాత్రం రెండు

మూడు ఘాటైన ఉత్తరాలు వ్రాశాడు. తను వినయ్‌ను పెళ్ళి చేసుకోబోతున్నట్లు తెలిపిందని, అలా జరిగితే తను ఆత్మహత్య చేసుకు చస్తానని, చచ్చేముందు తనకు చేసిన ద్రోహానికి పగ తీర్చుకొంటానని వ్రాశాడు. పిచ్చివన్నాని అనిపించింది.

అలాగే సుజాత క్లాస్‌మేట్స్ దగ్గర్నుండి కొన్ని వుత్తరాలు, ఇంగ్లీష్ లెక్చరర్ దేవరాజ్ కవిత్వం ఒలక బోసిన మరో వుత్తరం వున్నాయి.

ఈ అన్నింటికన్నా మరో వుత్తరం నన్నాశ్చర్య పరిచింది మామూలు తెల్లకాగితం మీద వ్రాసిన వుత్తరం. ఆ వుత్తరం చదివి వినయ్‌గాడి దురదృష్టానికి క్షణం విచారించాను.

"డియర్ సుజా!

మీ ఫామిలీ డాక్టర్ నను ఆపరేషన్ చేసిన విష యం నాకు తెలుసు. అయినా నేను నిన్ను పెళ్ళి చేసు కొంటాను. నిన్ను ప్రేమిస్తూ జీవితమంతా నిన్ను సంతోష పెట్టడం కన్నా నాకు ఆనందం మరోటి లేదు. నన్ను తిరస్కరిస్తే ఏంచేస్తానో నాకే తెలియదు"

ఆ ఉత్తరానికి సంతకం లేదు. ప్రేమ గుడ్డిదంటే ఇదివరకు నమ్మలేదు. ఈ సంతకం లేని ఉత్తరం చూస్తే నమ్మాలనిపిస్తుంది సంతకం చెయ్యకపోయినా, ఆ వ్రాసిం దెవరో సుజాతకు తెలిసుండాలి. అన్నీ యధాతధంగా సర్దేసి బయటపడ్డాను.

క్రిస్టిన్ కీలర్ లా ఈ సుజాత ప్రియులకు అంతం లేనట్టుంది అనామకుల దగ్గర్నుండి కాలేజీ లెక్చరర్ల వరకు ప్రేమభిక్ష పెట్టమని వుత్తరాలు వ్రాశారు. కొందరికి ఆ భిక్ష పెట్టినట్టు వుత్తరాలు చెపుతున్నాయి

కాని మొత్తం మీద అనుమానింపదగిన వ్యక్తులు ముగ్గురే అనిపిస్తున్నారు. కిట్టు పెరుమాళ్ మేనల్లుడు రాజూ, కిరణ్, సంతకంలేని ఉత్తరం వ్రాసిన మనిషి—అదే విషయం సిన్హాగారికి చెప్పాను.

సిన్హాగారు గంభీరంగా నావైపు చూశారు. "సంతకం చెయ్యని వ్యక్తెవరో కనుక్కోవడం కష్టం. రేపు రాజునీ, కిరణ్‌నీ ఓ కంట కనిపెట్టి వుండు" అన్నారు.

* * *

మర్నాడు సాయంత్రం అయిదింటికి రిసెప్షన్ మొదలయింది.

సుజాతా, వినయ్ హాలు చివరగా సోఫాలో కూర్చొన్నారు. వనిత హడావిడిగా అటూ ఇటూ తిరుగుతోంది.

కిట్టు పెరుమాళ్ ఉత్తరీయాన్ని సవరించుకుంటూ హాలు ఎంట్రెన్స్ దగ్గర గెస్ట్‌లను రిసీవ్ చేసుకోవడానికి నిలబడ్డాడు. హాల్లోకి వచ్చే ప్రతి వ్యక్తిని గురించి చెప్పమని ముందే చెప్పాను. నేనూ ప్రక్కనే నిలబడి చూస్తున్నాను. కిట్టు పెరుమాళ్ అత్తరు బుడ్డి కోటు జేబులో ఉంచుకొన్నట్లు అనుమానం కలుగుతోంది.

సిన్హాగారు వధూవరులకు కొద్ది దూరంలో మొరాకో కాల్చుకొంటూ, అల్సేషియన్‌లా చెవులు నిక్కబొడుచుకొని ప్రతి కదలికనూ శ్రద్ధగా గమనిస్తున్నారు. నేను కోటు జేబులో పిస్తోలు తడిమి చూసుకొని టైమ్ చూసుకున్నాను. అయిదున్నర కావొస్తోంది. గెస్ట్‌లు ఒక్కొక్కరే రావడం మొదలు పెట్టారు.

'బర్డ్స్ ఆఫ్ ది సేమ్ ఫెదర్స్ ఫ్లై టుగెదర్' అనే ఆంగ్ల సామెత నిజమనిపించింది. విందుకు వస్తున్న మను

షుల్ని చూస్తుంటే. వచ్చే వాళ్ళల్లో ఏ ఒక్కరయినా బజారులో నిలబెట్టి వేలం వేస్తే రెండు మూడు వేలకు ఎక్కువ ధర పలుకదు.

రిసెప్షన్ అంతా చాలా ఆర్గనైజ్డ్‌గా, మెకానికల్‌గా జరుగుతోంది. లోపలకు వచ్చే వ్యక్తుల్ని కిట్టు ఎంతో సాదరంగా ఆహ్వానించి లోపలకు పంపిస్తున్నాడు. లోపలకు వచ్చే ప్రతి వ్యక్తి పేరు, రూపు రేఖలు చాలా జాగ్రత్తగా గుర్తు పెట్టుకొంటున్నాను. రిసెప్షన్ అంతా చాలా మోడ్రన్‌గా వుంది.

హాలులోకి వచ్చిన వ్యక్తులు తిన్నగా వధూవరుల దగ్గరికెళ్ళి ఇద్దరికీ షేక్‌హాండ్ ఇచ్చి, విష్ చేసి, తెచ్చిన ప్రజెంటేషన్స్ ఇచ్చి సోఫాల్లో కూర్చుంటున్నారు.

సిన్హాగారి కళ్ళు ప్రతి వ్యక్తినీ నిశితంగా పరిశీలిస్తున్నాయ్. పాంటు జేబులోనో, బెల్టు దగ్గరో ఏ రివాల్వరో దాచుకుని వుంటే ఆయన క్షణంలో పసికట్టేయగలరు.

పావు తక్కువ ఆరింటికల్లా చాలా మంది వచ్చేశారు. ఇంకో పదిమంది వరకూ రావాలని అన్నాడు. కిట్టు పెరుమాళ్. రాజు, కిరణ్ ఇంతవరకూ రాలేదు. విసుగ్గా వధూవరుల వైపు చూశాను. వినయ్, సుజాత ఇద్దరూ ముసిముసిగా నవ్వుతూ ఏదో మాట్లాడు కొంటున్నారు.

మరో అయిదు నిముషాల్లో రాజు, కిరణ్ ఇద్దరూ కలిసి వచ్చారు. ఇద్దరూ వెళ్ళి వధూవరులకు షేక్‌హాండ్ చేసి, ప్రజెంటేషన్ ఇచ్చి, సోఫాల్లో కూర్చున్నారు, నా సైగ చూసి అర్థం చేసుకొని, సిన్హాగారు ఇద్దర్నీ జాగ్రత్తగా గమనిస్తున్నారు వెంటనే ఇంగ్లీష్ లెక్చరర్ దేవరాజ్ కూడా వచ్చాడు. మరో నిముషం తరువాత ఇండ

స్త్రీయిలిస్ట్ కుముదం నాయర్, కిట్టు పెరుమాళ్ ఫ్యామిలీ డాక్టర్, ఆయన భార్య, కొడుకు ఖన్నా, సుజాత స్నేహితురాలు రాధిక వెంట వెంటనే వచ్చారు. అందరూ వరుసగా వధూవరులతో కరచాలనం చేసి సోఫాల్లో కూర్చున్నారు

రావలసిన వాళ్ళు వచ్చినట్లు చెప్పాడు కిట్టు అతిధులందరూ కూల్ డ్రింక్స్ త్రాగుతున్నారు. వధూవరులు వెడ్డింగ్ కేక్ కోసిన తరువాత కేక్ కైల్ పార్టీ వుంది.

హాల్లో ఓ మూల నిలబడి అందర్నీ జాగ్రత్తగా గమనిస్తున్నాను టైమ్ చూసుకొన్నాను. ఆరుకు ఓ నిముషం తక్కువగా వుంది. కిట్టు పెరుమాల్, సిన్హాగారి ప్రక్కనే నిలబడి డ్రింక్ తాగుతున్నాడు. సిన్హాగారి కళ్ళు అందర్నీ పరిశీలిస్తున్నాయ్.

టైమ్ అరయినట్లు గడియారం మ్రోగింది.

నేను ఉలిక్కిపడి సుజాత వైపు చూశాను సుజాత నోటమ్మట నురుగులు కక్కుతూ వినయ్ వడిలోకి వరిగి పోతుంది. సిన్హాగారు ఒక్క అంగలో సుజాత దగ్గరికి చేరుకొన్నారు. జరిగిందేమిటో అర్థమయిపోయింది నాకు.

ఒక్క గంతులో హాలు ద్వారం దగ్గరికి చేరి రెండు తలుపులూ మూసేశాను. నౌఖర్ని ఒకణ్ణి పిలిచి ఎవర్నీ బయటకు వెళ్ళనివ్వవద్దని హెచ్చరించి, మళ్ళీ రెండంగల్లో సోఫా దగ్గరికి చేరుకొన్నాను. కాని అప్పటికే సుజాత చలనం లేకుండా వినయ్ వడిలో పడిపోయి వుంది.

వినయ్ శిలాప్రతిమలా కళ్ళప్పగించి నాడి చూస్తున్న సిన్హాగారినే చూస్తున్నాడు.

సిన్హాగారు అడ్డంగా తలాడించి "క్విక్ డెత్!

Phone
M. R. Gupta Stores
Main Road,

ప్రాణం లేదు!" అన్నారు.

వచ్చిన అతిథులు షాక్‌లో నుంచి తేరుకొనేప్పటికి అయిదు నిముషాలు పట్టింది. కిట్టు పెరుమాల్ అడ దాన్నా భోరున ఏడుస్తున్నాడు. వనిత, వినయ్ సోఫా ప్రక్కనే కూలబడి ఎక్కిళ్ళు పడుతూ ఏడుస్తున్నారు. నేను పోలీసులకు ఫోన్ చేసి అందర్నీ గమనిస్తూ కూర్చున్నాను. రాజు, కిరణ్ భయం భయంగా సుజాత శవం వంక చూస్తున్నారు.

"ఏం జరిగింది? ఏం జరిగిందని?" అతిథులు గుసగుసలాడుతున్నారు భయంతో, అక్కడ కళ్ళెదుట శవం కనిపిస్తున్నా....

కిట్టు పెరుమాల్ ఫామిలీ డాక్టర్ సుజాత శవాన్ని పరిశీలించి సిన్హాగారి వైపు చూశాడు.

"యు ఆర్ రైట్. డెత్ డ్యూటు పవర్ ఫుల్ పాయిజన్" అన్నాడు.

సిన్హాగారి మొరాకో రావణాసురుడి కాష్టంలా వెలుగుతోంది. ఆయన ముఖం మీద ముడతలు స్పష్టంగా కనిపిస్తోన్నాయ్. ఇది ఆయనకు వ్యక్తిగతంగా ఓటమి తన కళ్ళెదుటే సుజాత కెవరో పాయిజన్ ఇచ్చి చంపేశారు. ఈ విషయం గురించి ముందు ఆలోచించ లేకపోయినందుకు తిట్టుకొన్నాను.

సిన్హాగారు నోట్లోంచి మొరాకో తీసి అందరి వంకా ఓసారి చూశారు. "లేడీస్ అండ్ జంటిల్‌మెన్! దయచేసి పోలీసులు వచ్చేవరకూ ఎవరి స్థానాల్లో వాళ్ళు కూర్చోండి. ఇది హత్యేమోనని నా అనుమానం. ఏ విషయం నిర్ధారణ అయ్యేవరకూ దయచేసి బయటికి వెళ్ళకండి" అన్నారు గంభీరంగా

సుజాత డ్రింక్ తాగిన గ్లాసు ఎవరు సర్వ్ చేశారో కనుక్కొన్నారా?" అన్నాను సిన్హాగారితో.

"డిసీజ్ నాన్ సెన్స్! సుజాతను హత్య చెయ్యాల్సిన అవసరం ఎవరికుంది?" అరిచాడు లెక్చరర్ దేవరాజ్.

సిన్హాగారు సాలోచనగా నావంక చూశారు నేను ఒక్కడుగు ముందుకువేసి "లిజన్ మిస్టర్! ఇది యాక్సిడెంట్ కాదు, అని నిస్సందేహంగా చెప్పవచ్చు. విషప్రయోగమని క్వాలిఫైడ్ డాక్టర్ కూడా నిర్ణయించారు ఎవరికి అవసరం వుందో కనుక్కోవడం పోలీసుల పని. సారీ ఫర్ ది ట్రబుల్! ప్లీజ్ కోపరేట్" అన్నాను అతన్నే చూస్తూ.

అతను మరి మాట్లాడకుండా ఓ మూల సీరియస్‌గా కూర్చున్నాడు. ఎవరూ మాట్లాడటం లేదు భయభయంగా శవం వంకే చూస్తూ తలో చోట కూర్చున్నారు

సిన్హాగారు అడ్డంగా తలాడించారు. "నో యూజ్! సుజాతను మొదటి నుండీ అబ్జర్వ్ చేస్తూనే వున్నాను. ఏమీ తాగలేదు. తినలేదు. పాయిజనింగ్ అవకాశముందని సుజాతను ముందుగానే హెచ్చరించాను."

బయట కార్లు ఆగిన శబ్దం వినిపించింది. నౌకరుకు తలుపు తీయమని చెప్పాను. పోలీస్ జీపు, అంబులెన్సు వచ్చాయి. ఇన్‌స్పెక్టర్ జమాలుద్దీన్, పోలీస్ డాక్టర్ త్రిపాఠీ, ఫోటోగ్రాఫర్, మరికొంత మంది కానిస్టేబిల్స్ లోపలకు వచ్చారు.

నా మనసు వేగంగా ఆలోచిస్తుంది. పవర్‌ఫుల్ పాయిజన్ ప్రయోగించడం వలన సుజాత చనిపోయింది. ప్రతి ఒక్కరి కళ్ళు వధూవరుల మీదే వున్నాయ్. అందరూ చూస్తుండగానే సుజాత మీద పాయిజన్ ఎలా ప్రయోగించారు? పాయిజన్ గ్యాస్ కావడానికి అవకాశం లేదు

పాయిజన్ గ్యాస్ ప్రయోగించినట్లయితే సుజాతతో పాటు మరికొంత మంది చచ్చి వుండే వాళ్ళు. ఏ రకంగా చంపి వుంటారు?

అయిదు గంటల నుండి సుజాత ఈ హాల్లోనే వుంది ఎక్కడికీ కదల్లేను. ఏమీ త్రాగలేదు, ఏమి తినలేదు. పాయిజన్ పవర్ ఫుల్ అయితే మనిషిని చంపడానికి రెండు మూడు నిముషాలకన్నా ఎక్కువ పట్టదు. అయిదు గంటలకు ముందే విషప్రయోగం జరిగివున్నట్లయితే చాలా మైల్డ్ పాయిజన్ అయివుండాలి. అటువంటప్పుడు ముందుగా చెమటలు పట్టడం, తలనొప్పి రావడం, గుండెపోటు, కాళ్ళు చేతులు వంకర్లు పోవడంలాంటివి జరుగుతాయి. కాని ఇక్కడ అలా జరగలేదు. వున్నట్లుండి పడిపోయింది. మరుక్షణం ప్రాణం పోయింది అంటే సుజాతకు ఈ హాల్లోనే మా అందరి కళ్ళముందే పాయిజన్ తప్పకుండా ఇచ్చుండాలి అంటే ఆ హంతకుడు ఈ హాల్లో వున్న వ్యక్తుల్లో ఒకడై వుండాలన్న మాట.

బుర్ర బద్దలు కొట్టుకొంటూ ఆలోచిస్తున్నాను. ఒక్కసారి తలవిదిలించి శవం దగ్గరికి నడిచాను. ఫోటోగ్రాఫర్ అప్పుడే ఫోటోలు తియ్యడం ముగించాడు. ఇన్‌స్పెక్టర్ జమాలుద్దీన్ ఫ్యామిలీ డాక్టరును ఏదో అడుగుతున్నాడు. పోలీస్ సర్జన్ శవం ప్రక్కనే వంగి కూర్చొని పరీక్ష చేస్తున్నాడు. నేను శ్రద్ధగా గమనించసాగాను

ముందు నాడి చూశాడు. తరువాత చిన్న పెన్సిల్ టార్చి తీసి మూసుకు పోయిన కనురెప్పలు పైకెత్తి, టార్చి కాంతి సూటిగా కనుపాప మీద పడేట్టు వేసి కాసేపు పరీక్ష చేశాడు. శవం పెదిమలు, మెడ దగ్గరా నల్లగా కనిపిస్తున్నాయి. శవం చేతివేళ్ళు పట్టుకొని పరీక్ష

చేశాడు. బిగిసిన తిగల్లా అనిపించినయ్. కుడి చేతి నుండి ఎడమ చేతికి మారాడు. వేళ్ళు పరీక్షించి అరచేతి వైపు తిప్పాడు.

ఆశ్చర్యంగా ముందుకు వంగాను నేను. ఎడమ చేతి మధ్యవేలు క్రింది భాగం అంతా నల్లగా కమిలి పోయినట్లు కనిపిస్తోంది. ఒక పావు సెంటిమీటరంత భాగం మాత్రం చాల నలుపుగా, రక్తం గడ్డ కట్టినట్లు కనిపిస్తోంది. ఆ భాగాన్ని చేత్తో మరింత పరీక్షగా తడిమి చూసి లేచి నిలబడి సిన్హాగారి వైపు, ఇన్స్పెక్టర్ జమా లుద్దీన్ వైపు చూశాడు.

హాల్లో మనుషులంతా కళ్ళప్పగించి ఆయే చూస్తు న్నారు

"వెల్. ఇట్ ఈజ్ డెఫినెట్లీ ఏ పాయిజనింగ్ కేస్! ఎడమ చేతి మధ్యవేలు ద్వారా పాయిజన్ని ఎక్కించి వుండాలి. ఆ నల్లగా రక్తం గడ్డకట్టినట్లున్న భాగం అదే. పెద్ద గాయం ఏమీ కనిపించడం లేదు కాబట్టి, సన్నని ఇంజక్షన్ నీడిల్ లాటిదో, పాయిజన్లో ముంచిన సూదినో అక్కడ గుచ్చి వుండాలి. పాయిజన్ ఏ రకమో, ఎంత వాడిందీ, 'ఆటోప్సీ' అయితే గాని చెప్పలేను" అన్నారు త్రిపాఠీ.

"డాక్టర్ త్రిపాఠి! పాయిజన్ ఏ రకమైంది వాడి వుంటారో, ఎంత సేపట్లో మరణం సంభవించిందో చెప్ప గలరా?" అడిగారు సిన్హా.

"అయాం సారీ మిష్టర్ సిన్హా! పోస్ట్‌మార్టం కానిదే ఏదైనా ఖచ్చితంగా చెప్పలేను."

"అలా కాదు డాక్టర్! జరిగినదాన్నిబట్టి, ప్రిలిమి నరీ ఎక్జామ్ ఒపీనియన్‌తో కలిపి ఎలా జరిగింటుందో

ఊహించగలరా?"

డాక్టర్ త్రిపాఠి తలాడించాడు. "కొంతవరకూ చెప్పవచ్చు. పొటాషియమ్ సైనైడ్‌లాంటి పవర్‌ఫుల్ పాయిజన్ వుపయోగించి వుండాలి. అటువంటి పరిస్థితుల్లో మరణం సంభవించడానికి అర నిముషంకన్నా పట్టదు అలాగే సాల్యుబుల్ మెత్ల్ సైనేడ్ అయితే పది నిముషాలవరకూ టైమ్ తీసుకుంటుంది. అయితే రెండు సందర్భాల్లోనూ మరణం సంభవిస్తున్న విషయం చనిపోయే మనిషికి చివరి సెకండ్ వరకూ తెలియదు.'' అన్నాడు నెమ్మదిగా.

కిట్టు పెరుమాల్ కొంత షాక్ నుండి తేరుకొన్నాడు. "సిన్హాగారూ! ఆ ఆకాశరామన్న అన్నంత పనీ చేశాడు. వాణ్ణి పట్టుకొని ఉరికంభం ఎక్కించండి. మీరు ఎంత డబ్బడిగినా ఇస్తాను" పిచ్చివాడిలా అరుస్తున్నాడు. హిస్టీరిక్ ఎఫెక్ట్ డ్యూటు షాక్.

కిట్టు పెరుమాల్ ఫ్యామిలీ డాక్టర్ గబగబా వచ్చి అతన్ని ఓ సోఫాలో కూర్చోపెట్టి ఓ సెడిటివ్ షాట ఇచ్చాడు.

"సిన్హాజీ! ఎవడీ ఆకాశరామన్న?" అన్నాడు జమాలుద్దీన్ చిరాగ్గా. నేను ఓపిగ్గా జరిగిన విషయాలన్నీ జమాలుద్దీన్‌కి చెప్పాను. అంతా విని జమాలుద్దీన్ చిరాగ్గా చూశాడు. "పూలిష్! మా సహాయం కోరివుండాల్సింది. తగిన రక్షణ ఏర్పాటు చేసే వాళ్ళం.'' అన్నాడు.

అప్పటికే జనం వినుక్కొంటున్నారు. శవాన్ని అంబులెన్స్‌లో పెట్టి మార్చురీకి తీసుకెళ్ళారు. పోలీస్ సార్జెంట్ అందర్నీ ప్రశ్నిస్తున్నాడు జరిగిన సంఘటన గురించి.

"దయచేసి మీరందరూ మీ అడ్రస్‌లు మా సార్జెంట్‌కి ఇచ్చి వెళ్ళండి. దయచేసి మేము ఇంటరాగేషన్‌కి పిలిచినప్పుడు రండి'' అన్నాడు జమాలుద్దీన్.

సిన్హా, జమాలుద్దీన్ వైపు తిరిగారు. "జమాలుద్దీన్ ఖాయ్! ఇక్కడున్న యాభై మందిలోనే హంతకుడు వున్నాడు. ఇప్పుడు మనం వీళ్ళను వదిలేస్తే, హంతకుడు తప్పించుకు పోవచ్చు" అన్నారు.

జమాలుద్దీన్ విసుగ్గా చూశాడు. సిన్హాగారంచే ఇతనికి పెద్ద గౌరవం వున్నట్లు కనిపించలేదు.

''అలా అని డాక్టర్ రిపోర్ట్ వచ్చేవరకూ ఏం చెయ్యలేముకదా?''

''పోస్ట్‌మార్టమ్ చెయ్యడానికి, గంటా, గంటన్నర కన్నా ఎక్కువ పట్టదు. డాక్టర్ త్రిపాఠిని రిక్వెస్ట్‌చేసి వెంటనే రిజల్టు చెప్పమను'' అన్నారు సిన్హా.

జమాలుద్దీన్ వెంటనే సార్జెంట్‌కు ఆర్డరిచ్చాడు. అతిథులంతా విసుగ్గాను, కోపంగానూ గొణుక్కొంటున్నారు. మళ్ళీ దేవరాజ్ ఏదో ప్రొటెస్ట్ మొదలు పెట్టాడు.

"ప్లీజ్ జంటిల్‌మెన్! ఇది హత్య కేసు. సరయిన ఆధారాలు దొరికేవరకు అందరూ అనుమానితులే. దయచేసి కూర్చోండి" అరిచాడు జమాలుద్దీన్.

డిటెక్టివ్ సిన్హా ఓ సోఫాలో కూలబడి మొహాలో కాలుస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. ఆయన నోట్లోంచి రైటింజన్లా పొగ వస్తోంది. నేనాయన ముఖంలోకి తదేకంగా చూస్తూ కూర్చున్నాను. జమాలుద్దీన్, సిన్హాగారి ముందు కొచ్చి నిలబడ్డాడు.

"సిన్హాజీ! హత్య ఎలా జరిగి వుంటుందని మీరు

ఊహిస్తున్నారు? అయిదు గంటల నుండి సుజాత ఇక్కడ వుంది. అందరూ చూస్తుండగా ఎవరు ఆమె చేతిలో అంటే ఎడమ చేతి మధ్యవేలు మీద విషాన్ని ఎక్కించారు?" అన్నాడు

నిజమే! సిన్హాగారి కళ్ళు ప్రతి క్షణం సుజాత కద లికల్ని గమనిస్తూనే వున్నాయి. ఎవరయినా ఆమె ఎడమ చేతిలో సూదో, ఇంజక్షన్ సిడిలో గుచ్చుతుంటే ఆయన కంట పడకుండా వుండేది కాదు ఆలోచిస్తున్నాను సిన్హా గారు సాలోచనగా మా యిద్దరి వంక చూశారు.

"జమాలుద్దీన్ భాయ్! అదే ఆలోచిస్తున్నాను. ఎవ రయినా అలాంటి ప్రయత్నం చేస్తే తప్పకుండా నేను గమనించేవాణ్ణి. అని ఎవరికీ తెలియకుండా, ఎక్స్‌పర్ట్‌గా అందరి కళ్ళు కప్పి సుజాత చేతిలోకి విషం ఎలా ఎక్కిం చారో అర్థం కాకుండా వుంది" అన్నారు.

చటుక్కున గుర్తొచ్చింది నాకు. యస్! కరెక్ట్! అంతే అయ్యుండాలి. సిన్హాగారికన్న త్వరగా ఆలోచించి 'క్లూ' కనుక్కొన్నందుకు నన్ను నేను మనసులో అభినందించు కొన్నాను. జేబులో నుండి సిగరెట్ తీసి వెలిగించి సిన్హా గారి వంక గర్వంగా చూశాను

"బోర్గియా రింగ్" అన్నాను

"వ్హాట్???" అన్నాడు జమాలుద్దీన్ అర్థం కాక.

నవ్వాను నేను "నాలుగొందల ఏళ్ళ క్రిందట బోర్గియా తన శత్రువుల్ని ఇదే పద్ధతిలో చంపేవాడు. విషపు సూది అమర్చి వున్న ఉంగరాన్ని ధరించి, తను చంపదలచుకొన్న వాడికి షేక్‌హాండ్ ఇచ్చేవాడు. సుజాత హత్య అలానే జరిగినట్లనిపిస్తోంది" అన్నాను.

సిన్హాగారు ప్రశంసా పూర్వకంగా నావైపు చూసి

చుట్టు ఆర్పేసి మరోటి వెలిగించారు. "బ్రైట్ బోయ్! యు ఆర్ రైట్! నాకీ విషయం పట్టినందుకు ఆశ్చర్యంగా వుంది. విందుకు వచ్చిన ప్రతివాళ్ళు వినయ్–సుజాతలకు షేక్‌హాండ్‌లు ఇచ్చారు. అంటే అలా షేక్‌హాండ్ ఇచ్చేప్పుడు పాయిజన్‌లో ముంచిన సూదిని వేళ్ళ మధ్య ఇరికించుకొని సుజాతకు షేక్‌హాండ్ ఇచ్చుండాలి. యు ఆర్ రైట్" అన్నారు ఉత్సాహంగా లేచి నిలబడుతూ.

"అంటే హంతకుడు ముందుగానే సూదిని వేళ్ళ మధ్య ఇరికించుకుని లోపలకు వచ్చుండాలి!" అన్నాను.

"అవును చిన్న ముప్పావించీ గుండు సూదిని వేళ్ళ మధ్యలో పెట్టుకొంటె ఎవరూ గమనించ లేరు. ముందుగా సుజాతకు షేక్‌హాండ్ ఇచ్చి, దాన్ని మెల్లిగా వదిలేసి తరువాత వినయ్‌కి షేక్‌హాండ్ ఇచ్చుండాలి. అందరూ వరుసగా షేక్‌హాండ్స్ ఇవ్వడం వలన ఆ దృశ్యం మనకు డిఫరెంట్‌గా కనిపించలేదు" అన్నారు సుజాత కూర్చున్న సోఫావైపు నడుస్తూ.

నేనూ, జమాలుద్దీన్ నమ్మకమైన జాగిలాల్లా ఆయన వెనకే నడిచాం. సిన్హాగారు సోఫాను దాని చుట్టూ పరిచివున్న కార్పెట్‌ను తన ఎక్స్‌రే కళ్ళతో రెండు నిముషాలు పరిశీలించారు. మేమూ చుట్టూ చూడ సాగాము.

"శ్యామ్! ఓ హెయిర్ పిన్ పట్రా!" అన్నారు నావైపు తిరక్కుండానే.

నేను వెంటనే రాధిక నడిగో తలపిన్ తీసుకొచ్చి ఇచ్చాను. ఆయన హేయిర్ పిన్‌ను 'ఫోర్‌సెప్స్'

గా వుపయోగించి, కార్పెట్ మీద నుండి చిన్న గుండు సూది పైకి తీశారు.

జమాలుద్దీన్ జేబులోని డైరీలో నుండి ఓ కాగితం చించి రడీగా పట్టుకొన్నాడు. సిన్హాగారు జాగ్రత్తగా ఆ గుండు సూదిని కాగితం మీద పెట్టారు. మామూలు సూదికీ, దానికీ తేడా వున్నట్టనిపంచలేదు.

"జమాల్ ఖాయ్! ఈ గుండుసూదిని వెంటనే లాబ్‌కి పంపించు" అన్నారు గంభీరంగా. జమాలుద్దీన్ వెంటనే ఆ కాగితం పొట్లాన్ని పోలీస్ లాబ్‌కి పంపించాడు.

సిన్హాగారు 'మొరాకో' కాలుస్తూ ఆలోచనలలో మునిగిపోయారు. శవం పోస్ట్‌మార్టమ్‌కి వెళ్ళి రెండు గంటలు కావొస్తుంది. గడియారం ఎనిమిదిన్నర కొట్టింది. జమాలుద్దీన్ చిరాగ్గా హాల్లో పచార్లు చేస్తున్నారు. సిన్హాగారిని చూసి నేనూ ఆలోచించడం మొదలెట్టాను.

షేక్‌హాండ్ ఇచ్చిన వాళ్ళలో ఎవరో ఆ సూదిని సుజాతకు గుచ్చుంటారు. బహుశా ఆ హడావిడిలో సుజాతకు నెప్పి తెలిసుండదు. సన్నని గుండు సూది పైపైన గుచ్చుకొన్నప్పుడు పెద్దగా బాధ తెలియదు. దాదాపు యాభై మంది షేక్‌హాండ్స్ చేశారు ఈ యాభై మందిలో ఎవరు? రాజా? కిరణ్? ఎలా కనుక్కోవడం?

హాల్లో టెలిఫోన్ మ్రోగింది. జమాలుద్దీన్ మాట్లాడి, సిన్హాగారి దగ్గరకు వచ్చాడు.

"డాక్టర్ త్రిపాఠి ఫోన్ చేశారు. చావుకు కారణం సాల్యూబుల్ మైల్డ్ సైనేడ్. విషం శరీరంలో ప్రవేశించిన పది నిముషాల్లో ప్రాణం పోయుంటుందని చెప్పారు. ఎడమ చేతి మధ్య వేలు ద్వారా విషం శరీరంలో ప్రవేశించింది. అతి సన్నని సూది ద్వారా ఎక్కించి

వుండాలని, విషం ఎక్కించినప్పుడు నెప్పి కూడా కలిగి వుండదని అన్నారు. పూర్తి వివరాలు రేపొద్దున రిటెన్ రిపోర్ట్‌లో ఇస్తానన్నారు, అన్నాడు.

సిన్హాగారు హుషారుగా లేచి నిలబడ్డారు. "రేప్రొద్దుట వరకూ ఆగాల్సిన పని లేదు. మరో పది నిముషాల్లో కేసు క్లోజ్ చెసేయొచ్చు" అన్నారు.

అందరూ మా వంకే ఆత్రుతగా చూస్తున్నారు. కిట్టు పెరుమాల్‌కు, వినయ్‌కు సెడిటివ్ డోస్ ఇచ్చి వాళ్ళ గదుల్లో పడుకో బెట్టాడు డాక్టర్. వనిత ఓ మూల కూర్చొని ఇంకా సన్నగా ఏడుస్తోనే వుంది. రాధిక దగ్గర కూర్చొని ఓదారుస్తోంది.

"ఈజిట్ సో ఈజీ?" అన్నాడు జమాలుద్దీన్ ఆశ్చర్యంగా.

సిన్హాగారు ఏమాలోచిస్తున్నారో నాకు తెలుసు. "జమాల్ భాయ్! మైల్డ్ సైనైడ్ సుజాతను చంపడానికి పది నిముషాలు తీసుకొంది. అంటే సుజాత చనిపోవడానికి పూర్వం పది నిముషాల క్రితం ఎవరితో షేక్‌హాండ్ చేసిందో వాళ్ళే హంతకులు" అన్నారు సిన్హా.

"కాని ఎలా తెలుసుకోవడం?" అన్నాడు జమాలుద్దీన్ విసుగ్గా.

"హియర్ ఐయామ్! ఇటీజ్ వెరీ సింపుల్! సుజాత సోఫాలోకి ఒరిగిపోయినప్పుడు కరెక్టుగా టయిం ఆరయింది. అంటే అయిదు యాభై-ఆరు గంటల మధ్య సుజాతతో షేక్‌హాండ్ చేసినవాళ్ళు విషాన్ని ఎక్కించి వుండాలి పావు తక్కువ ఆరుకు కిట్టు పెరుమాల్ ఇంకా పది మంది రావాలన్నాడు. అయిదు నిముషాలు తక్కువ ఆరుకి అందరూ వచ్చినట్టే అన్నాడాయన. ఈ మధ్యలో

వచ్చిన వాళ్ళు బాగా గుర్తు నాకు. హాలు ఎంట్రెన్స్ దగ్గర కిట్టు పెరుమాల్‌తో పాటు నేనూ నిలబడ్డాను" అన్నాను నేను ఉత్సాహంగా.

"ఎవరు వాళ్ళు?" అన్నాడు జమాల్.

నేను హాలులో అందరి వైపు ఓసారి చూశాను. అందరూ గడ్డప్పగించి నా వంకే చూస్తున్నారు. సిన్హా గారు ఎంకరేజింగ్ గా నవ్వుతున్నారు

"రాజు, కిరణ్, లెక్చరర్ దేవరాజ్, ఇండస్ట్రియలిస్ట్ కుముదం నాయర్, ఫ్యామిలీ డాక్టర్, ఆయన భార్య ఆరతి, వాళ్ళమ్మాయి ఖన్నా, రాధిక" అన్నాను ఒక్కొక్కళ్ళ పేరే చెప్పుతూ.

జమాలుద్దీన్ నేను చెపుతోంటే ఒక్కొ వేలు మడిచి లెక్క పెట్టాడు, "ఎనిమిది పేర్లే చెప్పావు" అన్నాడు.

"శ్రీనివాసన్ గారూ, ఆయన మిసెస్ రాలేద" అన్నది వనిత ఏడుపు గొంతుతో.

జమాలుద్దీన్ ఆ ఎనిమిది మంది వంకా తినేసేట్టు చూశాడు. "మీరు ఎనిమిది మందీ తప్ప మిగతావాళ్ళు వెళ్ళొచ్చు" అన్నాడు. అప్పటికే కానిస్టేబిల్స్ వాళ్ళ ఎనిమిది మందినీ ఓ ప్రక్కన కూర్చొపెట్టి కావలాగా నిలబడ్డారు. దేవరాజ్ పిచ్చాపాట్ల అరుస్తున్నాడు. మిగిలిన వాళ్ళు బ్రతుకు జీవుడా అని వెనక్కి చూడకుండా గబ గబా వెళ్ళిపోయారు.

నా కళ్ళు రాజు, కిరణ్ లనే పరీక్షగా చూస్తు న్నాయి. మా అనుమానితుల లిస్టులో మొదటి వ్యక్తులు వీళ్ళిద్దరూ. ఇద్దర్లో ఎవరైయుంటారు. ఎనిమిది మందిలో ఎవరో ఒకరు హత్య చేశారు, ఎవరు??

"హాటీజ్ దిస్! ఈ హత్యతో నాకేం పని! పోలీస్

సూపరెండెంట్ వా మిత్రుడు. లెట్ మి టాక్ టు హిమ్!" కుముదం నాయర్ మండి పడుతున్నాడు

జమాలుద్దీన్ ఏమిటన్నట్టు సిన్హాగారి వైపు చూశాడు.

"మీలో ఎవరో ఈ హత్య చేశారన్నది నిర్వివాదాంశం. చివరికి మేము ఎలాగూ కనుక్కొంటాము. వాలంటరీగా పోలీసులకు లొంగిపోతే శిక్ష తగ్గే అవకాశం వుంటుంది కనీసం ఉరి తప్పించుకోవడానికి అవకాశం వుంది. దయచేసి హత్య చేసిన వాళ్ళు ఒప్పేసుకోండి" అన్నారు సిన్హా.

ప్రతి వాళ్ళూ తమకేమీ తెలియదని అరుస్తున్నారు.

"కీప్ క్వయిట్!" అరిచాడు సిన్హా. "నిజం క్షణంలో తేలుతుంది" అని జేబులో నుండి కిట్టు పెరుమాళ్ కు వచ్చిన ఆకాశరామన్న వుత్తరాన్ని తీశారు.

"జమాల్ భాయ్! ఇది కిట్టుకు వచ్చిన ఆకాశ రామన్న ఉత్తరం. ఈ వుత్తరం వ్రాసినవాడే హంతకుడనడంలో సందేహం లేదు. ఎనిమిది విడి తెల్లకాగితాలు తెప్పించు. ఈ ఎనిమిది మందినీ వరుసగా ఈ వుత్తరాన్ని కాపీ చెయ్యమను. సుజాతను చంపిందెవరో తెలిసిపోతుంది" అన్నారు

నేను ఆశ్చర్యంగా సిన్హాగారి వంక చూశాను. ఈ మధ్య సిన్హాగారి లాజిక్ దెబ్బతింటోంది. గమనిస్తున్నాను. ఇందాక నేను క్లూ ఇచ్చే వరకూ హత్య ఎలా జరిగిందో కనిపెట్ట లేక పోయారు. ఇప్పుడు ఆకాశ రామన్న వుత్తరంలో వ్రాత మార్చి వ్రాసినదని తెలుసుకోకుండా, వాళ్ళనా వుత్తరం కాపీ చెయ్యమని టయిం వేస్టు చేస్తున్నారు.

"సార్! వాళ్ళు వ్రాత మార్చి వ్రాయొచ్చు గదా?" అన్నాను రహస్యంగా సిన్హాగారి చెవిలో.

సిన్హాగారు నా వంక చూసి జాలిగా నవ్వారు. జమాలుద్దీన్ అందరికీ తెల్ల కాగితాలు ఇచ్చాడు. ఒకరి తరువాత ఒకరు ఆకాశరామన్న వుత్తరాన్ని చూచి వ్రాయడం మొదలెట్టారు. సిన్హాగారు ఒక్కొక్కళ్ళనీ జాగ్రత్తగా గమనిస్తున్నారు. రాజు, కిరణ్, నాయర్, డాక్టర్, దేవరాజ్, ఖన్నా, అరతి, రాధిక. అందరూ వరసగా వ్రాసి, కాగితాలు జమాల్ చేతి కిచ్చారు. జమాలుద్దీన్ వాటిని సిన్హాగారి కిచ్చారు. ఏం జరుగుతుందో అర్థంగాక.

సిన్హాగారు కాగితాలు కంపెరిజన్ కూడా చెయ్యకుండా ఎనిమిది మంది వంకా ఒక్క క్షణం చూశారు.

"జమాల్ భాయ్! ఖన్నాను అరెస్ట్ చెయ్యి!" అన్నారు గంభీరంగా

నేను ఆశ్చర్యంగా చూశాను. "వాట్ది హెల్ యు" ఏదో అనబోతున్నాడు జమాల్

"అరెస్ట్ హిమ్ ఇన్‌స్పెక్టర్! హి ఈజ్ ది బ్రయిడ్ కిల్లర్" అరిచారు సిన్హా కోపంగా. జమాలుద్దీన్ చటుక్కున ఖన్నా చేతులకు హాండ్‌కఫ్స్ తగిలించాడు.

"కనీసం వ్రాతలు సరిపోల్చకుండా ఖన్నా హత్య చేశాడని ఎలా చెపుతారు? దీస్ ఈజ్ టూఫ్ర్ క్రాప్... ఇర్రెసపనల్" అరుస్తున్నాడు ఫ్యామిలీ డాక్టర్ షాక్ తిని.

"యస్! హి ఇజ్ రైట్! ఆధారాలు లేకుండా నిరాపరాధిని అరెస్ట్ చెయ్యడం అన్యాయం" గింజుకొంటున్నాడు దేవరాజ్.

"నాకేం తెలియదు. ఐయామ్ ఇన్నోసెంట్"

అన్నాడు ఖన్నా కదలకుండా.

సిన్హాగారు అందరి వంకా చిరునవ్వుతో చూశారు.

"జంటిల్‌మన్! దిసీజ్ నాట్ క్రాప్! దిసీజ్ క్రైమ్ డిటెక్షన్. హంతకులు ఎంతో తెలివితేటల్తో హత్యలు చేస్తుంటారు. కాని చిన్న చిన్న పొరపాట్లవల్ల, అలవాట్ల వల్ల దొరికిపోతుంటారు.

సుజాత షేక్‌హాండ్ చెయ్యడం వలన చనిపోయిందని మనకు తెలుసు. అయితే ఓ విషయం మరిచిపోకండి. సుజాత ఎడమ చేతిలో విషం పిన్ గుచ్చబడింది. కాని సుజాత రైట్ హాండర్ ఇచ్చేప్పుడు కుడిచేతినే ముందుకు చాపుతోంది అయితే మరి ఎడమ చేతిలో గుండు సూది ఎలా దిగింది? షేక్‌హాండ్‌తో తప్ప మరో రకంగా విషం సుజాత శరీరంలోకి ఎక్కడం సాధ్యపడలేదనేది నిర్వివాదాంశం.

అంటె ఎవరో లెఫ్ట్‌హాండర్ సుజాతకు షేక్‌హాండ్ ఇచ్చి వుండాలి. హంతకుడు లెఫ్ట్‌హాండ్ ముందుకు చాపడం వల్ల సుజాతకు ఎడమ చేత్తో షేక్‌హాండ్ ఇవ్వక తప్పలేదు. మీ ఎనిమిది మందిలో ఖన్నా ఒక్కడే లెఫ్ట్‌హాండర్. మిమ్మల్ని ఉత్తరాలు కాపీ చెయ్యమన్నది హాండ్ రైటింగ్ కంపేరిజన్ కోసం కాదు. ఏ చేతి వాటు తెలుసుకోవడం కోసం" అన్నారు మొరాకో ఆష్ట్రేలో ఆర్పేస్తూ.

"హత్యకు మోటివ్ ఏమిటో అర్థంకావడం లేదు" అన్నాడు జమాలుద్దీన్.

"సింపిల్! అమితంగా ప్రేమించడం. సుజాత, వినయ్‌లోనూ, రాజు, కిరణ్, ఖన్నాలతోనూ చనువుగా తిరిగేదని కిట్టు చెప్పాడు సుజాత గదిలో అందరూ సుజా

తకు వ్రాసిన వుత్తరాలు దొరకాయిగాని, ఖన్నా తాలూకు వుత్తరం ఒక్కటైనా దొరకలేదు. అయితే ఓ సంతకంలేని ఇంటరెస్టింగ్ లెటర్ వుంది.

అందులో, సుజాతకు ఫ్యామిలీ డాక్టర్ అటాచ్మెంట్ చేసినట్లు తనకు తెలుసునని. అయినా తనను పెళ్ళి చేసుకొంటానని ఆ వ్యక్తి వ్రాశాడు అంటే ఆ మనిషి అంతగా సుజాతను ప్రేమించాడన్న మాట. ఖన్నా ఫ్యామిలీ డాక్టర్ కొడుకు కాబట్టి, ఆవిషయం తెలియడానికి చాలా పాజిబిలిటీ వుంది. అంతగా సుజాతను ప్రేమించిన ఖన్నా మెంటల్ గా పర్వర్ట్ కావడంలో ఆశ్చర్యం లేదు. అటువంటి మనిషి హత్య చెయ్యడానికి కూడా వెనుదియ్యడు. అదే ఖన్నా విషయంలో జరిగింది. మరో విషయం. సాల్యూబుల్ మైల్డ్ సైనేడ్ డాక్టర్స్ కి, కెమిస్ట్స్ కి తప్ప దొరుకదు." అన్నారు సిన్హా.

నేను గబగబా మేడమీది సుజాత గదికెళ్ళి, సంతకం లేని వుత్తరం తెచ్చాను. ఖన్నా చేతి వ్రాతకు అది సరిపోయింది. ఖన్నా మాట్లాడలేదు తలవంచుకొని పోలీసుల వెంట బయటికి నడిచాడు

ఇన్స్పెక్టర్ జమాలుద్దీన్ గౌరవంగా అటెన్షన్ లో నిలబడి సిన్హాగారికి సెల్యూట్ చేసి. "థాంక్స్ సార్! మీరు లేకపోతే ఈ కేసు చాలా కష్టమయేది. సీయూ" అని బయటకు నడిచాడు.

సిన్హాగారు చిత్రంగా నవ్వారు. కేసు సాధించాము అనే తృప్తి కనిపించ లేదు ఆయన్లో. బహుశా సుజాతను మరణం నుండి రక్షించలేక పోయానని బాధ కాబోలు. డిటెక్టివ్ లు కూడా బాధలకు, సెంటిమెంట్లకు అతీతులు కారనిపించింది నాకు.

చెప్పుకోండి చూద్దాం!

—సేకరణ: కె. చందర్ రావ్.

1. మరణించిన ఒక వ్యక్తి యొక్క ఎముకను పరీక్షించి, ఆ వ్యక్తి యొక్క వయస్సు ఎంత ఉండేదో చెప్పవచ్చునా?

2. అస్థిపంజరమును గమనించి అది స్త్రీదో, పురుషుడిదో తెలుసుకోవచ్చా?

3. స్త్రీ పురుషుల మెదడులో ఏదయిన భేద ముంటుందా?

4. స్త్రీ పురుషుల కనుగుడ్లను ఒకరివి మరొకరికి మార్చవచ్చునా?

5. అనుకోని ప్రమాదం వల్ల మరణించిన వ్యక్తులను కూడా 'పోస్ట్-మార్టమ్' చేస్తారా?

6. విషం వల్ల మరణించిన వ్యక్తి శవాన్ని కాల్చే శారు. కాలిన ఆ శవపు ఎముకలలో విషం ఉన్నట్లు కనుగొనవచ్చా?

7. లోడ్ చేసిన సమానమైన రివాల్వర్స్ రెండు తీసుకుని, వాటి 'బారల్స్' కొనలను ఒకదాని కెదురుగా ఒకటి తగిలించి పేలిస్తే, వాటి 'బుల్లెట్స్' ఒక రివాల్వర్ నుండి మరొక రివాల్వర్ లోకి చొచ్చుకు పోతాయా?

(జవాబులు 215 వ పేజీలో)

చ్యూయింగ్ గమ్?

—"శివం"

నారాయణరావు దగ్గర్నుంచి 300 రు. లకు టి. యం. ఒ. వస్తే, ఎందుకో అర్థంకాక ఆశ్చర్యపోయేను. బహుశా నా అవసరం గమనించి పంపేడేమో అనుకుని, దానిని ఖర్చు పెట్టడానికి వుపక్రమించేలోగానే, మధ్యాహ్నం టపాలో ఒక వుత్తరం వచ్చింది.

అతనికి అర్జంటుగా అసలైన ఒక గోమేధికం కావలసి వచ్చిందట. హరిచంద్ నగల షాపులో మంచివి దొరుకుతాయనీ, 250 రూ॥ల లోగా వుంగరంలోకి సరిపడ్డది ఒకటి కొని వుంచమనీ, ఎల్లుండి తన మేనల్లుడు యిక్కడికి వస్తాడనీ, అతని చేతికిచ్చి దానిని పంపించమనీ రాసేడు, నారాయణరావు

ఆ మర్నాడు 11 గంటలకల్లా హరిచంద్ దుకాణానికి వెళ్ళి నాకు కావలసిన అసలైన గోమేధికం గురించి చెప్పేను.

కొట్లో గుమాస్తా కూర్చోమని చెప్పి, కుర్రాడిచేత కాఫీ తెప్పించేడు వద్దంటున్నా. కాఫీ తాగేక, కౌంటర్లో వున్న చిన్న పెట్టె తీసి, అయిదారు రకాల గోమేధికాలు చూపేడు.

నాకు కావలసింది వుంగరం సైజు కంటె పెద్దదిగా వుంది. ధర 275 రూ॥లు చెప్పేడు గోమేధికాన్ని కావలసిన సైజుకి సానపట్టి యిస్తామన్నాడు. ఒక అరగంట కూర్చోవలసి వుంటుందని క్షమాపణలు చెప్పుకున్నాడు.

'ఫర్వాలేదు కానీండి!' అని షో కేస్‌లోని రకరకాల ఆభరణాల వైపు చూస్తూ కూర్చున్నాను.

హరిచంద్ దుకాణం చిన్నదే, కాని చాలా విలువైన ఆభరణాలు, రత్నాలు, వజ్రాలు, వైఢూర్యాలు అక్కడ నమ్మకంగా దొరుకుతాయని ప్రసిద్ధి. షాపు యజమాని లోపల వున్న చిన్న గదిలో కూర్చుని పద్దో రాసుకుంటున్నాడు. సానపట్టే యంత్రం కూడా లోపలే వుంది. అవసరమైన వాటికి యజమానే స్వయంగా సాన పెడ్తాడు.

కౌంటర్ వద్ద మాత్రం ఒక గుమస్తా వున్నాడు. అతనే బేరసారాలు చూస్తూ, కావలసిన వస్తువులు చూపిస్తున్నాడు అతను ఎర్రగా, పొట్టిగా వున్నాడు. జుట్టు నెరిసి వుంది. బహుశా మంచి అనుభవజ్ఞుడయి వుంటాడు రాళ్ళ వ్యవహారంలో. గుమ్మం వద్ద స్టూలుపైన ఒక కుర్రాడు కూర్చున్నాడు.

కాస్సేపు షోకేస్‌లోని నగలని చూసి, కౌంటర్ మీద వున్న, గాజు పలకలోంచి కన్పించే వజ్రాల వంక. కాస్సేపు చూసి, నిట్టూర్పుతో, ఓ సిగరెట్ తీసి వెల్గించుకుని, గాజు పలక లోంచి వీధివైపు చూసేను

ఎదురుగా వున్న చెప్పుల షాపు వద్ద నిలబడి వున్న ఓ బొల్డ్ సుందరి నా దృష్టిని ఆకర్షించింది

ఆమె చక్కటి షిఫాన్ చీర, ఎర్రటి బ్లౌజు ధరించి వుంది. ఎర్రగా అందంగా వుంది. పాతికేళ్ళ కంటె ఎక్కువ వుండవు ఆమెకి ఆమెలోని యవ్వనం, వంపుల ద్వారా పొందడానికి ప్రయత్నిస్తూన్నట్లు అన్పించింది. ఆమెను చూస్తే మెళ్ళో ఒకే ఒక పేట గొలుసు నాజూగ్గా అందంగా మెరుస్తోంది

ఆమె చెప్పుల షాపు 'షోకేస్ కిటికీ' దగ్గర నిలబడి రకరకాల చెప్పులని చూస్తూ నిలబడి వుంది.

అంత అందమైన యువతి, షోకేస్ కిటికీ వద్ద బయట నిలబడటం నాకు నచ్చలేదు. దర్జాగా ఆమె లోపలికి వెళ్ళి కావలసిన చెప్పులు చూసి కొనుక్కోవచ్చునుగా?

ఇంతకీ యీమె ఎవరు? ఒంటరిగా యీ సమయంలో ఎందుకు యిక్కడ నిలబడి వుంది? ఆమె నిజంగా చెప్పుల కోసం వచ్చిందా, లేక ఎవరికోసమైనా నిరీక్షిస్తోందా? అనే ప్రశ్నలు నన్ను వేధించ సాగేయి. రకరకాల ఆలోచనలు బుర్రని దొలుస్తున్నాయి. ఇంతలో ఆమె కనుమరుగయి పోయింది. నా అనుమానాలకి, నన్ను నేనే నిందించుకున్నాను.

షాపు గుమాస్తా నన్ను చూసి, "సానపట్టటానికి లోపల యిచ్చాను సార్! ఇంకో యిరవయి నిమిషాలు" అన్నాడు.

'ఫర్వాలేదు.' అంటూ చేతిలోని పత్రికను తెరచి చదువుకో సాగేను.

"ఆయియే, జనాబ్, ఆయియే!" అన్న షాపు గుమాస్తా మాటలకి నా కళ్ళు పత్రిక పైనుంచి బయటి ప్రపంచం వైపు తిరిగేయి.

టెరిలిన్ సూట్, టెక్ టై, పాలిష్‌తో నిగనిగ మెరుస్తూన్న బూట్లతో వో ముప్పయి ఏళ్ళ యువకుడు లోపలికి అప్పుడే వచ్చేడు. బయట టాక్సీ వకటి ఆగి వుంది. బహుశా అతను ఆ టాక్సీలోంచే దిగి వుండొచ్చును.

నల్లగా, వుంగ్రాల జుట్టుతో, పొడుగ్గా వున్న అతను 'చ్యూయింగ్ గమ్' కావల్ను నములు తున్నాడు. అతను కౌంటర్ వద్ద నిలబడి 'గమ్'ను కసకస నముల్తూ, గోడనున్న షోకేస్ వైపు చూస్తూ నిలబడ్డాడు.

షాపు గుమాస్తా వినయం వుట్టిపడే స్వరంతో,

"చెప్పండి జనాబ్" అన్నాడు.

"నాకో రవ్వల వుంగరం కావాలి"

"ఒక్క క్షణం కూర్చోండి. చూపిస్తా." అంటూ గుమాస్తా దగ్గరున్న కుర్రాడితో 'ఓ కాఫీ జల్దీ పట్టుకురా' అని చెప్పి మళ్ళీ యువకుడి వైపు తిరిగేడు.

టెరిలిన్ సూట్ యువకుడు, నిలబడే, "ఇప్పుడా ఫార్మాలిటీస్ అనవసరం' అన్నాడు.

"ఫర్వాలేదు." అంటూ కౌంటర్లో వున్న పెద్ద లెదర్ కేస్ తీసి, తెరచి, అయిదు వుంగరాలు బయట పెట్టేడు షాపు గుమాస్తా

"ఈ రాళ్ళేమిటి?" అన్నాడు యువకుడు వాటిని పరిశీలనగా చూస్తూ, ఎడమ చేత్తో కాఫీ కప్పు పట్టుకుని.

నాకు న్యూస్ పేపర్ పైన ధ్యాస తప్పిపోయింది. ప్రవరైనా వ్యక్తి తారసిల్లి ఎవరు, ఏమిటి, ఎందుకు అన్న ప్రశ్నలు వేసుకుంటుంది నా మనస్సు. ఇది బహుశా డిటెక్టివ్ నవలల పైన నాకున్న గాఢ అభిరుచివల్ల ఏర్పడ్డ అలవాటు అయివుండొచ్చు. ప్రతిదీ అనుమానంతో చూడటం కూడా యీ అభిరుచివల్ల వచ్చిన అలవాటు అయివుండొచ్చును, లేక నా వృత్తి ధర్మం కావచ్చును.

యువకుడు ధనికుడులాగ కన్పిస్తున్నాడుగాని, ధనికుడు కాకపోవచ్చును. ఇతనికి బొత్తిగా రవ్వలు ఏమిటో, వజ్రాలు ఏమిటో లేడా కూడా తెలియదు. అతని మొహంలోని కవళికలే ఆ విషయం చెబుతున్నాయి.

నేను న్యూస్ పేపరే చదువుతూన్నట్లు నటిస్తూ, మధ్య మధ్య అతని వైపే చూడసాగేను, వాళ్ళ సంభాషణని కుతూహలంగా వింటూ.

"ఇవన్నీ రవ్వల వుంగరాలు సార్-కల్చర్డ్!"

అన్నాడు షాపు యజమాని.

"అంటే, ఎంత ఖరీదుంటాయి?"

"వంద, నూటయాభయి మధ్య వుంటాయి."

"ప్చ్! ఇంకా ఖరీదైనవి, అసలైన రవ్వల వుంగరాలు చూపండి."

"చిత్తం." అంటూ, ఆ వుంగరాలను లోపల పెట్టేసి, షోకేస్‌లోని, నాలుగు వుంగరాలని చూపుతూ, "ఇది అసలైన రవ్వల వుంగరం మూడు రవ్వలుంటాయి. 300 రూపాయలు. ఐదేసి రాళ్ళున్నవి, నాలుగేసి రాళ్ళున్నవి, ఇంకా ఎక్కువ వుంటాయి'' అన్నాడు, మిగతా వాటివైపు చూపుతూ.

"పెద్ద రత్నం వున్నది–వకటే వున్నది లేదా?" అన్నాడు వాటిని ఎడమ చేతితో పరిశీలనగా చూస్తూ.

"ఉంది. ఆ సంగతి తమరు యిందాకే చెప్పివుంటే చూపి వుండేవాణ్ణి." అంటూ షోకేస్ వైపు తిరిగేడు.

ఆ యువకుడి ఎడమ చెయ్యి క్షణంపాటు నోటి దగ్గరకి, అక్కడ్నుంచి కౌంటర్ కిందకి వెళ్ళి, తిరిగి యథాస్థానానికి వచ్చేసింది అతనేం చేసాడో నాకు అర్థంకాలేదు గాని, అతను మాత్రం చ్యూయింగ్ గమ్‌ని నమలడంలేదు యిప్పుడు. బహుశా, చ్యూయింగ్ గమ్‌ని నేలపైన పారేసి వుంటాడనుకున్నాను. కాఫీ తాగే ముందు చ్యూయింగ్ గమ్‌ని నేలపైన పారేస్తాడనుకున్నాను. కాని కాఫీ తాగే ముందు చ్యూయింగ్ గమ్‌ని అవతల పారెయ్యనందుకు కొంచెం ఆశ్చర్యపోయేను.

"ఇదిగో డైమండ్ రింగ్." అన్నాడు చిన్న పెట్టెతో బాటు వున్న ఓ వుంగరాన్ని చూపుతూ.

"ఎంత వుంటుంది?"

"అయిదు వేలు"

ఇంతలో ఓ యువతి లోపలికి వచ్చింది. ఆ యువతి యిందాకా చెప్పుల షాపు ముందు నిలబడ్డ అందమైన బాబ్డ్ హెయిర్ యువతే! 'ఎంత అందం? ఎంత యవ్వనపు వంపులు' అనుకుంటూ ఆమె నుంచి నా చూపులు మరల్చుకోలేక పోయేము. అసభ్యం అయినా.

ఆమె చిర్నవ్వుతో, కౌంటర్ వద్దనే యువకుడికి ఎడమ వైపున నిలబడి, తన వేనిటీ బ్యాగ్ తెరచి, "ఈ గాజులు మార్చితే మంచి ఖరీదైన గాజులు కొనుక్కోవాలనివుంది. వీటిని ఎంతకి తీసుకుంటారో చెప్తారా" అన్నది, చేతిలోకి రెండు గాజుల్ని తీసుకుని, షాపు గుమాస్తావైపు చూపుతూ స్టూల్ పైన కూర్చుని.

షాపు గుమాస్తా, ఆమెవైపు ఓసారి చూసి, ఆ గాజుల్ని చేతిలోకి తీసుకుని, తన వద్దనున్న రాతిపైన రాసి, "క్షమించాలి-వీటికి ఆట్టే ధర రాదు. పైగా మేము పాత గాజులు కొనం." అన్నాడు గాజుల్ని ఆమెకి యిచ్చివేసి, బల్లపైన వున్న వుంగరాలను చూసుకుంటూ.

"అట్లాగా సారీ?" అంటూ ఆమె గాజుల్ని అంతవరకు తెరచివున్న వేనిటీ బ్యాగ్‌లో పడేసి, బ్యాగ్ మూసేసి, కుడి చేతిలోకి తీసుకుని లేచింది.

"క్షమించాలి జనాబ్! మీరు అయిదు రాళ్ళ వుంగరం తీసుకున్నట్లున్నారు. పెట్టెలో పెట్టి బిల్లు రాయించనా!" అన్నాడు షాపు గుమాస్తా.

"అయిదు రాళ్ళ వుంగరమా? లేదే! అన్నీ యిక్కడే వుండాలి!"

"లేదు. ఇందాకా అన్నీ యిక్కడే వుంచాను- మొత్తం అయిదు వుంగరాలు. ఇప్పుడు నాలుగే వున్నాయి

అది నాలుగు వేల రూపాయలు. బిల్లు రాయిస్తా."

"నాతో హాస్యం ఆడకండి. నేను ఏ వుంగరం తీసుకోలేదు. కావలిస్తే-నన్ను సోదా చేసుకోండి." అన్నాడు ఆ యువకుడు కోపంతో.

హాఫ్ హాండర్ యువతి వాళ్ళ వైపు విచిత్రంగా చూసి, భుజాలు వోసారి ఎగరవేసి, బయటికి వెళ్ళబో తూంది. నాకేదో అనుమానం వేసింది ఆమెను అంతకు ముందే, ఎదురుగా తచ్చాడుతూ వుండటం చూడటం వల్ల.

నేను వెంటనే లేచి, "దయచేసి మీరు కూడా కాస్సేపు కూర్చోండి. తర్వాత వెళ్లుదురుగాని." అన్నాను కుర్చీ చూపిస్తూ.

"నేనా? నేను ఎందుకు!" అన్నది ఆమె ఆశ్చర్యంతో.

"పోలీసులకి కబురంపకుండా వుండాలంటే మీరు కాస్సేపు కూర్చోవడం మంచిది." అన్నాను దృఢ స్వరంతో.

"సరే, కానివ్వండి." అంటూ ఆమె వచ్చి ఓ ఖాళీ కుర్చీలో కూర్చుంది.

ఈలోగా షాపు యజమానిని, గుమాస్తా పిలవడం. ఆయన రావడం, ఆయన ముందు, జేబులన్నీ యువకుడు చూపడం జరిగింది. షాపు యజమాని మొహం తెల్ల బోయింది. గుమాస్తా తత్తర బిత్తర అయ్యేడు.

"క్షమించాలి అయిదు వుంగరాలలో, నాలుగే వుంటే తమర్ని అనుమానించాడు మా గుమాస్తా. మాదే పొరబాటు, కింద పడి వుంటుందేమో వెతికిస్తాం. తమరు కోపగించకండి." అన్నాడు యజమాని.

"వాన్సెన్స్!" అంటూ కోపంతో లేచేడు యువకుడు, జేబులోని కూలింగ్ గ్లాసెస్‌ని ధరిస్తూ.

"వాన్సెన్స్ కాదు, చాలా సెన్సుంది. తమరు కూర్చోండి." అన్నాను నేను అతనివైపు వడుస్తూ.

"మీరెవ్వరు!'' అన్నాడు అతను కోపంగా.

"నేను లోకల్ సి. ఐ. డి. ఇన్స్‌పెక్టర్‌వి. తమరు కాస్సేపు కూర్చోవడం వంటికి మంచింది." అన్నాను.

''అట్లాగా. ఓ. కే." అన్నాడు యువకుడు స్వరంలో ధోరణి మార్చి. బాబ్డ్ హెయిర్ యువతి మొహం వివర్ణమయ్యింది.

నేను కౌంటర్ దగ్గరకు వెళ్ళి, యువకుడు కూర్చున్న స్థానంలో నిలబడి, కౌంటర్ అడుగున, ఎడం వైపు తడిమేను.

అడుగున జిగురుగా తగిలిందిగాని, చ్యూయింగ్ గమ్ చేతికి తగలలేదు. వా అనుమానం నిర్ధారణ అయ్యింది.

జేబులోని చేతి రుమాలుతో ఎడమ చేతిని శుభ్రంగా తుడుచుకుని, యజమాని వైపు తిరిగి అన్నాను,''మీ రవ్వల వుంగరం పోయింది-ఎన్ని రాళ్ళది?''

''అయిదు రాళ్ళది సార్! నాలుగు వేలన్నా ఖరీదు చేస్తుంది." అన్నాడు షాపు గుమాస్తా ఖంగారుగా.

''చూడమ్మా! నువ్వా వేనిటీ బ్యాగ్ తెరచి, అందులో వున్న వుంగరాన్ని, మర్యాదగా యిచ్చెయ్యి." అన్నాను.

ఆ సుందరి పాలిపోయిన మొహంతో, ఓసారి యువకుని వైపు షాపు యజమాని వైపు చూసి, వేనిటీ

బ్యాగ్ తెరచింది.అందులోంచి చ్యూయింగ్ గమ్‌నిఅంటుకు పోయివున్న వుంగరాన్ని తీసి నా చేతిలో పడవేసింది.

నేనా వుంగరాన్ని షాపు గుమాస్తా చేతిలో పడ వేసి, "శుభ్రంగా వుంగరాన్ని కడిగి, ఓ గ్లాసెడు నీళ్ళు తీసుకురాండి—చెయ్యి కడుక్కోవాలి!" అన్నాను.

షాపు యజమాని త్వరితంగా నా వద్దకు వచ్చి, నా రెండు చేతులూ పట్టుకుని, 'మీ ఋణం యీ జన్మకి తీర్చుకోలేను సార్—చాలా సాయం చేసేరు. వీళ్ళను పోలీసులకి అప్ప చెలుదామా!"

"తప్పకండా అప్పగించాలి! వీళ్ళు చాలా హైక్లాస్ దొంగలు. టౌన్ పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చెయ్యండి.యస్. ఐ. వచ్చి వీళ్ళను తీసుకు పోతాడు," అని సలహా యిచ్చి నా గోమేధికం తీసుకున్నాను. యజమాని, 175 రూపా యలకంటె ఎక్కువ తీసుకొనుగాక తీసుకోను' అన్నాడు ఎంత బలవంతం చేసినా.

యస్. ఐ. వచ్చే వరకు నేనక్కడ వుండి, గోమేధి కంతో నేను యింటి మొహం పట్టేను-ఓ విధమైన తృప్తితో! సంతోషంతో!

"అయ్యో!అయ్యో! పక్కసందులో ఇల్లు కాలిపోతోంది. నేనే అంటించి వచ్చాను!"

నీవా? నీకేం పోయేకాలం వచ్చిందిరా! ఎందుకు అంటించావు?"

"మరి...మరేమో...గంటల కారు వస్తదిగా! దాన్ని చూడాలని!!"

బిక్కు బిక్కుమంటూ జవాబు చెప్పాడు కొడుకు.

—ప్రభావతి, దేవవరం

ఈనెల జోక్స్

—మిస్. మధుబాల.

"మూర్ఖత్వానికి కొలత ఏమిటోయ్?" ఒక పొడుగాటి వ్యక్తి, తన వెంట వున్న పొట్టి మిత్రుణ్ణి అడిగాడు.

"నీ ఎత్తు ఎంత వుందో కొలిచి చూసుకోవోయ్. అప్పుడు తెలుస్తుంది." తక్కున జవాబిచ్చాడు పొట్టివాడు.

X X X

హెడ్ మాస్టర్:—మీ క్లాస్ లో, బ్లాక్ బోర్డుపై నన్ను కార్టూన్ గా గీసిన వాళ్ళెవరో కనుక్కున్నారా?

టీచర్:—యస్. ప్రతి ఒక్కడు కూడా ఒక మూర్ఖుడి బొమ్మ తించాల్సిన అవసరం మాకు లేదంటున్నారు.

X X X

"ఊఁ! నీ వద్దమున్న సామానంతా అల్మారాలో

పెట్టు." అరిచాడు ఇంటి యజామాని, తన ఇంటికి దొంగతనానికి వచ్చిన దొంగనీ రివాల్వర్ తో బెదిరిస్తూ

"చాల్చాల్లేవయ్యా! అంతా పెట్టాలట. మొత్తం నీదేనేంది? ఇందులో సగం సొమ్ము మీ పక్కింటాయనది. తెలుసా?" నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు దొంగ.

X X X

భార్య:— ఇదిగో పేపరు చూశారా? ఒకడెవడో సైకిలు కోసం పెళ్ళాన్ని అమ్మకున్నాడట.

భర్త:—చ్చ!చ్చ!వాడు వట్టి మూర్ఖుడిలావున్నాడు. నేనయితే మోటారు సైకిలుకు తగ్గేవాణ్ణి కాదు.

X X X

ఏడేళ్ళ రవి అమాయకుడని, మూర్ఖుడని ఇంట్లోని పెద్ద పిల్లలు ఎప్పుడు అతన్ని ఏడిపించేవారు.

అతణ్ణి ఏడిపించిన తర్వాత, అతని ముందు ఒక పావలా, ఒక పది పైసలు వుంచి, ఏది కావాలో తీసుకో మంటే, అతనెప్పుడూ పది పైసలే తీసుకునేవాడు. అది చూసి వాళ్ళు నవ్వుకొనే వాళ్ళు.

ఒకనాడు వాళ్ళింటికి ఒకతను వచ్చి ఇదంతా గమనించాడు. తరువాత అతను రవిని దగ్గరకు పిలిచి, "పావలాకు మారుగా పది పైసలు ఎందుకు తీసుకుంటున్నావ్" అని అడిగాడు.

"మారేమో...మామయ్యా...నేను పావలా తీసుకొంటే అప్పుడు వాళ్ళు ఈ ఆట ఆడటం మానేస్తారు. అప్పుడు మరి నాకు ఈ పదిపైసలు కూడా దొరకవు కదా....!" జవాబిచ్చాడు ఆ చిన్నారి రవి.

X X X

"మీ వయస్సెంత...?" ఇంటర్వ్యూలో ఒక అభ్యర్థిని అధికారి అడిగాడు.

"ఇరవయి అయిదు సంవత్సరాలు."

"ఇంతకు ముందు ఎక్కడయినా పనిచేసిన అనుభవము వుందా?"

"యస్ సార్....పది సంవత్సరాలు"

"వ్హాట్! అంటే నువ్వు పదిహేనవ ఏటనే ఉద్యోగం చేశావా?"

"నో సర్. నాకు ఆరేళ్ళ క్రిందట ఉద్యోగం దొరికింది. కాని మిగిలిన నాలుగు సంవత్సరాలు ఓవర్ టైమ్ చేశాను."

X X X

"కాలూ చెయ్యి బాగానే వుంది కదయ్యా? ఇంకా అడుక్కు తినడం ఎందుకు? సిగ్గు అనిపించదా?" ఒక భిక్షకుని ఒకతను అడిగాడు.

"ఏం చెయ్యమంటారు సార్! ఒకసారి అడగకుండానే తీసుకున్నందుకు రెండు నెలలు జైలులో

వుండాల్సి వచ్చింది." జవాబిచ్చాడతను.

X X X

"గడియారం బాగుందిరా. ఎంతకొన్నావ్?"

"ఇది నాది కాదు. రమేష్‌ది."

"రమేష్ ఎవరు?"

"తెలియదు. గడియారం వెనుక ఆ పేరు వుంది, అంతే!"

X X X

"పదహారవ శతాబ్దం భారత దేశపు స్వర్ణ యుగమనిపించుకుంది. ఆ నాటి రాజుల పాలన గురించి, నాటి కవులను గురించి, నాటి జీవన విధానం గురించి నీకేం తెలుసు?" ఇంటర్వ్యూలో ఒక అభ్యర్థిని అధికారి అడిగాడు.

"ఏముంది? నాటి కాలం నేడు లేదు. నాటి కవులు, రాజులు, వారి పాలన ఇప్పుడు లేదు. అంతే!" క్లుప్తంగా జవాబిచ్చాడా అభ్యర్థి.

X X X

ఒకసారి వేమ రైల్వే స్టేషన్‌లో బుక్‌స్టాల్‌లో

పుస్తకాలు చూస్తున్నాను. నాతో పాటు ఒక స్నేహితు రాలుంది. దానికి ఎప్పుడూ ఎవరినయినా ఆటలు పట్టించ టం అలవాటు.

ఇంతలో నా వద్దకు ఒక యువతి వచ్చి ఇంగ్లీ షులో.

"వేర్ యీజ్ ది ఎంక్వయిరీ కౌంటర్ మిస్" అని అడిగింది.

"ప్లీజ్, ఎంక్వయిర్ ఎట్ ఎంక్వయిరీ కౌంటర్" నా స్నేహితురాలు తక్కున జవాబిచ్చింది.

X X X

ట్విన్ సిటీస్ అయిన హైద్రాబాద్, సికింద్రాబాద్ చూడాలనుకుంటున్న ఒక వ్యక్తి. కొంత డబ్బు అడ్వాన్స కావాలని తన పై అధికారిని అడిగాడు.

అధికారి అతణ్ణి పిలచి, "ఇంత డబ్బు అడ్వాన్స కావాలనడానికి కారణం చెప్పు." అన్నాడు.

"సార్...మరి.... మరి... ట్విన్స్..." సణుగు తూండగానే ఆ అధికారి గొల్లున నవ్వుతూ- "ఓహో! ఐసీ....అయితేమిస్టర్ ముందు స్వీట్స్ తెప్పించు..." అన్నాడు.

ఆ అధికారి తీసుకున్న అర్ధానికి అతను తెల్ల బోయాడు.

X X X

అక్కయ్య పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళుతున్న సందర్భంలో అందరూ ఏడుస్తుండటం గమనించిన రమేష్ ఆరేళ్ళవాడు ఇదేమీ అర్థంకాక, అతని మేనమామ వద్దకు వెళ్ళి



"ఎందుకు మామయ్యా, అందరూ ఏడుస్తున్నారు' అడిగాడు.

"అక్కయ్య అత్తవారింటికి వెళ్తుంది కదూ... మళ్ళీ ఎప్పుడో తప్ప రాదు."

"మరి బావ ఎందుకు ఏడ్వటం లేదు?''

"తర్వాత ఏడుస్తాడులేరా! ఏడ్వాల్సిన రోజులన్నీ ముందున్నాయికదా!" మామయ్య ఆ మాట ఎందుకు అన్నాడో రమేష్‌కి మళ్ళీ అర్థం కాలేదు.

X X X

రోగి :— డాక్టర్ గారూ! మీరుకూడా జీవితంలో ఎప్పుడైనా తప్పులు చేశారా ?

డాక్టర్ :— ఎందుకు లేదు. ఒకసారి చాలా పెద్ద తప్పుచేశాను. ఒకరోగిని రెండు రోజుల్లోనే నయం చేసి పంపాను. ఆ తర్వాత తెలిసింది నాకు, ఆతను లక్షాధికారని !

Phone: 38170
G. M. R. GUPTA CIRCULATION LIBRARY
1020/1, Road,
Srirampuram, BANGALORE-21.

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

(బహుమతి రు. 20/-లు)

ఈ నెల ముఖచిత్రాలను (1. అట్టమీది బొమ్మ, 2. అట్ట చివరి బొమ్మ) పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు సంబంధం వుండేటట్లుగా ఒక్క మాటలో గాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి, యీనెల 10 వ తేదీలోగా "అపరాధ పరిశోధన, నారాయణ గూడ, హైద్రాబాద్-500029" చిరునామాకు చేరేటట్లు పంపండి.

ఒకొక్కక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చును.

మాకు వచ్చిన వ్యాఖ్యలలో, అత్యుత్తమమైన వ్యాఖ్యకు రు. 20-00లు నగదు బహుమతిగా పంపుతాము.

ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరప బడవు. వ్యాఖ్యలు పోస్టు కార్డు పైన వ్రాసి పంపాలి. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు వచ్చే సంచికలో ప్రకటిస్తాము.

—:O:—

గతనెల పోటీ ఫలితాలు :

అక్టోబర్, 1978 నెల "అపరాధ పరిశోధన" ముఖ చిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య:

వింత మనిషి వాత పడ్డావు!
విష సర్పం చేత చస్తావు!!

పంపినవారు: శ్రీ కె. పి. బాబు, 27-6-38, 5 వ లైను, కన్నవారితోట, గుంటూరు-522004.

పై విజేతకు, యీ నెలాఖరులోగా బహుమతి పైకం రు 20/-లు అందజేయ బడుతుంది.

పదకొండో నెంబరు రూం తలుపులు తట్టాడు హోటల్ భాయ్. లోనుంచి ఏవిధమైన కదలిక వినిపించ లేదు. చేతిలో వున్న ట్రే, వంగి నేల మీద పెట్టి, రెండు చేతుల్తో గట్టిగా తడుతూ "సార్! సార్!" అని బిగ్గరగా రెండు మూడు సార్లు పిలిచాడు.

ఆ పిలుపులకూ ప్రతి సమాధానం రాకపోవటంతో భాయ్‌కి చిర్రెత్తుకొచ్చింది "అమ్మ పుత్రులు! రాత్రంతా తాగి, బజారు ముండల్తో పొర్లాడి, తెల్లారినా లేవకుండా మాప్రాణాలు తోడేస్తారు." అని గొణుక్కుంటూ ట్రే పుచ్చుకొని వెనక్కి తిరిగాడు.

"పదకొండో నెంబరు రూంలో వున్న సార్‌కు కాఫీ యిచ్చావా?" అడిగాడు ఎదురొచ్చిన మేనేజరు.

"లేదుసార్! ఎంత పిలిచినా తలుపులు తెరవడం లేదు సార్!" అన్నాడు భాయ్.

"ఒక గంట పోయాక మళ్ళీ ట్రై చెయ్యి. అతను ఉదయాన్నే కాఫీ గదికి పంపమని మరీ మరీ చెప్పాడు నిన్న." అన్నాడు మేనేజరు.

"అలాగే సార్!" అంటూ వెళ్ళిపోయాడు భాయ్.

రూముల్లో వున్న జనం నిద్రలేచి, కాలకృత్యాలు తీర్చుకుని, ఫలహారాల సేవించి, ముస్తాబు చేసుకుని ఒక్కొక్కరే వెలుపలకు వెళ్ళిపోతున్నారు.

భాయ్ పదకొండు నెంబరు గదికి మరో రెండు మార్లు వెళ్ళి వచ్చాడు. ఆ కుంభకర్ణుడు మాత్రం లేవ లేదు.

ఆ రోజు సాయంత్రందాకా పదకొండు నెంబరు గదిలోని వ్యక్తి తలుపు తెరవకపోవటంతో మేనేజరుకు కంగారు పుట్టుకొచ్చింది. జరగకూడనిదేదో తన హోటల్

కాంపౌండ్‌లో జరిగిపోయిందన్న అనుమానం బయలు దేరింది. తలుపులు బ్రద్దలు కొట్టించేందుకు ఏర్పాటు చేద్దామనుకున్నాడు అంతలోనే పోలీసులు, వాళ్ళు వేయబోయే ప్రశ్నలు వగైరా గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకుని, పోలీస్ స్టేషనుకు ఫోన్ చేశాడు.

అవతలివైపు నుండి "హల్లో! రాయపేట పోలీస్ స్టేషన్" అంటూ బొంగురు కంఠం వినిపించింది.

"నేను అప్సర హోటల్ మేనేజర్ని మాట్లాడుతున్నాను సార్!" అంటూ జరిగిందంతా చెప్పి, "నన్నేం చెయ్యమంటారు?" అని అడిగాడు ఇన్‌స్పెక్టర్ని.

"నేను బయలేరి వస్తున్నాను. అందాకా వెయిట్ చెయ్యండి!" అంటూ ఇన్‌స్పెక్టర్ ఫోన్ డిస్‌కనెక్ట్ చేశాడు.

* * *

స్థూలకాయాన్ని బలవంతంగా మెట్లెక్కించసాగాడు క్రొత్తగా ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ సంపాదించిన ఏడుకొండలు. ఒళ్ళంతా చెమట పట్టింది. నుదుటినున్న నామాలు చెమటతో తడిసి బుగ్గలపైకి ఎర్రగా ప్రవహించింది.

మేనేజరు, మరో ఇద్దరు హోటల్ పనివాళ్ళు ఆయన వెనుకగా నడవ సాగారు.

పదకొండు నెంబరు గది తలుపులు బ్రద్దలు కొట్టారు. లోపల మసక చీకటిగా వుంది. ఏడు కొండలు లైటు వెయ్యమని ఆజ్ఞాపించాడు.

మేనేజర్ తక్కున స్విచ్ నొక్కాడు.

తెల్లటి వెలుతురు వెల్లువలా గదిలోకి ప్రవహించింది. మంచం మీదున్న తెల్లటి దుప్పటపైన ఆరడుగుల

ఆజానుబాహు విగ్రహం వెల్లకింతలా పడుకుని వుంది. కాళ్ళు కొయ్య ముక్కల్లా వున్నాయి. చేతులు అటు యిటూ పడి వ్రేలాడుతున్నాయి. నాలిక బయట పడింది. కళ్ళల్లో నల్లగ్రుడ్లు మాయమై, తెల్లగా కనుపిస్తున్నాయి.

"వీరి పేరేమిటి?"

"రామ్మూర్తి."

"మీ రిజిస్టరులో రాసుకున్న మిగిలిన వివరాలేమిటి?" అడిగాడు ఏడుకొండలు.

"ఒంగోలు నుండి వచ్చాడు. సినిమా వ్యాపారం చెయ్యబోతున్నాననీ, దాని సంబంధంగా ఏర్పాట్లేవో చేసేందుకు వచ్చాననీ, పది రోజులపాటు వుంటాననీ చెప్పాడు. అడ్వాన్సుగా ఐదొందలిచ్చాడు." అన్నాడు మేనేజరు.

"ఇదేదో హత్యకేసులా గుంది. ఇతను ఎప్పుడు చనిపోయాడు ఏమిటో అంతా గందరగోళంగా వుంది. పోలీసు డాక్టర్ని, వ్రేలిముద్రల నిపుణుడ్ని, పిలిపించాలి." అంటూ మేనేజర్ ను వెంటబెట్టుకొని క్రిందకు దిగిపోయి, ఫోన్ చేశాడు ఏడుకొండలు హెడ్ క్వార్టర్సుకు.

హోటల్ మేనేజర్ గదిలో కూర్చుని, అతను తెప్పించిన కాఫీ సేవించి, బుర్రమీసాలు చేత్తో తుడుచుకుని, కొనవ్రేళ్ళతో మెలిబెట్టి పరిశోధన ప్రారంభించాడు.

"ఏమయ్యా మేనేజరూ! ఈ రామూర్తి యింతకు ముందెప్పుడన్నా ఈ హోటల్లో దిగాడా?" అడిగాడు.

"లేదండీ!"

"ఒక్కడే వచ్చాడా! మరెవరన్నా వెంట వున్నారా?"

"ఒక్కడే వచ్చాడండీ!"

"నిన్న అతని కోసం ఎవరన్నా వచ్చారా?"

"ఏమోనండీ! నన్నెవ్వరూ వచ్చి అడగలేదు."

"అతని గదికి ఫోన్ కాల్స్ వచ్చాయా?"

"రాలేదండీ!"

"అతను రోసీ వెలుపలికి వెళ్ళాడా?"

"తెలీదండీ!"

ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలుకు విసుగు పుట్టింది. ప్రతి ప్రశ్నకూ "తెలీదండీ" అంటూ సమాధానం చెప్పే మేనేజర్ని నాలుగుతందామని పించింది కూడా.

రామ్మూర్తి గదికి ముందు రోజు సర్వీంగ్ చేసిన బాయ్‌ని పిలిచాడు.

"నీ పేరేమిట్రా?" అడిగాడు వాణ్ణి.

"ఓబయ్య బాబూ!"

"పదకొండో నెంబరు ఆసామీ నిన్నంతా గదిలోనే వున్నాడా?"

"ఉన్నాడండీ!"

"ఏం చేస్తుండేవాడు."

"ఏమోనండీ! నాలుగుసార్లు కాఫీ త్రాగాడు. రెండుసార్లు భోజనం చేశాడు. అంతే!"

"నువ్వు ఆయన గదిలో మరెవరన్నా వుండటం గమనించావా?"

"లేదండీ!"

"అయితే పగలంతా ఒక్కడే గదిలో కూర్చుని, కాఫీలు త్రాగుతూ,భోజనాలు చేస్తూ గడిపేశాడంటావ్?"

"అంతేగదండీ!"

"రైట్! నువ్వెళ్ళు. అవసరమైతే మళ్ళీ పిలిపిస్తాను." అన్నాడు ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు.

అంతలో పోలీసు పటాలం వచ్చింది. ఏడుకొండలు వెంట వుండి అవసరమైన అన్ని తతంగాలు జరిపించాడు.

పోలీసు డాక్టర్ శవాన్ని చూసి "విషప్రయోగంలా గుంది. పోస్ట్‌మార్టం చెయ్యందే ఏమీ చెప్పలేను." అన్నాడు.

గదంతా అతనిది తప్ప మరెవ్వరివీ వ్రేలిముద్రలు దొరకలేదు సార్!" అన్నాడు ఫింగర్ ప్రింట్ ఎక్స్‌పర్ట్.

శవాన్ని పోలీస్ అంబులెన్సులోకి ఎక్కించారు.

ఏడుకొండలు జీపెక్కాడు.

*   *   *

ఒంగోలు ఎస్.పి. వద్ద నుండి వచ్చిన రిపోర్టును చదివాడు ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు. రామ్మూర్తిది ఒంగోలుకు ప్రక్కనున్న పులిపాలెం అనే గ్రామం. అతనికో నూరెకరాలు పొలం వుంది.

మనిషికి త్రాగుడు, వ్యభిచారం, రాజకీయాలు తప్ప వేరే కాలక్షేపం లేదు. ఊళ్ళో పార్టీలున్నాయి. శంకరయ్యనే చిన్న రైతు భార్య సావిత్రికి, రామ్మూర్తికీ మధ్య సంబంధం ఏర్పడింది. వాళ్ళిద్దరూ అక్కడక్కడా కలుసుకుంటూంటారు.

రామ్మూర్తికి ఊళ్ళో వున్నంతసేపూ శంకరయ్య అంగరక్షకుడులా గుంటాడు. ఇద్దరూ కలిసి తింటారు. త్రాగుతారు. అవతలి పార్టీవాళ్ళకు రామూర్తి మీద కక్ష వున్నా అది హత్య చేసేంతదాకా పోదని వాళ్ళు అభిప్రాయ పడ్డారు.

రిపోర్టు ప్రక్కనబెట్టి ఆలోచించ సాగాడు ఏడుకొండలు.

తమ పరిశోధన ఎక్కడ ప్రారంభం చెయ్యాలో

ఎంత ఆలోచించినా అర్థం కాలేదు ఏడుకొండలుకు.

పోలీస్ డాక్టరుకు ఫోన్ చేశాడు ఏడుకొండలు. అంతకుముందే పోస్ట్‌మార్టమ్ పూర్తిచేసిన డాక్టరు, రామ్మూర్తి హత్యకు సైనేడ్ విషం కారణమనీ, అతని హత్య రాత్రి ఒంటి గంట తర్వాత జరిగి వుండాలని, అభిప్రాయ పడుతున్నట్లు చెప్పాడు. ఫోన్ పెట్టేసి మళ్ళీ ఆలోచనలో పడ్డాడు ఏడుకొండలు.

రామ్మూర్తి హోటల్‌లోనే వున్నాడు. అతని కోసం ఎవ్వరూ రాలేదు. రాత్రి భోజనం చేసి అతనే స్వయంగా తలుపులులోపలి వైపునుండి గడియ బెట్టుకొని పడుకున్నాడు. మరెవరైనా వచ్చి అతనికి విషప్రయోగం చేసి వుండే అవకాశం లేదు.

సైనేడ్ చాలా ప్రమాదకరమైన విషం. నాలుక్కి తగలగానే ప్రాణం పోతుంది. విషం పుచ్చుకున్నాక గడియలు వేసుకునే అవకాశం లేదు.

అయితే రామ్మూర్తి ఆత్మహత్య చేసుకున్నాడా? అలాంటి వుద్దేశ్యంతో అతను వచ్చినట్లు కనుపించలేదు.

అతని డైరీలో ఎక్కువగా వ్రాసుకున్నది తనను భవించిన అమ్మాయిలతో పొందిన వింత ఆనందాలు మాత్రమే. ఆడపిల్లల ఫోటోలు చాలా వున్నాయి.

సావిత్రి పేరు డైరీలో ఉదహరించలేదుగానీ, తను ఒక స్త్రీతో చాలా దగ్గర సంబంధం పెట్టుకొన్నట్లుగా మాత్రం తరచుగా వ్రాసుకుంటూండిపోయాడు. ఆమెను ఎప్పుడెప్పుడు, ఎక్కడ కలుసుకున్నదీ తేదీల వారిగా వ్రాసుకున్నాడు. పర్సులో దాదాపు రెండువేలు డబ్బుంది.

ఏడుకొండలు అప్సర హోటల్‌కు వెళ్ళాడు.

పదకొండో నెంబరు గది తలుపులు తెరిపించి మళ్ళీ చూశాడు. గది విశాలంగా వుంది. ఇంతకు ముందు పెద్ద హాలుగా వుండిన భాగంలో మధ్య మధ్య గోడలు కట్టి గదుల క్రింద మార్చినట్లు తోచింది. ఎనిమిది అడుగుల ఎత్తుదాకా గోడకట్టి ఆపైన ఐరన్ మెష్ బిగించారు. ఎవ రైనా మంచంపైన స్టూలు వేసుకుని దానిగుండా అవ తలి గదిలో ఏం జరిగేది చూడొచ్చు.

ఆ గదిలోంచి వెలుపలకు వెళ్ళేందుకు ముందున్న తలుపు తప్ప మరో మార్గం లేదు. వెనుక వేపు వున్న వెంటి లేటర్లు చాలా చిన్నవి. దాంట్లో గుండా మనిషి వెళ్ళేందుకు వీల్లేదు. వెనుక వైపు దిగి వెళ్ళి చూసొచ్చాడు ఏడుకొండలు. ఆ వెంటిలేటర్ల ప్రక్కన ఏవిధమైన పైపులు లేవు.

వీటన్నింటినీ బట్టి రామ్మూర్తిది ఆత్మహత్యే నన్న నిర్ణయానికి కొచ్చాడు ఏడుకొండలు. అతని మనస్సు తేలిక పడింది. తిన్నగా స్టేషనుకు వెళ్ళి, ఆ విషయం ధృవపరుస్తూ పై అధికారులకు రిపోర్టు పంపాలని, జీపెక్కాడు.

స్టేషను ముందుకు రాగానే. ఆవరణలో వున్న అంబాసిడర్ కారు అతన్ని కలవర పెట్టింది. అది డిప్యూటీ పోలీస్ కమీషనర్ ది. హడావుడిగా లోనికి పరుగెత్తాడు. కుర్చీలో కూర్చొని సిగరెట్ త్రాగుతున్న డి. సి. పి. కి సెల్యూట్ చేశాడు.

"ఏమయ్యా ఏడుకొండలూ? ఎందాకా వచ్చింది నీ పరిశోధన?" అడిగాడు డి. సి. పి.

"అంతా చూశాను సార్! ఇది ఆత్మహత్యేనని

నాకు నమ్మకంగా తోస్తుంది సార్." అంటూ తను అంతా గమనించిన విషయాలన్నింటినీ ఏకరువు పెట్టాడు.

"రామ్మూర్తిగారు ఒక పెద్ద డైరక్టరుతో కలిసి సినిమా తియ్యబోతున్నాడు. ఆ డైరక్టరు మన ఐ. జి. గారికి చాలా దగ్గర స్నేహితుడు. ఈ దినం వాళ్ళ పిక్చరు ప్రారంభోత్సవం జరగ బోతూంది. ఐ. జి. గారే ప్రారంభోత్సవం చెయ్యబోతున్నారు. ఇంతలో ఈ ఘోరం జరిగింది. రామ్మూర్తి ఆ ఫంక్షను అటెండయేందుకొచ్చాడు. మరి అతనికి ఆత్మహత్య చేసుకోవలసిన అవసరం ఏముంది?" అడిగాడు డి.సి.పి.

"ఈ వివరాలు తెలీక, ఆత్మహత్యని అభిప్రాయపడ్డాను సార్!" అన్నాడు ఏడుకొండలు.

"ఆ హోటల్‌లోని వర్కర్లను, మేనేజరును అందర్నీ ఒక్కసారి కుదుపు. మరేమన్నా వివరాలు తెలుస్తాయేమో ప్రయత్నించు. ప్రఖ్యాత డిటెక్టివ్ సుధాకర్ కూడా, ఆ సినిమా డైరక్టరుగారు కోరిన మేర ఈ కేసు పరిశోధనలో దిగాడు. ఆయనకన్నా ముందు మనం హంతకుణ్ణి పట్టుకోవాలి." అన్నాడు డి.సి.పి. కుర్చీలోంచి లేస్తూ.

"అలాగే సార్!" అన్నాడు ఏడుకొండలు.

*　　*　　*

డిటెక్టివ్ సుధాకర్ ఫిల్టర్ గోల్డ్ ఫ్లాక్ సిగరెట్ ముట్టించాడు. రూంలో ఏ.సి. ప్లాంటు ఝుర్రుమంటుంది. రామ్మూర్తి మరణానికి సంబంధించిన అన్ని వివరాలు అతని ముందున్నాయి. అతను దిగిన పదకొండు నెంబరు గది ఫోటోల్ను తదేకంగా పరిశీలించి చూశాడు. అతని

మెదడుతో ఆలోచనేదో మెరుపులా తళుక్కుమంది.

గబగబా లేచి షైకట్టుకున్నాడు. కోటు తొడుక్కున్నాడు. వడి వడిగా మెట్లు దిగి పోర్టికోలో వున్న ఎర్ర చెవర్లెట్ కారెక్కి తిన్నగా అప్సర హోటల్ వైపు ఉరికించాడు. పది నిముషాల్లో హోటల్ కాంపౌండ్ దాటి పోర్టికోలో కొచ్చి ఆగింది కారు. దిగి తిన్నగా మేనేజరు గదికి వెళ్ళాడు. అతనికి తన్ను పరిచయం చేసుకుని, హోటల్ రిజిస్టరు చూపించమన్నాడు.

రామ్మూర్తి వచ్చి దిగిన రోజున, పది, పన్నెండు నెంబరు గదుల్లో దిగిన వాళ్ళ అడ్రసుల్ని తన డైరీలో ఎక్కించుకున్నాడు. ఒకతని పేరు హిమ్మత్‌సింగ్. మరొకతను చటర్జీ. సింగ్‌కు కారుస్పేర్ పార్టుల వ్యాపారం. చటర్జీ మద్రాసు చూచేందుకొచ్చాడు. వాళ్ళిద్దరూ రామ్మూర్తి హత్య జరిగిన తర్వాత, మరుసటి దినం ఉదయమే వెళ్ళిపోయారు.

ఆ రెండు గదులకు సర్వింగ్ చేసిన సర్వర్లను పిలిపించమని మేనేజరుతో చెప్పాడు సుధాకర్. ఇద్దరూ వచ్చారు. ఇద్దర్నీ ప్రశ్నించాడు.

పదో నెంబరు గదిలో దిగిన హిమ్మత్ సింగ్ తరచుగా మద్రాసు వస్తుంటాడనీ, అతను అప్సరలోనే దిగుతాడనీ, చాలా మంచివాడనీ. మేనేజరూ,సర్వరూ, ఇద్దరూ చెప్పారు.

పన్నెండో నెంబరు గదిలో దిగిన చటర్జీ, తెలుగు స్వచ్ఛంగా మాట్లాడేవాడనీ, పేరును బట్టి బెంగాలీ అనుకోవలసిందే తప్ప, లేకుంటే పదహారణాల ఆంధ్రుడిలాగున్నాడని చెప్పాడు సర్వరు.

"ఆ చటర్జీకి టిఫిన్ ఏం తెచ్చావ్!" అడిగాడు

సుధాకర్

"ఇడ్లీ కారొప్పొడి, మసాలా దోసె" అన్నాడు సర్వరు.

"కారం తినలేనట్లుగా తోచిందా నీకు?"

"లేదుసార్! పేరు కారప్పొడి తప్ప ఇందులో కారమే లేదేమిట్రా, అని నన్నడిగాడు సార్!" అన్నాడు వాడు.

"ఆచటర్జీని చూస్తేనువ్వు మళ్ళీ గుర్తుపట్టగలవా?"

"ఆఁ!" అన్నాడు సర్వర్.

వాడ్ని సాగనంపి సుధాకర్, పదకొండు నెంబరు గదిలోకి వెళ్ళాడు. అక్కడున్న వస్తువుల్ని తేరిపార చూశాడు. పన్నెండు నెంబరు గదివైపు వున్న గోడ ప్రక్కగా వున్న టేబుల్, దాని ఆనుకొని వున్న మంచం అతనికి కొట్టొచ్చినట్టు కనుపించాయి.

పన్నెండు నెంబరు గదిలోకి వెళ్ళి చూశాడు. ఆ గదిలో మంచం పదకొండో నెంబరు రూంవైపు నున్న గోడ ప్రక్కగా వుంది.

"మేనేజర్ని పిలిచి ఈ మంచం అన్నిగదుల్లో లాగా కాకుండా ఇటువేపు ఎందుకుంది?" అడిగాడు.

"లేదుసార్! ఇక్కడా ,అన్ని గదుల్లో లాగే ఏర్పాటు చేశాం! కానీ ఎవరో దాన్ని మార్చారు." అన్నాడు మేనేజరు.

మంచం పైన స్టూలు వేసుకొని ఐరన్ మెష్ను పరిశీలనగా చూశాడు. అల్లిబిల్లిగా మెష్నిండా బూజు పట్టుకుని వుంది. కాని ఒక చోట మాత్రం బూజును దులిపి వేసి వుంది. అక్కడ్నుంచి అవతలివేపు గదిలోకి చూశాడు. గదంతా శుభ్రంగా కనిపించ సాగింది.

స్టూలు పై నుండి క్రిందకు దిగాడు సుధాకర్. మేనేజరుకు థాంక్స్ చెప్పి, కారెక్కి ఇంటికొచ్చాడు.

*　　　*　　　*

డిటెక్టివ్ అసిస్టెంటు వసంత ఒంగోలులో దిగింది. బస్సులో పులిపాలెం వెళ్ళింది. రామ్మూర్తిది పులిపాలెం అన్న విషయం ఆమెకు సినిమా డైరక్టరు ద్వారా మద్రాసులోనే తెలుసు.

ఊళ్ళో దిగి, తిన్నగా రామ్మూర్తిగారిల్లు వెతుక్కుంటూ వెళ్ళింది. పెద్దదే ఇల్లు. గుమ్మం ముందు ఎదురైన పొడుగుపాటి వ్యక్తి "ఎవరు కావాలి?" అని అడిగాడు వసంతను.

"రామ్మూర్తిగారు కావాలి?" అంది.

"ఆయన ఊళ్ళో లేరు." అన్నాడు.

"నువ్వెవరు?" అడిగింది వసంత.

"నా పేరు శంకరయ్య. రామ్మూర్తి స్నేహితుణ్ణి. ఆయనతో నీకేం పని." అడిగాడు.

"నాది మద్రాసు. నన్ను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. ఎదురు చూచి చూచి విసుగెత్తి విషయం తేల్చుకుందామని తిన్నగా వచ్చాను. ఎక్కడికి వెళ్ళాడా రోగ్?'' అడిగింది కోపంగా.

"ఏమో తెలీదు! ఇంట్లో వారి శ్రీమతి వుంది. వెళ్ళి కలుసుకోండి.'' అంటూ అతను వెలుపలకు వెళ్ళిపోయాడు.

వసంత లోనికెళ్ళి రామ్మూర్తి భార్యను కలుసుకుంది. ఆమె వసంతను కూర్చోబెట్టి కాఫీ తెచ్చి యిచ్చి, "ఏం పని మీద వచ్చారమ్మా" అని అడిగింది.

వసంత రామ్మూర్తి మరణవార్త ఆమె చెవినవేసి,

తను డిటెక్టివ్ సుధాకర్ అసిస్టెంటుననీ, తనకు కొన్ని వివరాలు కావాలని, అందుకోసమే వచ్చానని చెప్పింది.

"అడుగమ్మా! నీకేం కావాలో? ఆ మహానుభావుడి చెవిన ఇల్లుకట్టుకొని పోరు పెట్టాను అందరి ఆడవాళ్ళతోలికి పోకండని. విన్నాడు కాదు. నా పసుపు కుంకుమ ఇంత త్వరలోనే పోతాయనుకోలేదు." అంటూ కన్నీళ్ళు పెట్టుకుందామె.

"ఆయన్ను చంపేందుకి పూళలో ఎవరికి అవసర ముందో చెప్పగలరా?" అడిగింది వసంత.

అవసరమైతే చాలా మంది కుంటుంది. ధైర్యం అందరికీ వుండదు.

"శంకరయ్య ఏలాంటి వాడు?"

"అతని భార్య సావిత్రి కాస్త బాగుంటుంది. ఈ మధ్య ఆమెతో గ్రంథం ప్రారంభించారు మావారు. అది శంకరయ్యకు చాలా రోజులు తెలిసినట్లు లేదు. ఈ మధ్యనే తెలిసింది. అప్పట్నుంచీ ఇద్దరికీ. ఇరవై నాలుగంటలు ఎడతెరిపి లేకుండా ఘర్షణలు జరుగుతున్నాయి. అలాగని ఒకర్నొకరు తిట్టుకోరు. కొట్టుకోరు ఆ గదిలో చేరి మాట్లాడుతూనే వుంటారు ఏం మాట్లాడుతుంటారో మాకు తెలీదు. మొన్న మా వారు మద్రాసు వెళ్ళారు." అందామె.

"సావిత్రి ఎలాంటిది?" అడిగింది. "ఆమె అంత మంచిదేం కాదు. ఇంతకు ముందు ఇద్దరు ముగ్గురితో కథలు జరిపింది ఆవిషయం ఆమె భర్త శంకరయ్యకు కూడా తెలుసు. ఆ పాడు ముండ మా వారికి ప్రేమలేఖలు రాసి పంపేది. ఈయనా దాని మైకంలో పడ్డారు" అందామె కన్నీళ్ళు పెట్టుకుంటూ.

"సావిత్రి అలాంటిదైనప్పుడు, ఆమె మా వారితో సంబంధం పెట్టుకొన్నందుకు శంకరయ్య కథ కట్టవలిసిన అవసరం లేదనుకుంటాను" అంది వసంత.

"ఏమోనమ్మా!'' అందామె.

''మీ వారు ఊరెళ్ళాక శంకరయ్య ఊళ్ళో వున్నాడా?"

''ఆ మరునటి దినం మా యింటికి రాలేదు. మరి ఊళ్ళో వున్నదీ లేనిదీ నాకెలా తెలుస్తుంది. మీరే విచారించి తెలుసుకోవాలి." అంది.

"నాకు చాలా వివరాలు చెప్పారు. మీ భర్తను చంపిన దుర్మార్గుణ్ణి పట్టుకొని జైలుకు పంపిస్తాం. మీరు విశ్రాంతగా వుండండి!" అంటూ వసంత బయలు దేరింది.

వెలుపలకు రాగానే శంకరయ్య కనుపించాడు.

"ఏమమ్మా! ఏం చెప్పిందావిడ?" అడిగాడు.

"ఏం చెప్తుంది. అలాంటి దుర్మార్గుణ్ణి కట్టుకున్నందుకు ఏడ్చింది నా ముందు." అంది వసంత.

"నా స్నేహితుడతను. అలాగని చెప్పుకోనేందుకూడా సిగ్గుగా వుందమ్మా. ప్రాణానికి ప్రాణంగా వుండేవాళ్ళం. అతని కోసం ఎంత కష్టమైన పనైనా చేసేవాణ్ణి అలాంటి మనిషి...." అంటూ ఆగాడు.

"ఆగారేం! మీ కూడా ఆయన ఏమైనా అన్యాయం చేశాడా?" అడిగింది వసంత.

"లేదమ్మా! నాక్కాదు. నీలాంటి చదువుకున్న అమ్మాయికి ద్రోహం చెయ్యటం తలచుకొంటే, నాకు అవమానంగా వుంది." అన్నాడు.

"పోన్లెండి. నా ఖర్మ! తప్పు ఆయనదే కాదు! నాది కూడా! జాగ్రత్తగా వుండవలసింది. ఇప్పుడమకొని ప్రయో

జనమేమిటి?" అంటూ అతని వద్ద సెలవు పుచ్చుకొని వెళ్ళిపోయింది.

* * *

పులిపాలెంలో తెలుసుకొచ్చిన విషయాలన్నీ ఏకరువు పెట్టింది వసంత.

అంతా విన్న సుధాకర్ "గుడ్ వర్క్! నేను కొంత పరిశోధన చేశాను. ఇది హత్యే! అందులో అనుమానం లేదు. హంతకుడికి రామ్మూర్తి అలవాట్లు బాగా తెలుసు. డాక్టరు రిపోర్టును బట్టి సైనేడ్‌తో పాటు అతని రక్తంలో ఆల్కహాలు ఎక్కువగా కనుపిస్తుందని తెలిపాడు. ఏ రాత్రి పూటో బ్రాందీ త్రాగటం అతనికి అలవాటు వుండి వుంటుంది. ఆ విషయం తెలిసిన హంతకుడు అతనికి విష ప్రయోగం చేశాడు.

"ఎలా?" అడిగింది వసంత.

"రామ్మూర్తి రాత్రి పడుకోబోయే ముందు బ్రాందీసీసా, గ్లాసు, అందుబాటులో వుండేటట్లుగా టేబుల్ పైన పెట్టి వుంటాడు. అతన్ని హత్య చేసిన వ్యక్తి పన్నెండో నెంబరు గదిలో దిగి వుండాలి. అదును చూసుకుని, మంచంపైన స్టూల్ వేసుకుని, బిరన్ వెష్ గుండా సన్నటి రబ్బరు పైపు అవతలి గదిలోకి వదిలి, దాన్ని జాగ్రత్తగా గ్లాసులో పడేట్లు వేసి వుంటాడు. ఆ తర్వాత సైనేడ్ కలిపిన బ్రాందీని మెల్లగా ఆ పైపు ద్వారా పోసి వుంటాడు.

నిద్రలో వున్న రామ్మూర్తి ఒక రాత్రప్పుడు లేచి, అలవాటుగా బ్రాందీసీసా తెరచి గ్లాసునిండా బ్రాందీ పోసుకుని, మొత్తం గటగట త్రాగి పడుకుని వుంటాడు. అలాగే చనిపోయి వుండాలి. అంతే! అంతకన్నా వేరే

మార్గం లేదు.

పన్నెండు నెంబరు గదిలో మంచం మార్చటం. ఐరన్ మెష్‌కున్న బూజు కొంత భాగంలో దులిపి వుండటం, తెనుగు మాట్లాడుతూ, ఆంధ్ర వంటకాలు ఆప్యాయంగా ఆరగించటం, వగైరాలు చాలు. ఆ చటర్జీ గది ఖాళీ చేశాక మరెవ్వరూ ఆ గదిలోకి రాలేదు. ఫింగర్ ప్రింట్ ఎక్స్‌పర్ట్‌ని పంపి, చటర్జీ వేలి ముద్రలు కొన్ని తీయించి వుంచాను"

"అయితే హంతకుడెవరు?"

"ఇంకెవరు? శంకరయ్యే!" చెప్పాడు సుధాకర్.

"అతని భార్య చెడిపోయిందని తెలుసు. అతనికి ప్రాణస్నేహితుడైన రామ్మూర్తితో ఆమెను సంబంధం పెట్టుకుంటే అతను కక్ష కట్టవలసిన అవసరం ఏముంది?" అడిగింది వసంత.

"అతను భార్య నీతిమాలిన ప్రవర్తనను సహించాడు. దానికి కారణం. ఆమె అంతకు ముందే ఇద్దరు నలుగురితో అవినీతి సంబంధం పెట్టుకొన్నా సహించడం. కానీ ప్రాణ స్నేహితుడిగా వుంటూ, స్నేహితుడి భార్యఅన్న అంగీకమైన లేకుండా, తన భార్యతో సంబంధం పెట్టుకున్న రామ్మూర్తి తమ స్నేహానికి ద్రోహం చేశాడనీ, ప్రాణమిచ్చి పెంచుకొన్న స్నేహితం విలువ కూడా అతను గుర్తించలేక పోయాడనీ శంకరయ్యకు బాధ కలిగి వుంటుంది. అందువల్లే అతను భార్యను చంపకుండా రామ్మూర్తిని హత్య చేశాడు." అన్నాడు సుధాకర్.

తరువాత శంకరయ్య తన నేరాన్ని అంగీకరించడం, అతని వేలిముద్రలు, చటర్జీ వేలిముద్రలతో సరిపోవటం వసంతను ఆశ్చర్యపరచింది.

*

హమేషా హంగామా

ఇంటి పన్ను - దొంగ బిల్ !!

రచన శశికుమార్.

రాజారావు జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసి ఒక సిగరెట్ వెలిగించాడు. పొగ పీలుస్తూ నెమ్మదిగా కెనాల్ రోడ్డు మీద నడుస్తున్నాడు.

నాలుగు రోజుల క్రితం అతన్ని వుద్యోగంలోంచి వూస్టింగ్ చేసింది గవర్నమెంట్. ప్రస్తుతం అతను నిరుద్యోగి. ఈ నాలుగు రోజులూ వుద్యోగం కోసం అన్ని చోట్ల తిరిగాడు. కాని ఎక్కడా దొరకలేదు.

రాజారావుకి విసుగెత్తి ఆ రోజు విశ్రాంతిగా తిరుగుదామని అలా షికారికని బయలు దేరాడు.

సాయంకాలం కావడాన. అది వ్యాపార కూడలి కావడాన, రోడ్డు మీద రద్దీ విపరీతంగా వున్నది వేగంగా పోయే కార్లూ, లారీలూ, సిటీ బస్సులూ ఎవరో కీయిస్తే పోతోన్న ఆటబొమ్మల్లా పోతున్నాయి.

రాజారావుకి ఆ సాయంకాలం కాని, ఆ సెంటర్లో పరదా కాని ఏమీ తెలియడం లేదు. అతని మనసంతా ఏవో ఆలోచనలతో నిండిపోయింది. భవిష్యత్తు ఎలా గడుస్తుంది? తనకి వుద్యోగం దొరుకుతుందా? ఒక వేళ ఉద్యోగం దొరకకపోతే తను ఏం చెయ్యాలి?కుటుంబాన్ని ఎలా పోషించాలి?

"కొంచెం చూసి నడువు బాబూ!" అంటూన్న రిక్షావాడి కేకతో యీ లోకంలోకి వచ్చాడు రాజారావు. కళ్ళు చిట్లించి రిక్షావాణ్ణి చురచుర చూశాడు.

రాజారావు పక్కనే వున్న వంతెన మీదుగా అవతలికి నడిచాడు. ఎదురుగా మునిసిపల్ బిల్డింగ్ కనిపించింది. దాన్ని చూడగానే తను కట్టవలసిన యింటి పన్ను సంగతి గుర్తుకి వచ్చింది.

ఇంకో వారం రోజుల లోపల పన్ను కట్టాలి. లేకపోతే జప్తు చేస్తానని, యింటి పన్ను కట్టించుకునే బిల్ కలెక్టర్ రెండు రోజుల క్రితం వచ్చి గట్టిగా చెప్పి వెళ్ళాడు ఆసలే వుద్యోగం పోయి బాధపడుతుంటే యిదొకటి. ఉద్యోగం పోవడాన యింటిలో అద్దెకి వుంటున్న వాళ్ళు యిచ్చిన అద్దె డబ్బులు కూడా యింట్లోకే వాడవలసి వచ్చింది ఆ డబ్బు వాడక ముందు ఆ బిల్ కలెక్టర్ వచ్చినా ఎలాగో ఒక పదో, యిరవయ్యో అప్పు తెచ్చి ఆ అద్దె డబ్బుతో కలిపి పన్ను కట్టేసే వాడు. కాని ఆ వెధవ అద్దె డబ్బంతా అయిపోయాక వచ్చాడు.

ఇప్పుడు ఎలా! ఉద్యోగం చేస్తున్న రోజులలోనే తనకి అప్పు యివ్వాలంటే అంతా వెనకా ముందూ ఆడే వాళ్ళు. ఇక యిప్పుడు ఎవరిస్తారు? అయినా తనకి తెలిసిన వాళ్ళని, మిత్రుల్ని అడిగి చూశాడు. కాని అంతా ఏదో ఒకసాకు చెప్పారు.

రాజారావు అలా ఆలోచిస్తూ వుండగా దూరాన వంతెన అవతలినించి ఏదో వూరేగింపు గోలగా రాసాగింది. రాజారావు ఆలోచనలకి స్వస్తి చెప్పి, ఆ వూరేగింపును తిలకించ సాగాడు. బాధలు ఎప్పుడూ వుండేవే, వాటిని మరిచిపోయే అవకాశం వచ్చినప్పుడు మరిచి పోవడం,

కులాసాగా వుండడం రాజారావు తత్వం.

ఆ వూరేగింపు వంతెన దాటి వచ్చింది. చాలా మంది వున్నారు వూరేగింపులో. అంతా మునిసిపల్ ఆఫీసు ముందు గుమికూడారు. ప్రత్యేక రాష్ట్ర నినాదాలతో మునిసిపల్ ఆఫీసులోంచి అంతా బయటికి రావాలని అరుస్తున్నారు, వూరేగింపులోంచి జనం వుద్వేగంగా.

ఎంతటి ప్రభుత్వాధికారులైనా ప్రజాబలంముందు తలవంచక తప్పదుకదా! మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ బయటికి వచ్చాడు. "దయచేసి అంతా నిశ్శబ్దంగా వుండండి." అన్నాడు.

ఎవరూ పట్టించుకోలేదు అతని మాట ప్రత్యేక రాష్ట్ర నినాదాలతో పిక్కటిల్లింది ఆ ప్రదేశమంతా.

"వెంటనే మునిసిపల్ ఆఫీస్ మూసెయ్యాలి."

"ఉద్యోగులంతా బయటికి వచ్చెయ్యాలి."

ఏక కంఠంతో తమకోర్కెను వ్యక్తపరిచారు ప్రజలు.

అప్పటికే ఆఫీసులో పనిచేసే స్టాఫ్ అంతా బయటికి వచ్చారు. స్పెషల్ ఆఫీసర్ ఏదో చెప్పబోతున్నాడు.

అదే సమయంలో స్టాఫ్‌లో ఎవరో "వీళ్ళకి చెప్పేదేమిటి? లోపలికి వెళ్ళి పని చేసుకుందాం పదండి." అన్నాడు.

జనంలో ఆవేశం పెరిగింది. ముందుకు తోసుకుపోయారు. స్పెషల్ ఆఫీసర్ శాంతం వహించమని చెబుతున్నాడు. అంతలోనే ఎవరో స్టాఫ్‌లో ఎవర్నో చొక్కా పట్టుకున్నారు. "మర్యాదగా యిందాక అన్న దానికి క్షమాపణ చెప్పు." అన్నాడు.

చెయ్యి విదిలించి "నేను చెప్పను. ఏం చేసుకుంటావో

చేసుకోండి." పెడసరంగా అన్నాడా మనిషి. అనడమే కాదు,తనని చొక్కా పట్టుకున్నతని మీద చెయ్యి కూడా చేసుకున్నాడు.

పరిస్థితి అదుపు తప్పింది. తమ తరఫున మనిషి మీద చెయ్యి చేసుకునేప్పటికి ప్రదర్శకులలో వుద్రేకం కట్టలు తెంచుకు ప్రవహించింది. ముందుకు దూకారు.

ఇదంతా వింతగా చూస్తున్న రాజారావు ఏదో పెద్ద గలాటా జరుగుతుందని నిశ్చయించుకుని, ప్రజల మధ్యలో నించి పక్కకి వచ్చి కొంచెం దూరంలో నిలబడి ఏం జరుగుతుందా అని చూడసాగాడు.

ప్రదర్శకులు మునిసిపల్ ఆఫీస్‌లోకి చొచ్చుకు పోయారు. లోపలినించి ఒక పది నిమిషాల తర్వాత కాగితాలు, పెట్టెలు అవి బయటికి తీసుకువచ్చి, కిరసనాయిల్ పోసి నిప్పంటించారు. అందరూ హడావిడిగా తిరుగుతున్నారు.

అంతలో మూడు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సు లారీలు వచ్చి వంతెన అవతల ఆగాయి. అందులోంచి పోలీసులు కిందికి దిగారు. వంతెన దాటి వచ్చి, ప్రదర్శకుల మీద లాఠీ చార్జి మొదలు పెట్టారు. ప్రదర్శకులూ ఎదురు తిరిగారు.

ఇక అక్కడ వుండడం మంచిది కాదని రాజారావు కారేజీ వైపు నడిచాడు చకచక. అయిదు నిమిషాలలో కారేజీ చేరుకుని అక్కడినించి చూశాడు ఏమైనా కనబడుతుందేమోనని. ఏమీ కనిపించ లేదు.

కారేజీ పక్కన నిలబడి, గోడకి చేతులు ఆనించి నదిలోకి ప్రవహించే ప్రవాహం వంక చూస్తున్నాడు.నది నీరు ముందుకు పోతుంటే కారేజీ వెనక్కి వేగంగా

పోతున్నట్లనిపించింది.

రాజారావు అక్కడ అలానే ఒక గంటసేపు గడిపి తిరిగి బయలు దేరాడు. మునిసిపల్ ఆఫీస్ ముందుకి వచ్చే ప్పటికి అక్కడ జనం ఎవరూ లేరు. మునిసిపల్ బిల్డింగ్ ముందు ఒక లారీ సి.ఆర్.పి. వాళ్ళు మాత్రం వున్నారు.

రాజారావు మెల్లిగా నడుస్తూ అంతక్రితం ప్రద ర్శకులు గుట్టలుగా బయటికి తెచ్చిపోసిన పుస్తకాల పక్కనించి వెళుతున్నాడు.

వాటిలో చాలా భాగం కాలిమసిఅయిపోయాయి. కొన్ని యింకా తగలబడుతున్నాయి. అవతల అన్నిటి కన్నా చివర వున్న గుట్టకి ఎవరూ నిప్పు అంటించ లేదు. రాజారావు వాటి దగ్గరికి వెళ్ళి చూశాడు. అవి పన్నుల రసీదు పుస్తకాల లాగ కనిపించాయి అతనికి.

ఆశగా వెళ్ళి వాటిని తీసి చూశాడు. అతని కళ్ళు మిలమిల మెరిశాయి. అవి రసీదు పుస్తకాలే!

వరుసగా పైనున్న రెండు పుస్తకాలు చూశాడు. అవి కావు తనకి కావలసినవి. మూడో పుస్తకం తీశాడు. నెంబర్లు చూశాడు. ఈసారి మరీ ఆశ్చర్య పోయాడు. తన కళ్ళని తనే నమ్మలేక పోయాడు. అది తన యింటిపన్ను కట్టుకునే బిల్ కలెక్టర్ రసీదు పుస్తకం. ఆ నెంబర్లు తనకు బాగా గుర్తు. రెండు రోజుల క్రితం పక్కింటి ఆయన దగ్గిర పన్ను కట్టించుకుంటున్నప్పుడు తను చూశాడు. అవే నెంబర్లు. ఎంత అదృష్టం!

అంతవరకూ రాజారావుని చూస్తోన్న ఒక సి. ఆర్. పి. కానిస్టేబుల్ "ఉరో!" అని అరిచాడు.

రాజారావు గాభరాగా లేచి నిలబడ్డాడు.

"దౌడ్ జా!" కోపంగా అన్నాడు.

రాజారావు ఆ పుస్తకం తీసుకుని వేగంగా అక్కడి నించి వెళ్ళిపోయాడు. జేబులో డబ్బులు చూసుకుని, వంతెన దాటాక హోటల్‌కి వెళ్ళి కాఫీ తాగి, సంతృప్తిగా యింటికి వెళ్ళాడు.

ఇంటికి వెళ్ళగానే తను యిది వరలో కట్టిన రెండు యింటి పన్ను రసీదులు తీశాడు. వాటిని జాగ్రత్తగా పరిశీలించాడు. రెంటిలోనూ పన్ను వివరాలు వున్నాయి. అవి రెండూ ఒక రకంగానే వున్నాయి.

సంతృప్తిగా నిట్టూర్చి, తను తెచ్చిన రసీదు పుస్తకంలోంచి ఒక బిల్లు చింపి, ఒక అట్ట తెచ్చి, దాని మీద ఆ కాగితాన్ని వుంచాడు. ఆ కాగితం మీద పాత బిల్లుని ఒకదాన్ని వుంచాడు. ఒక బాల్ పాయింట్ పెన్ తీసుకున్నాడు. జాగ్రత్తగా, వత్తి ఆ కాగితం మీద రాసిన దస్తూరిని అలానే రాసాడు, పూర్తిగా సంతకంతో సహా.

తర్వాత ఆ కాగితం తీసి, కింది పేపర్ని చూశాడు. దాని మీద వత్తి రాయడం వలన బాల్ పాయింట్ పెన్ గీతలు పడ్డాయి. ఆ గీతల మీద బాల్ పాయింట్ పెన్నుతో జాగ్రత్తగా రాశాడు.

ఆ కాగితాన్ని ఒకసారి పాత బిల్‌తో పోల్చి చూసుకున్నాడు. జాగ్రత్తగా పరిశీలించాడు. ఎక్కడా పొరపాటు కనిపించలేదు. సంతృప్తిగా నిట్టూర్చాడు. పన్ను కట్టవవసరం లేదు యిక అనుకుని సంతోషించాడు

* * *

"రాజారావుగారూ! ఇంటి పన్ను కడతారా?" అడిగాడు బిల్ కలెక్టర్. రాజారావు నవ్వాడు. "వేళాకోళాలాడుతున్నారే!" అన్నాడు.

బిల్ కలెక్టర్ యిబ్బందిగా మొహం పెట్టి "ఏమి

టండి?" అడిగాడు.

"వస్ను కట్టేశాను కదండి."

"కట్టేశారా! ఎప్పుడు? ఎవరికి?"

"ఎవరికో ఎందుకు కడతాను మీకేగా అయిదు రోజుల క్రితం కట్టాను కదా?"

"నాకు జ్ఞాపకం లేదే! మతి మరపు కూడా వచ్చిం దన్న మాట. ఆల్ రైట్! బిల్ చూపిస్తారా?"

రాజారావు బిల్ చూపించాడు.

అతను బిల్‌ని ఎగాదిగా పరీక్షగా చూశాడు. ఏమీ తెలిసినట్లు లేదు. "సరె! వస్తాను" అని బయటికి నడిచాడు.

పది నిముషాల తర్వాత బిల్ కలెక్టర్, ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్, యిద్దరు కాన్‌స్టేబుల్స్‌తో వచ్చాడు.

"మిస్టర్ రాజారావు! దొంగబిల్లు సృష్టించినందుకు మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాను." అన్నాడు ఇన్‌స్పెక్టర్.

రాజారావు నరాలన్నీ కుంగిపోయాయి. "ఏమిటి?" అన్నాడు పిచ్చిగా.

"మిస్టర్ రాజారావు! మీరు నాకు చూపించిన బిల్ చూసి నిజంగా నాకే అనుమానం వచ్చింది. అది నేను యిచ్చిన బిల్లేనేమోనని. అంత బాగా ఫోర్జరీ చేశావు దానిని. కాని అంతా వృధా శ్రమ అయింది పాపం! మామూలుగా మేము బిల్ డూప్లికేట్ తియ్యడానికే కాక, మీకు యిచ్చే బిల్ వెనుక కూడా కార్బన్ పేస్ పడేట్లుగా కార్బన్ కాగితాలని పెట్టు కుంటాము. నువ్వు అన్ని విషయాలలోనూ జాగ్రత్త పడినా, యీ విషయం తెలియక పోవడంతో దొరికి పోయావు. నువ్వు చూపించిన రసీదు వెనుక కార్బన్ పేస్ లేదు. అదే నిన్ను పట్టిం

చింది.'' అన్నాడు బిల్ కలెక్టర్.

కలిసొచ్చిన అదృష్టం!

రచన: తాడంకి వెంకటేశ్వరరావు.

"హలో డిటెక్టివ్ దేవరాజ్ స్పీకింగ్" అన్నాడు నిద్రమత్తుగా.

"నేను యస్ బి డైరెక్టర్‌ను మాట్లాడుతున్నాను. మీతో అర్జంటుగా మాట్లాడవల్సి ట్రంకాల్ చేసాను."

"చెప్పండి, ఏమిటి విశేషం?" ప్రశ్నించాడు రిసీవర్‌ను రెండవ చేతిలోకి మార్చుకుంటూ.

"ఏమిటి విశేషం? అని నిదానంగా అంటారేమిటి, కొంప మునుగుతుంటే. మన రాష్ట్రంలోకి జానీ, సోనీ— రెండు ముఠాలు అడుగు పెట్టాయి. మీరు ఆ రెండు ముఠాల గురించి వినే వుంటారు. ఇతర రాష్ట్రాల్లో అనేక దోపిడీలు, హత్యలు చేసి అల్లకల్లోలం లేవదీసారు. జానీ ముఠా ఏ రాష్ట్రంలోకి ప్రవేశిస్తే అదే రాష్ట్రం లోకి సోనీ ముఠా పోటీగా వస్తుంది.

ఈ రెండు ముఠాలకు అసలు పడదు. ఇప్పుడే జానీ ముఠా 'బాంక్ ఆఫ్ భారత్'ను, సోనీ ముఠా 'బాంక్ అఫ్ హిందూ'ను దోచుకెళ్ళారు. ఇంకా ఏ దారుణాలు చెయ్యబోతున్నారో అంతు బట్టడం లేదు. వీళ్ళను శతణం బంధించకపోతే మన ప్రజలకు మా డిపార్టుమెంట్ పై విశ్వాసం వుండదు.

అందుకనే మీరు సమర్ధులని మీకు ఫోన్ చేస్తున్నాను. మీరు వెంటనే ఇక్కడకు బయలుదేరి వస్తే

ఇంకా మీతో మాట్లాడాల్సినవి వున్నాయి. ఇంకో గంటలో ఇక్కడకు రాగలరా" అడిగాడు ఎస్. బి. డైరెక్టర్.

"అలాగే వస్తాను" అని రిసీవర్ క్రెడిల్ చేసి చిన్నగా నిట్టూర్చాడు. అదే సమయానికి గోడ గడియారం రాత్రి 12 గంటలు కొట్టింది.

*　　　*　　　*

"అదిగో చూడండి, ఆ వచ్చేదే ప్రఖ్యాత డిటెక్టివ్ దేవరాజ్ కారు. మీలో ఇద్దరు వెళ్ళి, ఒకళ్ళు తాగిన వాడిలా రోడ్డు మీద అడ్డంగా పడిపోండి. అప్పుడు దేవ రాజ్ కారును ఆపుతాడు. పోనిచ్చేందుకు చోటు లేక. అపుడు రెండో వాళ్ళు వెళ్ళి "అరే! ఎవరో తాగి పడి పోయారే" అంటూ లేవదీస్తున్నట్టు నటిస్తూనే తెలివిగా ఈ '555' సిగరెట్ కేస్ ఆకారంలో వున్న టైంబాంబును అతని కారు డిక్కీలో పడెయ్యండి. ఇందులో నిండా సిగ రెట్లులాగున్న 'బాంబింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్' వున్నాయి. అచ్చు అవి సిగరెట్లు లాగానే వుంటాయి.

ఈ టైంబాంబ్ సరిగ్గా పదిహేను నిముషాల్లో పేలుతుంది. రాస్కెల్ ఈ జానీ అంటే ఏమనుకున్నాడో, అపుడు తెలుస్తుంది! ఆఁ ఎందుకైనా మంచిది వాడు తెలివిగలవాడు తప్పించుకొచ్చినా రాగలడు. అందుకని ఇక్కడే ఒక అరగంట వేచివుందాము" అని చేతిలోని టైంబాంబ్ తన అనుచరుడి కందించాడు.

జానీ ప్లాను ప్రకారము ఆ ఇద్దరూ తెలివిగా టైం బాంబ్‌ను పెట్టారు. బాంబ్ పెట్టబడిన దేవరాజ్ కారు అత్యంత వేగంగా గాలిలో పందేమేసినట్లు పది నిమిషాల్లో వచ్చి సీక్రెట్ బ్రాంచ్ ఆఫీసు ముందాగింది.

ఆ రోడ్డంతా నిర్మానుష్యంగా, నిశ్శబ్దంగా, చీక

టిగా వుంది. ఆఫీసు ముందు ఎవరూ లేరు గబగబ కారుమ దిగిన దేవరాజ్ గేటు తెరుచుకొని ఆఫీసులోకి జొర బడ్డాడు.

అతనలా లోపల కెళ్ళగానే దూరంగా ఒక చెట్టు చాటున నక్కిన సోనీ ముఠాలో కలకలం బయలు దేరింది.

"బాస్! ఈ టైంబాంబ్‌ను ఆ డిటెక్టివ్‌గాడి కారు డిక్కీలో పెట్టాలంటారు. అంతేగా? ఒక్క క్షణంలో పెట్టే స్తాను" అన్నాడొక సోనీ అనుచరుడు.

"గుడ్! త్వరగా వెళ్ళు" అన్నాడు సోనీ.

సోనీ అనుచరుడు టైంబాంబ్ తీసుకొని వెళ్ళి పోయాడు.

"రాస్కెల్, ఈ సోనీ ముఠా అంటే ఏమను కున్నాడో "గొణిగాడు పళ్ళు కొరుకుతూ.

సోనీ ముఠా వ్యక్తి టైంబాంబ్‌ను డిక్కీలో పెడుతూ చూసాడు, కారు డిక్కీలోని రేడియం నంబర్స్ వేయబడిన '555' సిగరెట్ కేస్‌ను. అది తళతళ మెరిసి పోతూంది.

తెరిచి చూసాడు నిండా వున్నాయి సిగరెట్లు.

"గుడ్. ఈ రాత్రికి సిగరెట్లు లేవు ఎలాగా అను కున్నా. రియల్లీ అయాం ఎ లక్కీ ఫెలో. మై బెస్ట్ బ్రాండ్" అని ముద్దు పెట్టుకొని జేబులో వేసుకొన్నాడు. గబగబ తన ముఠాను చేరుకొన్నాడు.

అతన్ని ఎవరూ గమనించలేదు.

దేవరాజ్ బయటకు వచ్చి కారు నెక్కి స్టార్ట్ చేసి వేగంగా పోనిచ్చాడు.

అదే సమయానికి టైంబాంబ్ పెట్టివున్న వ్యక్తితో

సహా కారు నెక్కిన పోనీ దొంగల ముఠా మొత్తం పర లోకాన్ని చేరుకొంది,

దేవరాజ్ కారును దూరంగా చూసిన జానీకి వొళ్ళు మండిపోయింది. "ఇడియట్ మళ్ళీ తప్పించు కొన్నాడన్న మాట నా వూహ కరెక్టయింది. కమాన్, ఫాలో మీ'' అంటూ తన అనుచరులతో సహా రోడ్డు మీదకు పరుగెత్తాడు.

జేబులో నుండి రివాల్వర్ తీసి టైరుకు గురి చూసి కాల్చాడు.

టైరు పేలి పోయింది. కారు పెద్ద శబ్దం చేస్తూ ఆగి పోయింది.

"హాండ్సప్. అడుగు ముందుకు వేస్తే కాలుస్తాను. నాకు దయలేదు" గర్జించాడు జానీ కారు దిగిన దేవ రాజ్‌ను.

జానీ చేతిలో పిస్తోలు నిగనిగ మెరిసిపోతుంది.

"ఒరేయ్ మీరిద్దరూ వీడ్ని తాడుతో కట్టేసి రోడ్డు కడ్డంగా పడేయండి" తన అనుచరులకు ఆజ్ఞలు ఇచ్చాడు.

అయిదు నిమిషాల్లో అతని అనుచరులు చెప్పినట్టు చేసారు.

"ఊఁ త్వరగా కారులో కూర్చొండి అంతా వీడి మీదుగా ఈ కారును పోనిచ్చి, వీడిని, వీడి కారును తగ లేద్దాం" గర్జించాడు.

దేవరాజ్ గుండెలు డమ డమ లాడిపోయాయి. ఇంకొద్దిసేపట్లో తాను మరణించక తప్పదు. కారు తనకు సుమారు 150 అడుగుల దూరంలో నుంది. అది ఇక్కడికి కొద్ది సెకన్లతో చేరుకొంటుంది. తనకు మరణం

తప్పదు, అనుకొని భగవన్నామం చేసుకో సాగాడు.

కారు నెక్కిన జానీ ముఠా రివ్వున దేవరాజ్ మీదకు వాలోతోంది.

కారు దేవరాజ్ కు ఇరవై అడుగుల దూరం రాగానే పోనీ ముఠా వ్యక్తి పెట్టిన టైం బాంబు భీకరంగా పేలింది.

మొత్తం వ్యక్తులు మరణించారు

నెమ్మదిగా కట్ల నూడదీసుకొని ఇంటికి చేరిన దేవరాజ్ ఫోను ఒకటి రొద చెయ్యటంతో చేతిలోకి తీసుకొన్నాడు.

"హాలో మిస్టర్ దేవరాజ్. మై హార్టీ కంగ్రాచ్యులేషన్స్. పరిశోధన ప్రారంభించి పది నిముషాలు కాందే. జానీ, సోనీ, ముఠాలను హత మార్చారు. మిమ్మల్నెలా అభినందించాలో తెలియకుంది.

అం. అన్నట్లు వాళ్ళను హతమారిస్తే ప్రభుత్వమిస్తానన్న బహుమానం పదివేల రూపాయల చెక్కు తెల్లారేటప్పటికి మీ కందజేస్తాము."

"థాంక్స్" అని రిసీవర్ పెట్టేసి "అదృష్టం అంటే ఇలానే వుంటుంది కాబోలు. లేకపోతే, ఈ కేస్ లో నేను చేసినదేముంది?" తనలో తానే గొణుక్కున్నాడు ప్రఖ్యాత డిటెక్టివ్ దేవరాజ్.

భర్త: భగవంతుడు తెలివితక్కువవాడు కాకపోతే నిన్ను పుట్టించడు?

భార్య: ఊరుకోండి! భగవంతుడు తెలివైనవాడు కాకుంటే నా కోసం మిమ్మల్ని పుట్టించడు!!

పాలం విశ్వేశ్వరరావు, కొవ్వూరు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

ఆకుపచ్చ డబ్బా-
గోధుమరంగు బిళ్ళలు

ఓ సారి తనని తాను అద్దంలో పరీక్షగా చూసు కుంది ముప్పై అయిదేళ్ళ సరిత. కళ్ళార్పకుండా, జాగ్రత్తగా పెన్సిల్‌తో కనుబొమలు రెంటినీ తీర్చి దిద్దుకుని మళ్ళీ అద్దంలోకి చూసుకుంది.

గుండ్రని మొహం, రెండు అందమయిన పెద్ద కళ్ళు. తెల్లటి, సన్నటి చెంపలు. నేచురల్ షేడ్ రాసుకున్న లేత ఎరుపు పెదవులు. వాటి వెనుక తళుక్కుమనే ముత్యాల్లాంటి పళ్ళు.

తృప్తిగా నిట్టూర్చింది సరిత. అద్దం ముందునుంచి కదిలింది. రాకింగ్ ఛెయిర్‌లో కూర్చుని వూగుతూ మధ్యలో ఆపివేసిన జేమ్స్‌బాండ్ ఆఖరి థ్రిల్లర్ 'ది మాన్ విత్ ది గోల్డెన్ గన్' చదవడం ప్రారంభించింది, భర్త కోసం ఎదురు చూస్తూ.

సరిత భర్త ఆ సమయంలో వస్తున్నాడు కారులో ఇంటికి. ఇంటికి వస్తున్నాననీ, తయారుగా వుండమనీ, వీలుంటే సినిమాకి వెళ్దామని ఫోన్ చేసి చెప్పాడు సరిత భర్త సరితకి, అంతక్రితమే.

సినిమా అంటే సరితకి ఎప్పుడూ వుత్సాహమే.

తప్పకుండా రమ్మనమని చెప్పింది,ఎదురుచూస్తూంటానని. వెంటనే స్పెషల్ ఇన్‌ఫర్మేషన్‌కి ఫోన్ చేసి. నగరంలో ఆడే ఇంగ్లీష్ సినిమాల గురించి తెలుసుకుంది.

పావుగంట తర్వాత వచ్చాడు సరిత భర్త.

"హలో డియర్, రెడీనా" అడిగాడు జేబులోంచి కాగితాలు బయటకి తీస్తూ.

"రెడీ. లిబర్టీలో మంచి సినిమా వుంది" చెప్పింది సరిత పుస్తకం మధ్యలో దంతంతో చేసిన పేజ్ ఇండికేటర్ వుంచి, పుస్తకం మూస్తూ.

"సినిమాకోసం వెయిట్ చేస్తున్నావా?" అడిగాడు సరిత భర్త.

"అవును. ఫోన్ చేసి చెప్పారుగా మరి?"

"సారీ డియర్. ఓ అనుకోని చిన్నపని తగిలింది. సెకండ్ షోకి వెళదాం. ఈ కవర్లు, కాగితాలు లోపల దాచు."

కాగితాలని, కవర్లనీ అందిస్తూ అన్నాడు.

"చూసారా? మీ రెప్పుడూ ఇంతే. సినిమా విషయంతో నాకు వంగవామం పెట్టేస్తారు." అన్నది చిరుకోపంగా.

"తప్పక సెకండ్ షోకి ఖాయం. ఈ లోపల మనం మ్యాటినీ వేసుకుందాం. ఇంట్లో తప్పనిసరిగా వుండాలి. ఓ టెలిఫోన్ కాల్ కోసం ఎదురు చూస్తున్నాము."

"మ్యాటినీ వేసుకుందామా?"

క్రింద పంటిని వళ్ళతో నొక్కిపట్టి అడిగింది సరిత, భర్త వంక చిలిపిగా చూస్తూ.

"అవును,"

"అంటే?"

"ఏమిటి అంటే?"

"మ్యాటినీ అంటే?"

పక పకా నవ్వి అన్నాడు.

"తెలియదా?"

"వూహు."

తల అడ్డంగా వూపింది సరిత.

సాధారణంగా ఈ పదం సంసారులకి అర్థం కాదు. బ్రహ్మచారుల గదుల్లో వాళ్ళు వాడుతారు వాడుకగా."

"ఏమిటి అర్థం చెప్పలేదు?"

సరిత కళ్ళలో చిలిపితనం గ్రహించి అన్నాడు సరిత భర్త.

"ఇది అర్థం."

కొంగు పట్టుకుని మీదకి లాక్కున్నాడు సరితని

"ఇష్. మేకప్ చెడిపోతుంది ఇప్పుడే వేసుకున్నాను."

"నో నో డియర్."

"వదలండి సార్."

"నో వదలడం సార్. నీవు నా కోసం సార్. మేకప్ కోసం కాదు సార్. తెల్సుకోండి సార్."

"అయినా వద్దు సార్."

"దీన్నే మరోటికూడా అంటారు. చెప్పనా?" అడిగాడు సరిత భర్త సరితని పూపిరాడ నీయకుండా

"ఏమిటి?"

ఏమిటి చెవిలో చెప్పాడు.

"ఛీ వెధవ మాటలు మాట్లాడకండి."

"మరి మనం చేసేది మంచి పనా!"

సరిత సినిమాకోసమో, బయటకి వెళ్ళడానికి ఎప్పుడైనా మేకప్ చేసుకుంచే సాధారణంగా ఆ ఇంట్లో జరిగే తతంగమే ఇది.

సరిత భర్తకి నలభై రెండు నిండాయి. అయినా ఇంకా వయసు వాలుతున్న లక్షణాలు రాలేదు. చిలిపితనం, శృంగారం, కోరికలు అతని సొత్తు. అలాంటి భర్త ఒక్క సరిత సొత్తే. అందుకే సరితకి భర్తంటె ప్రాణం.

భర్త ఇష్టానికి ఏ విషయంలోనూ అడ్డు చెప్పదు సరిత.

అరగంట తర్వాత టెలిఫోన్ మ్రోగింది. సరిత

భర్త మంచం మీదనుంచి దిగి, టెలిఫోన్ టేబిల్ దగ్గరకి వెళ్ళి, రిసీవర్ అందుకున్నాడు.

టేబిల్ మీద వున్న స్క్రిబ్లింగ్ పేడ్‌లో గబగబా రాసుకున్నాడు అవతలతను చెప్పేది శ్రద్ధగా. పావుగంట తర్వాత తను వ్రాసుకున్నది పూర్తిగా చదివాడు టెలిఫోన్ లోకి. తను తప్పులు లేకుండా వ్రాసుకున్నానని ధృవపర్చుకుని, హుక్ నొక్కి లైన్ కట్ చేసి ఓ నంబర్ త్రిప్పాడు.

అవతల నుంచి మాటలు వినపడగానే, తను రాసుకున్నదంతా మళ్ళీ డిక్టేట్ చేసాడు ఫోన్ మీదే. ఇరవై నిముషాల తర్వాత ఫోన్ పెట్టేశాడు. స్క్రిబ్లింగ్ పేడ్‌లోని పేపర్ చింపి, వేస్ట్ బాస్కెట్‌లో వేసాడు.

"ఏమిటి?" అడిగింది సరిత "క్రొత్తవార్తా?"

"అవును. మామూలేగా. క్రొత్తవార్త. ఓ రిపోర్టర్ ఇంటికి నాకు ముఖ్యమయిన వార్త ఫోన్ చేసి చెప్తానని చెప్పాడు. ఆఫీస్ వదిలి వస్తున్న ఆఖరి నిముషంలో. ఆ వార్త నేను చదివి ప్రచురించ తగ్గదా. కాదా నన్న సంగతి నిర్ణయించాలి. అందుకే ఆగిపోయాను, నిన్ను సినిమాకి తీసుకు వెళ్ళకుండా."

సరిత మాట్లాడ లేదు.

"సెన్సేషనల్ న్యూస్ అది. ఓ అధికారి మీద రిపోర్టర్ సంపాదించింది. ఈ పత్రిక కాదు కాని నా ప్రాణాలు తోడేస్తోంది. ఎక్కడ క్రైము ఈ పత్రికకి చాలిటం లేదు."

"దాని వల్లేగా మనం బ్రతికేది. పోనీలెండి. సినిమాకి మరోసారి వెళ్దాం" అన్నది సరిత నవ్వి

మంచం మీద మంచి లేచి లోపలికి వెళ్ళింది వంట

... R. GUPTA CIRCULATION LIBRARY
1020/1, 7th Main Road,
Srirampuram, Bangalore-21

గదిలోకి.

సరిత భర్త సరిత మధ్యలో వదిలిన పుస్తకం అందుకుని పేజీలు త్రిప్ప సాగాడు.

పది నిముషాల తర్వాత సరిత గదిలోకి వచ్చింది చేతిలో ట్రేతో, ట్రే టేబిల్ మీద వుంచి, ట్రేలోని పాల గ్లాస్ అందించింది భర్తకి.

"త్రాగండి. అలసిపోయారు పాపం" అన్నది నెత్తి మీద ప్రేమగా తాకి.

"చిత్రం. ఈ రెండో గ్లాస్ తమరిదా?"

"అవును"

"కొంచెం మంచి నీళ్ళు తెచ్చిస్తారా?" అడిగాడు.

"అలాగే."

సరిత మొహం కొంచెం ఇబ్బందిగా పెట్టి వంటింటి వైపు దారి తీసింది. ఆ గది గుమ్మం దాటుతూ కావాలని కర్టెన్ వేసింది. యధాలాపంగా కర్టెన్ పట్టుకుంటే అది పడినట్లుగా.

కర్టెన్ వెనకాలే నిలబడి చూడసాగింది, గదిలోని దృశ్యం.

తనకీ, భర్తకీ ఆ నీలం రంగు సిల్క్ కర్టెనే అడ్డం. ఓసారి అటూ ఇటూ చూసి,తన భర్త చటుక్కున జేబులోంచి చిన్న ఆకుపచ్చ డబ్బా తీసి అందులోంచి చిన్న కాగితం పొట్లం తీసాడు

మడత విప్పి ఆ కాగితంలోని గోధుమ రంగు పొడిని తన పాల గ్లాసులో వంచి, స్పూన్‌తో కలియ పెట్టాడు బాగా కలిసిపోయేటట్లుగా.

తర్వాత కాగితం వేస్ట్ బేస్కెట్‌లో పారేయకుండా జాగ్రత్తగా కోటు జేబులో వేసుకున్నాడు. సరిత

వంట గదిలోకి వెళ్ళి మంచి నీళ్ళ గ్లాస్‌తో వచ్చింది. భర్తకి మంచి నీళ్ళ గ్లాస్ అందించి కూర్చుంది ఎదురుగా.

పాల గ్లాసు తీసి అందించాడు సరితకి భర్త, చిన్నగా నవ్వుతూ

"తీసుకో డియర్! త్రాగు!"

సరిత ఎంతో బలవంతం మీద తనని తాను నిగ్రహించుకుంది, ఆవేశం కోపం బయట పడకుండా.

'నా పాలలో ఏం కలిపారు?" అని అడుగుదామనుకున్నది.

'వారం రోజుల నుంచి చూస్తున్నాను. నా చేత దొంగతనంగా మింగించే ఆ గోధుమ రంగు పొడి ఏమిటి? స్లో పాయిజనా? అయితే ఇంకెంత కాలంలో చస్తాను?' అని అడుగుదామనుకున్నది.

'నా మీద మీరు ఒలకబోసే ప్రేమంతా కేవలం నాటకమేనా? అయితే ముందరి ప్రేమంతా ఏమై పోయింది? మరెవరినయినా మరిగారా? ఇంకో చోట కాపురం పెట్టాలని - ఇంకో చోట వాయించడం, మ్యాటిని వేసుకోవడం తెలిసిందా?' అని అడుగుదామనుకున్నది.

ఇంకా ఎన్నో అడుగుదామనుకున్నది. కాని తొందర పడదలచుకోలేదు. సరిత తనంతట తానుగా.తన భర్త తనని చంపదలగడానికి కారణం తెలుసుకోవాలనుకుంది. తనంటే ఇష్టంలేకపోతే ఆ సంగతి సూటిగా చెప్పి, విడాకులు కోరచ్చుగా? ఈ అడ్డదారులెందుకు?

తనదృష్టం బాగుండబట్టి వారం క్రితం అప్రయత్నంగా, దొంగతనంగా కనుక్కోగలిగింది తను, తన భర్త నీచత్వాన్ని. ఎంత కాలం క్రితం మొదలెట్టారో ఈ పాడు పని. ఎంత మందు ఎక్కించారో ఇప్పటిదాకా.

సరిత పాల గ్లాస్‌లోని పాలను రెండు గ్రుక్కలు త్రాగి, లేచి నిలబడి, గబగబా వంట గదిలోకి వెళ్ళిపోయింది, చేతిలో పాల గ్లాస్‌తో. వాష్ బేసిన్‌లో ఇంక నోట్లోంచి గొంతులోకి పోని పాలని వుమ్మేసింది ఆ పాల గ్లాస్ ఓ అల్మైరాలో భద్ర పరచి వాష్ బేసిన్ శుభ్ర పరిచింది.

అల్మైరా తాళం వేసి నవ్వుతూ వచ్చి కూర్చుంది భర్త ఎదురుగా. భర్త ఇంకా త్రాగుతున్నాడు పాలు.

"దేనికి లోపలికి వెళ్ళావ్?" అడిగాడు.

"గేస్ వాసన వెయ్యటంలేదా మీకు. ఆఫ్ చెయ్యటం మర్చిపోయినట్లున్నాను ఇందాక. ఆఫ్ చేసి వచ్చాను దాన్ని ఇప్పుడే"

"ఇప్పుడేం చేద్దాం?"

ఖాళీ పాల గ్లాస్ టేబిల్ మీద త్రేంచి పెట్టి అన్నాడు సరిత భర్త, భార్య వంక అర్ధయుక్తంగా చూస్తూ.

"మిమ్మల్ని నా స్నేహితురాలి భర్త ఒకసారి పిల్చి తే రమ్మని ఆహ్వానించాడుగా? వెళ్ళి రాకూడదూ?"

"ఇప్పుడా?" అడిగాడు.

"అవును. ఇప్పుడే."

"నిన్ననేకదా పిల్చింది. ఇవాళ వెళ్తే...."

"ఫర్వాలేదు. నేను ఫోన్ చేసి చెప్తాను మీరు వస్తున్నట్లుగా. వెళ్ళిరండి."

"చిత్తం. మీరగజాలగలనా ఈ ఇంతి, పూబంతి ఆజ్ఞలు"

"గుడ్. నన్నోసారి డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళమని చెప్పాను. నన్ను డాక్టర్ దగ్గర వదిలి మీరెళ్ళండి. తిరిగి

వచ్చేటప్పుడు మళ్ళీ పికప్ చేసుకోండి"

"దేనికి ఇప్పుడు డాక్టర్ దగ్గరికి?"

"ఒంట్లో బాగా లేదు"

"అంటే?"

మరీ నీరసంగా వుంటోంది"

"నీరసానికి కూడా డాక్టర్ దగ్గరికి వెళ్ళాలా?"

"తీసుకెళ్ళరా?"

బుర్ర గోక్కున్నాడు సరిత భర్త.

"మీకు అభ్యంతరమా నేను డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకోవటం?" అడిగింది సరిత, భర్త కళ్ళలోకి తీక్షణంగా చూస్తూ.

"అబ్బే. కోపం దేనికి డియర్ నీకు? నాకు అభ్యంతరం దేనికి."

"మరయితే పోదాం పదండి"

"మరో ఫోన్ కాల్...."

"ఏది ఏమయినా సరే. నేను ఇలా నీరసంతో చిక్కి శల్యమై చచ్చిపోకుండా వుండాలంటే డాక్టర్‌ని చూడాల్సిందే వెంటనే."

"ఆల్ రైట్. నీ ఆరోగ్యం నా ఆరోగ్యం కాదా. పోదాం పద"

ఇద్దరూ ఇల్లు తాళం వేసి బయలుదేరారు కారులో. వెళ్తున్నంతసేపు ఇద్దరూ ఒకరితో ఒకరు ఏం మాట్లాడ లేదు. మౌనంగా వుండిపోయారు.

కారుని తమ ఫేమిలీ డాక్టర్ క్లినిక్ కాంపౌండ్‌లో ఆపి అన్నాడు సరిత భర్త, సరితతో.

"అరగంటలో వచ్చేస్తాను. వెళ్ళిపోకు."

"అలాగే"

సరిత క్లినిక్‌లోకి నడిచింది. అయిదారుగురు పేషెంట్స్ బయట కూర్చొని వున్నారు.సరాసరి డాక్టర్ దగ్గరికి వెళ్ళింది బయట కూర్చోకుండా.

"మా ఆయన మరో అరగంటలో వచ్చి నన్ను తీసుకు వెళ్తారు. దయచేసి ఆయన వచ్చేటప్పటికి నా సంగతి చూస్తారా!" అడిగింది.

"ఒన్ మినిట్. ఈ పేషెంట్‌ని చూసి పంపాక మిమ్మల్ని చూస్తాను. అలా కూర్చోండి"

సరిత డాక్టర్ చూపించిన కుర్చీ మీద కూర్చుంది, వాళ్ళకి కొంచెం దూరంగా.

ఓ అరవై ఏళ్ళ లావుపాటి ఆవిడ కూర్చుని వుంది డాక్టర్ ముందు. హేండ్ బేగ్‌లో వేసుకో సాగింది డాక్టర్ ఇచ్చే మందులు, వాటి గురించి ఆయన చెప్పేది వింటూ.

"ఇది రోజూ పొదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత వేసుకోవాలి.లావు తగ్గడానికి బాగా పనిచేస్తాయి ఈమాత్రలు. వేసుకున్న తర్వాత రెండు డ్రాప్స్ ఈమందు త్రాగండి, మరీ సన్నబడకుండా వుండటానికిగాను.

"ఇవి మీ కళ్ళలో ఆ ఎరుపు పోవడానికి వేసుకోవాల్సిన మాత్రలు. నీరసానికి ఇవి. రోజుకి రెండు చాలు ప్రొద్దున, రాత్రి. ఇవి అరగడానికి. భోజనా నంతరం రోజుకి అరమాత్ర చాలు"

"థాంక్స్! బిల్ పంపండి. మా ఆయన చేత చెక్ వెంటనే పంపిస్తాను."

"నేను చెప్పినట్లు రోజుకి ఓ అరగంటయినా నడుస్తున్నారా?" అడిగాడు డాక్టర్.

"ఎక్కడ అరగంటండి. క్షణం తీరిక దొరకటం

లేదు ఈ మహిళా సభలో చేరినప్పటి నుంచీ. ఈసారి ఎలాగయినా మహిళా సభలో సెక్రటరీ పదవి నేనే కొట్టేయాలి అందుకే ఈ మందులు గట్రా"

"అలాగే. అలాగే"

"మరి నేను ఆరు నెలల్లో 34-22-30గా మారి పోవాలి. ఎంత బిల్ వేసినా ఫర్వాలేదు"

"తప్పకుండా"

ఆవిడ ఓసారి సరిత వంక, సరిత ఒంటి నునుపు వంకా చూసి, పెదవి విరచి, బయటకి వెళ్ళిపోయింది.

"యస్? రండి" అన్నాడు డాక్టర్ చిరునవ్వుతో. సరిత,డాక్టర్ ముందు కుర్చీలో కూర్చుంది.

"జ్వరమా?" అడిగాడు పరిశీలనగా చూస్తూ.

"ఆవిడ కిచ్చే ట్రీట్ మెంట్ నిజంగా పని చేస్తుందా? 34-22-30గా మారుతుందా ఆవిడ?" అడిగింది సరిత చిన్నగా నవ్వి.

డాక్టర్ కూడా నవ్వాడు,తల అడ్డంగా వూపుతూ.

"ఎప్పుడూ కాదు. ఇలా వుంటే చాలు. ఆవిడ పిచ్చి ఆవిడ కానందం. ఈ మందులు పనిచెయ్యవంటే వినదు. ఏదో విటమిన్ టేబ్లెట్స్ ఇచ్చి పంపుతూంటాను ఏ పేచీ లేకుండా, ఆవిడ సంతృప్తి కోసం!"

"నాకు అలాంటి ట్రీట్ మెంట్ కాదు కావాల్సింది"

"ఛ. మీ సంగతి నాకు తెలియదా? పేషెంట్ మనస్తత్వం బట్టి మారుతుంది నా ట్రీట్ మెంట్."

"అయితే నన్ను టెస్ట్ చేసి కరెక్ట్ రిజల్ట్ తెల్పాలి నాకు మీరు."

"చెప్పండి. ఏం టెస్ట్"

"నా శరీరంలో ఎంత విషం వుందో కనుక్కో వాలి మీరు వెంటనే"

అదిరిపడి చూసాడు డాక్టర్ సరిత వంక.

"విషం త్రాగి వస్తున్నారా?" అడిగాడు.

"లేదు. మామూలు విషం కాదు. స్లో పాయిజన్"

డాక్టర్ కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుని అన్నాడు.

"స్లో పాయిజన్?"

"అవును."

"మీ శరీరంలో స్లో పాయిజన్ వుందని తెలుసా మీకు యాధగా?"

"తెలుసు" స్థిరంగా అన్నది సరిత. "ఇంకా ఎంత కాలంలో చచ్చి పోతానో చెప్పండి. చేతనయితే నేను చావకుండా విరుగుడు ఇవ్వండి వాకు."

"వివరంగా చెప్పండి. మీ ఒంట్లోకి ఎలా స్లో పాయిజన్ వచ్చింది?"

"నన్ను చంపాలనే వుద్దేశంతో ఎక్కించారు కాబట్టి"

"ఎవరు?"

"ఎవరికీ చెప్పరుగా?"

"వూహు."

"నా భర్త."

"గుడ్ గాడ్. ఆర్ యు ష్యూర్?"

"స్వయంగా నా కళ్ళతో చూసాను, ఇవాళ కూడా ఆయన నా పాల గ్లాసులో గోధుమ రంగుతో వున్న మందు రహస్యంగా కలపడం"

డాక్టర్‌కి తేరుకోడానికి కొన్ని క్షణాలు పట్టింది.

"ఆయన మంచివారు లాగానే కనబడతారే?" అన్నాడు డాక్టర్ సరిత వంక చూస్తూ.

"చాలా మంది దుర్మార్గులు, హంతకులు మంచి వాళ్ళ లాగానే కనబడటం నిత్యజీవితంలో మనం చూస్తూనే వుంటాం" అన్నది సరిత పొడిగా.

"ఆయన కలిపే మందు సంపాదిస్తే ఏం మందో తెలిసి పోతుంది. దానికి సరయిన విరుగుడిస్తే చాలు" అన్నాడు డాక్టర్.

"తీసుకు వచ్చాను. ఇవాళ పాలలో కలిపారు ఆ మందు. నేను తాగకుండా తీసుకు వచ్చాను సీసాలో పోసి. మీరే పరీక్షించండి నిజం తెలుస్తుంది."

వేనిటీ బేగ్‌లోంచి చిన్న సీసా తీసి టేబిల్ మీద పెట్టింది సరిత.

డాక్టర్ సీసా అందుకుని ఓసారి పరీక్షగా చూశాడు సీసా వంక.

"నేను నెమ్మదిగా దీన్ని పరీక్ష చేసి టెలిఫోన్ చేస్తాను మీ ఇంటికి, రేపు వుదయం టైం తీసుకుంటుంది"

"అలాగే"

"దీని పరీక్ష అయ్యాక మిమ్మల్ని కూడా అవసరం వస్తే పరీక్ష చేసి విరుగుడు ప్రారంభిస్తాను."

"గుడ్. అలాగే చేయండి."

డాక్టర్ ఆ సీసా వంక కొన్ని క్షణాలు పరీక్షగా చూసి అన్నాడు.

"ఒకవేళ మీరు చెప్పిందే నిజమైతే నేను పోలీసులకి తెలియచేయాల్సి వుంటుంది ఈ సంగతి"

సరిత మాట్లాడలేదు.

"మౌనం. అంగీకార సూచకం. రేపు వుదయం

ఫోన్ చేస్తాను."

"మరో సంగతి"

"ఏమిటి?" అడిగాడు డాక్టర్.

"నా వీపు మీద ఓ తెల్లటి మచ్చ అరచెయ్యి అంత వెడల్పున వుండటం గమనించాను నాలుగయిదు నెలల క్రితం. అది ఈ మందు ప్రభావమే తప్పకుండా. అంతకు ముందు ఎప్పుడూ లేదు ఆ మచ్చ."

"నన్ను చూడనివ్వండి అయితే."

డాక్టర్ ప్రక్క గదిలోకి తీసుకువెళ్ళి సరిత వీపు మీద వున్న ఆ తెల్లటి మచ్చ వంక చూసాడు చాలా సేపు. డాక్టర్ భృకుటి ముడివడింది దాన్ని చూడగానే.

"అక్కడ నొప్పిగా వుందా?" అడిగాడు.

"లేదు. అసలక్కడ స్పర్శ జ్ఞానమే లేదు."

"ఐసీ." అన్నాడు డాక్టర్.

"ఏం డాక్టర్? సీరియస్?" అడిగింది సరిత ఆందోళనగా, డాక్టర్ మొహంలో గాంభీర్యం కనిపెట్టి.

"కాదు. రేపు చెప్తాను ఏ సంగతీ ఇవాళ మీ రక్తం మాత్రం తీసుకుంటాను."

"వాటిని కూడా పరీక్ష చెయ్యాలా?" అడిగింది సరిత.

"అవును. కంప్లెయింట్ ఏమిటో త్వరగా తెలిసిపోతుంది. రేపు పుదయం కాదు సాయంత్రం ఫోన్ చేస్తాను. నాకు కొంత వ్యవధి ఇవ్వండి" అన్నాడు డాక్టర్.

"అలాగే" అన్నది సరిత.

సరిత కళ్ళలో భయం చూసి నవ్వి అన్నాడు డాక్టర్.

"మీరు నిశ్చింతగా వుండచ్చు. మీకు ఏ మాత్రం హాని జరగదు."

అయిదు నిముషాల తర్వాత సరిత భర్త వచ్చాడు లోపలకి.

"హలో డాక్టర్"

విష్ చేసాడు డాక్టర్‌ని. ప్రతిగా విష్ చేసి అడిగాడు డాక్టర్, సరిత భర్తని.

"రేపు మధ్యాహ్నం ఓసారి నన్ను కలవగలరా మీకు వీలుంటే?"

"అలాగే. దేనికి?"

"ఏముంది"

"తప్పకుండా కలుస్తాను, మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్తూ."

"మధ్యాహ్నం మా ఇంట్లో భోజనం చేద్దురుగాని. మళ్ళీ ఇంటికి వెళ్ళకుండా ఆఫీసుకు వెళ్ళచ్చు మీరు నేరుగా"

"ఆల్ రైట్. మీ ఇష్టం."

"సరితగారు మీరేమంటారు?" అడిగాడు డాక్టర్ సరితని.

"మీ ఇష్టం" చెప్పింది సరిత.

"గుడ్ అయితే రేపు మధ్యాహ్నం కలుద్దాం."

వెళ్తున్న సరితకి ధైర్యంగా వుండమన్నట్లుగా సైగ చేసాడు డాక్టర్.

"సరిత ఖులాసానేకదా?" రహస్యంగా అడిగాడు డాక్టర్‌ని సరిత భర్త.

"రేపు మధ్యాహ్నం అన్నీ మాట్లాడుకుందాం" అన్నాడు డాక్టర్.

* * *

మర్నాడు మధ్యాహ్నం లోపల డాక్టర్ సరిత బ్లడ్, మూత్రం పరీక్ష చేసాడు. సరిత తెచ్చిన పాలని కూడా పరీక్షించాడు తుణ్ణంగా ఒకరిద్దరు డాక్టర్లకి ఫోన్ చేసి తన అనుమానాలు కొన్ని తీర్చుకున్నాడు.

డాప్సాన్ మందు బిళ్ళలు కొన్ని వేరే పాలలో కలిపి ఆ పాలని కూడా పరీక్షించాడు.

మర్నాడు మధ్యాహ్నం భోజనానికి వచ్చాడు సరిత భర్త, డాక్టర్ ఇంటికి పన్నెండున్నరకి.

"చెప్పండి డాక్టర్ సరిత ఆరోగ్యం సరిగానే వుంది గదా?" అడిగాడు సరిత భర్త.

డాక్టర్ కొంచెంసేపు సరిత భర్త వంక చూసి అన్నాడు

"ఆ సంగతి మీరు చెప్పాలి"

"అంటే?"

తొట్రుపాటు కనబడింది సరిత భర్త కళ్ళల్లో.

"మీకు తెలుసనుకుంటాను మీ భార్య ఆరోగ్యం సంగతి. తెలియదా?"

"డాక్టర్ కాబట్టి, పరీక్ష చేసారు కాబట్టి మీరే చెప్పాలి"

డాక్టర్ డ్రెసింగ్ టేబిల్ మీద సరిత భర్తకి కనపడేలా పడేసాడు కొన్ని గోధుమ రంగు మాత్రలు. వాటిని చూసి వులిక్కి పడ్డాడు సరిత భర్త.

"ఆ మాత్రలేమిటో తెలుసా మీకు?" అడిగాడు డాక్టర్, సరిత భర్తని.

"ఏమిటవి?"

"మీకు తెలీదా?"

"తెలుసు డాప్సాన్ టేబ్లెట్స్."

"తెలిస్తే మరి ఎందుకు అంత తొట్రుపాటు."

"ఏం లేదు."

"ఆ మాత్రలు మీరు పాలలో కలిపి త్రాగిస్తున్నారుగదా రహస్యంగా మీ భార్యకి?"

"మీకెలా తెలుసు?"

"తెలుసు. చెప్పండి."

"నిజమే మీరు చెప్పింది."

"అవి దేనికి వాడతారో కూడా తెలుసా?"

"తెలుసు"

"తెలిసే వాడుతున్నారా?"

"తెలిసేవాడుతున్నాను. సరితని పరీక్ష చేస్తే మీకే తెలుస్తుంది. ఎందుకు రహస్యంగా వాడుతున్నానో"

"సరితని నిన్న పరీక్ష చేసి ప్రారంభదశలో వున్న ఆ సంగతి కనుక్కున్నాను"

ఇద్దరూ మౌనంగా వుండి పోయారు. తినడం ఆపి "సరితకి ఎలా వచ్చింది?" అడిగాడు డాక్టర్.

"నా ద్వారా నాకు కుష్టు వ్యాధి వచ్చిన సంగతి ఎవరికీ తెలియనివ్వ లేదు. నన్ను ట్రీట్ చేసే లెప్రసీ స్పెషలిస్ట్‌కి తప్ప మరెవ్వరికీ తెలియదా సంగతి. నాకు కుష్టు వ్యాధి వుందని తెలిస్తే సరిత విడాకులు కోరుతుంది. నూటికి తొంభై తొమ్మిది పాళ్ళు నన్ను విడిచి పెట్టేస్తుంది.

ఆ స్పెషలిస్ట్ ప్రారంభదశే కాబట్టి నా వ్యాధి తగ్గిపోతుందని చెప్పటంవల్ల ఆ సంగతి రహస్యంగా వుంచాను. నా చుట్టు ప్రక్కల మసలేవాళ్ళకి, ముఖ్యంగా భార్యకి ఆ అంటు వ్యాధి సోకే అవకాశం ఎక్కువ

కాబట్టి డాక్టర్ సలహా మీద,సరితకి అంటుకున్న ఆ వ్యాధికి కూడా ట్రీట్‌మెంట్ ఇస్తున్నాను, సరితకి తెలియకుండానే.

సరితకి ఈ సంగతి తెలుస్తే నన్ను అసహ్యించుకుంటుంది. అందుకే రహస్యం. సంవత్సరాల తరబడి తినాలి ఆ మాత్రలు. ఏ కారణం చెప్పి తినిపించను? అందుకే రహస్యంగా ఇస్తున్నాను. ఇందులో నా తప్పు వున్నా, వుండకపోయినా నేను చేసే పని మాత్రం మంచిదే కాదంటారా??"

చిన్నగా నిట్టూర్చాడు డాక్టర్.

"మీరు చేసేది మంచిది కాదని అనను."

"మీ:దంతా ఎలా తెలుసు?" అడిగాడు సరిత భర్త డాక్టర్‌ని

"మీ రహస్యం కనుక్కుంది సరిత.తనకి స్లో పాయిజన్ ఇస్తున్నారని భ్రమ పడి వచ్చింది నా దగ్గరికి, సహాయం, సలహా కోరి."

"అయితే మా కున్న కుష్టు వ్యాధి గురించి కూడా తెలుసా?" అనుమానంగా, కొద్దిగా బాధగా అడిగాడు సరిత భర్త.

"వూహు. మీ వ్యాధి సంగతి తెలియలేదు ఇంకా. ఆ వ్యాధి లక్షణాలు గ్రహించి నేనే అనుమానించాను."

తృప్తిగా వూపిరి పీల్చి అన్నాడు సరిత భర్త.

"థాంక్ గాడ్. దయచేసి సరితతో మాత్రం ఈ రహస్యం చెప్పకండి. అనవసరంగా భయపెట్టినట్లవుతుంది. తేనిపోని కలతలు వస్తాయి మా మధ్య."

డాక్టర్ రెండు నిముషాల తర్వాత తలూపాడు.

* * *

ఆ రోజు రాత్రి భార్యా, భర్తలిద్దరూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటూండగా టెలిఫోన్ మ్రోగింది.

సరిత భర్త టెలిఫోన్ అందుకుని, విని, "సరిత నీకోసమే. డాక్టర్ గారు మాట్లాడుతారట" అని భార్యకి ఫోన్ అందించి వెళ్ళి రాకింగ్ ఛైర్‌లో కూర్చుని వాండ్ నవల తెరిచి పేజీలు త్రిప్పసాగాడు, తనకేం పట్టనట్లుగా.

"హాలో, డాక్టర్?"

సరిత కంఠంలో ఆతుర్దా, భయం గూడు కట్టుకుని వుండటం అటు డాక్టర్, ఇటు సరిత భర్త కూడా గ్రహించారు.

"హాలో సరిత! మరేం భయం లేదు మీకు."

డాక్టర్ మాటలు వినపడటం లేదు సరిత భర్తకి, ఏం చెప్తున్నాడో. సరిత మాత్రం వింటోంది.

"మీరు పొరపటి పండంటి మీ భర్తని అనుమానించారు. అంతే. యు ఆర్ ఆల్ రైట్. ఆయన కలిపేసుందు మీ మంచి కోసమే. మీకింకా పిల్లలు పుట్టలేదు కదా? మీలోని కొన్ని గ్రంధులు అభివృద్ధి పరిచి మీకు పిల్లలు కలిగే అవకాశం కల్పించడానికి ఓ డాక్టర్ సలహా మీద రహస్యంగా మీకు గోధుమ రంగు మందు ఇస్తున్నారు. దానివల్ల మీకు వచ్చే నష్టం ఏ మాత్రం లేదు. మీ రక్తం, మూత్రంలో ఏం లోపం లేదు. మీ వీపు మీద మచ్చ కూడా తగ్గిపోతుంది రెండు, మూడు- నెలల్లో. పైత్యం ఎక్కువవటంవల్ల ఆ మచ్చ వచ్చింది. అంతే."

"ఆర్ యు ష్యూర్ డాక్టర్?".

"డేమ్ ష్యూర్. ఆ సంగతి చెప్పి మీకు ఆ మందు ఇవ్వడానికి బహుశ అయన సిగ్గు పడుతూండాలి. ఆయనకి అలా మందు ఇచ్చే అవకాశం కల్పించండి, మీ మంచికే

కాబట్టి. మీరు పూర్తిగా ఆరోగ్యవంతులు. నిశ్చింతంగా వుండచ్చు"

"థాంక్స్ డాక్టర్"

రిసీవర్ క్రెడిల్ మీద పెట్టి, ఒక్క వురుకులో రాకింగ్ ఛెయిర్‌లో కూర్చున్న తన భర్త దగ్గరికి చేరుకుంది సరిత

"అమ్మ దొంగా" అన్నాడు భర్త బుగ్గ మీద ముద్దు పెట్టుకుంటూ

"ఏమిటి? ఏమిటి? ఏమిటిది?" ఖంగారుగా అడిగాడు సరితని అతను.

"ఏమిటా? ఇప్పుడు మనం చేసేదే!"

ఇంకా పెనవేసుకుంది భర్తని సరిత. డాక్టర్ ఏం చెప్పి వుంటాడో అంతుపట్టలేదు సరిత భర్తకి.

ముందుకి వెనక్కి వూగుతోంది రాకింగ్ ఛైర్ వాళ్ళతో పాటు లయగా.

చెప్పుకోండి చూద్దాం?

(జవాబులు)

1. సుమారుగా చెప్ప వచ్చును.
2. తెల్సుకోవచ్చును.
3. వుండదు
4. మార్చవచ్చును.
5. తప్పకుండ చేస్తారు, "పోలీసుశాఖ" వారికి తెలుస్తే.
6. కనుగొనలేము.
7. అలా జరగదు. మధ్యలోనే ఒకదాని కొకటి తగులుకుంటాయి.

(ప్రశ్నలు 137 వ పేజీలో చూడండి.)

కె.శివరామ్

కిరాయి మనుషులు

సీరియల్

[జరిగినకథ: ఒక యువతిని తీసుకెళ్ళి రహస్యంగా గర్భం చేయాలి, అని చెప్పాడు విన్సెంట్, వినోదుకు. వినోదు అలాగే ఆ యువతి వివేకని బీచ్ నుండి అపహరించి తీసుకెళ్ళి, ఒక గదిలో బంధించాడు. వివేకి తండ్రి విమలరావుగారు పాల్గొనే సభలలో గందరగోళం సృష్టించడానికి రజాక్, అజాద్, సాహు, కీసర్ అనే కిరాయి మనుషులను నియమించాడు విన్సెంట్. డిటెక్టివ్ యువరాజ్, అసిస్టెంట్ మూర్తి పరిశోధనకు పూనుకున్నారు. వినోదు, వివేకిని అపహరించినట్లు డిటెక్టివ్‌లకు తెలియ జేసాడు విన్సెంట్. కిరాయి గూండాలు 'ది గ్రేట్ సర్కస్‌ను తగలబెట్టారు. అంతేగాక, విమలరావు ఇంటిమీద దాడి చేయమని వాళ్ళకు డబ్బు అందించాడు విన్సెంట్.

—ఇక చదవండి.]

(గతసంచిక తరువాయి)

విన్సెంట్ రౌడీలకు డబ్బు ఇచ్చి గబగబ వెళ్ళి పోతున్నాడు.

"ఒరే మీరుండండి. ఈ విన్సెంట్ ఎవరో నేను తెల్సుకుని వస్తాను." అంటూ రజాక్ ముందడుగు వేశాడు,

"మనకు దేనికిరా డబ్బులు ముట్టుతున్నై! వాడె వడైతే మనకేం?" అని చెప్పాడు సాహు.

"నిజమేరా! కాని, వాడెవడైంది తెల్సుకుని వుండడం మంచిది. ఇదిగో డబ్బు వుంచండి." అనంటూ రజాక్ తన చేతిలోని డబ్బుని వాళ్ళకు ఇస్తున్నట్లుగా నటిస్తూ, తన చేతిలోని పౌడరుని వాళ్ళ ముక్కుల మీద పడేటట్టు విరజిమ్మాడు.

తక్షణమే సాహు, అజాద్‌లు క్రింది కొరిగి

పోయారు

రజాక్ వేషంలో వున్న యువరాజ్ అదరాబాదరా విన్సెంట్ ని అనుసరించాడు!!

క్రింది కొరిగిపోయిన సావలు,అజాద్ లను చాటుగా దాగి వున్న ధనార్జనరావ్, తన బలగంతో పోలీస్ వ్యాన్ వైపు మోసుకెళ్ళాడు.

యువరాజ్, విన్సెంట్ ని తన దృష్టి నుండి తప్ప నీయకుండా గమనిస్తూ వెంటాడుతున్నాడు

విన్సెంట్ యెక్కడెక్కడకు వెళ్ళుతున్నాడు? ఏమేమి చేస్తున్నాడు? వివేకికి యితనికి సంబంధముందా, లేదా? విమలరావుని యెందుకు అల్లరి చేస్తున్నారు? ఈ విషయాలు తెలియాలంటే విన్సెంట్ ని చాటుగా గమ నించాలనుకున్నాడు యువరాజ్.

విన్సెంట్ తిరిగి చూడకుండా వెళ్ళి పోతున్నాడు. ఆ వాడకట్టుని దాటుకునేలాడు. అక్కడొక కారాగి వుంది. ఆ కారులోకి యెక్కాడు విన్సెంట్.

విన్సెంట్ ను అనుసరిస్తూ సూరి వచ్చి వుండాలి. సూరి కారుని యెక్కడ ఆపి వుంటాడు? అని ఆలోచిస్తూ యువరాజ్ అటు యిటు చూశాడు.

అల్లంత దూరంలో చాటుగా ఆగివున్న వోలెక్స్ వాగన్ కారు వచ్చి యువరాజ్ ప్రక్కనే ఆగింది. అందులో సూరి వున్నాడు. ఆదరాబదరా యువరాజ్ కారులోకి యెక్కాడు. కారు బయలు దేరింది. జరిగింది చెప్పాడు సూరికి.

"విన్సెంట్ ని బంధించి ప్రశ్నిస్తే?"

"బహుశ వివేక, వినోద్ లకు అపాయం సంభవించ వచ్చునేమో?" అన్నాడు యువరాజ్.

"సార్, సార్! విన్సెంట్ కారాగింది'' అనంటూ సూరి తమ కారు బ్రేక్ నొక్కాడు. ఆశ్చర్యం!—

విన్సెంట్ కారు,ఫియట్ ప్రక్కన ఆగి వుంది. తను వచ్చిన కారులో నుండి విన్సెంట్ దిగి, ఫియట్‌లోకి మారాడు. ఇపుడు ఫియట్ కారు స్టార్ట్ అయింది. బయలు దేరింది.

"ఏమిటి సార్ యీ తంతు?" ఆశ్చర్యపడుతూ అడిగాడు సూరి.

"ఏమో?'' అని యువరాజ్ అక్కడ మసక చీకటిలో ఆగిన కారువైపు చూస్తున్నాడు. అపుడు—

ఆ కారులోకి ఒక యువతి యెక్కింది. ఆమెను ఆ ఇద్దరు డిటెక్టివ్‌లు కళ్ళు యింతింత చేసి చూశారు. ఆమె కీసర్!!

"సూరీ! ఇక్కడ కారులు మార్పిడి అయ్యాయి. విన్సెంట్ యిక్కడకు వచ్చిన కారుని ఆపి దిగి, కీసర్ వచ్చినకారులో వెళ్ళుతున్నాడు. నేనువిన్సెంట్‌ని వెంటాడుతాను. నువ్వు కీసర్ వెంటబడు." అని చెప్పాడు యువరాజ్. సూరి వోలెక్స్ వాగన్ కారునుండి దిగేశాడు.

యువరాజ్ బయలుదేరాడు. విన్సెంట్ వెళ్ళే ఫియట్ తిన్నగా విమలరావు ఇంటి వైపు వెళ్ళింది.

యువరాజ్‌కు అంతుపట్టడం లేదు. విన్సెంట్, విమలరావు యింటి కెందుకు వెళ్ళుతున్నాడు? విమలరావు యింటి వద్ద అల్లరి చేయమని కిరాయి గూండాలకు చెప్పి, ఆయన యింటి కెళ్ళడంలోని ఆంతర్యం?— అంతుపట్ట లేదు.

ఫియట్ విమలరావు యింటి ముందాగింది. విన్సెంట్ దిగాడు ఆశ్చర్యం—

అతను విన్సెంట్ కాదు!!

విమలరావు కొడుకు—రాజయ్!!

యువరాజ్‌కు తల తిరిగినంత పనయింది. తను విన్సెంట్‌ని అనుసరిస్తూ వచ్చాడు. ఒకచోట కారుని మార్చుకున్నాడు. కారుని మార్చుకుంటె? విన్సెంట్ ఏమయ్యాడు? ఆ కారులోకి రాజయ్ ఎలా వచ్చాడు? ఏమిటీ విచిత్రం?

తను పొరబడ్డాడా? కీపర్ వున్న కారులోనే రాజయ్ వచ్చాడా? అయితే విన్సెంట్ ఏడి? తను అతి జాగ్రత్తగా చూశాడు. యిద్దరే వ్యక్తులు. ఒకరు కీపర్, మరొకరు విన్సెంట్. మూడో మనిషి కార్లవద్ద లేరు.

మరి, కార్లోకి యెక్కిన విన్సెంట్ ఏమయ్యాడు? ఆ కార్లోకి రాజయ్ యెలా వచ్చాడు? ఈ మధ్యలో కారు యెక్కడా ఆగలేదు. తను పొరబడలేదు. ఏమిటీ విడ్డూరం?

యువరాజ్‌కు అంతుపట్టక తికమకలో పడి పోయాడు.

27

వోక్స్ వాగన్ కారుని యువరాజ్ డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళగానే సూరి రోడ్డు మీద నిలబడి అటు యిటు చూశాడు కీపర్ వున్న కారు కూడా వెళ్ళిపో తూంది.

అంతలో ఒక టాక్సీ అటువైపు వచ్చింది. టాక్సీని కేకేసి సూరి ఎక్కి కూర్చున్నాడు. ముందెళ్ళు కారుని తప్పనీయకుండా అనుసరించమని డ్రైవర్‌కు చెప్పాడు.

టాక్సీ వెళ్ళుతూంది.

"సార్! ఆ కారాగింది!" అంటూ డ్రైవర్ టాక్సీని ఆపాడు.

డబ్బులు చెల్లించి, సూరి టాక్సీ నుండి దిగేశాడు. కీసర్ తన యింటికే వెళ్ళింది. తలుపు తెరచి లోని కెళ్ళింది.

సూరి ఆలోచనలలో పడిపోయాడు. ఇపుడు తనేం చేయాలి? కీసర్ ఇంట్లోకి ప్రవేశించడమా? ప్రవేశించి ఏం చేయాలి? కీసర్ యింటిని తను పరిశీలించి చూడ లేదు. బహుశా, వివేకి వుండినా వుండొచ్చు అనుకుని సూరి ఆ ఇంటివైపు బయలు దేరాడు.

నక్కుతూ, దాగుతూ ఇంటిని సమీపించాడు. కిటికీ గుండా చూశాడు. కీసర్ డ్రస్ ఛేంజ్ చేసుకుంటూంది. విన్సెంట్ కారు మార్పు చేసుకోడానికి ఈ కీసర్ సహాయ పడింది. కారు మార్పిడిలో విన్సెంట్‌కు కల్గు లాభ మేమిటో సూరి వూహించలేక పోయాడు.

సూరి మెల్లగా తలుపు వద్దకు చేరాడు. అతి సున్నితంగా నెట్టాడు అశ్చర్యం!—

తలుపు తెరచే వుంది. ఇపుడు తను కీసర్‌కు తెలియ కుండా లోనికి ప్రవేశించాలి. ఎలా?

కీసర్ బట్టలు మార్చుకుని ఒక గదిలోకి వెళ్ళింది. ఆ విషయం పసిగట్టిన సూరి గభాలున తలుపు తెరచి, లోనికెళ్ళి ఒక బీరువా చాటున నక్కాడు.

కీసర్ నడుస్తూ వచ్చింది. కీసర్ తిన్నగా బీరువా వద్దకే వచ్చింది. సూరి గుండెలు ధమధమ కొట్టుకుంటున్నై. బీరువా వద్దకు వచ్చిన కీసర్ హఠాత్తుగా నిలబడింది.

ఆమె చేతులలో రెండు పిస్తోళ్ళు మెరుస్తున్నవి.

సూరి అశ్చర్యచకితు డవడమేగాక భయపడ్డాడు

కూడా.

"మిస్టర్ సూరి! బీరువా చాటున నక్కి దాక్కోకు. ఎదురుగా వచ్చి నిలబడు. నువ్వు నన్ను వెంటాడుతున్నావని నాకు తెలుసు. నువ్వు యింట్లోకి ప్రవేశించడానికే తలుపు తెరిచే వుంచాను. అతితెలివి నా దగ్గర వుపయోగించకు. నా పిస్తోళ్ళు ఏ క్షణానైనా పేలడానికి సిద్ధంగా వున్నవి. అనవసరంగా ప్రాణాలు తీసుకోకు. ఎందుకు నన్ను వెంటాడుతూ వచ్చావు?" అనడిగింది కీసర్.

"డిటెక్టివ్‌ని. నీ మీద అనుమానం కల్గింది. వెంటాడాను." చెప్పాడు సూరి ఆమె కెదురుగా నిలబడుతూ.

"గుడ్! డిటెక్టివ్ అనిపించుకున్నారు. నడువ్ ముందు "అనంటూ కీసర్ హుంకరించింది. సూరి మనసు పురకలు వేస్తూంది. ఎలాగైనా కీసర్ బారి నుండి తప్పుకోవాలి. కీసర్‌ని బంధించాలి. వివేకిని కనుగొనాలి. అనుకుంటూ సూరి కీసర్ పిస్తోళ్ళను చూస్తున్నాడు.

ఏ క్షణానైనా పేలడానికి తయారుగా వున్న పిస్తోళ్ళు. కీసర్ నిర్దాక్షిణ్యంగా పేల్చవచ్చు. తొందరపడి అపాయానికి గురి కాకూడదు. అనుకుంటూ సూరి తన మనసుని వుగ్గ పట్టుకుంటూ, అటువైపు రెండు మూడడుగులు వేశాడు.

"అటు కాదు, యిటు నడువ్!" చెప్పింది కీసర్.

సూరి ఏదో చేయడానికి అయత్తమవుతున్నాడు. కీసర్ చెప్పిన వైపు అటు అడుగులు వేయబోతూ, సూరి గభాలున రెప్పపాటు కాలంలో తొక్కబోర్లా కీసర్ పాదాల ముందు పడిపోయాడు.

ఢాం, ఢాం, ఢాం, ఢాం, అని కీసర్ చేతులలోని

రెండు పిస్తోళ్ళు ప్రేలాయి. కంగారులో కీసర్ ప్రేల్చింది. కాని సూరికి గుండ్లు తగుల లేదు. నేల మీద బోర్లాపడి పోయివున్నాడు!

పడ్డ సూరి వెను వెంటనే కీసర్ రెండు కాళ్ళను పట్టుకుని ఛీవాలున లాగేశాడు! వెంటనే తను నిలబడి పోయాడు. ఇపుడు కీసర్ రెండు కాళ్ళు సూరి చేతులలో యిరుక్కుపోయాయి.

ఎప్పుడైతే సూరి కీసర్ కాళ్ళను అమాంతంగా లాగాడో అప్పుడే—కీసర్ వెల్లకిలా దభేలున పడిపోయింది. అలా పడగానే వీపు, తల అదిరిపోయాయి.

ఆ అదురుడుతో చేతులలోని పిస్తోళ్ళను వదిలేసింది. సూరి ఆమె కాళ్ళను పట్టుకుని పిస్తోళ్ళకు దూరంగా లాగాడు.

కీసర్ ఎడమకాలు, సూరి కుడి చేతిలోను, కుడి కాలు ఎడమ చేతిలోను వున్నవి. బలంగా పట్టుకుని వున్నాడు. విదిలించ బోతూంది. తన బలాన్నుపయోగించి ఆమె కాళ్ళను గట్టిగా విడ జూపాడు.

కీసర్ కాళ్ళు నైఋతి మూలను, వాయవ్య మూలను చూస్తున్నవి. మధ్యలో సూరి వున్నాడు. ఆమె తొడల మీది గుడ్డ పొట్ట మీదకు జారుకున్నది.

చలవరాయి నునుపుగా వున్న తొడలు, గుండ్రటి పిరుదులు, పొత్తి కడుపు, బొడ్డు నగ్నంగా మెరిసిపోతున్నవి. మర్మావయవము కొట్టచ్చినట్టు కనబడుతూంది.

"ఏయ్ ఏం పనది? నాకు సిగ్గేస్తూంది." అనన్నది కీసర్.

"నువ్వు ఆడదానివి గనక సిగ్గేస్తూంది నేను మగ

వాణ్ణి వాకెందుకు సిగ్గు? నీ తొడలు భలే పసందుగా వున్నై. నీ తొడల మధ్య..."

"ఛీ!ఛీ! నా కాళ్ళు వదిలి పెట్టు!" అంటూ కీసర్ తన గుడ్డను మానం కాపాడు కోడానికి అడ్డం వేసుకో బోయింది.

సూరి ఆమె కాళ్ళను యింకా పైకి లేపాడు. బట్టను అడ్డం వేసుకుని మానాన్ని కాపాడుకోలేక పోయింది కీసర్!

ఆమె పిరుదులు సూరికి ఆనీ ఆనక వున్నవి. కాళ్ళు రెంటిని గట్టిగా పట్టుకుని వున్నాడు. ఆమె అందంగా సూరిని రెచ్చగొట్టుతున్నది.

"ఇప్పుడు చెప్పు. వివేకి యెక్కడుంది?" అడిగాడు సూరి:

"నా కాళ్ళు వదులు, చెప్పుతాను" చెప్పింది కీసర్.

"చెప్పితే వదులుతాను."

"వదిలితే చెప్తాను."

"అయితే నా పని నేను చేసుకుంటాను."

"ఏం చేసుకుంటావు?"

"మగవాడు ఆడదాన్ని ఏం చేసుకుంటాడు?అదే!"

"ఆడదాన్ని మగోడు యెన్నో రకాలుగా వుప యోగించుకుంటారు. నువ్వు కోర్కెను తీర్చుకోడానికంటె-పైన" అనన్నది కీసర్.

"నీ శరీర రుచి నాకక్కర్లేదు. నన్నెందుకు భయ పెట్టి బంధింప జూశావు? విన్సెంట్ కు నీకు. నీకు సంబంధ మేమిటి? వినోద్ యెవరు? వివేకి యెక్కడుంది? విన్సెంట్ గూండాలకు ఎందుకు కిరాయి ముట్టజెప్పి అల్లరి

చేయిస్తున్నాడు! వీటికి సమాధానం కావాలి!'' అనంటూ సూరి, కీసర్ని చూశాడు.

కీసర్ సూరిని క్రోధంగా చూసింది.

సూరి తల మీద బరువుగా ఏదో పడింది. తలదిరింది!! కుప్పగా కీసర్ మీదకు వాలి పోయాడు. సూరి తనని వెనుక చాటుగ యెవరో కొట్టారని గ్రహించుకునేలోగానే సూరి స్పృహను కోల్పోయాడు.

28

రాత్రంతా సూరి రానే లేదు. ఎందుకు రాలేదు? ఏదైనా అపాయం సంభవించిందా? సూరి, కీసర్ని వెంటాడుతూ వెళ్ళాడు. ఏదైనా అపాయంలో యిరుక్కున్నాడా? యువరాజ్ ఆలోచిస్తున్నాడు. సూరికి అపాయం, అని అనుకోగానే యువరాజ్ గుండెలు గుబగుబలాడి పోయాయి.

కీసర్ యెక్కడకు వెళ్ళి వుంటుంది? సూరి ఏం చూసి వుంటాడు? యువరాజ్ ఊహ కందడం లేదు

రాత్రి విన్సెంట్ని అనుసరిస్తే—విన్సెంట్, రాజయ్గా మారిపోయి వున్నాడు. విన్సెంట్, రాజయ్లా వేషం మార్చుకున్నాడా? లేక ఆ కారులో రాజయ్ వున్నాడా? రాజయ్ వుంటె విన్సెంట్ ఏమయ్యాడు? రాజయ్, కీసర్ కారులో వచ్చి వుండాలి. కీసర్ దిగి విన్సెంట్ కారులోకి వచ్చింది. విన్సెంట్ దిగి కీసర్ కారులోకి వెళ్ళాడు అయితే విన్సెంట్ ఏడి? మధ్యమార్గంలో కారెక్కడా ఆగలేదు. ఏమిటీ విచిత్రం? అంత రాత్రి వేళ విమలరావు యింటికెళ్ళి రాజయ్ని అడగకూడదని యువరాజ్ ఆలోచిస్తూ తనింటికే వచ్చేశాడు.

సూరి రాలేదు. ఎందుకు?

తనిపుడు విమలరావు యింటికెళ్ళి, రాజయ్‌ని ప్రశ్నించి,తన అనుమానాన్ని తీర్చుకోవాలని యువరాజ్ బయలు దేరాడు విమలరావు యింటి దగ్గర– ఆశ్చర్యం!

వివేకి వచ్చి వుంది!!!

ఆమె ఎలా వచ్చింది? వచ్చిన వివేకిని విమలరావు, శకుంతలమ్మ కేకలు పెట్టుతున్నారు. కారణం—వివేకి యిపుడు గర్భవతి!!

"ఏ ముఖం పెట్టుకుని యింటికొచ్చావే! కన్న కడుపుని చిచ్చు పెట్టడానికా? చదివిన దానవు. నీ కింత మాత్రం జ్ఞానం లేదుటే? వెళ్ళు! నీ ముఖం చూపకు. ఎవడ్ని లేపుకెళ్ళి కడుపు చేయించుకుని వచ్చావు? వెళ్ళు! నాకు కూతురు పుట్టలేదని అనుకుని తృప్తి పడతాను." అని శకుంతలమ్మ మండి పడుతూంది.

విమలరావు సిగ్గుతో తలొంచుకుని వుండిపోయాడు. తన కూతురు, పెళ్ళి కాక ముందు పారిపోయి గర్భం తెచ్చుకుంది! గర్భం రాగానే, ఆ అర్భకుడెవడో వదిలి పారిపోయాడు కాబోలు. తన కుమార్తె దిక్కులేక తనింటికే వచ్చింది. తనిపుడు ఏం చేయాలి? ఆమెను చేర దీయాడమా? తరిమేయడమా? చేరదిస్తే నామర్దా, అవమానాల పాలుగావాలి తరిమేస్తేతనకూతురు దారి తెన్ను తోచక అల్లాడిపోతుంది తన కూతురని లోకం యెత్తి పొడుస్తుంది ఆ అవమానం తను భరించలేదు. విమల రావు కుమిలి కుమిలి వేదనకు గురవుతున్నాడు.

యువరాజ్ విమలరావుని, శకుంతలమ్మను చూశాడు. శకుంతలమ్మ శోకాలు తీస్తూంది. కూతురి ముఖం చూళ్ళేక పోతూంది. వాళ్ళ బాధలు, మానసిక

కల్లోలము యువరాజ్ అర్థం చేసుకో గలిగాడు.

రాజయ్ ఒక మూలగా విచారంగా కూర్చుని వున్నాడు.

వివేకి ప్రాణమున్న శవంలా నిలబడి వుంది. వివేకి మాటను వినిపించుకునే వారెవరూ లేరు.

యువరాజ్ కన్న కడుపుల ఆవేదనను అర్థం చేసుకున్నవాడై, వాళ్ళను యేమీ ప్రశ్నించ లేకపోయాడు. వివేకి దగ్గర కెళ్ళాడు.

"ఒసే వెళ్ళవే! ఇక్కడ నిలబడమాకు. వెళ్ళు ఏ బావిలోనో పడిచావు! ఇంటికి రావటానికి సిగ్గులేదూ?!" అనరిచింది శకుంతలమ్మ.

రాజయ్ మౌనంగా కూర్చుని వున్నాడు.

విమలరావు కుమిలి కుమిలి యేడుస్తున్నాడు.

"అమ్మా వివేకి! ఏం జరిగిందో వివరంగా చెప్పమా!" అని యువరాజ్ ఆప్యాయంగా అడిగాడు,

ఆ కంఠం వినిన వివేకి, యెవరా అని తలెత్తి చూసింది. ఎవరన్నట్టు దీనంగా చూసింది.

"నేను డిటెక్టివ్ యువరాజ్‌ని. కన్న కడుపుల బాధ అటువంటివి అందుకు బాధపడకు. తిట్టినా, కొట్టినా తల్లి తండ్రులు గాక మరెవరంటారు? బిడ్డ బాగోగులు చూసుకునేది అమ్మనాన్నలు. అటువంటి వారు ఆగ్రహపడినా—ఆ ఆగ్రహం బిడ్డ క్షేమానికనే వుంటుందని మరువకూడదు ఆగ్రహ వేశాలు ఆగవు. నువ్వు చెప్పమ్మా! ఏం జరిగిందో?" అన్నాడు ప్రేమగా యువరాజ్.

"నన్ను మీరెక్కడికైనా తీసుకెళ్ళండి. చెప్తాను" అనన్నది వివేకి దుఃఖాన్నాపుకుంటూ.

"అలాగే! మా యింటికిరా! వెళ్ళుదాం"

తియ్యగా పిలిచాడు యువరాజ్.

వివేకి యువరాజ్ వెనుకనే నడిచింది. ఎవరూ పిలువ లేదు. ఎవరూ పలుకరించలేదు. శకుంతలమ్మ భోరున ఏడుస్తోంది.

29

"నన్ను వినోద్ అనునతను యెత్తుకెళ్ళాడు. ఎక్కడో ఒక గదిలో వుంచాడు. నా అందానికి దాసుడై వన్నెత్తుకొచ్చినట్టు చెప్పుకున్నాడు వినోద్. అతని బలాత్కారంవల్ల ఎలాగో మాకిద్దరికి..." అనంటూ వివేకి జరిగింది వివరంగా చెప్పింది,

యువరాజ్ జాగ్రత్తగా విన్నాడు.

"వినోద్ నన్ను మోసం చేయడండి. ఆయన చాలా మంచివాడు. నాకు గర్భం రావడం ఆయన యెంతో సంతోష పడ్డాడు. కానీ నన్ను మోసం చేసి మా యింటి దగ్గర దిగబెట్టారు. ఎవరు దిగబెట్టారో నాకు తెలియదు. ఇంటి ముందు దిగిన నేను యింట్లోకి వెళ్ళకుండా వుండడమెలా? వెళ్ళాను. అమ్మానాన్నలు ఆవేళ పూరితులయ్యారు. ఈ లోపు మీరు వచ్చారు" అని చెప్పింది వివేకి

"విచిత్రంగా వుందమ్మా. ఆలోచిస్తే మీకు గర్భం రావడానికే తాపత్రయపడి వున్నారు. ఎందుకో? మిమ్మల్ని యెక్కడ బంధించారో తెల్సా?" అడిగాడు యువరాజ్.

"తెలియదండి. వినోద్ నడుచుకున్న తీరుని బట్టి చూస్తే వినోద్ వెనుక యెవరో వుండి నడిపించారని నా అనుమానం!" అని చెప్పింది వివేకి.

"వినోద్ యిప్పుడెక్కడ?" అడిగాడు యువరాజ్.

వివేకి దుఃఖావ్వాపు కుంటూ, "ఏమోనండి! ఏమంది! మీరెలాగైనా వినోద్‌ని తెల్సుకోండి. నన్ను ఆయనకు అప్పగించండి ఏ చెట్టు నీడనో బ్రతుకుతాము. ఆయనకు నా మీద అంతులేని ప్రేముంది. నాకూ ఆయనంటె వల్లమాలిన భక్తి వుంది." అనని వివేకి తన గర్భాన్ని చూసుకుని తావురుమనేసింది. వివేకి, వినోద్‌ని తలుచుకుని ఏడుస్తూంది!

"ఏడ్వకమ్మా! వీలైనంత వరకు ప్రయత్నించి వినోద్‌ని కనుగొంటాను." అని చెప్పాడు యువరాజ్. వివేకి దుఃఖం యువరాజ్ మనసుని కలచివేసింది

వివేకి "వినోద్ లేకపోతె నేను బ్రతకలేను. నా తల్లిదండ్రులు నన్ను వెలివేసినా నాకు సంతోషమే! వివాహము చేసుకోకపోయినా దంపతులకంటె మిన్నగా కాలం గడిపాం. పెళ్ళి ఒక పవిత్రబంధం! ఆ బంధమనేది లేకనే మేమిరువురం ఒకరినొకరం బంధించుకున్నాం. ఈ బంధం నా జీవితానికి అతి పవిత్రమైనది. మీరెలాగైనా వినోద్‌ని కనుగొనండి. నా బ్రతుకుకు జీవం పోయండి." అనంటూ దుఃఖం మధ్య చెప్పింది.

"నువ్వు ధైర్యంగా వుండమ్మా! వినోద్ యొక్క ఢుహ్హా పట్టితీసుకొస్తాను. నువ్వు చెప్పేది చూస్తే, వినోద్ నిన్నొదలి వెళ్ళడు. ఏదో బలమైన కారణం మూలంగా వినోద్ నిన్నొదలి వుండాలి" అనంటూ యువరాజ్ లేచాడు.

వివేకి ఏడుస్తూంది. కుళ్ళి కుళ్ళి ఏడుస్తూంది!

యువరాజ్ ఆలోచనలలో పడిపోయాడు. వినోద్, వివేకిని నిజంగా ప్రేమించి వుంటె, వివేకిని ఒంటరిగా

దొంగ చాటుగా ఆమె యింటి దగ్గర యెందుకు వదిలి పెట్టుతాడు?

గర్భం వచ్చిన వివేకిని ఆమె యింటి దగ్గర వదిలి పెట్టడం లోని మర్మం యేమిటి? వినోద్ యెవరు? విన్సెంట్ ఏమయ్యారు? రాజయ్ కారులోకి యెలా వచ్చాడు?

కీసర్ ని వెంటాడుతూ వెళ్ళిన సూరి యెందుకు రాలేదు? సూరికి యేదైనా ఆపద సంభవించిందేమో? అనుకుని యువరాజ్, కీసర్ యింటి చిరునామాను ఒక తడవ మననం చేసుకుని తన సిత్రవ్ కారువైపు అడుగులు వేశాడు.

30

"హల్లో మిస్టర్ సూరి! తెలివి వచ్చిందా? గెటప్!" అనరచాడతను.

సూరి మెల్లగా కళ్ళు తెరచి, తలవిదిలించుకుంటూ లేచి కూర్చున్నాడు. తలవగిలి పోతూంది. ఎదురుగా చూశాడు. విన్సెంట్!!

అతని చేతిలో పిస్తోలు తళతళ మంటూంది.

"నేనాడిన నాటకం మీరు పసిగట్టారు. నువ్వీ కీసర్ ని వెంటాడుతూ వచ్చావు. నిన్ను వెదుకు కుంటూ ఆ యువరాజ్ వస్తాడు. యువరాజ్ రాకముందే నీ శవం యువరాజ్ కెదురుగా వెళ్ళాలి. అప్పుడే యువ రాజ్ రాడు. అనంటూ విన్సెంట్ పిస్తోలుని సూరికి గురి పెట్టాడు.

ట్రిగ్గర్ మీది వ్రేలుని విన్సెంట్ అదుముతున్నాడు. సూరి గుండెలు అవిసించిపోయాయి. వళ్ళంతా భయంతో

గడగడ లాడిపోయింది. విష్కారణంగా విన్సెంట్ పిస్తో లుకి బలి కావడం సూరికి యిష్టంలేదు. ఎలాగైనా తన ప్రాణాల్ని కాపాడుకోవాలి.

విన్సెంట్ ట్రిగ్గర్‌ని అదిమేశాడు. సూరి దృష్టి ట్రిగ్గర్ మీదనే లగ్నంచేసి వున్నాడు. ఢామ్మని అనక ముందే సూరి పడుకునేశాడు. గురి తప్పింది. విన్సెంట్ ఆశ్చర్యంగా సూరిని చూసి విషపు నవ్వు నవ్వాడు మళ్ళీ—

గురిపెట్టాడు సూరి గడగడ వణికిపోతున్నాడు. ఆ పిస్తోలుగుండు తన ప్రాణాలు తీసేస్తుంది. తనదృష్టిని ట్రిగ్గర్ మీదనే వుంచాడు. మళ్ళీ విన్సెంట్ ట్రిగ్గర్‌ని నొక్కాడు.

ఢామ్మనకముందె సూరి ఒక ఎగురు ఎగిరాడు, పైకి !! గురి తప్పింది !

"శతే అసిస్టెంట్‌వి ! ఈ దఫా తప్పించుకోలేవు" అని గుడ్లురిమేశాడు. విన్సెంట్ మళ్ళీ గురిపెట్టాడు.

సూరి భయంతో అదిరిపోతున్నాడు. పెదాలు అదురుతున్నవి. వళ్ళంతా చెమటతో తడిసిపోయింది. కాళ్ళూ చేతులు వణికిపోతున్నవి. కానీ—

తన దృష్టిని ట్రిగ్గర్ మీదనుండి మళ్ళించడం లేదు. ట్రిగ్గర్‌ని అదిమేటప్పుడు చూసి, పిస్తోలు పేలడానికి ముందే దాని గురినుండి సూరి తప్పుకుంటున్నాడు. ఈ విషయం తెల్సుకుంటె విన్సెంట్ మరో విధంగా చంపవచ్చు !

విన్సెంట్ ట్రిగ్గర్ నొక్కుతున్నాడు సూరి ప్రాణం కొట్టుకు లాడిపోతూంది నొక్కేసాడు. ఢాం.

"హో, హో," అని సూరి పిచ్చిగాఅరుస్తూ క్రిందపడి పోయాడు. గురి తప్పిపోయింది.

సూరి భయంతో గడగడ లాడుతూ అల్లాడి పోతున్నాడు. విన్సెంట్‌ని బెదురుచూపులతో చూస్తు న్నాడు.

"ఈ ట్రిగ్గర్‌ని చూచి తప్పించుకుంటున్నావా? అయితే ఈ తడవ తప్పుకోలేవు" అనంటూ విన్సెంట్ గురిపెట్టాడు.

"నో, నో" సూరి అరిచాడు

విన్సెంట్ గురిపెట్టి ట్రిగ్గర్ మీద వ్రేలుంచి నొక్క బోయాడు నొక్కకముందె ధాం మన్నది. విన్సెంట్ చేతిలోని పిస్తోలు ఎగిరి పడింది. తిరిగి చూశాడు విన్సెంట్ చెయ్యి విదిలించుకుంటూ.

"హాండ్సప్, మిస్టర్ విన్సెంట్!" అనంటూ భారి విగ్రహపుష్టిగల యువరాజ్ దర్శనమిచ్చాడు.

సూరి భయపడి పోయివున్నాడు. ఆ భయంలో యువరాజ్‌ని చూడగానే కొండంత బలం వచ్చినట్లయింది. సూరిలో ఏదో కోపం జనించింది. లేచి వచ్చి విన్సెంట్‌ని ఈడ్చిపడ్చికొట్టాడు. తనకో కోపం వుపశమనమయి నట్లయింది.

విన్సెంట్‌ని విరిచిపట్టుకున్నాడు సూరి. విన్సెంట్ తలొంచుకుని నిలబడిపోయాడు

"వినోద్‌ని యెక్కడ దాచావు?" అడిగాడు యువరాజ్. విన్సెంట్ మౌనంగా వుండిపోయాడు. ఏదో అనుమానపడ్డ యువరాజ్ ప్రక్కగది తలుపు తెరచాడు.

ఆ గదిలో వినోద్, విమలతాపు కొడుకు రాజయ్‌లు బంధితులై వున్నారు!!

"సూరీ! విన్సెంట్‌ని బంధించు. వినోద్‌ని, రాజయ్‌లును నేను విడిపిస్తాను." అని చెప్పాడు యువరాజ్.

* * *

"మిస్టర్ విన్సెంట్ ! నాకు వినోద్ జరిగిన విషయాలన్నీ చెప్పాడు. వివేకికి గర్భంవస్తే నీకు కల్గు ప్రయోజనమేమిటో వూహించలేకపోతున్నాను. వినోద్‌కూ తెలియడంలేదు. గర్భంవచ్చిన వివేకని సురక్షితంగా విమలరావు యింటివద్ద దిగబెట్టావు ఆమెనే వివాహం చేసుకోవాలనుకున్న వినోద్‌ని విదేశానికి పంపకుండా బంధించావు. ఎందుకు ? నాకేకాదు, అందరికీ అర్థం కావడంలేదు ఇక రాజయ్‌ని బంధించి, నువ్వు రాజయ్‌లా వేషం మార్చుకుని విమలరావు యింట్లోవుంటూ వాళ్ళబిడ్డలా నటిస్తూ, ఏంచేశావో మృగ్యం! ఈ విషయాలు తెల్సుకోవాలని తహతహలాడుతున్నాను, చెప్పు !" అడిగాడు యువరాజ్ విన్సెంట్ బేడీలతో నిలబడి వున్నాడు. అతని ప్రక్కనే కీసర్ కూడా బేడీలతో తలవంచుకుని నిలబడి వుంది. వాళ్ళకెదురుగా యువరాజ్, సూరి, ధనార్జనరావ్, వివేకి, వినోద్, రాజయ్, విమలరావు, శకుంతలమ్మలు కూర్చుని వున్నారు

ముందు విన్సెంట్ నవ్వాడు వెంటనే విషాదంగా అందరినీ చూశాడు. తెల్లబికిన దుఃఖాన్ని అపుకున్నాడు.

' విమలరావు యిప్పుడొక నాయకుడు, నాయకుడన్నవాడు వ్యక్తిగతంగా ఉన్నతుడై వుండాలి. వ్యక్తిగతంగా రాణించని వాడు నాయకత్వంలో రాణించలేడు. ఒకప్పుడు విమలరావు మా అక్కయ్యను వివాహమాడుతానని చెప్పి, మోసం చేశాడు. మా అక్క నిండు చూలాలు. ఆమెను వదిలి విమలరావు పారిపోయాడు. అక్కయ్య నిండు గర్భిణి అవమానం భరించలేక నూతిలో దూకి అసువులు బాసింది...." అనని విన్సెంట్ దుఃఖా

న్నాపుకోలేక రావురు మవేశాడు.

అందరూ నిశ్శబ్దంగా విన్సెంట్ ని విచిత్రంగా చూస్తున్నారు.

"నాకు నా అన్నవారెవరూ లేరు. అక్కయ్యే ఆధారం! అటువంటి అక్కయ్యను పొట్టన పెట్టుకున్న విమలరావుని ఏ నాటికైనా పగసాధించాలని పట్టుపట్టాను!! నాకు చిన్న వయసు. పొట్టకు తిండిలేదు. వుండడానికి చోటులేదు. యెన్నో కష్టాలుపడి స్వశక్తిమీద ఆధారపడి పైకి వచ్చాను. విశారదతో స్నేహమయింది. విశారదను మోసం చేసి డబ్బులు గుంజి, ఆమె భర్తదగ్గర భాగస్థునిగా స్థానం సంపాదించుకున్నాను. బాగా సంపాదించాను. విమలరావుపై కక్షతీర్చుకోవడం ప్రారంభించాను.

"నేను, రాజయ్ తో స్నేహం సంపాదించాను. వివేకిని యెలాగైనా మోసంచేసి విమలరావుని అవమానానికి గురిచేయాలని ప్రాకులాడాను. కానీ వివేకి నాకు లొంగలేదు. అలా లొంగని వివేకిని, విశారద మూలంగా లొంగదీసుకోవాలని ప్రయత్నించాను. లాభం లేకపోయింది. కీపర్ కూడా ప్రయత్నించింది. ప్రయోజనం శూన్యం. అప్పుడే వివేకిని బలాత్కారంగా చెడిపి గర్భం చేయించాలని, గర్భం వచ్చిన కూతురిని చూచి విమలరావు కుళ్ళికుళ్ళి కృశించాలని అనుకున్నాను. మా అక్కయ్యకు చేసిన ద్రోహం కూతురికి జరిగిందని అలమటించాలని ఆశపడ్డాను. ఇంతేగాక—

"నేను రాజయ్ ని బంధించి, రాజయ్ లా నేను వేషం వేసుకుని వాళ్ళింట్లో నేవుంటూ, ఆతని కొడుకులా నటిస్తూ, ఎన్నో తప్పుడు పనులుచేసి, విమలరావుని అవమానాల పాలుచేయాలని ప్రయత్నించాను. అలా చేశాను

కూడా! విమలరావు తన కూతురిని, కొడుకుని చూసు కుని కుమిలికుమిలి ఏడ్వాలని యెదురు చూశాను. మా అక్కయ్యకు చేసిన ద్రోహానికి తన బిడ్డలు బలి అయ్యా రని అఘోరించాలని చేశాను. కిరాయిగూండాలను వుసి గొలిపి విమలరావుని అల్లరిచేయించిందికూడా అందుకే" అని చెప్పాడు విన్సెంట్.

అందరూ ఆశ్చర్య చకితులయ్యారు. విన్సెంట్‌ని విచిత్రంగా చూశారు. "అయితే సర్కస్‌తో యెందుకు అల్లరి చేయించావు ?" అడిగాడు యువరాజ్.

"గూండాలను అల్లరిచేసి, విమలరావు చెయ్యో కాలో, విరగకొట్టాలని చెప్పాను. గూండాలు అలా చెయ్యలేదు. విశారద మరణించింది !" అని నొచ్చు కున్నాడు విన్సెంట్.

"నీ ప్లాన్ అతి భయంకరంగా వుంది.విమలరావుని మానసికంగా వేదనకు గురి చేయాలని ఎందరిని పొట్ట పెట్టుకున్నావ్ !" అని బాధగా చెప్పాడు యువరాజ్.

"విచిత్ర మన స్తత్వం ! ఒక మనిషిని చిత్తశోభకు గురిచేయడానికి యిదా మార్గం? యూ డామిట్,నడువ్ స్టేషన్‌కు" అంటూ ధనార్జవరావు వుగ్రుడై లేచాడు.

"వినోద్ నిజంగానే వివేకిప్రేమలో పడిపోయాడు. వారిద్దరిని దంపతులుగా చేయండి?" అంటూ విన్సెంట్ పోలీసులతో నడిచాడు. ఆతనిలో దాగివున్న మంచికి సూరి ఆశ్చర్యపడి పోయాడు

వివేకి సిగ్గుతో తలొంచుకుంది .వినోద్ ప్రేమగా వివేకిని చూశాడు.

—(సమాప్తం)—

Phone: 33170
... CIRCULATION LIBRARY
... Main Road,
BANGALORE-21.

ఈ నెల "ఆవన"లో ప్రచురింపబడిన అన్ని కథలు ఆణిముత్యములు. ముఖ్యంగా సుజనశ్రీ, వసుంధరగారల కథలు నన్నెంతో ఆకర్షించాయి. 'ఫలించని ప్లాన్' ఓ వెరైటీ! ఈ నెల గోపీగారి కథాచిత్రాలు కనులకు యింపుగా వున్నాయి. —రమణశ్రీ, విజయవాడ.

మనసుయొక్క వేగాన్ని, సాహిత్యంపైగల అభిలాషనీ కొలవడం ఎంతో కష్టం. కాని "అపరాధపరిశోధన" పైగల అభిమానాన్ని, అనుబంధాన్ని, ఆత్మీయతనూ మాటల్లో చెప్పడం అసలు అసంభవం. అది ఆస్వాదించే వారికే తెలుస్తుంది. "అపరాధపరిశోధన" నిత్యనూతన పత్రిక—పాఠకుల ప్రేమిక! —ముద్దా సురేష్, కాకినాడ.

మల్లాదిగారి సీరియల్ 'పారిపోయిన ఖైదీలు' కొత్త తరహాతో, అడుగడుగునా అడ్వెంచర్‌తో నడుస్తుంది. 'మీ తీర్పు ఏమిటి?' మెదడుకు బాగా పని కల్పిస్తుంది. 'చెప్పుకోండి చూద్దాం' ద్వారా మేము ఎన్నో కొత్త విషయాలు తెలుసుకొంటున్నాము. 'మంచు కొండలలో 73 రోజులు' వంటి యదార్థకథలు ప్రతినెలా ప్రచురించండి. "అపరాధపరిశోధన" సచిత్ర మాసపత్రిక అని వేసేకంటె, ఉత్తమ వినోద, విజ్ఞాన మాసపత్రిక—అని వెయ్యండి —మూర్తి అండ్ రావ్, రాజమండ్రి.

"అపరాధపరిశోధన సప్లిమెంట్"ను తీసుకొస్తున్నందుకు మా ధన్యవాదాలు. సప్లిమెంట్ కోసం ఇప్పటినుండే ఎదురుచూస్తున్నాము. అక్టోబరు సంచికలో 'జేబుదొంగ'

కథ చాలా బావుంది. కె. శివరామ్‌గారి 'కిరాయి మనుషులు' చాలా ఇంటరెస్టింగ్‌గా సాగుతుంది.

—కె. వెంకటేశ్వరరావు, విశాఖపట్నం.

'సప్లిమెంట్' 'వార్త' "అపన"ల అభిమానులకి వీనుల విందు కలిగించింది. అంబాదాస్‌గారి రంగుల కుంచెలు ఈమారు అట్టమీది బొమ్మల్లో భయం చిత్రించాయ్. ఎమ్. ఎస్. నారాయణ, వాసవదత్తగారల రచనలు నిండుగా, గాంభీర్యంగా, పకడ్బందీగా వున్నాయి. మల్లాది గారి రచన్లో ట్విస్ట్, సుజనశ్రీగారి రచన్లో సస్పెన్స్ మనోహరంగా వున్నాయి. పోటీల గడువు తగ్గించి సకాలంలో ఫలితాల్ని ప్రకటించడం బావుంటుంది.

—ఎస్. వాహిదా ఖాను, కడప.

"అపన"ను అత్యంత ఆకర్షణీయంగా మెంటైన్ చేయుటలో మీ కృషి అత్యంత శ్లాఘనీయం! మొదట్లో డిటెక్టివ్ నవలలు చదివితే కోప్పడే మా పెద్దలు, మీ "అపరాధపరిశోధన" చదివిన దగ్గరనుండి తమ అభిప్రాయం మార్చుకున్నారు. ఇప్పుడు మాతోపాటు వారుకూడా నెలనెలా "అపన" కొరకై ఎదురు చూస్తుంటే, అది చూసి మాకు నవ్వొస్తుంది. ఇంతగా అశేష ఆంధ్రప్రజానీకం మనస్సుల నాకర్షించిన "అపరాధ పరిశోధన" చిరంజీవిగా వర్ధిల్లాలని నా ఆశ !

—బచ్చు మృదుల, రాజమండ్రి-3.

ఈ మాసం "అపన" అతి విలువైనది. కథలన్నీ అత్యద్భుతంగా వున్నాయి. సుజనశ్రీ, వాసవదత్త, వాహిద్ గారల రచనలు నీటుగా వున్నాయి. ముఖ్యంగా చిన్న నవల ప్రచురణను పత్రికతో నిలిపివేస్తూ, మరో "సప్లిమెంట్" అందివ్వటానికి మీరు తీసుకొన్న నిర్ణయం మాకు

మహదానందాన్ని కలిగించింది

—ఎస్, కె, గౌస్ బాష,నెల్లూరు.

"అపన"లో సమయానుకూలంగా చేస్తున్న మార్పులు చేరుస్తున్న శీర్షికలు మాకెంతో ఆనందానిస్తున్నాయి.

—ఎస్. ఎమ్. కనకదండి,సునాబెడా–2.

నెలానెలా "సప్లిమెంట్" విడుదల చేయటము, అనే మీ సాహసోపేతమైన చర్యను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. మొదటి సప్లిమెంట్ కై వేచియున్నాము. గత సంచికలో సుజనశ్రీగారి కథ పత్రికకే హైలైట్. —డి. నమత్ బాషా, కడప.

ఈ నెల "అపన"లోని కథలన్నీ బాగున్నాయి. ముఖ్యంగా 'నరుడూ–వానరుడూ' కథ రియల్లీ థ్రిల్లింగ్. రచయితకు నా అభినందనములు అందజేయండి సీరియల్స్ ఎంతో ఉత్సాహంగా ఉన్నాయి. దసరా పండుగ సందర్భంలో, మీరు మాకు "అపన" సప్లిమెంట్ త్వరలో వెలువడుతుంది. అన్న స్వీట్ న్యూస్ అందించిన మీకు నా అభినందనములు —సి, రామకృష్ణ, నెల్లూరు.

ఈ నెలలో కథలన్నీ బాగున్నాయి. ఒకదానికొకటి పోటీ పడినట్లున్నాయి. ముఖ్యంగా తేలుదొంగ, ఫలించని ప్లాను, ప్రాణం తీసిన పదివేలు, కథలు పత్రికకే హైలెట్. మీరు వెలువరించే "సప్లిమెంట్" కొరకు ఇప్పటినుంచే స్వాతి చినుకుకై వేచిఉండే చకోరమువలె నిరీక్షిస్తున్నాము. —ఏ. వెంకటరెడ్డి,నాగర్ కర్నూల్.

Edited and Published by S. DAMODAR REDDY (Phone:36959), 3-4-554, Narayanaguda, Hyderabad-500029. and Printed at Swaarajya Printing Inst. (Phone-62415) Padmanagar, Secunderabad-500025.

Blank Page


gd no. H. 584